ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒకే పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, SRIKAKULAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
30-5-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 119, పేజీలు : 10+6 వెల : 6.50

జూన్ 7న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం 2లో

ఎపిలో నిలిచిపోయిన రిజిస్ట్రేషన్ సేవలు

# కాల్వల అభివృద్ధికి చర్యలు

## గట్లను ఆధునీకరించి ఉద్యానాల ఏర్పాటు

## ప్రతి కాల్వకట్టపైన మురుగునీటి శుద్ధి కేంద్రాలు

## నాడు, నేడులో భాగంగా రాష్ట్రాభివృద్ధికి చర్యలు: సిఎం జగన్



**విజయవాడమే29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పంట కాల్వలన్నింటిని నాడు,నేడు కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి చేయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలు జారీ చేసారు.దాంతో పాటు కాల్వలను ఆధునీకరించి,వాటిపై ఉద్యానాలు, వాకింగ్ ట్రాక్‌లు అభివృద్ధి చేయాలి. నిర్దిష్ట ప్రణాళికను రూపొందించుకుని ఎక్కడిక్కడ మురుగునీటి శుద్ధి కేంద్రాలు అందుబాటులో తీసుకుని రావాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమాన్ని బాధ్యతయుతంగా నిర్వహించాలి. ఇప్పటికే ఇందుకు సంబంధించిన అమలవుతున్న పనులను సత్వరం పూర్తి చేయాల్సి ఉంటుంది. నీటి శుద్ధి, పర్యావరణ కాలుష్యం నియంత్రణలో భాగంగా రాష్ట్రంలోని పంట కాల్వలన్నింటికి విస్తరించడం, పూడిక తీయడం, కట్టలను అభివృద్ధి వంటి కార్యక్రమాలను సత్వరం పూర్తి చేసే దిశలో ప్రభుత్వం ప్రణాళికయుతంగా చర్యలు తీసుకుంది. కాల్వలను అభివృద్ధి చేయడం ద్వారా నీటి ప్రవాహ సామర్ధ్యం పెరుగుతుంది. పర్యావరణ కాలుష్యాన్ని నియంత్రించడానికి వీలు చిక్కుతుందని సిఎం జగన్ అభిప్రాయపడుతున్నారు.

ఆయన ఆదేశాలను అనుసరించి ఇరిగేషన్ అధికార యంత్రాంగం కాల్వల ఆధునీకరణపై దృష్టిని కేంద్రీకరించింది. సిఎం జగన్మోహనరెడ్డి కాల్వల ఆధునీకరణకు సంబంధించి ఆయా అధికారులకు ప్రత్యేకంగా ఉత్తర్వులు జారీ చేస్తూ మిషన్ ఫర్ క్లీన్ కృష్ణా,గోదావరి కెనాల్స్‌ను పరిశీలించినప్పుడు తగినరీతిలో అభివృద్ధి చెందలేదన్నారు.వీటి ద్వారా పూర్తి స్థాయిలో సాగునీరు అందాలన్నారు.అందుకు అనుగుణంగా వీటిని అభివృద్ధి చేసుకోవాలన్నారు. వీటి పూడికతీత, విస్తరణతో పాటుగా కట్టలు అభివృద్ధి చేయడంతో పాటుగా నిర్దేశిత ప్రాంతాల్లో నీటిశుద్ధి యూనిట్లు ఏర్పాటు చేయాలన్నారు. విశాఖ, విజయవాడ నగరాల్లో కాల్వల సుందరీకరణ, అభివృద్ధి పనులను తక్షణం చేపట్టాలన్నారు. కాల్వలను కాలుష్యరహితంగా ఉండే విధంగా నీటిశుద్ధిని చేయాలన్నారు.కాలుష్యానికి గురైన పంట కాల్వలన్నింటి కాలుష్య రహితంగా తీర్చిదిద్దే కీలక ఉద్దేశంలో మిషన్ ఫర్ క్లీన్ కృష్ణా,గోదావరి కెనాల్స్ కార్యక్రమాన్ని అమలు చేస్తామన్నారు. మంచినీటి అవసరాలను తీర్చిదిద్దే విధంగానే కాల్వలను వినియోగించుకోవాలన్నారు.మిషన్ ఫర్ క్లీన్ కృష్ణా,గోదావరి కెనాల్స్ కార్యక్రమంపై పూర్తి స్థాయిలో దృష్టిని పెట్టాలని ముఖ్యమంత్రి జగన్ అధికారులకు పలు అంశాలను వివరించారు. కృష్ణాజిల్లాలో రైవస్ కెనాల్, గుంటూరు జిల్లాలో వెస్టన్ కెనాల్, పశ్చిమ గోదావరి జిల్లాలో ఏలూరు కెనాల్, తూర్పుగోదావరి జిల్లాలో జీఈ మెయిన్ కెనాల్, పులివెందుల, విశాఖపట్టణం పైలెట్ ప్రాజెక్ట్‌లుగా చేయాలి. ఈ కార్యక్ర ≫2



# 'నావిక్' ప్రయోగం సక్సెస్

### అంతరిక్షంలోకి దూసుకెళ్లిన జిఎస్ఎల్‌వి ఎఫ్-12

### నిర్ణీత కక్ష్యను చేరిన ఉపగ్రహం

### గగన్‌యాన్ ప్రయోగానికి షార్‌దే మేజర్ రోల్: ఇస్రో చైర్మన్ సోమనాథ్

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి/శ్రీహరికోట**

అంతరిక్ష ప్రయోగాల చరిత్రలో భారత్ ఒక ప్రతిష్టాత్మక ప్రయోగాన్ని విజయవంతంగా చేపట్టింది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి సోమవారం ఉదయం జిఎస్ఎల్‌వి ఎఫ్12 రాకెట్ గురి తప్పకుండా గగన విహారం చేసింది. జియో సింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో 2018 తర్వాత క్రయోజనిక్ దశ ఇబ్బంది లేకుండా ఈ ప్రయోగం విజయవంతమైంది. భారత శాస్త్రవేత్తలు క్రయో ఇంధనంతో జిఎస్ఎల్‌వి తరహా ప్రయోగాలు మొదలుపెట్టిన తర్వాత షార్ నుంచి ఇది 15వ ప్రయోగం. అయితే ఇందులో నాలుగు అపజయాలు, రెండు పాక్షిక విజయాలు ఉన్నాయి. 2018 డిసెంబర్ 19న జిఎస్ఎల్‌వి ప్రయోగం విజయం తర్వాత ఈ తరహా రాకెట్లు సోమవారం మాత్రమే సక్సెస్ సాధించడం విశేషం. 2021 ఆగస్టు 12న శ్రీహరికోట నుంచి నింగికి దూసుకెళ్లిన జిఎస్ఎల్‌వి ఎఫ్10 రాకెట్ మూడవ దశ అయిన క్రయో ఇంధన దశ వైఫల్యంతో నేలకూలింది. అప్పటి నుంచి శాస్త్రవేత్తలు ఇప్పటిదాకా ఈ తరహా రాకెట్‌ను రూపొందించలేకపోయారు. దీనికి గల కారణాలను ఇస్రో పెద్దలను సోమవారం మీడియా సెంటర్‌లో ప్రశ్నించినప్పటికీ 'ఏ దిల్ మాంగే మోర్' అని నవ్వుతూ ఇస్రోచైర్మన్ సోమనాథ్ ≫2

# నావిక్ ఉపగ్రహ రూపకర్త మన కాకినాడ భాస్కర్

## షార్‌లో పలువురి అభినందనలు



**శ్రీహరికోట (తడ), మే 29 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో ఇటీవల మన తెలుగు శాస్త్రవేత్తలు కూడా వినువీధుల్లో విజయపతాక ఎగరేస్తున్నారు. కాకినాడకు చెందిన కోట వెంకట సత్య భాస్కర్ సోమవారం శ్రీహరికోటనుంచి విజయవంతంగా కక్ష్యలో చేరిన ఎన్‌విఎస్01 నావిగేషన్ ఉపగ్రహానికి శాటిలైట్ డైరెక్టర్‌గా వ్యవహరించారు. నావిగేషన్ సిరీస్‌లోనే ఇది పెద్ద ఉపగ్రహం కావడమే కాకుండా ఇందులో అత్యంత శక్తివంతమైన సుదీర్ఘకాలం ఉపయోగకరమైన ఆధునిక టెక్నాలజీని రూపొందించారు. నావిక్ తరహాలో సెకండ్ జనరేషన్ మొదటి ఉపగ్రహం ఇది. ఇందులో ప్రవేశపెట్టిన ఎల్1 అనే ఫ్రీక్వెన్సీ ద్వారా మొట్టమొదటిసారి ఇప్పటికే పనిచేస్తున్న ఇతర జిపిఎస్ వ్యవస్థలతో కలిసి పనిచేసే అద్భుత అవకాశం ఉంటుంది. అందుచేత ఈ ఉపగ్రహం కొంత భిన్నమైనది, కీలకమైనదిగా శాస్త్రవేత్తలు అభివర్ణించారు. కోట వెంకటసత్యభాస్కర్ ఇంతకుముందు కూడా మైక్రోశాట్ ఉపగ్రహ తయారీలో పాలుపంచుకున్నారు. మిషన్ శక్తిగా ఈ శాటిలైట్ గగనంలోకి దూసుకెళ్లింది. సిఎంఎస్ 01 కమ్యూనికేషన్ ఉపగ్రహ తయారీలో కూడా ≫2

# మరిన్ని సీట్లతో పవర్‌లోకి



సోమవారం తాడిపత్రిలో ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి

## మళ్లీ జగనే సిఎం
## టిడిపి మేనిఫెస్టోలో అన్నీ అసత్యాలే
## - మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి

**అనంతపురం, మే 29 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో ఎవరెన్ని కుట్రలు పన్నినా సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గతం కంటే వచ్చే ఎన్నికల్లో అధిక సీట్లు సాధించి అధికారంలోకి వస్తారని రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పాత అపద్దపు హామీలతో కొత్త అపద్దపు హామీలు కలిపి ఇటీవల టిడిపి మేనిఫెస్టో విడుదల చేసిందని మంత్రి ఆరోపించారు. అనంతపురం జిల్లా తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, తాడిపత్రి రూరల్ మండలంలో నిర్వహించిన పాదయాత్రను సోమవారం ముగించారు. ఇప్పటికే పెద్దపప్పూరు పెద్దవడుగూరు మండలాల్లో పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్ర ముగింపు సందర్భంగా తాడిపత్రిలోని కడప రోడ్డులో అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడారు. 2014 ఎన్నికల్లో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు 600 హామీలు ఇచ్చారు. 100 పేజీలతో ఆ ఎన్నికల్లో టిడిపి మేనిఫెస్టో విడుదల చేసింది. ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ధ్వజమెత్తారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్సీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశ పెడితే రాష్ట్రం శ్రీలంకగా మారుతుందని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు విమర్శించినట్లు మంత్రి గుర్తు చేశారు.

ఇప్పుడు మళ్లీ చంద్రబాబునాయుడు అపద్దపు హామీలతో కలిపి టిడిపి మేనిఫెస్టో విడుదల చేసిందని, ఇప్పటి నుంచి ఆ మేనిఫెస్టోనే ప్రజలను మభ్య పెట్టేందుకు టిడిపి కార్యకర్తలు యత్నిస్తున్నారని, ఆ ప్రచారాన్ని తిప్పికొట్టాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. తాడిపత్రి ప్రాంతంలో ఫ్యాక్షన్ పాలిటిక్స్‌ను పక్కనపెట్టి ఎమ్మెల్యే పెద్దారెడ్డి మంచి పరిపాలన అందిస్తున్నాడని ఆయన అభినందించారు. తాడిపత్రి ప్రాంత ప్రజలు పెద్దారెడ్డిని ఆశీర్వదించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మంత్రి ఉషాశ్రీ చరణ్ మాట్లాడుతూ.. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఇటీవల జరిగిన మహానాడు కార్యక్రమంలో పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించి మహానటుడు అయ్యారని ≫2

## సివిసిగా ప్రవీణ్ కుమార్

# బాధ్యతల స్వీకారం

**న్యూఢిల్లీ, మే 29:** కేంద్ర ప్రభుత్వపరిధిలోని విజిలెన్స్‌కమిషన్‌కు కొత్త కమిషనర్ నియామకం జరిగింది. ప్రవీణ్‌కుమార్ శ్రీవాస్తవ సోమవారం కేంద్ర విజిలెన్స్‌కమిషనర్‌గా పదవీప్రమాణం చేసారు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శ్రీవాస్తవచేత రాష్ట్రపతిభవన్‌లో నిరాడంబరంగా జరిగిన కార్యక్రమంలో ప్రమాణం చేయించారు. ప్రస్తుతం తాత్కాలిక సివిసిగానే వ్యవహారిస్తున్నారు. గత ఏడాది డిసెంబరునుంచి అప్పటి కమిషనర్ సురేష్ ఎన్‌పటేల్ పదవీ కాలం ముగియడంతో అప్పటి నుంచి సివిసి ఖాళీగానే ఉంది. చివరకుపూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీవాస్తవనే పూర్తిస్థాయి సివిసిగా నియమిస్తూ కేంద్ర ప్రభుత్వ నియామకాల కమిటీ ఆమోదం తెలిపింది.

1988 బ్యాచ్ రిటైర్డ్ ఐఎఎస్ అధికారి అయిన ప్రవీణ్ అసోం మేఘాలయ కేడర్‌కు చెందిన వారు. వివిధశాఖల్లో ఉన్నతస్థాయి కొలువుల్లో కొనసాగారు. తొలుత విజిలెన్స్‌కమిషనర్‌గా చేరిన శ్రీవాస్తవ తన హయాంలో కేంద్రానికి అనేక కీలక అంశాల్లో సేవలందించారు. ప్రపంచ వాణిజ్య సంస్థ వివాదాల పరంగా అప్పటి వాణిజ్య శాఖ ≫2

# న్యూఢిల్లీలో ఏపి స్విమ్మర్ల జైత్రయాత్ర

## 59 పతకాలు కైవశం



న్యూఢిల్లీలో జరిగిన సంయుక్త భారతీయ ఖేల్ ఫౌండేషన్ ఎస్‌బికెఎఫ్ 8వ జాతీయ ఈతల పోటీల్లో విజయఢంకా మోగించిన ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట స్విమ్మర్లు

**జగ్గయ్యపేట, మే 29, ప్రభాతవార్త :** దేశ రాజధాని న్యూఢిల్లీలో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ (డిఎస్ఎ) సభ్యులు విజయదుందుభి మోగించారు. న్యూఢిల్లీలో ఆదివారం జరిగిన జాతీయ స్థాయి ఈతల పోటీల్లో మరో చరిత్ర సృష్టిస్తూ జైత్రయాత్ర కొనసాగించారు. ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి 36 స్వర్ణపతకాలు, 19 రజిత పతకాలు, 4 కాంశ్య పతకాలతో మొత్తం 59 పతకాలను కొల్లగొట్టారు.

సంయుక్త భారతీయ ఖేల్ ఫౌండేషన్ (ఎస్‌బికెఎఫ్) 8వ జాతీయ ఈతల పోటీలను న్యూఢిల్లీలోని డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ స్విమ్మింగ్ పూల్ కాంప్లెక్స్‌లో ఆదివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈపోటీల్లో జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ (డిఎస్ఎ) స్విమ్మర్లు 8 మంది పురుషులు, 7గురు మహిళలు, 5గురు బాలురు, ఇరువురు బాలికలు మొత్తం 22 మంది పాల్గొన్నారు. అసోసియేషన్ (డిఎస్ఎ) వ్యవస్థాపకులు, కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు, లక్ష్మీ దంపతులు స్విమ్మర్లకు శిక్షణ ఇచ్చారు. ఐఎం, ఫ్రీ స్టైల్, బ్యాక్‌స్ట్రోక్, బటర్ ఫ్లై, బ్రెస్ట్‌స్ట్రోక్ 400, 200, 100, 50, 25 మీటర్ల విభాగంలో వయసుల వారీ కేటిగిరుల్లో వీరు తలపడ్డారు. కోచ్ పాండురంగారావు సోమవారం తెలిపిన వివరాల ప్రకారం పోటీల్లో గంజి మోహన్‌బాబు (75+) 2 పసిడి, 1 రజితం, దిడ్డి పాండురంగారావు (65+) 3 పసిడి, పి పాండురంగారావు (57+) కోచ్ 3 పసిడి, బి వన నాగలక్ష్మి (55+) 1 పసిడి, 2 రజితం, పి లక్ష్మి (51+) 3 పసిడి, పి రమాదేవి (45+) 3 రజితం, ఎం శోభా (45+) 2 పసిడి, 1 కాంశ్యం, ఎస్ ఆదిలక్ష్మి (40+) 3 పసిడి, కె సరితాదేవి (40+) 3 పసిడి, ఎం వినుషా (40+) 3 పసిడి, వై రామారావు (35+) 2 పసిడి, 1 రజితం, వి సురేష్ 1 పసిడి, డి జైతేజ్ అండర్ 23లో 2 పసిడి, 1 రజితం, సిజి దీపక్ అండర్ 23లో 2 పసిడి, 1 రజితం, డి సతీష్ అండర్ 23లో 2 పసిడి, 1 రజితం, ఏ తనిష్క అండర్ 14లో 1 పసిడి, 2 రజితం, జి మాధవ్ అండర్ 14లో 2 రజితం, 1 కాంశ్యం, కుశాల్ అండర్ 14లో 1 పసిడి, 1 కాంశ్యం, టిఎం చరణ్‌తేజ్ అండర్ 14లో 1 పసిడి, 1 రజితం, జి లోకేష్ అండర్ 14లో 2 రజితం, వి నాగార్జున అండర్ 11లో 2 రజితం, ఎం అనన్య లక్ష్మీ సాయి అండర్ 8లో 1 పసిడి పతకం సాధించారు.

విజేతలను ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్-చైర్మన్ తుమ్మల ప్రభాకర్, డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్, మేనేజ్ మెంట్ ఆర్గనైజర్ ఏ కళ్యాణ్, స్విమ్మర్స్ కో-ఆర్డినేటర్, సీనియర్ జర్నలిస్ట్ యలదండి శ్రీనివాసరావు, అధ్యాపకులు జల్లా తిరుపతిరావు, ఉపాధ్యాయుడు పర్చా లక్ష్మణరావు, న్యాయవాది ఆకుల స్వాతి-విజయ, మధిర, వైరా స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నర్సిరెడ్డి, చింతనిప్పు వెంకటయ్య, కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు సిఐ మోటపోతుల కిషోర్‌బాబు, అధ్యక్షులు పి పాండు రంగారావు, పూర్వ అధ్యక్షులు రాటకొండ శ్రీనివాసరావు, చెరుకూరి రమేష్, సీనియర్ స్విమ్మర్లు కొల్లి మార్షల్‌స్టాలిన్, డాక్టర్ సామినేని దీపక్‌కుమార్, పి చంద్రమౌళి, కుర్ర శ్రీనివాస్, చిట్యాల మోహన్ రావు, ఏ అయ్యప్ప, కృష్ణ, రాధాకృష్ణ తదితరులు అభినందనలు తెలిపారు.



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

# త్రిపురాంతకంలో ఘోర ప్రమాదం

## కారును ఢీకొన్న ఆర్టీసీ బస్సు

## ఐదుకు చేరిన మృతులు

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలంలోని జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ రోడ్డు ప్రమాదంలో మృతుల సంఖ్య సోమవారానికి ఐదుకు చేరింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు విజయవాడ నుంచి హిందూపురం వెళ్లేందుకు ప్రయాణికులతో బయలుదేరింది. అయితే అది త్రిపురాంతకం మండల కేంద్రానికి వెళ్లకుండా వెలుపల ఉన్న జాతీయ రహదారిపై వెళ్తుంది. అదే సమయంలో విజయవాడకి చెందిన కొందరు వ్యక్తులు అనంతపురం నుండి విజయవాడ కారులో బయలుదేరారు. విజయవాడ నుంచి వెళ్తున్న ఆర్టీసీ బస్సు, అనంతపురం నుంచి వెళ్తున్న కారు 544డి జాతీయ రహదారిపై ఉన్న ≫2

# కేంద్ర మంత్రులతో సిఎం విస్తృత చర్చలు

## రాష్ట్రానికి ఆర్థికంగా సహకరించాలని కోరిన సిఎం జగన్

**విజయవాడ,మే29,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి సిఎం మూడు రోజుల ఢిల్లీ పర్యటన ముగిసింది.ఆయన సోమవారం రాష్ట్రానికి బయలు దేరారు.ఈ నెల 26 సాయంత్రం ఢిల్లీ వెళ్లిన సిఎం జగన్ 28వ తేది రాత్రి పొద్దుపోయేవరకు బిజీబిజీగా గడిచింది. ఢిల్లీలో అడుగుపెట్టిన తొలిరోజునే ఆయన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలుసుకున్నారు. రాష్ట్రానికి రూ.10వేల కోట్లు పైగా రెవెన్యూలోటు నిధులను అందించినందుకు ఆయన ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఆమెతో జరిపిన భేటీలో రాష్ట్రానికి విభజన హక్కుల చట్టం పరిధిలో రావాల్సిన నిధులు, పోలవరానికి అత్యవసర నిధుల కేటాయింపు తదితరంశాలపై ప్రస్తావించారు. తొమ్మిదేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న అనేక ప్రాజెక్టుల నిర్మాణ సమస్యలు,నిధుల విడుదల తదితర అంశాలపై ఆయన కేంద్రమంత్రితో చర్చించారు. రాష్ట్రానికి ఆర్థికంగా సహకరించాలని కోరారు. మలి రోజున ఆయన ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన నీతిఆయోగ్ పాలకమండలి సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఆయన కీలకంగా. ప్రపంచ స్థాయిలో భారత ఉత్పత్తులు పోటీ పడాలంటే రవాణా వ్యయం కుడా గుర్తించదగిన రీతిలో తగ్గాల్సి వుందన్నారు.లాజిస్టిక్ రంగంలో వ్యయం తగ్గాలని కోరారు.దేశంలో సరుకు రవాణా కారిడార్,జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్రం చేస్తున్న వ్యయం ప్రశంసనీయమన్నారు.

ఎపిలో కుడా పోర్టు ఆధారిత రవాణా అభివృద్ధిపై దృష్టి పెట్టామన్నారు.పలు విషయాల్లో రాష్ట్రం అమలు చేస్తున్న కార్యక్రమాన్ని వివరించారు. ఆయన ప్రసంగానికి ప్రధాని మోడీను అభినందనలు లభించినట్లు సమాచారం. అదే రోజు సాయంత్రం సిఎం జగన్ కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షేకావత్‌ను కలుసుకున్నారు. పోలవరం నిర్మాణానికి తక్షణ సహాయంగా రూ.10వేల కోట్లు నిధుల కేటాయింపు, రావాల్సి బకాయిల విడుదల,ఇతర సాగునీటి పథకాల గురించి సిఎం జగన్ కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షేకావత్ చర్చించారు. నిన్న సిఎం జగన్ నూతన పార్లమెంటు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.రాత్రి కేంద్రహోంమంత్రి అమిత్‌షాతో బేటీ అయ్యారు.ఈ సమావేశంలో అమిత్‌షాతో సిఎం జగన్ రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు,విభజన చట్ట హామీలు అమలు. తెలంగాణా నుంచి రావాల్సిన డిస్కం బకాయిలు,పోర్టులు, కడప స్టీల్ ప్లాంట్‌కు నిధులు, విశాఖ ప్రైవేటీకరణ చర్యలు నిలుపుదల, రాష్ట్రానికి ప్రత్యేక హోదా తదితరంశాలపై చర్చించారు. వీటన్నింటికి సహకరించాలని విజ్ఞప్తి చేసారు. ఆయన నేడు రాష్ట్రానికి చేరుకున్నారు.



షార్ మీడియా సెంటర్‌లో రాకెట్ శాటిలైట్ నమూనాలు ప్రదర్శిస్తున్న ఇస్రో చైర్మన్ సోమనాథ్, శాస్త్రవేత్తలు

# కాల్వల అభివృద్ధికి చర్యలు

≫మాలన్ని నాడు,నేడు కార్యక్రమాల పరిధిలో నిర్వహిస్తున్నందున ప్రస్తుత స్థితిలో ఫోటోలు తీయాలి కాల్వలపై పార్కులు, పార్కింగ్ నిర్మాణానికి ముందుకు వచ్చే దాతల పేర్లతో వాటిని ఏర్పాటు చేయాలి.మిషన్ ఫర్ క్లీన్ కార్యక్రమాలను ముఖ్యమంత్రి కార్యాల అధికారి ఒకరు నిరంతరం పర్యవేక్షిస్తారన్నారు. అవసరాన్ని బట్టి ఈ అధికారి కావాల్సిన సహకారం అందజేస్తారన్నారు.సాలిడ్ వేస్ట్ కలెక్షన్, డిస్పోజల్‌పై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు.ప్లాస్టిక్ కవర్ల వినియోగం తగ్గించేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను అధికారులు రూపొందించాలన్నారు కాల్వల సుందరీకరణతో పాటుగా నదుల గట్లను ఆధునీకరించాలన్నారు, స్థలాభ్యత ఆధారంగాను దృష్టిలో ఉంచుకుని పర్యాటక ఆకర్షణీయంగా రూపొందించాలన్నారు. సాగుకు, మంచినీటికి స్వచ్ఛమైన నీటిని అందించడంతో పాటు కృష్ణా,గోదావరి నదులపై ఉన్న అన్ని నగర,గ్రామీణ ప్రాంతాల్లోని కాలువలను శుద్ది చేయడమే లక్ష్యంగా వున్నట్టున్నారు.కాలవల గట్లపై ప్రజలకు ఉపయోగపడే రీతిలో వాకింగ్ ట్రాకింగ్‌లు,పార్కులూ అభివృద్ది చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఇందుకు అవసరమైన మిషన్ ఏర్పాటు చేయాలన్నారు.ఇందులో వివిధ ప్రభుత్వ సంస్థలను భాగస్వామ్యం చేసే విధంగా మిషన్ రూపుదిద్దుకోవాలన్నారు. ఈ మిషన్‌కు చెందిన వెబ్‌సైటును ఇదే సమావేశంలో ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. కాల్వల కాలుష్యంపై అధికారులకు ఖచ్చితమైన దృష్టిని అధికారులు పెట్టాలన్నారు. 10 వేల కిలో మీటర్లు గోదావరి డెల్టా పరిధిలోని కాలువలు,9800ల కృష్ణా డెల్టా పరిధిలోని కాలువలున్నాయన్నారు.ముందుగా 1344 కిలో మీటర్లు,36 మేజరు కెనాల్స్‌లో పనులు చేపడతున్నట్లు అధికారులు సిఎంకు వివరించారు.కాల్వల సౌందర్యరీకరణ విషయంలో లైనింగ్‌లేని చోట గ్రీనింగ్ చేయాలన్నారు. కాల్వలకట్టలపై సిమెంట్ కాంక్రీటును వినియోగించకుండా పాత్‌వేలు రాళ్లతో ఏర్పాటు చేయాలన్నారు. అన్ని మున్సిపాలిటీలు ఈ కార్యక్రమంలో కాల్వకట్ల అభివృద్ధి,సుందరీకరణ భాగస్వామ్యం కావాలన్నారు.

# త్రిపురాంతకంలో ఘోర ప్రమాదం

≫ సివిల్ సప్లై గోడౌన్ వద్దకు వచ్చే సరికి అదుపు తప్పి ఒకదానితో ఒకటి ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారు నుజ్జు నుజ్జు కాగా అందులో ఉన్న ఆరు మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. అయితే ఈ ఘటన జరిగిన సమయంలో అక్కడికి అక్కడే ముగ్గురు మృతిచెందారు. మృతులు పిల్లి శ్రీను(28), పిల్లి చంద్రశేఖర్ (21), గ్రంధి వెంకట సాయి కుమార్(31) అక్కడికక్కడే మృతి చెందగా ఆర్‌కే రాజు (27) వినుకొండ వైద్యశాలకు వెళ్లిన తరువాత మృతి చెందాడు.ఆర్ భవాని శంకర్ వినుకొండ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. అతనితో పాటు వినుకొండ తరలించిన కోయని రాజు మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు. అయితే రాత్రి నుంచి చికిత్స పొందుతున్న కోయాని రాజు(32) సోమవారం మృతి చెందాడు. దీంతో మృతుల సంఖ్య 5 కి చేరింది. ఎస్సై వెంకట సైదులు అతని సిబ్బంది కొందరు ప్రయాణికులు సహాయంతో కారులో ఇరుక్కు పోయిన క్షతగాత్రులను బయటకు తీశారు. ఎస్సై వెంకట సైదులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# 'నావిక్' ప్రయోగం సక్సెస్

≫ సమాధానమిచ్చేశారు. ఇదిలావుంటే సోమవారం ఉదయం శాస్త్రవేత్తలు ముందుగా ప్రకటించినట్లే సరిగ్గా 10.42 గంటలకు షార్‌లోని రెండో లాంచ్ ప్యాడ్ నుంచి జీఎస్ఎల్‌వి సిరీస్‌లోని అతి పొడవు ఉన్న రాకెట్ నిప్పులు చెరుగుతూ నింగి వైపు దూసుకెళ్లింది. ప్రయోగ సమయంలో ఈ రాకెట్ 51.7 మీటర్ల పొడవు కలిగి ఉంది. 420 టన్నుల బరువు ఉన్న మూడు దశల రాకెట్‌లో మొదటి ఘన ఇంధన దశ ఎస్ 139 సక్రమంగా మండి నిటారుగా పైకి ఎగిరింది. ఆ తర్వాత బూస్టర్లు 40 టన్నుల బరువు ఉన్న నాలుగు ద్రవ ఇంధన స్ట్రాపాన్ బూస్టర్లు మండుకొని అత్యంత వేగంగా రాకెట్‌ను అంతరిక్షంలోకి తీసుకెళ్లాయి. 40 టన్నుల బరువు ఉన్న రెండవ ద్రవ ఇంధన దశ కూడా సక్రమంగా నడిచి గమ్యస్థానం వైపు రాకెట్ పయనించింది. అయితే ఆ తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలు కొంతకాలంగా కొరకరాని కొయ్యగా మారిన క్రయో ఇంధన దశ అయిపోయింది. షార్‌లోని మిషన్ కంట్రోల్ సెంటర్‌లో ఇస్రో ఛీఫ్‌తో సహా పలువురు శాస్త్రవేత్తలు ఈ దశ పయనాన్ని ఊపిరి బిగబట్టి వీక్షించారు. మొత్తంమీద రాకెట్‌ను ప్రయోగించిన అనంతరం 18 నిమిషాల 45 సెకన్లకు భారత నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌వీఎస్ 01ని ఈ రాకెట్ భూమికి తక్కువదూరంలోని 170 కిలోమీటర్ల (పెరిజీ) వద్ద క్షేమంగా విడిచిపెట్టింది. అప్పటికి రాకెట్ వేగం సెకనుకి 9 వేల 750 మీటర్లుగా ఉంది. ఉపగ్రహం అంతరిక్షంలో చేరిన దృశ్యాలను వీడియో తెరల మీద చూసిన శాస్త్రవేత్తలు, షార్‌లో ఈ ప్రయోగాన్ని వీక్షించిన ఐదువేల మంది సందర్శకులు, మీడియా సెంటర్‌లోని ప్రతినిధులు ఒక్కసారిగా చప్పట్లు చరుస్తూ తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.

**ఇతర దేశాల వ్యవస్థలతో కలిసి నావిగేషన్ సేవలు**

సోమవారం అంతరిక్ష కక్ష్యను చేరిన 2232 కిలోల బరువు ఉన్న మన నావిగేషన్ ఉపగ్రహం ఇప్పటిదాకా ప్రయోగించిన నావిక్ ఉపగ్రహాల్లో అతిపెద్దది. ఈ ఉపగ్రహం బరువు ఎక్కువ కావడంతో జీఎస్ఎల్‌వి రాకెట్ ద్వారా మాత్రమే ప్రయోగించాల్సి వచ్చింది. అయితే బరువు ఎక్కువైనప్పటికీ ఈ ఉపగ్రహంలో ఎల్1 అనే సాంకేతిక వ్యవస్థను మెరుగుపరచడం ప్రత్యేకత. ఈ ఫ్రీక్వెన్సీ వల్ల ఇప్పటికే వినియోగంలో ఉన్న ఇతర దేశాల జీపీఎస్ వ్యవస్థలను అనుసంధానం చేసుకొని ఇది భారతదేశానికి సేవలందిస్తుందని శాటిలైట్ డైరెక్టర్ ఆయిన మన తెలుగు శాస్త్రవేత్త కోట వెంకటసత్య భాస్కర్ తెలిపారు. 12 సంవత్సరాల పాటు ఈ ఉపగ్రహం అంతరిక్షం నుంచి భారత్‌కు సేవలందిస్తుంది. నావిక్ ఉపగ్రహాలు మరిన్ని ప్రయోగిస్తామని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. ఇప్పటికే వినియోగంలో ఉన్న వాటితో సోమవారం ప్రయోగించిన తాజా ఉపగ్రహం చేరుతుందని, అయితే మరో నాలుగు ఉపగ్రహాలను శ్రీహరికోట నుంచి ప్రతి ఆరు నెలలకోసారి ప్రయోగించాలని లక్ష్యం పెట్టుకున్నామన్నారు. నావిక్ వ్యవస్థ భవిష్యత్ అవసరాలకు, ముఖ్యంగా వాహన దారులకు ఇంకా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా జీఎస్ఎల్‌వి రాకెట్ల వైఫల్యాల తర్వాత తమకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సంపూర్ణ సహకారం మరువలేనిదని ఇస్రో ఛీఫ్ చెప్పారు. షార్‌లో త్వరలో జరగనున్న వివిధ ప్రయోగాల గురించి కూడా ఆయన చెప్పా. ముఖ్యంగా గగన్‌యాన్ ప్రయోగానికి సంబంధించి శ్రీహరికోట మేజర్ రోల్ పోషించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. షార్‌లో ఈ ఏడాది నాలుగు నెలల్లో నాలుగు విభిన్న తరహా రాకెట్లను శ్రీహరికోట నుంచి విజయవంతంగా ప్రయోగించామని, ఇందుకు సంబంధించి లాంచ్ ఆథరైజేషన్ బోర్డు ఛైర్మన్, షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్‌తో పాటు ఇతర శాస్త్రవేత్తలు, అధికారులను అభినందించారు. వచ్చే ఏడాది గగన్‌యాన్‌కు సంబంధించిన వ్యోమగాములు లేకుండా పంపించే మానవ రహిత ప్రయోగం కూడా శ్రీహరికోట నుంచి ఉంటుందని సోమనాథ్ స్పష్టం చేశారు.

**మండే ఎండలో రాకెట్ ప్రయోగ వీక్షణ**

శ్రీహరికోటలోని విజిటర్స్ గ్యాలరీలో సోమవారం ఎండలో వీక్షకులు ఇబ్బందిపడ్డారు. ఐదువేలమందికి పైగా సందర్శకులు రాకెట్ ప్రయోగాన్ని వీక్షించడానికి ఆన్‌లైన్‌ద్వారా పేర్లు నమోదుచేసుకున్నారు. అయితే ఉదయం పెద్దగా జనసందడి కనిపించలేదు. రాకెట్ ప్రయోగసమయానికి వాహనాలు బారులుతీరాయి. రాకెట్ ప్రయోగాన్ని చూశామనేఆనందం కన్నా ఎండ తట్టుకోలేక ఎక్కువమంది వాహన దారులు తిరిగి వెళ్లిపోయారు.

## నావిక్ ఉపగ్రహ రూపకర్త మన కాకినాడ భాస్కర్

≫ భాస్కర్ శాటిలైట్ డైరెక్టర్. ఈ ఉపగ్రహం సైతం అత్యంత ఉపయోగకరమైనది. తూర్పుగోదావరి జిల్లా కాకినాడకు చెందిన కోట గణపతిరావు, సుబ్బలక్ష్మిల కుమారుడు భాస్కర్ దుర్గాపూర్‌లోని ఎన్ఐటిలో విద్యాభ్యాసం చేశారు. బిట్స్ పిలానిలోనూ ఆయన ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ కోర్సులో ఉత్తీర్ణులయ్యారు. ఆయన తండ్రి గణపతిరావు సైతం ఇస్రోలో ఉద్యోగిగా పనిచేసి మంచి పేరు సంపాదించుకున్నారు. ప్రస్తుతం బెంగళూరులోని యుఆర్‌రావు శాటిలైట్ సెంటర్‌లో శాస్త్రవేత్తగా ఉంటూ కీలకమైన నావిక్ ఉపగ్రహానికి డైరెక్టర్‌గా వ్యవహరించారు. తనకు సహకరించిన ఛైర్మన్ సోమనాథ్‌తో పాటు సహచర శాస్త్రవేత్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



సోమవారం కొత్త సివిసి ప్రవీణ్‌కుమార్ బాధ్యతల స్వీకారానికి హాజరైన రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోదీ

# సివిసిగా ప్రవీణ్ కుమార్ బాధ్యతల స్వీకారం

≫డిప్యూటీ కార్యదర్శి డైరెక్టర్ హోదాలో సేవ లందించారు. రైట్స్‌లో ఛీఫ్ విజిలెన్స్ అధికారిగా పనిచేసారు. జెఎన్ఎన్‌యుఆర్ఎంలో మిషన్ డైరెక్టర్‌గా కూడా వ్యవహరించారు. హోంశాఖలో అదనపు కార్యదర్శి, ప్రత్యేకకార్యదర్శిగాపనిచేసిన శ్రీవాస్తవ ఐపిఎస్, కేంద్ర సాయుధ పోలీస్ బల గాలనియామకాలు, కేంద్రపాలిత ప్రాంతాల వ్యవహారాలను పర్యవేక్షించారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమంలో ప్రధానిమోదీ ఉపరాష్ట్రపతి జగదీప్‌ధంకర్ ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

# జూన్ 7న కేబినెట్ భేటీ

**విజయవాడ,మే29,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం జూన్ నెల 7న జరుగనున్నది. సిఎం జగన్ అధ్యక్షతన సచివాలయంలో మంత్రివర్గ సమావేశ ప్రాంగణంలో ఉదయం 11గంటల ప్రాంతంలో ఈ సమావేశం జరుగుతుంది. రాష్ట్రంలో పలు సంక్షేమ కార్యక్రమాల అమలు,అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ తదితరఅంశాలపై మంత్రిమండలి నిర్ణయం తీసుకుంటుంది. రాష్ట్ర సంక్షేమం కోసం కొన్ని ప్రత్యేక సంక్షేమ పథకాలను అమలు తీసుకు నేందుకు ప్రభుత్వం తీసుకునే పలు నిర్ణయాలపై మంత్రి వర్గం చర్చిస్తుంది.మంత్రివర్గ సమావేశ నేపథ్యంలో ఆయా కీలక సంక్షేమ శాఖలను ప్రగతి నివేదికను పంపించాలని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ఆదేశాలు జారీ చేసారు.ఆయా ప్రభుత్వ యంత్రాం గాలు నుంచి వచ్చే అంశాల ఆధారంగా మంత్రివర్గంలో చర్చ జరిగే అవకాశం ఉంది.

## రఘునందన్‌రావుపై రూ.1000 కోట్ల పరువు నష్టం దావా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మే29:** దుబ్బాక బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు ఐఆర్‌బి సంస్థ లీగల్ నోటీసు పంపింది. ఔటర్ రింగ్ రోడ్డు కాంట్రాక్టుల్లో అవకతవకలు జరిగాయంటూ తప్పుడు ఆరోపణలు చేసినందు వల్ల తమకు పరువు నష్టం జరిగిందని, దీనికి గానూ ఆయనపై ఐఆర్‌బి సంస్థ రూ.1000 కోట్ల పరువు నష్టం దావా వేసింది.

ఈ మేరకు సోమవారం సాయంత్రం ఆయనకు లీగల్ నోటీసులు పంపింది. ఔటర్ రింగ్ రోడ్డు నిర్వహణ కాంట్రాక్టును ఐఆర్‌బి సంస్థకు హెచ్ఎండిఏ ఇచ్చింది. 30 ఏళ్ల పాటు లీజుకు ఇచ్చింది. అయితే ఔటర్ రింగ్ రోడ్ నిర్వహణ లీజును ఐఆర్‌బికి కేటాయించడంలో అవకతవకలు చోటు చేసుకున్నాయని, ఐఆర్‌బి సంస్థ బ్లాక్ లీస్టులో ఉందని, రఘునందన్‌రావు పలుమార్లు బహిరంగంగా ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా ఐఆర్‌బి సంస్థకు ఓఆర్ఆర్ లీజును 30 ఏళ్లు ఇచ్చిందని, దీని వల్ల లక్ష కోట్ల నష్టం జరిగిందని రఘునందన్‌రావు ఆరోపించారు. ఈ విషయమై ఓఆర్‌బి సంస్థ స్పందిస్తూ రఘునందన్‌రావు చేసిన వ్యాఖ్యల వల్ల తమకు పరువు నష్టం జరిగిందంటూ లీగల్ నోటీసు పంపింది. ఈ సందర్భంగా ఆయనపై రూ. వెయ్యి కోట్లకు పరువు నష్టం దావా వేసింది. దీనిపై రఘునందన్‌రావు స్పందిస్తూ లీగల్ నోటీసులపై లీగల్‌గానే ఎదుర్కుంటామని తెలిపారు. న్యాయపోరాటం చేస్తామని, దీనికి సంబంధించిన ఆధారాలు కోర్టుకు సమర్పిస్తామని తెలిపారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:29/05/23

DAY - SINGAM SERIES Dr No:189
1st Prize Rs.100000/- 247497
2nd Prize Rs.7000/- 57520
3rd Prize Rs.3500/-
12547 19757 32098 43116 44036
49645 65852 77514 84300 90403
4th Prize Rs.200/-
0088 0231 0868 1736 2507 3524 4398
5772 6150 9074
5th Prize Rs.100/-
0040 0086 1722 5046 5490 6477 7193
7833 8803 9523
6th Prize Rs.50/-
0038 1966 3225 4823 6054 7428 8642
0377 2056 3248 4824 6170 7431 8907
0434 2426 3316 4911 6214 7513 8949
0827 2519 3380 4954 6274 7583 9293
0945 2536 3390 5141 6290 7597 9362
1022 2597 3743 5200 6552 7602 9453
1026 2773 3916 5425 6733 7758 9579
1330 2803 3969 5435 6971 7848 9803
1343 2823 4135 5496 7011 7864 9820
1528 2866 4234 5555 7054 7965 9871
1541 2927 4462 5632 7081 8113
1638 3008 4499 5890 7116 8117
1725 3031 4552 5904 7255 8145
1755 3103 4669 5942 7341 8315
1950 3118 4751 5955 7347 8456

DAY - KUIL SERIES Dr No:189
1st Prize Rs.100000/- 137724
2nd Prize Rs.7000/- 96911
3rd Prize Rs.3500/-
01795 15341 15476 33995 53182
55344 58351 88523 91739 98443
4th Prize Rs.200/-
0797 1126 1232 1645 3484 4593 5263
5526 8223 8495
5th Prize Rs.100/-
0950 3139 4957 6041 6689 6925 7118
7258 7365 8701
6th Prize Rs.50/-
0032 1638 3619 5062 6565 8139 9489
0305 1920 3768 5142 6631 8174 9501
0461 2039 3818 5199 6645 8272 9537
0508 2059 4003 5247 6751 8398 9547
0718 2207 4259 5422 6770 8464 9550
0791 2211 4306 5559 7035 8539 9591
0823 2578 4324 5563 7133 8574 9666
0986 2641 4400 5627 7222 8657 9713
0992 2678 4479 5913 7247 8672 9899
1190 2853 4574 5943 7395 8845 9922
1195 2922 4602 6147 7507 8999
1265 2980 4603 6171 7756 9026
1355 3305 4630 6202 7915 9256
1372 3520 4658 6245 7977 9262
1373 3573 4778 6428 8025 9479

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:29/05/23

DAY - ROSA SERIES Dr No:189
1st Prize Rs.100000/- 281359
2nd Prize Rs.7000/- 13462
3rd Prize Rs.3500/-
03564 04798 23538 42755 49161
49983 66962 76342 82104 98079
4th Prize Rs.200/-
0098 0352 1923 2156 4513 4785 5460
7105 7391 7756
5th Prize Rs.100/-
0972 1219 1792 2050 2791 4642 6354
6649 9513 9719
6th Prize Rs.50/-
0102 1591 2792 4271 6317 7614 9009
0125 1662 2959 4296 6464 7616 9132
0137 1714 3155 4373 6498 7627 9286
0166 1742 3177 4637 6903 7628 9312
0257 1828 3217 4866 7055 7737 9444
0426 1840 3259 5098 7128 7959 9597
0473 1946 3417 5262 7170 8076 9809
0489 1972 3454 5550 7189 8108 9846
0523 2083 3455 5565 7228 8109 9881
0786 2123 3683 5707 7246 8416 9899
1054 2251 3770 5718 7361 8606
1180 2522 3784 5735 7367 8847
1261 2615 3996 5885 7376 8924
1395 2679 4073 5886 7412 8960
1553 2715 4264 6237 7592 8996

DAY - DEAR SERIES Dr No:189
1st Prize Rs.100000/- 532186
2nd Prize Rs.7000/- 22916
3rd Prize Rs.3500/-
14561 24580 25586 32303 41042
48199 61822 71965 75783 89977
4th Prize Rs.200/-
2705 3826 3828 4889 5408 5703 6726
8745 9468 9723
5th Prize Rs.100/-
0843 2368 2631 3187 3544 3550 5072
5815 7692 9821
6th Prize Rs.50/-
0098 1573 3239 4512 6445 7738 8721
0145 1609 3259 4620 6700 7792 8761
0159 1662 3501 4694 6839 7889 8771
0193 1949 3526 4843 7108 7973 8824
0260 1957 3533 5132 7210 8012 9128
0300 1978 3688 5452 7259 8029 9374
0373 2297 3694 5459 7292 8174 9641
0438 2310 3861 5640 7315 8191 9774
0737 2445 4011 5802 7354 8222 9809
0763 2602 4044 5895 7375 8272 9925
0791 2652 4114 5964 7428 8365
0914 2920 4197 6119 7441 8374
0915 2984 4223 6325 7481 8387
0952 3095 4281 6381 7597 8505
1282 3204 4497 6393 7730 8614

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:29/05/23

DAY - THANGAM SERIES Dr No:189
1st Prize Rs.100000/- 189845
2nd Prize Rs.7000/- 27212
3rd Prize Rs.3500/-
05968 08839 10911 12253 41096
41930 74592 78515 79474 93964
4th Prize Rs.200/-
0373 1229 3149 3307 4947 6724 7931
8220 8759 8778
5th Prize Rs.100/-
1551 1565 1788 1864 4081 4312 4670
5409 5579 7058
6th Prize Rs.50/-
0064 0854 3009 4257 5665 7518 8952
0085 0884 3049 4368 5747 7873 8953
0092 0961 3147 4431 5912 8079 9127
0106 1081 3239 4483 6044 8131 9223
0117 1244 3254 4585 6193 8175 9444
0251 1367 3364 4815 6301 8318 9642
0336 1626 3381 4846 6320 8333 9652
0362 1639 3503 4901 6322 8417 9827
0386 1673 3535 4923 6336 8471 9834
0398 2320 3553 5022 6447 8479 9904
0526 2517 3675 5057 6542 8738
0662 2633 3697 5270 6870 8748
0746 2773 3888 5279 6990 8807
0768 2939 3970 5291 7413 8833
0804 2948 3983 5489 7433 8910

DAY - VAIRAM SERIES Dr No:48
1st Prize Rs.50000/- 624863
2nd Prize Rs.7000/- 49873
3rd Prize Rs.3500/-
05626 18619 26065 27161 36395
37210 83506 84482 84957 90961
4th Prize Rs.200/-
0718 2648 2911 3152 3300 3901 5364
6521 8248 8282
5th Prize Rs.100/-
1790 1982 3558 4207 4532 4809 5383
9033 9247 9271
6th Prize Rs.50/-
0017 1405 2784 3741 4978 6701 8748
0024 1470 2803 3749 4998 6789 8816
0182 1618 2857 3819 5003 6821 8956
0328 1988 2877 3937 5084 6938 9034
0330 2016 3105 3971 5135 6950 9047
0407 2105 3185 3976 5223 7351 9053
0726 2121 3217 4157 5246 7387 9080
0793 2208 3256 4172 5336 7493 9593
0880 2235 3292 4215 5357 7612 9870
0970 2259 3401 4360 5418 8166 9994
1084 2280 3526 4363 5895 8202
1091 2375 3586 4436 6136 8249
1121 2503 3608 4774 6373 8533
1216 2513 3666 4920 6603 8562
1307 2546 3732 4963 6635 8576

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:29/05/23

DAY - NALLANERAM SERIES Dr No:189
1st Prize Rs.50000/- 482981
2nd Prize Rs.7000/- 92436
3rd Prize Rs.3500/-
04698 19891 21236 40503 55291
55898 55996 57410 81478 88334
4th Prize Rs.200/-
1176 1226 1238 3099 6050 6853 7708
7774 8149 9805
5th Prize Rs.100/-
1056 1154 3599 4037 4128 4469 4812
5015 5517 6541
6th Prize Rs.50/-
0103 1764 3259 4000 5736 7323 8642
0119 1846 3285 4205 5819 7631 8687
0139 1888 3307 4647 5829 7722 9000
0244 1923 3399 4693 5894 7791 9185
0404 1938 3474 4752 5905 7937 9256
0679 1949 3595 4760 5944 7944 9434
0699 2267 3674 4907 6075 7976 9493
0743 2281 3712 4940 6230 8011 9884
0784 2371 3758 5071 6503 8060 9892
0845 2375 3761 5143 6569 8109 9930
1264 2392 3828 5228 6606 8120
1583 2631 3832 5319 6657 8122
1675 3005 3949 5393 6681 8351
1680 3078 3974 5395 6848 8355
1703 3214 3983 5516 7013 8559

DAY - MANI SERIES Dr No:48
1st Prize Rs.50000/- 846573
2nd Prize Rs.7000/- 93209
3rd Prize Rs.3500/-
11234 17185 24623 35589 52084
58683 60100 67605 73362 83811
4th Prize Rs.200/-
0261 1764 4244 4970 6296 8096 8200
8236 8946 9302
5th Prize Rs.100/-
0690 1222 1228 2722 4213 5510 6149
6325 7157 9969
6th Prize Rs.50/-
0058 2187 3550 4503 5872 7175 8487
0330 2262 3561 4665 6010 7523 8785
0543 2302 3617 4667 6094 7546 9050
0765 2338 3755 4727 6224 7655 9109
0870 2525 3786 4887 6236 7684 9118
0933 2672 3802 4983 6743 7831 9130
0993 2712 4064 5002 6809 7920 9262
1152 2842 4067 5027 6840 8002 9435
1185 3060 4127 5083 6857 8116 9773
1397 3156 4142 5205 6871 8258 9827
1524 3404 4166 5228 6892 8284
1680 3419 4193 5336 6905 8288
1962 3423 4348 5494 6918 8309
1975 3431 4391 5639 6970 8311
2051 3436 4471 5868 7106 8423

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:29/05/23

DAY - KUMARAN SERIES Dr No:189
1st Prize Rs.50000/- 427720
2nd Prize Rs.7000/- 22102
3rd Prize Rs.3500/-
23465 24577 33253 40816 42677
54238 56823 63422 85200 90612
4th Prize Rs.200/-
0717 1311 1584 1737 1892 3169 4119
6372 6715 8657
5th Prize Rs.100/-
0074 1441 1710 4925 7520 8568 8860
9009 9487 9916
6th Prize Rs.50/-
0026 1541 3054 4902 6582 7608 8909
0043 1565 3380 5261 6863 7639 9038
0393 1586 3625 5437 6940 7644 9519
0403 1938 3701 5514 6956 7971 9635
0463 2066 3791 5618 7013 7990 9638
0472 2072 3822 5624 7025 8078 9691
0817 2347 3832 5830 7065 8094 9714
0867 2391 3895 5854 7084 8291 9804
0900 2708 4061 5909 7186 8295 9829
0976 2747 4143 5941 7233 8399 9900
0993 2803 4200 6191 7325 8451
1093 2901 4253 6205 7366 8501
1338 2931 4558 6268 7386 8642
1428 2935 4671 6309 7416 8680
1498 3022 4770 6388 7473 8771

DAY - VISHNU SERIES Dr No:189
1st Prize Rs.50000/- 546631
2nd Prize Rs.7000/- 36654
3rd Prize Rs.3500/-
05657 06401 09507 27155 36377
39972 59140 64806 65090 89173
4th Prize Rs.200/-
0354 0383 0904 1298 2074 3166 4170
5359 7541 9556
5th Prize Rs.100/-
1029 1056 3151 3334 4055 4216 4438
7246 9547 9796
6th Prize Rs.50/-
0071 1833 3501 4885 6015 7762 9327
0147 1927 3559 4945 6373 7809 9440
0164 1929 3615 5002 6470 7991 9514
0217 2203 3695 5088 6708 8120 9576
0455 2243 3728 5106 7050 8338 9605
0540 2742 3845 5115 7072 8433 9625
0610 2797 3926 5166 7092 8600 9632
0698 2844 4075 5368 7261 8642 9683
1009 3025 4085 5386 7292 8819 9697
1069 3152 4126 5449 7376 8846 9960
1258 3164 4208 5575 7469 8855
1270 3186 4582 5638 7534 8906
1550 3266 4663 5696 7562 8961
1753 3329 4738 5720 7662 8976
1780 3447 4780 5784 7716 9006

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:29/05/23

DAY - SWARNALAXMI SERIES Dr No:189
1st Prize Rs.50000/- 831842
2nd Prize Rs.7000/- 86105
3rd Prize Rs.3500/-
18713 29414 31236 42300 42920
53529 64210 75420 86663 97822
4th Prize Rs.200/-
0014 0257 1137 1256 2247 2986 4972
6382 9886 9891
5th Prize Rs.100/-
1953 3857 4467 6032 8147 8340 8757
8942 9230 9250
6th Prize Rs.50/-
0050 1439 2784 4366 6934 7774 8995
0112 1489 2897 4376 6948 7803 9017
0408 1529 2940 5081 7068 7805 9058
0445 1604 2961 5177 7084 7914 9135
0685 1657 3051 5666 7089 7918 9199
0829 1913 3093 5939 7101 8131 9280
0913 1922 3215 6106 7343 8135 9541
1000 2075 3228 6270 7358 8159 9571
1006 2105 3264 6351 7380 8503 9801
1114 2110 3436 6444 7400 8644 9976
1230 2218 3520 6462 7406 8756
1241 2301 3674 6595 7457 8776
1245 2401 3804 6679 7475 8792
1310 2411 3968 6686 7533 8796
1371 2515 4139 6796 7556 8806

DAY - LION SERIES Dr No:48
1st Prize Rs.50000/- 417613
2nd Prize Rs.7000/- 96863
3rd Prize Rs.3500/-
17355 17989 28207 39124 39877
41733 52502 52968 74274 85510
4th Prize Rs.200/-
0822 1319 1879 5030 5993 6897 7914
8135 8205 9214
5th Prize Rs.100/-
0996 3610 3942 4714 5314 6806 7297
7846 8050 8329
6th Prize Rs.50/-
0059 2280 3622 4620 6147 7596 9501
0068 2386 3688 4629 6156 7658 9511
0123 2469 3712 4669 6258 7820 9588
0273 2603 3748 4686 6276 7883 9674
0295 2772 3790 4911 6349 8004 9678
0620 2946 3865 4932 6424 8543 9683
0728 3015 3868 5282 6516 8682 9737
1024 3022 4000 5347 6802 8749 9890
1084 3026 4112 5448 6888 8877 9915
1150 3062 4121 5534 7306 8983 9998
1260 3186 4261 5595 7313 9066
1277 3251 4297 5682 7319 9174
1443 3312 4457 5996 7332 9293
1459 3574 4612 6016 7383 9349
1929 3592 4617 6090 7482 9491

## టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంలో
# మరో ఐదుగురి అరెస్టు

### బ్లూ టూత్ సహాయంతో ఎఇఇ పరీక్ష రాసిన ముగ్గురు అభ్యర్థులు

**హైదరాబాద్, మే 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో మరో ఐదుగురు అరెస్టయ్యారు. దీంతో ఈ కేసులో అరెస్టయిన వారి సంఖ్య 48కి చేరింది. ఈ కేసులో ఇప్పటి వరకు 43 మంది అరెస్టవగా తాజాగా ఎఇఇ పరీక్ష ప్రశ్నా పత్రం లీకేజి కేసుకు సంబంధించి మ రో ఐదుగురు అరెస్టయ్యారు. వీరిలో నలుగురు ఏఈఈ పరీక్ష రాసిన అభ్యర్థులు కాగా ఒక వ్యక్తి మధ్యవర్తిగా వున్నాడు. అరెస్టయిన వారిలో ఆదివారం రాత్రి విప్రో సంస్థ అసిస్టెంట్ మేనేజర్ నర్సింగ్‌రావు వుండగా సోమవారం నాడు నరేష్, ప్రశాంత్, మహేష్‌లు పట్టుబడ్డారు. ఈ నలుగురు ఏఈఈ పరీక్ష రాసిన వారు కావడం గమనార్హం. ఈ స్కాంలో మొదట అరెస్టయిన టిఎస్‌పిఎస్‌సి ఉద్యోగి ప్రవీణ్ నుంచి నర్సింగ్ రావు ఎఇఇ పరీక్ష ప్రశ్నా పత్రం కొనుగోలు చేసి పరీక్ష రాయడంతో పాటు మంచి మార్కులు సాధించాడని తేలింది. ఇదే సమయంలో నరేష్, ప్రశాంత్, మహేష్‌లు వరంగల్‌లో విద్యుత్ విభాగం డిఈ రమేష్ నుంచి ప్రశ్నా పత్రాన్ని ఖరీదు చేసినట్లు తే లింది. ఈ ముగ్గురు పరీక్షా కేంద్రంలో బ్లూ ట్రూత్ వాడి సమాధానాలు రాసినట్లు తేలింది. ఈ ముగ్గురికి శ్రీను అనే మధ్యవర్తి ఏఈఈ పరీక్ష ప్రశ్నా పత్రం అందించగా అతన్ని కూడా అరెస్టు చేశారు. దీంతో రెండు రోజుల వ్యవధిలో ఈ స్కాంకు సంబంధించి ఐదుగురు అరెస్టయినట్లయ్యింది. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ వ్యవహారం వెలుగు లోకి రాకముందు జరిగిన నాలుగు పరీక్షల్లో టాపర్లుగా నిలిచిన వారిని వరుసగా విచారిస్తున్న సిట్ అధికారులు ఇందులో భాగంగా నర్సింగ్‌రావు సహా మిగతా ముగ్గురి ని విచారించగా వారు తన నేరాన్ని అంగీరికరించారు. కాగా ఐదుగురు నిందితులను చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా ఈ కేసులో వరంగల్‌లో విద్యుత్ శాఖ డి ఈగా వున్న రమేష్ కూడా సిట్ అధికారుల అదుపులో వున్నట్లు సమాచారం. అతన్ని సిట్ అధికారులు విచారిస్తున్నట్లు తెలిసింది. ఇతను ఎంత మందికి ఎఇఇ పరీక్ష కు సంబంధించిన ప్రశ్నా పత్రాన్ని అమ్మాడనే విషయమై ఆరా తీయసాగారు.

# రాష్ట్రంలో నిలిచిపోయిన రిజిస్ట్రేషన్‌లు

**విజయవాడ,మే29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సోమవారం మధ్యాహ్నం నుంచి పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు ఆకస్మికంగా నిలిచిపోయాయి.సాంకేతిక కారణాలు ఏర్పడటం ఈ సమస్య చోటు చేసుకుంది.జూన్ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూముల విలువలు భారీగా పెరుగుతున్నారు. దీంతో రిజిస్ట్రేషన్ చార్జీలు గణనీయంగా పెరుగుతున్నాయి.దాంతో గత వారం రోజుల నుంచి భూముల రిజిస్ట్రేషన్‌లు కోసం క్రయ,విక్రయదారులు పెద్ద సంఖ్యలోనే సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు చేరుకుంటున్నారు.దాదాపు ఇన్ని రోజులుగా రాత్రి పొద్దుపోయినా పలు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలు కొనసాగుతున్నాయి.ఇందులోనే ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ సేవలు భారీగానే జరుగుతున్నాయి.ఈ నేపథ్యంలో నెలాఖరు ఇంకా మూడు రోజులే ఉండటంతో రాష్ట్రంలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు బీజీబీజీగా ఉన్నాయి.భూములు క్రయ,విక్రయదారులు ఆయా రిజిస్ట్రేషన్ కార్యాలయాలు రద్దీగా కన్పించాయి. ఈ క్రమంలో నేటి మధ్యాహ్నం 12గంటల తరువాత సర్వర్ సమస్యతో ఏపీలో 295 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిలిచిపోయాయి.దీంతో క్రయవిక్రయదారులు భూములు రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో తీవ్ర ఆందోళనకు గురయ్యారు.విజయవాడ,గుంటూరుతో సహా పలు నగరాలు,పట్టణాల్లో ఈ సమస్య తలెత్తింది.ఈ సమస్యను పరిష్కరించి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌లు పునరుద్దరించేందుకు సంబంధిత శాఖాధికారులు ప్రయత్నాలు ప్రారంభించారు. అవసరతను సాంకేతిక సమస్య పరిష్కారమైతే, ఈ రోజు వీలునుబట్టి రాత్రి వరకు రిజిస్ట్రేషన్లు కొనసాగిస్తామని పలు ఎస్ఆర్వో అధికారులు తెలిపారు.

# మరిన్ని సీట్లతో పవర్‌లోకి

≫విమర్శించారు. సంక్షేమ పథకాలు ప్రజలకు ఇస్తే.. ఆంధ్ర శ్రీలంకగా తయారవుతుందని చెప్పిన చంద్రబాబు మళ్లీ ఇప్పుడు టిడిపి అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ప్రకటించి మరోసారి మోసం చేసేందుకు సిద్ధమవుతున్నారని, ప్రజలు నమ్మవద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. జడ్పి చైర్మన్ గిరిజమ్మ మాట్లాడుతూ.. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల వారికి, కులాల వారికి పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ పథకాలు అందించారని గుర్తు చేశారు. తాడిపత్రి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పెద్దారెడ్డి పాదయాత్ర చేయడం విశేషయం అన్నారు. గుంతకల్లు ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు హామీలు నమ్మేస్థితిలో ప్రజలు లేరన్నారు. బాబు వస్తే జాబు వస్తుందని, మహిళలకు బంగారం ఇంటికి నడుచుకుంటూ వస్తుందని హామీలు ఇచ్చి మోసం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, రాష్ట్ర రజకాభివృద్ధి సంస్థ చైర్మన్ మీసాల రంగన్న, వైఎస్సార్సీ నాయకులు ఎరిస్వామిరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, ఆలూరు రామేశ్వర్‌రెడ్డి, వెంకటరెడ్డిపల్లి పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**30-5-2023 మంగళవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తె రోహిణి
దశమి ఉ.09-51; హస్త తె.3-33
వర్జ్యం ఉ.10-52 ల 12-34
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**వృషభం:** భోజన సౌఖ్యం. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**మిథునం:** ఆరోగ్య సమస్యలుంటాయి. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**కర్కాటకం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. విద్యార్థులకు విజయం.

**సింహం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు.

**కన్య:** వాహన యోగం. దంపతుల మధ్య మనస్పర్థలు తొలగుతాయి.

**తుల:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

**వృశ్చికం:** కుటుంబ గౌరవం పెరుగుతుంది. ప్రముఖులను సందర్శిస్తారు.

**ధనుస్సు:** శారీరక శ్రమ అధికం. దంపతుల మధ్య మనస్పర్థలకు ఆస్కారం.

**మకరం:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. ఉద్యోగులకు సామాన్యం.

**కుంభం:** కోర్టు వ్యవహారాలు వాయిదా. వ్యాపారులకు సమస్యలు.

**మీనం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ప్రమాదకరంగా మారిన మొదటి ఘాట్

## ●తిరుమల మార్గంలో నియంత్రణ లేని వేగం ●మలుపుల్లో అవగాహన లేక ప్రమాదాలు





**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సుడులు తిరిగే మలుపులు...ఒళ్ళు జలదరించేలా వాహనాల్లో ప్రయాణం...ప్రతి మలుపు ప్రమాదకరమని తెలిసినా నియంత్రణ లేని వేగం వెరసి ప్రతిరోజూ తిరుమలనుంచి తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో వాహనాల ప్రమాదాలు జరిగిపోతున్నాయి. దేవదేవుని దయతో ప్రాణాలు తీసే ప్రమాదం జరగకున్నా ఘాట్‌లో వాహనాలు ఇనుప రైలింగ్‌లను, రక్షణగోడలను ఢీ కొని అదుపుతప్పి బోల్తాపడటం, కాల్వల్లోకి ఒరిగిపోవడం సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. నాలుగురోజుల క్రిందట తిరుమల–తిరుపతి మధ్య నడిచే ఆర్టీసి విద్యుత్ బస్సు మొదటిఘాట్‌లో 28వ మలుపువద్ద తిరుగుతూ అదుపుతప్పి రైలింగ్‌ను ఢీకొని చిన్నపాటి లోయలోకి బోల్తా పడింది. ఈ ఘటనలో ఆరుమందికి స్వల్పగాయాలు కాగా మిగిలిన 23మంది ప్రయాణీకులు ప్రాణాలతో బయటపడ్డారు. తాజాగా సోమవారం మధ్యాహ్నం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం ముగించుకుని తిరుగుప్రయాణమైన కర్నాటక భక్తులు 13మంది టెంపోట్రావలర్ వ్యాన్‌లో తిరుపతికి దిగుతుండగా మొదటిఘాట్‌లో 6వ మలుపువద్ద వాహనం అదుపుతప్పి రైలింగ్‌ను ఢీ కొనిఆగిపోయింది. ఈ సంఘటనలో ముందు వరుసలో కూర్చున్న ఇద్దరు భక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. మిగిలిన వాళ్ళు క్షతగాత్రులయ్యారు. ప్రమాదం జరగడంతో మొదటిఘాట్‌లో వాహనాలు ఆగిపోయి ట్రాఫిక్ స్తంభించింది. సుమారు ఇరవై నిమిషాలు పైగా క్షతగాత్రులు రోడ్డుపైనే నిరీక్షించారు. 108 అంబులెన్స్ వాహనంలో తిరుపతి రూయా ఆస్పత్రికి తరలించారు. వాహనాన్ని పక్కకు తీసి తిరుపతికి తరలించడంతో ఘాట్‌లో వాహనాలు ముందుకు కదిలాయి. టెంపో డ్రైవర్ సెల్‌ఫోన్ మాట్లాడుతూ నడపడంతో ఘాట్‌లో అవగాహన లేక మలుపువద్ద వేగనియంత్రణ చేయలేక రైలింగ్‌ను ఢీ కొందని యాత్రికులు తెలిపారు.

ఇలాంటి ఘటనలు ప్రతిరోజూ మొదటిఘాట్‌లో చోటుచేసుకుంటున్నాయి. నాలుగురోజుల క్రిందట ఆర్టీసి విద్యుత్‌బస్సు ప్రమాదానికి కారణం ఏదైనా మొదటిఘాట్‌లో బలమైన రక్షణగోడలు లేకపోవడంతోనే అదుపుతప్పి చిన్నపాటి లోయలో బోల్తా పడింది. కొంతముందుకు వచ్చివున్నా పెద్దప్రమాదం జరిగేది. మేనెలలో 27రోజులకు 15ప్రమాదాలు మొదటిఘాట్‌లోనే జరగడం వాహనాల డ్రైవర్ల అనుభవం, అవగాహన లేకపోవడంతోనేనని పోలీసులు పేర్కొన్నారు.

**నియంత్రణలేని వేగం....అదుపుతప్పి ప్రమాదాలు:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి కొలువైన శేషాచలంకొండల్లోని తిరుమలకు రెండు ఘాట్‌రోడ్లు ప్రధాన మార్గాలు. తిరుపతి నుంచి తిరుమలకు చేరుకునేది రెండోఘాట్‌రోడ్డు. తిరుమల నుండి తిరుపతికి వెళ్ళేమార్గం మొదటి ఘాట్. రెండోఘాట్‌రోడ్డుకంటే మొదటిఘాట్‌లోనే సుడులు తిరిగే భయంకరమైన మలుపులు... లోయలతో కూడుకుంది. తిరుపతికి దిగే ఘాట్ 18 కిలోమీటర్లు. 14కిలోమీటర్లు వరకు ప్రమాదకరంగానే ప్రయాణం సాగుతుంది. ఈ నేపథ్యంలో తిరుపతికి దిగే వాహనచోదకులు 20-40 కిలో మీటర్లు వేగమించి వాహనాలను నడుపరాదు. దిగే సమయంకూడా దాదాపు 40నిమిషాలు పాటు తిరుమల జిఎన్‌సి నుంచి అలిపిరి వరకు చేరుకోవాలి. అయితే చాలావరకు తిరుమలకు వస్తున్న యాత్రికుల వాహనాల డ్రైవర్లు సాధారణరోడ్లపై వాహనాలను నడిపే రీతిలోనే ఘాట్‌లోనూ వేగంగా నడుపుతుండటం కనిపిస్తుంది. దీనివల్ల మలుపుల వద్ద వేగాన్ని నియంత్రించలేక రైలింగ్‌లను, పిట్టగోడలను ఢీకొని కాల్వలోకి ఒరిగిపోతున్నాయి. పైగా వాహనాలు కండీషన్ కూడా లేకపోతుండటంతో తరచూ ఘాట్‌లో ప్రమాదాలకు కారణమవుతున్నాయి. వారంలో వరుసగా నాలుగుప్రమాదాలు చోటుచేసుకోవడం, పదిమందికిపైగా తీవ్రంగా గాయాలపాలవడం జరిగింది. మొదటిఘాట్‌లో దిగేటపుడు ప్రమాదకరమైన లోయలు కూడా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో ఘాట్‌లో భక్తుల భద్రతపై టిటిడి ,తిరుమల ట్రాఫిక్ పోలీసులు మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

గతంలో మొదటిఘాట్‌లో వాహనాల వేగనియంత్రణ పాటించేలా ట్రాఫిక్ పోలీసులు, టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది ఆకస్మిక తనిఖీలు చేసేవారు. ముఖ్యంగా 7వమైలు వద్ద, ఇంకా 35వ మలుపువద్ద, 33 మలుపు నుంచి 9వ మలుపు వరకు తరచూ తనిఖీలు చేయడంతో వాహనాల ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయి. వేసవిసెలవులు కావడంతో రోజుకు ఐదువేల వరకు యాత్రికుల వాహనాలు దేశంలోని అనేక ప్రాంతాలనుంచి తిరుమలకు వస్తున్నారు. తిరుగుప్రయాణంలో తిరుపతికి దిగే సమయంలో ప్రమాదాలకు కారణంగా మారుతున్నాయి.

తిరుమల ఘాట్‌లో వాహనాలు అదుపుతప్పి చిన్నపాటి ప్రమాదమే అయినా దేశవ్యాప్తంగా అందరి దృష్టి తిరుమలపై ప్రభావం చూపుతుంది. మొదటిఘాట్‌లో ప్రమాదాల నివారణకు తనిఖీలు చేయడం, వేగనియంత్రణ పాటించని వాహనదారులకు భారీ మొత్తంలో జరిమానా విధించడం తప్ప మరొకటి లేదనేది పోలీసువర్గాల వాదన. ఇప్పటికైనా తిరుమల ట్రాఫిక్ పోలీసులు, టిటిడి విజిలెన్స్ అధికారులు ఘాట్‌లో భారీ ప్రమాదాలు జరగకుండా ముందే మేల్కొంటే భక్తులు క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకునే పరిస్థితి ఉంటుంది. మొదటిఘాట్‌లో రక్షణగోడలు ఎత్తు పెంచడం, క్రాష్‌బారియర్స్ ఏర్పాటు వంటివి చేపట్టాల్సిన అవసరం ఉంది.



# కల్పవృక్షవాహనంపై గోవిందరాజులు

**తిరుపతి,మే 29 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో కోలువైన గోవిందరాజస్వామి ఆలయంలో కన్నుల పండువగా జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో సోమవారం ఉదయం ఉభయదేవేరులతో కలసి గోవిందరాజస్వామి కల్పవృక్షాన్ని వాహనంగా చేసుకుని భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు ఈ వాహనసేవ జరిగింది. గజరాజులు ముందు నడుస్తుండగా భక్తజన బృందాలు చెక్కభజనలు ,కోలాటాలతో , మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ వైభవంగా జరిగింది.

ప్రకృతికి శోభను సమకూర్చేదిచెట్టు. అనేక విధాలైన వృక్షాలు సృష్టిలో ఉన్నాయి.అందులో మేటి వృక్షం కల్పవృక్షం.ఇతర వృక్షాలు తమకు కాచిన ఫలాలను మాత్రమే ప్రసాదిస్తాయి. కల్పవృక్షం వాంఛిత ఫలాలన్నిటినీ ప్రసాదిస్తుంది. సముద్రమథనంలో సంకల్పవృక్షంగా ఆవిర్భవించిన దేవతా వృక్షం ఈ కల్పవృక్షాన్ని అధిరోహించి భక్తులను అనుగ్రహించారు.

ఉదయం వాహనసేవ అనంతరం ఆలయంలోపల శ్రీదేవి భూదేవి సమేత గోవిందరాజస్వామివారి ఉత్సవర్లకు ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛరణలతో స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, కంకణభట్టార్ ఏపి శ్రీనివాస దీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, ఎఇఒ రవి కుమార్, సూపరింటెండెంట్ నారాయణ, ఆలయ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ పాల్గొన్నారు.

# కర్ణాటకలో ఘోర ప్రమాదం

## ఇద్దరు చిన్నారులు సహా 10 మంది మృతి



**బెంగళూరు, మే 29:** కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రైవేటు బస్సు ఇన్నోవా కారును ఢీకొట్టిన ఘటనలో పది మంది మృత్యువాతపడ్డారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారు. ప్రమాదంలో మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. మైసూరు జిల్లాలోని కొల్లేగల టీ నర్సిపుర ప్రధాన రహదారిపై కురుబురు గ్రామ సమీపంలో ఈ దుర్ఘటన జరిగింది. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కారులో ప్రయాణిస్తున్న వ్యక్తులు బళ్లారికి చెందినవారని, మలే మాదేశ్వరుని దర్శించుకుని మైసూరు నగరానికి వస్తున్నారని పోలీసులు తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ప్రమాద తీవ్రతకు కారు పూర్తిగా ధ్వంసమయింది. కారులో మృతదేహాలు ఇరుక్కుపోయి తీవ్రంగా చితికిపోయినట్లు కనిపించాయన్నారు.



# భారీగా గంజాయి పట్టివేత

## స్మగ్లర్లు పరార్

**శృంగవరపుకోట, మే29 (ప్రభాత వార్త) :** ఎస్.కోట రైల్వే స్టేషన్ సమీపంలో సోమవారం పోలీసులు భారీగా గంజాయిని పట్టుకున్నారు. గంజాయి స్మగ్లర్లు మాత్రం పరారయ్యారు. ఇందుకు సంబంధించి ఎస్ఐ తారకేశ్వరరావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మధ్యాహ్నం రైల్వే స్టేషన్ సమీపంలో వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక కారులో సుమారు 210 కేజీల గంజాయి బయటపడిందని ఎస్ఐ తెలిపారు. అయితే గంజాయిని తరలిస్తున్న స్మగ్లర్లు కారును వదిలేసి పరారయ్యారని ఆయన తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తారకేశ్వరరావు తెలిపారు.

# సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్

## మొదటిఘాట్‌లో కర్ణాటక భక్తుల వాహనానికి ప్రమాదం



**తిరుమల,మే 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుంచి తిరుపతికి దిగే సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడపడంతో కర్నాటక యాత్రికుల వాహనం మొదటిఘాట్‌లో ప్రమాదానికి గురైంది. ఈ సంఘటన సోమవారం మధ్యాహ్నం 6వ మలుపువద్ద జరిగింది. కర్నాటక రాష్ట్రం ముళబాగ్‌లకు చెందిన శంకరయ్య 13మంది భక్తులను తీసుకుని తిరుమలకు వచ్చాడు. వెంకన్న దర్శనం అనంతరం యాత్రికులతో తిరుగుప్రయాణం అయ్యాడు. టెంపో వాహనం వ్యాన్ తిరుపతికి దిగే సమయంలో డ్రైవర్ సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడపడంతో తిరుపతి అలిపిరికి చేరుకునే 6వ మలుపువద్ద అదుపుతప్పి రైలింగ్‌ను ఢీకొని ఆగిపోయింది. ఈ ప్రమాదంలో ముందు కూర్చున్న ఇద్దరు యాత్రికులకు బలమైన గాయాలయ్యాయి. మిగిలిన వాళ్ళు స్వల్పంగా గాయపడ్డారు. ప్రమాదం జరగడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. సమాచారం అందుకున్న అలిపిరి ఏవిఎస్ఒ సురేంద్ర, సిబ్బందితో సంఘటనాస్థలికి చేరుకున్నారు. క్షతగాత్రులను 108లో తిరుపతి రూయాకు తరలించారు. ఇద్దరికీ చేతులకు, శరీరంపై పక్క ఎముకులు విరగడంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతి బర్డ్ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పూర్తిస్థాయిలో దర్యాప్తుచేసి నివేదిక అందించాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి విజిఒను ఆదేశించారు. తిరుమల ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా డ్రైవర్ సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వల్లే ప్రమాదం జరిగిందని ప్రయాణీకులు తెలిపారు.

# మహానాడు కాదది.. మాయనాడు

## అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, మే 29 ప్రభాతవార్త బ్యూరో:** టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించింది మహానాడు కాదని మాయానాడు అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఎద్దేవా చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్ల పూర్తి అయిన సందర్భంగా అనంతపురం నగరంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో వేలాది బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. టవర్‌క్లాక్ వద్ద నూతనంగా నిర్మించిన ఫ్లైవోర్‌పై మీదుగా తొలిసారిగా బైక్ ర్యాలీని కొనసాగించారు. ఈసందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నాలుగేళ్ల పాలనలో అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తూ ప్రజామన్ననలను చూరగొంటున్నారన్నారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన మేని ఫెస్టోలోని 98 శాతంపైగా హామీలను అమలు పర్చి విలువలు, విశ్వసతనీయతలు రాజకీయమని, కొనసాగిస్తున్న నేతగా దేశంలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గుర్తింపు పొందారన్నారు. గతంలో 2014 ఎన్నికల్లో అధికారంలోకి రావడానికి 600లకుపైగా హామీలు ఇచ్చిన చంద్రబాబు ఐదేళ్ల పాలనలో ఏ ఒక్క హామీని అమలు పర్చకపోవడమే కాకుండా టిడిపి వెబ్‌సైట్ నుంచి మేనిఫెస్టోను తీసివేసిన చరిత్ర చంద్రబాబుదన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబునాయుడు, తాను చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు చెప్పి ఓట్లు అడిగే దమ్ము ఉందా అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మీకు మేలు జరిగితేనే ఓట్లు వేయండని అంటున్నారంటే ప్రజలకు చేసిన మేలే కారణమన్నారు.

మరోమారు ప్రజలను వంచించేందుకు మహానాడు వేదికగా అపద్దపు హామీలను చంద్రబాబు గుప్పించారని, ఎన్ని జిమ్మి క్కులు చేసినా రాష్ట్రప్రజలు ఎవరూ చంద్రబాబు నాయుడుని నమ్మరన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పాలనతో 2024 ఎన్నికల్లోకూడా వైఎస్ఆర్‌సిపి ప్రభంజనం సృష్టిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇచ్చే పరిస్థితి లేదు

## వైఎస్సార్సీ ఎంపి చంద్రశేఖర్

**తిరుమల,మే 29ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్‌తో అవసరం లేదని, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కూడా ఇచ్చే పరిస్థితి లేదని విజయనగరం ఎంపి బెల్లాన చంద్రశేఖర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక హోదాపై పార్లమెంట్‌లో 21మంది ఎంపిలు, 8 మంది రాజ్యసభసభ్యులు పోరాటం చేస్తూనే ఉన్నామని అన్నారు. సోమవారం ఉదయం తిరుమలకు చేరుకున్న ఎంపి చంద్రశేఖర్ ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# భోళాశంకరుని దర్శనానికి భక్తుల తహతహ

## తొక్కిసలాటలో తమిళనాడు చిన్నారికి గాయాలు



గాయపడిన బాలుడికి చికిత్సను అందిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,మే 29 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుని దర్శనానికి భక్తులు తహ తహలాడుతున్నారు. వేసవి సెలవులు కావటం,వారాంతం రద్దీతో ఆలయం కిట కిట లాడుతుంది.ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన మహిళ సరస్వతి ప్రమాదవశాత్తు చంద్రపుష్కరిణిలో పడి కాలు విరగొట్టుకుంది. సోమవారం తమిళనాడుకు చెందిన ఓ బాలుడు తోసులాట తొక్కిసలాటలో తలకు బలమైన గాయమైంది.రోజూ 30 నుంచి 35వేల మంది భక్తులు దర్శనానికి వస్తున్నారు. వచ్చిన భక్తులకు సుదర్శనం,సత్వర దర్శనం ఇఓ సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చొరవ చూపుతున్నారు. గాయపడిన ఇరువురిని దేవస్థానం చొరవ చూపి ఆసుపత్రికి తరలించారు.వారికి మెరుగైన వైద్యసదుపాయాలు కల్పించాలని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచించారు.కాలువిరిగిన ఆదిలాబాద్‌వాసి అయిన మహిళకు తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో శస్త్ర చికిత్స జరిపించుటకు శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చర్చించారు.

**దక్షిణకైలాసం భక్త సందోహం:**

దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి.సోమవారం ఆలయం భక్తులతో కిట కిట లాడింది. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు.దాంతో రద్దీ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు.ఉదయం నుంచి ఆలయంలోనూ, పట్టణంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది.దేవస్థానం అందించిన సమాచారంమేరకు సోమవారం 25వేల మంది దర్శనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఇక వరుస సేలవులతో రద్దీ పెరుగుతుందని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఓ వికెసాగర్‌బాబులు వివరించారు. సోమవారం ఉదయం నుంచి భక్తులు రద్దీగా కనబడ్డారు.ముఖ్యంగా ఆలయంలో నిర్వహించే అభిషేకాలకు రద్దీచోటు చేసుకుంది.ప్రత్యేకదర్శనం టిక్కెట్లు కొను గోలు చేసి ప్రవేశించిన వారు 3279 మంది కాగా రాహుకేతుదోష నివారణ పూజలు నాలుగు వేల ఐదు వందల మంది జరిపించుకున్నారు. అభిషేకాలకు రద్దీ ఏర్పడింది. రికార్డు స్థాయిలో 180 మంది అభిషేకాలు జరిపించుకోగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రభిషేకాలు 55 జరిగాయి.అర్చనలు 168, గోపూజలకు 151 మంది దీపారాధన 31 హోమాలు 9 జరిగినట్లు అధికారులు వివరించారు.

**రాహుకేతు పూజలకు నిరీక్షణ:**

సోమవారం ఉదయం నుంచి ఎండలను సైతం లెక్క చేయక రాహుకాల సమయంలో పూజలు చేయించుకొవటానికి వచ్చిన భక్తులు ఎండలను లెక్క చేయలేదు. పూజలకు హాజరయ్యారు.ఆది,సోమవారాల్లో రోజూ 40వేల మంది భక్తులు తగ్గటం లేదు.ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నామని ఇఓ సాగర్‌బాబు వివరించారు. మిగిలిన రోజుల్లో కనీసం 20వేలు తగ్గటం లేదు. దాంతో ఆలయ ఆదాయం గణనీయంగా పెరుగుతుంది.



# జూన్ 2నుండి మలయప్ప జ్యేష్టాభిషేకాలు

**తిరుమల,మే 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి జూన్ 2వతేదీ నుండి 4వరకు మూడురోజులు జ్యేష్టాభిషేకాలు శాస్త్రోక్తంగా జరగనున్నాయి. వేసవిలో జ్యేష్టమాసంలో శ్రీదేవి భూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవ మూర్తులకు జ్యేష్టాభిషేకాలు జరిపించడం పరిపాటి. ఉత్సవ మూర్తులు ఏడాదిపాటు అరిగిపోకుండా పరిరక్షణకు ఈ ఉత్సవాలు ఆలయంలోపల సంపంగి ప్రాకారంలో నిర్వహిస్తారు. జూన్ 2వతేదీ ఉత్సవమూర్తులకు బంగారు కవచతొడుగులు తొలగించి విశేష స్నపనతిరుమంజనం నిర్వహించిన అనంతరం ముత్యపుకవచాలు అలంకరిస్తారు. రెండవ రోజు వీటిని తొలగించి వజ్రపుకవచాలను ధరింపజేస్తారు. మూడవరోజు ఉత్సవమూర్తులకు వజ్రపు కవచాలను తొలగించి విశేష ప్రత్యేక స్నపనతిరుమంజనం అనంతరం తిరిగి బంగారుకవచాలను అలంకరిస్చారు.

# ఇంట్లోనే భర్తకు దహన సంస్కారాలు

## కొడుకులు రారనే వేదనతో స్వయంగా చేసిన భార్య

### ఉన్నత ఉద్యోగాలలో ఉన్నా తల్లిదండ్రులను పట్టించుకోని బిడ్డలు

**పత్తికొండ,మే 29,ప్రభాతవార్త:** కన్న తండ్రి చనిపోయిన కొడుకులు రారు అన్న ఉద్దేశ్యంతో తల్లి లలిత భర్త పోదిగంటి హరికృష్ణ ప్రసాద్(63)కు ఎవరికీ తెలియకుండ ఇంటిలోనే దహన సంస్కారాలు చేసిన సంఘటన పట్టణంలో చోటు చేసుకుంది. వివరాల మేరకు ఇలా వున్నాయి. పట్టణానికి చెందిన పోదుంటి హరికృష్ణ ప్రసాద్ పట్టణంలో మెడికల్ షాప్‌తో జీవనం సాగిస్తున్నాడు. హరికృష్ణ ప్రసాద్‌కు భార్య లలిత,ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరిలో పెద్దకుమారుడు దినేష్ డాక్టర్‌గా కర్నూలు పట్టణంలో పని చేస్తున్నాడు,చిన్న కుమారుడు సాఫ్ట్‌వేర్‌గా కెనడా దేశంలో ఉన్నాడు. హరికృష్ణ ప్రసాద్ గత నాలుగేళ్ల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో కాళ్లు చేతులు పడిపోయాయి. హరికృష్ణ ప్రసాద్‌కు భార్య ఒక్కటే సేవలు అందించుకుంటూ ఉండేది ఆదివారం రాత్రి హరికృష్ణ ప్రసాద్ చనిపోవడంతో భర్త బతికుండగానే నా కొడుకులు రాలేదు..ఇప్పుడు కూడా రారు..అనే ఉద్దేశ్యంతో ఇంటిలోనే భర్తకు దహన సంస్కారాలు చేసింది. ఇంటిలో ఉన్న అట్టపెట్టెలు,చీరలు వేసి కాల్చి వేసింది. ఇంటిపక్కల ఉన్న వారికి దుర్వాసన రావడంతో ఇంటిలోకి వెళ్లి చూశారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇంటి చుట్టుపక్కల వారు భర్తకు సేవ చేయలేక భర్తను చంపేసిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. తండ్రి చనిపోయాడని సమాచారం తెలుసుకున్న పెద్దకొడుకు దినేష్ ఇంటికి చేరుకున్నాడు. పట్టణంలో ఇలాంటి ఘటన ఎన్నడూ జరగలేదని ఇలాంటి ఘోరమైన పరిస్థితి ఏ తల్లిదండ్రులకు రాకూడదని ప్రజలు కోరుకుంటున్నారు.

# మరింత మెరుగైన ఆయుర్వేద వైద్యంపై కేరళలో టిటిడి అధికారుల అధ్యయనం



**తిరుమల,మే 29ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలో ఎస్వీఆయుర్వేద కళాశాలను మరింత మెరుగైన వైద్యసేవలందించే దిశగా తీసుకెళ్లేందుకు టిటిడి ఉన్నతాధికారులు కేరళ కోటక్కలోని ఆయుర్వేద ఆస్పత్రిని సందర్శించారు. తిరుపతి టిటిడి జెఇఒ సదాభార్గవి,సిఎఒ శేషశైలేంద్ర తిరుపతి ఆయుర్వేద ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రేణుదీక్షిత్‌తో కలసి సోమవారం కేరళలోని కోటక్కలో ఆయుర్వేద వైద్యపరిశోధన కేంద్రాన్ని, ఫార్మశీని, ఆస్పత్రిని సందర్శించారు. ప్రపంచవ్యాప్తంగా రోగులు కేరళకు రావడం, ఇక్కడి ఆయుర్వేద వైద్యచికిత్స, పంచకర్మ ప్రత్యేకతల గురించి అధ్యయనం చేశారు. ఆస్పత్రికి రోగులు ఆన్‌లైన్‌ద్వారా, నేరుగా వచ్చి ఓపిలు తీసుకోవడం, రోగులు వైద్యం సేవలు అందుతున్న విధానం గురించి తెలుసుకున్నారు. కేరళలోని ఆయుర్వేద కేంద్రంలో ఎలాంటి మందులు తయారుచేస్తున్నారు,ఏ మందులకు ఎక్కువ డిమాండ్ ఉంది అనే వివరాలు తెలుసుకున్నారు. అక్కడి ఆయుర్వేద ఫార్మశీ నుండి ఏటా 500కోట్ల రూపాయలు టర్నోవర్ ఎలా చేయగలుగుతున్నారో చర్చించారు. విదేశాలకు మందులు పంపే మార్కెటింగ్ వ్యవస్థ గురించి అధికారుల నుంచి సమాచారం సేకరించారు. టిటిడి ఆస్పత్రికి కేరళనుండి ఒక బృందాన్ని పంపాలని కోరారు.

30-5Pg4 :Layout 1 5/30/23 12:59 AM Page 1



వార్త


గొప్పవానిగా ఉండడం గొప్ప విషయమే కాని, మనిషిగా ఉండడం మరింత గొప్ప విషయం.

- విల్ రోగర్స్

# ఆలయాల ఆస్తులు పరిరక్షించలేరా?

భారతీయ సంస్కృతికి మారుపేరుగా భక్తివిశ్వాసాలకు నిలయాలుగా ప్రజాదరణ పొంది ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొందిన దేవాలయాల్లో కొన్ని దీనావస్థకు చేరుకుంటున్నాయి. అన్నీవున్నా అల్లుడినోట్లో శని అన్నట్లు ఎంతో విలువైన ఆస్తిపాస్తులున్నా నిత్యపూజలకు నోచుకోక దీపంపెట్టే దిక్కులేక కళావిహీనంగా మిగిలిపోతున్నాయి. దేవుని ఆస్తులను ఆక్రమించుకున్నవారి నుండి స్వాధీనం చేసుకొని దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని దశాబ్దాల తరబడి అధికారంలోఉన్న పాలక పెద్దలు చెప్తున్నా అవి పూర్తిగా ఆచరణకు నోచుకోవడం లేదని చెప్పొచ్చు. ఇప్పటికీ తెలుగు రాష్ట్రాల్లో వేల కోట్ల రూపాయల విలువైన ఆస్తులు అన్యాక్రాంతమై ఉన్నాయనే విషయం అందరికి తెలిసిందే. వాటి నుండి రావాల్సిన ఆదాయంలో వందోవంతు కూడా ఆయా దేవాలయాలకు చేరడం లేదు. మరొకపక్క ఆలయ భూములను ఆక్రమించుకునే ప్రయత్నాలు నిరంతరంగానే జరుగుతున్నాయి. దేవాలయాల అభివృద్ధి ముఖ్యంగా భూముల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తాజాగా తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి శనివారం ప్రకటించారు. ప్రభుత్వం చేపట్టిన ధూపదీపనైవేద్య పథకం సాధ్యమయ్యేంత త్వరగా రాష్ట్రంలోని అన్ని దేవాలయాలకు విస్తరించనున్నట్లు కూడా వెల్లడించారు. శనివారం దేవాదాయశాఖకు సంబంధించి ఉన్నతస్థాయి సమావేశంలో దేవుని భూములు, లీజ్, అద్దెలు తదితర అంశాలు సమీక్షించారు. ఆలయ భూములకు సంబంధించి పెండింగ్ కేసుల విషయంలో ఆక్రమణదారులకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా ఎప్పటికప్పుడు తగిన సమాచారం న్యాయస్థానాల ముందు ఉంచాలని ఆదేశించారు. దేవుళ్ల ఆస్తులను కాపాడేందుకు ఏనాటినుంచో ప్రయత్నాలు జరుగుతున్నా ఆశించిన మేరకు ఫలితాలు ఇవ్వడం లేదు. తెలుగు రాష్ట్రాల్లో దేవాదాయ చట్టాన్ని పరిశీలిస్తే ఆక్రమణలో ఉన్న భూముల వివరాలను తెలుసుకుంటే విస్తుపోయే విషయాలు వెలుగుచూస్తాయి. చట్టాల్లో ఎన్ని మార్పులు చేసినా, ఎన్ని చర్యలు తీసుకుంటున్నా లక్ష్యాన్ని సాధించలేకపోతున్నారు. ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ఆ ప్రాంతాల్లోని ఆలయ నిర్వాహణకు 1926 నాటి చట్టాన్ని రూపొందించి అమలు చేశారు. తెలంగాణ ప్రాంతంలో దేవాలయాల నిర్వహణకు 1939 హైదరాబాద్ రాష్ట్ర ఆలయాల చట్టం అమలులో ఉండేది. రెండు ప్రాంతాల్లో రెండు రకాల చట్టాలు ఉండేవి. 1956లో రాష్ట్రం విలీనమైన తర్వాత కూడా రెండు ప్రాంతాలకు సంబంధించి విడివిడిగానే చట్టాలు అమలు చేశారు. 1966లో కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆనాడు దేవాదాయశాఖ మంత్రిగా ఉన్న పివి నరసింహారావు ఈరెండు చట్టాలను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలనే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. సమగ్ర అధ్యయనం అనంతరం రెండు చట్టాలను క్రోడీకరించి 1966లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ చట్టాన్ని అమలులోనికి తెచ్చారు. అప్పుడు తిరుమల తిరుపతి దేవస్థానాన్ని కూడా ఈ చట్టపరిధిలోకే తీసుకువచ్చారు. 1979 మర్రిచెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తిరుమల తిరుపతి దేవస్థానానికి ప్రత్యేక చట్టాన్ని రూపొందించారు. ఆ తర్వాత చట్టానికి మార్పులు చేయడానికి తెలుగుదేశం అధ్యక్షుడు ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు చొరవ చూపారు. జస్టిస్ చల్లాకొండయ్య నేతృత్వంలో ఒక కమిటీనివేశారు. ఆ కమిటీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విస్తృత పర్యటన చేసి అనేక తర్జనభర్జన అనంతరం 1987లో కొత్త చట్టాన్ని (30/87) అమలులోకి తీసుకువచ్చాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ చట్టానికి కూడా మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇలా ఎన్నో మార్పులు చేర్పులు చేస్తూ దేవుళ్ల ఆస్తుల పరిరక్షణకు ప్రయత్నాలు జరుగుతున్నా కార్యరూపం దాల్చలేదనే చెప్పొచ్చు. శనివారం తెలంగాణ దేవాదాయశాఖ మంత్రి సమీక్ష తర్వాత మాట్లాడుతూ ఇప్పటివరకు ఆరువేల రెండు ఎకరాల భూములు స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. ఆస్తులను స్వాహా చేస్తే దేవాలయ వ్యవస్థలో రాజకీయ జోక్యం చేసుకోవడం ప్రారంభమైనప్పటి నుంచి పతనం మొదలైందనే చెప్పొచ్చు. రాజకీయ అవసరాల కోసం దేవుణ్ణి, దేవాలయాలను దైవభక్తిని దుర్వినియోగం చేసే దుష్ట సంప్రదాయం మొదలైనప్పటి నుంచి పరిస్థితి దిగజారిపోతున్నది. పవిత్రమైన హిందూదేవాలయ వ్యవస్థలో పాలకుల జోక్యం రోజురోజుకూ పెరిగిపోతున్నదని గతంలో ఎందరో ధర్మాచార్యులు, పీఠాధిపతులు ఆందోళన వ్యక్తం చేశారు. దేవాలయాలపై వచ్చే ఆదాయం దైవ ప్రచారానికి, ధార్మిక కార్యక్రమాలకు వినియోగించాలని మఠాధిపతులు డిమాండ్ చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే దేవాలయాల ఆస్తులను కాపాడేందుకు ఉద్యమం చేపట్టాల్సిన అవసరం వస్తుందేమోనని కూడా వారు అభిప్రాయపడ్డారు. గతంలో ఎన్నో విదేశీదాడులు ఎదుర్కొని, మరెన్నో ఆటుపోట్లు తట్టుకున్న దేవుళ్లు ఇప్పుడు స్వజనుల దోపిడీలను నివారించలేకపోతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో నేటికీ నిత్యం పూజలు అందుకోలేని దేవుళ్లు, దేవాలయాలు వేలసంఖ్యలో ఉన్నాయి. ఇప్పటికైనా పాలకులు విజ్ఞతతో ఆలోచించాలి. ముఖ్యంగా ధర్మకర్తలను నియమించేటప్పుడు వ్యక్తిగత చరిత్రను, సేవా ధర్మనిరతిని పరిగణనలోకి తీసుకోవాలి. దేవాలయాల ఆస్తులను పరిరక్షించడంలో భాగస్వాములవుతారన్న విశ్వాసం ఉన్నవారిని ధర్మకర్తలుగా నియమిస్తే కొంతలో కొంత దేవుళ్లకు, దేవాలయాల ఆస్తులకు రక్షణ ఏర్పడుతుంది.

స్వర్గాన్ని నరకంగానూ, నరకాన్ని స్వర్గంగానూ మార్చగలది మనస్సు ఒక్కటే.



జాన్ మిల్టన్

పాలు విరిగితే ఎంత చిలికినా వెన్నరాదు. అలానే మనసు విరిగిన మిత్రులలో ప్రేమ జనించదు.



రహీమ్‌ఖాన్

# ప్రజావాక్కు



## అటకెక్కిన మద్య నిషేధం!

**అంచెలంచెలుగా** మద్యనిషేధం అమలులోకి తీసుకువస్తామని చెప్పిన పాలకులు అందుకు విరుద్ధంగా మద్యం అమ్మకాలను పెంచుతున్నారు. పేద, దిగువ మధ్య తరగతి కుటుంబాల్లో మద్యానికి బానిసలవుతున్నవారు అనేక అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. పనులు లేక, తగినంత ఆదాయం లేక కుటుంబాలు గడవడమే కష్టంగా ఉంటే మద్యపానం కోసం డబ్బులులేక కుటుంబ సభ్యులను వేధింపులకు గురి చేయడం, దొంగతనాలకు పాల్పడటం జరుగుతున్నాయి. మరోవైపు నాసిరకం మద్యంతో ఆస్పత్రులపాలై, ఆరోగ్యం సహకరించక పనులు చేయలేని దుస్థితికి వెళుతున్నారు. మద్యం ప్రభావం ప్రత్యక్షంగా, పరోక్షంగా సమాజంలో అందరికీ భారం అవుతుంది. పాలకులుఇప్పటికైనా మద్యంఅమ్మకాలను నియంత్రించి మద్యపాన వ్యసనాన్ని కట్టం చేయాలి.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

## ఇడుపులపాయలో సామాజిక న్యాయమేది?

**అమరావతి** రాజధానిలో న్యాయస్థానం తీర్పుకు వ్యతిరేకంగా బృహత్తరప్రణాళికను విచ్ఛిన్నంచేసి అనర్హులకు సెంటు భూమి పంచి సామాజిక రాజధాని,సామాజిక న్యాయం అంటూ పాలకులు కొత్తపల్లవి ఎత్తుకున్నారు. సెంటుభూమి ఇచ్చి ఒక్కొక్కరికి రూ.10 లక్షల ఆస్తి ఇచ్చామని ముఖ్యమంత్రి చెప్పడం పూర్తిగా బాధ్యతారాహిత్యం. రేపు న్యాయస్థానం తీర్పు వ్యతిరేకంగా వస్తే మరివారికి ముఖ్యమంత్రి రూ.10లక్షలు ప్రభుత్వ ఖజానా నుంచి ఇస్తారా? నిజానికి ఆ భూములు పేదవారివి. పేదవాడి భూములు ఇతరప్రాంతాలలోని అనర్హులకు ఇవ్వడం సామాజిక న్యాయమా? ఇప్పటికే గత ప్రభుత్వం అదే రాజధానిలో నిర్మించిన పేదల ఇళ్లను లబ్ధిదారులకు నాలుగు సంవత్సరాలుగా ఎందుకు ఇవ్వలేకపోయారు? ఇదే సందర్భంలో మరి ఇడుపులపాయలో సామాజిక న్యాయం ఉందా? అక్కడ పేదలకు ముఖ్యమంత్రి భూములను ఎవరు పంచుతారు?

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## కోతుల హల్‌చల్

**వారణాసిలోని** ప్రసిద్ధ కాశీవిశ్వనాథఆలయంలో కోతుల గుంపు హల్‌చల్ చేస్తున్నాయి. దర్శనానికి బారులు తీరిన భక్తుల మీద దాడిచేస్తూ వారు దేవునికి తీసుకువచ్చిన పండ్లు, పాలను, స్వీట్స్‌నుబలవంతంగా లాక్కొనితినడం జరుగుతుంది. భయం భయంగానే గుడిలో ప్రదక్షిణలు చేసి దర్శించు కుంటున్నారు. పోలీసుశాఖ వారి మీద కూడా అరుపులు అరుస్తూ ఇబ్బంది పెడుతున్నాయి. అధికారులు ఈ విషయం మీద స్పందించాలి.

-కామిడి సతీష్, భూపాలపల్లిజిల్లా

## ప్రభుత్వ సలహాదారుకి తగదు!

**మాజీమంత్రి** వివేకానందరెడ్డి గారి హత్యపై దర్యాప్తు చేస్తున్న కేంద్ర నేర దర్యాప్తు సంస్థ సిబిఐపై రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపణలు, అనుచితి వ్యాఖ్యలు చేయడం సరికాదు. సజ్జల ప్రభుత్వ సలహాదారుగా ఉంటూ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దుస్సంప్రదాయం అవుతుంది. ఒక సలహాదారు మీడియా ముందుకు రావడమే తప్పు. న్యాయ స్థానం తప్పుపట్టినా సజ్జల అసలు లెక్కచేయడం లేదు. ఇలాంటి పోకడలు వ్యవస్థల పనితీరుపై ప్రభావం చూపుతాయి. గవర్నర్ వెంటనే వారిని సలహాదారు పదవి నుంచి తొలగించాలి. వారు సలహాదారు హోదాను వదులుకొని రాజకీయ విమర్శలు, వ్యాఖ్యలు చేస్తే ఎవరికి అభ్యంతరం ఉండదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## నకిలీ విత్తనంతో రైతుకు నష్టం

**వ్యవసాయం** అభివృద్ధి చెందాలన్నా, రైతు దిగుబడి పెరిగి ఆదాయం ఆర్జించాలన్నా సాగులోవిత్తనాలే కీలకం. విత్తనం మంచిదై పంటచేతికందితే అన్నదాతకు అదే సంతోషం. అలాంటిది మరి వేసవి అనంతరం సాగుమొదలవకముందే నకిలీవిత్తనాల బెడద మొదలైంది. ఇందుకు తెలంగాణలో వేర్వేరుచోట్ల రూ.85 లక్షల విలువైన దాదాపు మూడు టన్నుల నకిలీ విత్తనాలు శుక్రవారం పట్టుపడటం నిదర్శనం. అందులో బిజి-3, హెచ్‌టి విత్తనాలు ఉండడం, అవన్నీ ఓ ప్రముఖ సంస్థకు చెందినవి కావడం గమనార్హం. యాసిడ్‌లు, రసాయనాలు కలిపిన విత్తనాలతో సొమ్ము చేసుకుంటున్నారు. కర్షకుల పట్లకనికరం లేకుండా నట్టేట ముంచుతున్నారు. ప్రభుత్వ నామమాత్రపు చర్యలతో నకిలీలు పేట్రేగిపోతున్నారు. అలాంటి సంస్థలను నిషేధించి వాటి అనుమతులు రద్దుచేయాలి. వ్యాపారం చేసే వారికి పదేళ్ల జైలుశిక్ష విధించేలా చర్యలుతీసుకోవాలి. విత్తన, పెస్టిసైడ్స్, రసాయన, ఎరువుల దుకాణాల్లోవిస్తృత తనిఖీలు చేపట్టాలి.

-తలారి గణేష్, వెలంకి, యాదాద్రిజిల్లా

## బిసిల జనగణన చేయాలి

**ఉత్పత్తి** కులాలుగా ఉన్న బిసిలు దేశ సంపదను పెంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. కానీదేశంలో బిసిలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో వెనుకకు నెట్టివేయబడ్డారు. దీనికి ప్రధానకారణం బిసిల జనాభా లెక్కలు లేకపోవడమే. దశాబ్దాలుగా ప్రభుత్వాలు మారినా బిసి కులగణన అంశాన్ని పక్కన పెడుతున్నాయి. దీనివల్ల బిసిలకు అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతుంది. కేంద్రం తక్షణమే బిసి కులగణన జరిపిఅన్నింట్లో జనాభా ప్రాతిపదికన అవకాశాలు అందించాలి.

-రంగు శశిగౌడ్, సిద్దిపేట

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రాణాలు తీస్తున్న పొగాకు ఉత్పత్తులు!

**పొగాకు వ్యాపారం వల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కన్నా దేశంలో పొగాకు వాడకం వల్ల వస్తున్న వ్యాధుల కోసం వెచ్చించే ధన వ్యయం అధికమంటే అతిశయోక్తి కాదు. ప్రభుత్వం నిజాయితీగా వ్యవహరించి ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా పొగాకు పండించడాన్ని నిషేధించాల్సిన అవసరం ఉంది. రైతులు వాస్తవ దృక్పథంతో ఆలోచించి పొగాకు పండించడాన్ని స్వచ్ఛందంగా విరమించుకోవాలి. ఆ లక్ష్యంతోనే ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ సంవత్సరం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం సందర్భం గా 'మనకు ఆహార కావాలి- పొగాకు కాదు' అనే నినాదాన్ని ఇవ్వడం జరిగింది. ప్రజలు శాస్త్రీయ వాస్తవాలతో చైతన్యవంతులై ధూమపాన దురవ్యసనాన్ని, పొగాకు ఉత్పత్తులు స్వచ్ఛందంగా బహిష్కరించాలి.**

డాక్టర్ టి. సేవకుమార్

ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా 48 లక్షల మంది ధూమపానం, ఇతర పొగాకు ఉత్పత్తుల దుర్వసనానికి బలైపోతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కలు చెప్తున్నాయి. అందులో 16 లక్షల మంది భారతీయులే కావడం ఆందోళన కలిగించే విషయం. డబ్బిచ్చి ప్రాణాంతక వ్యాధుల్ని కొనుక్కోవడం అంటే అలాంటి వ్యసనాలలో ధూమపానం, పొగాకు ఉత్పత్తుల వినియోగం మొదటిది అవుతుంది. మనదేశంలో స్వయాన ప్రభుత్వ గణాంక వివరాల ప్రకారమే 145.5 కోట్ల మొత్తం జనాభాలో 34 శాతం పురుషులు, మూడు శాతం స్త్రీలు ఇప్పటికీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ధూమపాన దుర్వ్యసనపు విషపు కోరల్లో చిక్కుకొని ఉన్నారు. వీరికి యేటా కొత్తగా 3.6 శాతం మంది ప్రజలు తోడవుతున్నారని ఆధునిక సర్వేలు వెల్లడిస్తున్నాయి. అమెరికా, బ్రిటన్ వంటి దేశాల్లో పొగాకు వాడకం యేటా 2.3 శాతం వంతున తగ్గుతుంటే మన భారతదేశంలో పొగాకు వ్యసనపరులు పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తోంది. పొగాకులో, వాటి వివిధ ఉత్పత్తులలో సుమారు నాలుగువేల విషపదార్థాలు ఉన్నాయని రసాయన విశ్లేషకులు గుర్తించారు. వ్యసనపరుల్లో అవి 25 రకాల వ్యాధులకు ముఖ్యంగా ఊపిరితిత్తుల సంబంధ వ్యాధులకు కారణమవుతున్నాయి. పరిస్థితులు ఇలానే కొనసాగితే రానున్న దశాబ్దాలలో ధూమపానంతోసహా పొగాకు ఉత్పత్తులు చేసే చెరుపు అంతా ఇంతా కాదు. ఇప్పటికే ప్రతి మూడు అకాల మరణాలలో ఒక మరణం ధూమపానం వల్లే సంభవిస్తోందని ప్రపంచ ఆరోగ్యసంస్థ తెలుపుతోంది. ప్రపంచ వ్యాప్తంగా 90 కోట్ల మంది పురుషులు, 20 కోట్ల మంది స్త్రీలు, మొత్తం 110 కోట్ల మంది ధూమపాన ప్రియులని ఒక అంచనా. వీరిలో అభివృద్ధి చెందిన దేశాల పురుషులు 20 కోట్లు, స్త్రీలు 10 కోట్లు. అయితే వీరిలో వర్ధమాన దేశాలకు చెందిన పురుషులు 70 కోట్లు, స్త్రీలు 10 కోట్లు అని ఆరోగ్య సంస్థ గణాంకాలు వివరిస్తున్నాయి. ఎవరికి వారు వ్యక్తిగతంగా ఈ సమస్యను చూసినప్పుడు ఏమీ అనిపించకపోవచ్చు. కానీ ప్రజారోగ్య పరిరక్షణపరంగా సామాజిక దృక్పథంతో చూసినప్పుడు ఈ సంఖ్యలు ఎవరికైనా ఆందోళన కలిగించక మానవు. నేడు భారతదేశానికి పొంచి ఉన్న అణ్వాయుధాల ముప్పు కన్నా దేశంలో నిల్వ ఉన్న పొగాకు, వాటి ఉత్పత్తుల వల్ల సంభవించే ముప్పు అధికమని జాతీయ పొగాకు నిర్మూలన సంస్థ అంటే నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ టొబాకో ఇరాడికేషన్, సంస్థ హెచ్చరిస్తోందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ప్రపంచ మానవాళి విలువైన ప్రాణాలను అనంత వాయువుల్లో కలిపివేస్తున్న ఈ పొగాకు విషవాయువులో భాగమైన హుక్కా, చుట్టా, బీడి, సిగరెట్, ఖైనీ వాడటం వలన అవి ఆరోగ్యంపై పలు రకాలుగా దుష్పరిణామాలు చూపుతుండటం అత్యంత ఆందోళనకరమైన విషయం. పొగాకు నుంచి వెలువడే పొగలో 40వేలకుపైగా హానికరమైన రాసయనాలు ఉండటం, అందులో 70కిపైగా అత్యంత అపాయకరమైన కేన్సర్ కారకాలు ఉండటం అభివృద్ధి చెందిన దేశాలలో ప్రభుత్వ చర్యలు, ప్రజా ఉద్యమాల వల్ల పొగాకు వినియోగం బాగా తగ్గిపోయింది.




అందువలన అంతర్జాతీయ పొగాకు వ్యాపారం అంత ఆశాజనకంగా లేదు. ఈ వాస్తవ పరిస్థితులను రైతులు కూడా గుర్తించాలి. పొగాకు బదులు ప్రత్యామ్నాయ పంటలైన మిర్చి, పత్తి వంటి ప్రపంచవ్యాప్త వ్యాపార పంటలవైపు రైతులు దృష్టి మళ్లించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఫలితంగా మనల్ని మనమే రక్షించుకున్నట్టు అవుతుంది. ధూమపానం చేసే వారికే కాక పక్కన ఉన్న వారికి, కుటుంబ సభ్యులకు కూడా ధూమపానం ప్రమాదకారి అవుతుంది. దీనినే శాస్త్రీయ వారి భాషలో పాసివ్‌స్మోకింగ్‌గా పేర్కొంటారు. ఈ పాసివ్ స్మోకింగ్ వల్లనే ధూమపాన ప్రియులున్న కుటుంబంలోని వారు, ఆఫీస్‌లలోని వారు పొగాకు ఉత్పత్తుల వ్యాధులకు గురి అవ్వడం జరుగుతోంది. వీటిలో ముఖ్యంగా పేర్కొనదగినవి ఊపిరితిత్తుల సంబంధ వ్యాధులు, లంగ్‌కేన్సర్, పొగాకు పొగలోని విష పదార్థాలు పక్కన ఉన్న వారినే కాకుండా పర్యావరణాన్ని కూడా కలుషితం చేస్తున్నాయి. పొగాకు పొగలో 85 శాతం నైట్రోజన్, ఆక్సిజన్, కార్బన్ డైయాక్సైడ్ కాగా మిగిలిన 15 శాతం అత్యంత విషరసాయన పదార్థాలు ఉంటున్నాయి. ఈ రసాయనాలు పొగ నుండి వెలువడి వాతావరణంలో కలిసి రసాయన చర్యలు జరిగి మరికొన్ని కొత్త రసాయనాలను ఉత్పత్తి చేస్తున్నాయి. ఈ ప్రక్రియనే పైరో సింథసిస్ అంటారు. ఈ రసాయనాలన్నీ వాతావరణాన్ని కలుషితం చేస్తున్నాయని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఫలితంగా పొగతాగని వారు కూడా పొగాకు పొగకు గురి కావడం తర్వాత కొంత కాలానికి ఆరోగ్యం బలికావడం జరుగుతోంది. పొగాకులో ఉండే కేన్సర్‌కారక రసాయనాలవల్ల కేవలం ఒకే రకమైన కేన్సర్ వచ్చే ప్రమాదమేగాక 36రకాల కేన్సర్లు సైతం వచ్చే అవకాశాలు పొంచి ఉన్నాయి. పొగాకు వాడకానికి అలవాటు పడినవారిలో రోగనిరోధక శక్తి తగ్గడంతోపాటు గుండె పోటు, బ్రెయిన్ స్ట్రోక్, ఊపిరితిత్తుల వ్యాధి, మూత్రపిండాలు చెడిపోవడం, టిబి వ్యాధులు, మధుమేహం, కంటి, వినికిడి సమస్యలు, చిగుర్లకు సంబంధించిన సమస్యలు తలెత్తే అవకాశాలు మెండుగా ఉంటాయి. ఇంకా ముఖ్యమైన విషయం ఏమిటి అంటే మహిళలు ధూమపానానికి దూరంగా ఉండాలి. లేకపోతే ఆ ప్రభావం పుట్టబోయే పిల్లలపై పడుతుంది. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం, శ్రీకాకుళం, పశ్చిమగోదావరి వంటి కొన్ని పూర్వ జిల్లాల్లో మహిళలు చుట్టతాగడం, అది కూడా అడ్డపొగ అంటే చుట్టకాలే వైపు నోట్లో పెట్టుకొని పీల్చడం చాలా మందికి తెలియని విషయమే. ఈ వ్యసనాన్ని మాన్పించే కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు ఈ దుర్వ్యసన నిర్మూలనకు కృషి చేయాల్సిన తరుణం ఆసన్నమైంది. పొగాకు వ్యాపారం వల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కన్నా దేశంలో పొగాకు వాడకం వల్ల వస్తున్న వ్యాధుల కోసం వెచ్చించే ధన వ్యయం అధికమంటే అతిశయోక్తి కాదు. ప్రభుత్వం నిజాయితీగా వ్యవహరించి ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా పొగాకు పండించడాన్ని నిషేధించాల్సిన అవసరం ఉంది. రైతులు వాస్తవ దృక్పథంతో ఆలోచించి పొగాకు పండించడాన్ని స్వచ్ఛందంగా విరమించుకోవాలి. ఆ లక్ష్యంతోనే ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ సంవత్సరం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం సందర్భంగా 'మనకు ఆహార కావాలి- పొగాకు కాదు' అనే నినాదాన్ని ఇవ్వడం జరిగింది. ప్రజలు శాస్త్రీయ వాస్తవాలతో చైతన్యవంతులై ధూమపాన దురవ్యసనాన్ని, పొగాకు ఉత్పత్తులు స్వచ్ఛందంగా బహిష్కరించాలి. ప్రభుత్వం, రైతులు, ప్రజలు సంయుక్తంగా పొగాకు వ్యతిరేక ఉద్యమంలో చిత్తశుద్ధితో భాగస్వాములైన నాడు ధూమపాన దుర్వ్యసనం, పొగాకు ఉత్పత్తులు సమాజం నుండి అంతర్థానమవుతాయి. ఆ రోజు ఎంత త్వరగా వస్తే అంత మంచిది. ప్రజారోగ్యం మెరుగవుతుంది. ●

# ఆచరణలో కానరాని ఫీజుల నియంత్రణ!

సభావట్ కళ్యాణ్

ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్‌లో ఫీజుల మోత మోగుతోంది. ఇది యేటా విద్యార్థుల తల్లిదండ్రులకు భారమవుతోంది. ప్రైవేట్, కార్పొరేట్, ఇంటర్నేషనల్ పేరుతో నడిపిస్తున్న స్కూల్స్ ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఇటు విద్యాశాఖాధికారులు కానీ, అటు ప్రభుత్వం కానీ ఆ స్కూల్స్‌పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉంది. ప్రభుత్వ నిబంధనలు ఈ స్కూల్స్‌లో క్షేత్రస్థాయిలో అమలు కాకపోవడం దారుణం. ఫీజులను కట్టడి చేస్తామంటూ తొమ్మిది సంవత్సరాల నుంచి చెబుతున్న మాటలను ఆచరణలో మాత్రం పెట్టడం లేదు. ప్రొ.తిరుపతిరావు కమిటీ అంటూ కొన్ని రోజులు, మంత్రుల కమిటీ అంటూ కొన్ని రోజులు ప్రభుత్వ పెద్దలు కాలయాపన చేశారు. చివరికి ఈ రెండు కమిటీలు ఇచ్చిన సిఫారసులను పక్కన పెట్టేశారు. దీంతో ఫీజులు మళ్లీ ఎంత పెంచుతారో అంటూ తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో 10,700 పైచిలుకు కార్పొరేట్, ప్రైవేట్ స్కూల్స్ ఉండగా, వీటిలో దాదాపుగా 32లక్షల మంది చదువుతున్నారు. ఫలితంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో అడ్మిషన్ల కోసం వెళ్లిన తల్లిదండ్రులకు ఫీజులు చూస్తే దిమ్మ తిరుగుతుంది. రాష్ట్రంలో కొన్ని పాఠశాలలకు పర్మిషన్ లేకపోయినా అద్దె భవనాలు చూపిస్తూ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అడ్మిషన్ల పేరుతో డబ్బులు దండుకుంటున్నాయి ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యాలు. గత సంవత్సరం ఫీజు కంటే 25 నుంచి 50 శాతం వరకు ఫీజులు పెంచుతున్నాయి. స్కూల్స్ స్థాయిని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఫీజులు పెంపకం నడుస్తుంది. కార్పొరేట్ స్కూల్స్ బ్రాంచీల పేరుతో రాష్ట్రంలో నిర్మానుషంగా ఉండేప్రాంతాల్లో స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ ప్రాంతాల్లో అడిగే నాథుడే లేడనే ఉద్దేశాలతో విద్యాలయాలు నడిపిస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను పరోక్షంగా భయాందోళనకు గురి చేస్తున్నారు. రాష్ట్రంలోని కొన్ని ప్రైవేట్ స్కూల్స్ విద్యావ్యాపారం చేస్తున్నాయి. ఆఖరికి పుస్తకాలు, బూట్లు, టై, బెల్ట్ వరకు ఇష్టం వచ్చినట్లు రేట్లు పెట్టి అమ్ముతున్నారు. నిజానికి




నికి ప్రభుత్వ సూచనలమేరకు స్కూల్ పరిధిలో ఇవి అమ్మరాదు అని నిబంధన ఉన్నా పట్టించుకోకుండా వీటిని అమ్ముతున్నారు. పూర్తిస్థాయిలో భవనాలు ఉండవు. క్రీడా స్థలాలు ఉండవు. ఇరుకైన తరగతి గదులు, మౌలిక సదుపాయాలు ఉండవు. ఫైర్ సేఫ్టీ ఉండవు. అయినప్పటికీ ఈ స్కూలుకు రెన్యువల్‌కు దరఖాస్తు పెట్టుకుంటే విద్యాశాఖ అధికారులు అనుమతులు ఇస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణపై 2017 మార్చి నెలలో ప్రొఫెసర్ తిరుపతిరావు నేతృత్వంలో ఒక కమిటీ వేసింది. ఆ కమిటీ వివిధ రాష్ట్రాల్లోని స్కూల్స్‌లో ఫీజుల నియంత్రణపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి 52 పేజీల నివేదికను అందించింది. అయితే ఆ ప్రతిపాదనలో ప్రతియేటా దాదాపుగా 10 శాతం ఫీజు పెంచుకోవచ్చనే ప్రతిపాదన చేసింది. అయితే ఫీజు వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఉండాలని సూచించింది. స్కూల్ ఫీజుల పెంపును నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఓ చట్టం చేయాలని నిర్ణయం తీసుకుంది. 2022 జనవరి 17వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశంలో 11మంది మంత్రులతో ఫీజునియంత్రణకు విధి విధానాలు ఏర్పాటు చేసేందుకు ఉపసంఘాన్ని నియమించారు. ఈ కమిటీ కూడా ప్రతి ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లలో 10 శాతానికి మించి పెంచడానికి వీలులేదని రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసులు చేసింది. వీటిపై ప్రత్యేక చట్టం చేసేందుకు అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టాలి. కానీ ఇప్పటివరకు ఆ ప్రయత్నం జరగలేదు. అటువైపు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు అడుగులు కూడా పడకపోవడం గమనార్హం. ప్రత్యేక చట్టం చేయాలని విద్యార్థి సంఘాలు, పేరెంట్స్, అసోసియేషన్ నిరసనలు వ్యక్తం చేస్తున్నా గాని ప్రభుత్వ పెద్దలు నిమ్మకు నీరెత్తిన్నట్లు వ్యవహరిస్తున్నారు. వాస్తవానికి ఏ విద్యాసంస్థనైనా ట్రస్ట్‌పేరిట నడపాలి. దానికి ఒక గవర్నమెంట్ బాడీ ఏర్పాటుచేయాలి. అయితే కార్పొరేట్ పాఠశాలలలో నామమాత్రంగా గవర్నమెంట్ బాడీ చూపిస్తున్న అధికారం మొత్తం యాజమాన్యం చేతుల్లో పెట్టుకుంటుంది. కొన్ని స్కూల్స్ ఒకేసారి మొత్తం ఫీజుకట్టాలని నిబంధనలను అమలు చేస్తున్నాయి. లేదంటే అడ్మిషన్లు ఇవ్వడం లేదు. అందుకే వెంటనే రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో ఫీజు నియంత్రణ ఉండేటట్టు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ●

# వృద్ధాశ్రమాలు లేని సమాజానికై పాటుపడాలి!



మెకిరి దామోదర్

మానవ జన్మ ఒక వరం. ఆ జన్మనిచ్చిన తల్లిదండ్రుల బాగోగులు చూసుకోవడం కనీస బాధ్యత. అప్పుడే ఆ జన్మకు సార్థకత. ఇలా కుటుంబపరంగా, వృత్తిపరంగా, సమాజపరంగా ప్రతి వ్యక్తికి కొన్ని బాధ్యతలు ఉంటాయి. ఎవరి బాధ్యతలను వారు సక్రమంగా నిర్వహిస్తే సమాజంలో సుఖశాంతులు వెల్లివిరుస్తాయి. జన్మనిచ్చిన తల్లిదండ్రులతోపాటు సంఘజీవియైన మనం సమాజం కోసం సామాజిక బాధ్యతలను విస్మరించరాదనే ఇంగితజ్ఞానం కలిగి ఉండాలి. కాదు కూడదంటే రేపటి సమాజం ఏమైపోవాలి? తల్లిదండ్రులు తమ కన్న బిడ్డల కోసం చిన్నప్పుడు గోరుముద్దలు పెట్టి పెంచి పెద్ద చేసి ప్రయోజకులను చేయడానికి ఎంతోకష్టపడతారు. అలాంటి వారికి ప్రేమను పంచాల్సిన వారే నిరాదరణకు గురిచేస్తూ ఒంటరిగా వదిలేస్తున్నారు. ఆస్తులు పంచుకొని కొందరు, బతుకుతెరువు కోసమని ఇంకొందరు రెక్కలు వచ్చాక వృద్ధ తల్లిదండ్రులను, కుటుంబ పెద్దలను గాలికి వదిలేస్తుండడంతో ఆ పెద్ద మనస్సులు కక్కలేక మింగలేక వెక్కి వెక్కి ఏడుస్తూ కళ్లు చెమ్మగిల్లి చిన్నపోతున్నారు. గుండెల్లో పెట్టుకొని చూడాల్సిన వారసులు నిర్లక్ష్యంగా, అమానవీయంగా వదిలేస్తుంటే కడుపు చించుకుంటే కాళ్ల మీద పడుతుందని భరించలేని మనోవేదనతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తల్లిదండ్రులు కష్టపడి సంపాదించిన ఆస్తుల కోసం గొడవ పడుతున్నారు. కానీ వారికి పట్టెడన్నం పెట్టుటకు వంతుల పేరిట వేధిస్తున్నారు. అనారోగ్యంతో బాధపడే వారికి కనీసం మందులు కూడా ఇవ్వని వారు కొందరైతే, సూటిపోటి మాటలతో వేధిస్తున్నవారు ఇంకొందరు. కొన్ని సందర్భాల్లో చేయి చేసుకుంటున్న వారూ ఉన్నారు. ఇంకొందరు అమానవీయంగా అవసరమైతే కర్కశంగా చంపేసేందుకు కూడా వెనుకాడడం లేదు. వృద్ధ తల్లిదండ్రుల్లో ఎవరైనా ఒకరు చనిపోయి ఒంటరిగా ఉన్న వృద్ధులు ఏ కవికి,రవికి అందనంత స్థాయిలో జీవితాలను మరీఘోరంగా,దారుణంగా నెట్టుకొస్తున్నారు. ఇలాంటి బాధలను బయటకు చెప్పుకోలేని వారు కొందరైతే, మరికొందరు సహాయం కోసం పోలీసు స్టేషన్లు,వృద్ధుల సహాయ కేంద్రాన్ని సంప్రదిస్తున్నారు. ప్రధానంగా ఆస్తుల పంపకాల్లో అసంతృప్తులే తల్లిదండ్రులపై వేధింపులకు కారణంగా కనిపిస్తున్నాయి. వృద్ధులసహాయ కేంద్రానికి వస్తున్న ఫోన్‌కాల్స్‌లో 80శాతం వరకు ఇలాంటివేనని తెలుస్తుంది. నిరాదరణ కారణంగా ఇటీవల ఆత్మహత్యలకు పాల్పడుతున్న వృద్ధుల సంఖ్య పెరిగిపోతుండడం బాధాకరం. దీనికి నివారణ మార్గాలను కుటుంబం, సమాజం, పాలకులు ఉంది. కుటుంబ వ్యవస్థ విలువల్ని పలువురు పట్టించుకోవడం లేదు. స్వతంత్ర జీవనశైలికి అలవాటుపడి తల్లిదండ్రులను దూరం పెడుతున్నారు. వృద్ధుల జీవితం చివరి దశలో చీత్కారాల



కు తోడుగా వంతుల వారి బాగోగుల పేరిట వేధింపులేనా? ఆస్తులు కావాలి తల్లిదండ్రులు వద్దు అనే ఇలాంటి వేధింపుల నిరోధానికి అత్యవసర పరిస్థితుల్లో సత్వర సహాయం కోసం 2020 అక్టోబరులో ప్రభుత్వం వృద్ధుల సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఈ కేంద్రానికి యేటా 35వేలకుపైగా ఫోన్‌కాల్స్ వస్తున్నాయని తెలుస్తుంది. ఫిర్యాదును నమోదు చేస్తున్న వృద్ధులకు సంక్షేమ శాఖ క్షేత్రస్థాయి అధికారులను అప్రమత్తం చేసి సహాయం అందిస్తుంది. ఆపదలో ఉన్న వారికి రక్షణతోపాటు న్యాయసహాయం చేస్తుంది. తల్లిదండ్రుల బాగోగులు పట్టించుకోకుంటే వారి సంతానం నుండి మెయింటెనెన్స్ డబ్బులు వచ్చేలా చేయవచ్చు. అంతేకాదు ఇచ్చిన ఆస్తులను వెనక్కి తీసుకునే హక్కులు కూడా ఉన్నాయని తెలుసుకోవాల్సి ఉంది. వృద్ధ తల్లిదండ్రుల బాగోగులు చూసుకోవలసిన కనీస బాధ్యతను నిర్వహించాల్సిన కుటుంబ వ్యవస్థ, విలువల్ని ఇటు ఇళ్లల్లోనూ, విద్యాలయాల్లోనూ విధిగా పాఠ్యాంశంగా బోధించాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఎల్డర్లీ లైన్‌కాల్ సెంటర్‌కు రోజుకు 20నుంచి 40 కాల్స్ వస్తున్నాయంటేనే పరిస్థితి ఎంత అమానవీయంగా ఉందో అర్థమవుతుంది. దీనిలో మాట్లాడి బాధలు పంచుకుంటున్నారు. అలాంటి వారితో మాట్లాడి మానసికంగా ఉపశమనం పొందుతుంటారు. కేసుల తీవ్రతను బట్టి వెంటనే అప్రమత్తమై ఎఫ్ఆర్‌ఓ పోలీసు సహకారంతో ఆయా కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ చేసి చట్టంలోని సెక్షన్లు, శిక్షలు వివరిస్తారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఆశ్రమానికి చేర్చాలంటే అక్కడికి తరలిస్తారు. ఇలా నెలకు దాదాపు 15 నుంచి 20 మంది వరకు వృద్ధులను ఆశ్రమాలకు పంపిస్తున్నారని తెలుస్తుంది. మరి కొందరు మానసికంగా, భౌతికంగా, అనారోగ్యం, వయోభారంతో తమ పనులు తాము చేసుకోలేని దీనస్థితిలో ఉండి ఒక మనిషిపై ఆధారపడి కాలం వెళ్లదీసేవారు అభద్రతతో, తీవ్రఒత్తిడికి లోనవుతున్నారు. ఆత్మీయ స్పర్శతో కాసేపు గడపాలని వీరు ఆశించడం నేరమా?అవకాశం ఇవ్వకూడదా. ఇది కనీస బాధ్యత కాదా! సమాజమా నిలదీయలేని వారి స్థితి గమనించి మానవీయతను చాటండి అని ప్రాధేయపడుతున్నారు. మనిషిగా పుట్టినందుకు ఆస్తిపాస్తులు సంపాదించడమే గొప్పతనం కాదు? మనిషి నడవడికతోనే అంటే సామాజిక స్పృహ మానవీయ కోణంపైనే తనగొప్పతనం ఆధారపడి ఉంటుంది. కనిష్టవస్తువైన చీపురుకు ఇంట్లో ఓ మూలన చోటిస్తున్నారు. అంతేకాదు ఇంటికి కాపలా కాసే కుక్కకు బుక్కెడు అన్నం పెడుతూ, ధనవంతులైతే ఖరీదైన పెడిగ్రీ ఆహారంతో పాటు స్నానాలు చేయిస్తూ దాన్ని డాక్టర్లకు చూపిస్తున్నారు. ఆ కుక్కను ఒళ్లో కూర్చోబెట్టుకుంటున్నారు. మీ కోసం పంచప్రాణాలు పణంగా పెట్టి జీవితాంతం విలువైన కాలాన్ని సంతానం కోసం ధారపోసిన వృద్ధ తల్లిదండ్రులకు ఇంట్లో చోటు లేకుండా చేసి వృద్ధాశ్రమాలకు తరలించడం అమానవీయం కాదా? పండుటాకులనే నిర్లక్ష్యం వీడండి. ఏదో ఒకరోజు మనం ఆ దశకు చేరుకోవాల్సిందే. మనకూ అనారోగ్యం వస్తుంది. అనారోగ్యం రాకుండా ఎవ్వరూ తప్పించుకోలేరు. వెనకో, ముందో ప్రతి ఒక్కరిని మృత్యువు కబళిస్తుంది. దాన్ని తప్పించుకోలేం. మరి ఎందుకు ఆ మిడిసిపాటు. అహంకారాన్ని, సంపాదన మీదున్న దురాశను వీడండి. వృద్ధులను, వృద్ధాప్యాన్ని ప్రేమతో పలకరిస్తూ సేవ చేసి మీ బాధ్యతలను నెరవేర్చండి. సమాజం, పాలకులు వృద్ధాశ్రమాలు లేని సమాజం ఏర్పడేలా చూడాలి. ●

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
మంగళవారం, 30 మే, 2023


# నాలుగేళ్లు నిండిన జగన్ జనరంజక పాలన



## ప్రజాసంక్షేమమే పరమావధిగా ఐదో సంవత్సరంలోకి... : ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, మే 29, ప్రభాతవార్త

నవ్యాంధ్ర ప్రదేశ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జనరంజక పాలనకు ఈ నెల 29 నాటికి నాలుగు సంవత్సరాలు పూర్తయ్యాయని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వాన కొనసాగుతున్న సుపరిపాలన నేడు 2023 మే 30 మంగళవారం రోజున ఐదో సంవత్సరంలోకి అడుగుపెట్టిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి తెలిపారు. ఈమేరకు సోషల్ మీడియా వేదికగా సోమవారం ఈ అంశానికి సంబంధించి అనేక విషయాలు వెల్లడించారు. గడిచిన నాలుగేళ్లలో దాదాపు ఐదున్నర కోట్ల ఏపీ ప్రజలు గతంలో అంటే 1953 అక్టోబర్ 31 మధ్యన (నాటి ఆంధ్ర రాష్ట్రంలో) గాని లేదా 1956 నవబంర్ 1-2014 జూన్ 1 మధ్యన (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో) గాని కనిపించని ప్రభుత్వ జన సంక్షేమ పథకాలను, సర్వతోముఖ ప్రగతిని స్వయంగా చూశారని అన్నారు. పేద ప్రజలు, బలహీనవార్గాల అభివృద్ధికి పెద్దపీట వేసి అన్నివర్గాల ప్రజలు చేయిచేయి కలిపి ముందుకు సాగడానికి వైఎస్సార్సీపీ సర్కారు 2019 మే 30 నుంచి నిజాయితీగా చేసిన ప్రయత్నాలకు ప్రజలే ప్రత్యక్ష సాక్షులని మిగతా 7లో

## జగనన్నకు చెబుదాం అర్జీల పరిష్కారంలో అధికారులు అలసత్వం చూపరాదు

- కాలపరిమితిలోగా అర్జీలను పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ డా. ఏ మల్లికార్జున


7లో

## సమస్యల పరిష్కారం కోసమే గడప గడపకు పంపించిన సీఎం జగన్

### డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు




7లో

## కాలుష్య నియంత్రణకు మేయర్ బస్సులో...

- నగర కమిషనర్ నడక మార్గంలో...
- నగర ప్రజలంతా సహకరించాలంటూ విజ్ఞప్తి


7లో



## ఏసీబీకి చిక్కిన చినగదిలి విఆర్వో

- 22ఎ లిస్ట్ నుంచి ఇంటి స్థలం తొలగించడానికి రూ. 30 వేలు డిమాండ్
- అడ్వాన్స్‌గా రూ. 10 వేలు తీసుకొంటుండగా పట్టుకొన్న ఏసీబీ


7లో

## నాలుగేళ్లలో నవ్యాంధ్రలో నవశకానికి నాంది

-ప్రజల ఆశీర్వాదంతో... : భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


7లో



## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

### దక్షిణ నియోజక వర్గం మహిళా విభాగం

విశాఖపట్నం, మే 29, ప్రభాతవార్త

విశాఖ దక్షిణ నియోజకవర్గం టీడీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో సోమవారం చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. మహానాడులో ప్రకటించిన పార్టీ మేనిఫెస్టోలో మహిళలకు పెద్దపీట వేయడంపై హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ దక్షిణ నియోజక వర్గం ఇన్‌చార్జి గండి బాబ్జీ పాల్గొని మాట్లాడుతూ మహిళలకు సముచిత స్థానం ఇచ్చిన ఘనత టిడిపిదే అని అధికారంలోకి వస్తే మేనిఫెస్టో ఖచ్చితంగా అమలు చేస్తాము అని అన్నారు. మహానాడు తర్వాత మిగతా 7లో





## చంద్రబాబు అహంకారపూరిత వ్యాఖ్యలకు నిరసనగా బైక్ ర్యాలీ

నిర్వహించిన నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు


7లో

## టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డికి డాక్టరేట్ అందజేత




7లో



## లేనిది వున్నట్టు... అంతా కనికట్టు...


7లో

వున్న పదడుగుల రహదారిని 20 అడుగులకు పెంచేసారు... స్థల విస్తీర్ణంలో వాస్తవాన్ని వక్రీకరించేసారు... తప్పడు పత్రాలతో వంచించారు... సొమ్ములతో అధికారులను ప్రసన్నం చేసుకున్నారు... దొడ్డిదారిన అనధికార అంతస్తును మంజూరు చేయించుకున్నారు... ఇంతటితో ఆగకుండా నిర్మాణంలోను అవకతవకలకు పాల్పడుతున్నారు... దర్జాగా కొనసాగుతున్న ఈ కట్టడం వల్ల స్థానికులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు...

- 91 వార్డు సచివాలయం 471 పరిధిలో...
- జివిఎంసి నిబంధనలకు తూట్లు - స్థానికులకు పాట్లు
- అడ్డగోలుగా ప్లాను మంజూరు
- అన్నీ తెలిసినా నిద్ర నటిస్తున్న టౌన్‌ప్లానింగ్!

## బిసిలను గుర్తించని అనితపై బిసి నేతల గుర్రు

- పేరుకే బిసిపార్టీ, నియోజకవర్గంలో మేజర్ పదవులన్నీ ఓసీలకే!
- గ్రామీణ ప్రాంతాల్లో బిసినేతలు అసమ్మతిసెగలు - బిసిలకు పదవులు ఇవ్వకపోతే ఉరుకునే ప్రసక్తే లేదంటున్న సర్పంచ్ వంకా వెంకటరమణ

పాయకరావుపేట, మే 29 ప్రభాతవార్త



బిసి పార్టీ అని చెప్పుకునే తెలుగుదేశం పార్టీలో మేజర్‌పదవులన్నీ ఓసి కులానికి చెందినవారికే కట్టబెట్టడం వల్ల బిసి కులాలు అసంతృప్తి సెగలు వెళ్ళగక్కుతున్నాయి. మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇటీవల జరిగిన మహానాడు సభలో కూడా తెలుగుదేశం పార్టీ బిసిల పార్టీఅని బిసిలను అన్నివిధాలుగా ఆదుకున్న పార్టీగా ముక్తకంఠంతో చెప్పిన విషయం అందరికీ తెలిసిందే. చంద్రబాబునాయుడు మాటలు పాయకరావుపేటలో ఎక్కడా అమలుకావడం లేదు. పాయకరావుపేట మండలంతో పాటు నియోజకవర్గంలో మిగిలిన మూడు మండలాల్లో మండల పార్టీ అధ్యక్షులు ఓసినాయకులే. వారంతా కాపుకులానికి చెందినవారేనని కొంతమంది బిసిలు ప్రశ్నిస్తున్నారు. బిసిలు మండలఅధ్యక్షుల పదవులకు పనికిరారా అని మరికొంతమంది అంటున్నారు. గతకొంతకాలంగా బిసి కులాలకు గుర్తింపులేకపోవడంపై ఆయాకులాలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నాయి. సమయం వచ్చినప్పుడు తమసత్తా ఏమిటో చూపిస్తామని మిగతా 7లో

## శ్రీవరమహాలక్ష్మీ అమ్మవారి ప్రథమ వార్షిక మహోత్సవాలు



పాయకరావుపేట రూరల్, మే 29 ప్రభాతవార్త

చిట్టూరిమెట్రోనందు కొలువైన శ్రీవరమహాలక్ష్మీ అమ్మవారి ప్రథమ వార్షిక మహోత్సవాలునేటినుంచి జూన్ 3వ తేదీ వరకూ జరగనున్నట్లు వ్యవస్థాపకధర్మకర్త సిహెచ్ విజయప్రకాష్ తెలియచేసారు. ఈ వార్షికోత్సవ మహోత్సవాలలో ప్రతిరోజూ పూజాకార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందచేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని చెప్పారు. భక్తులంతా ఆలయాన్ని సందర్శించి శ్రీశ్రీశ్రీ వైకుంఠనారాయణసమేత శ్రీవరమహాలక్ష్మీ అమ్మవారి అనుగ్రహం పొందగలరని వ్యవస్థాపకధర్మకర్త సిహెచ్‌విజయప్రకాష్ తెలియచేసారు.

## నిబంధనలకు వ్యతిరేకంగా వెంకటపతిరాజు చెరువు పూడికతీత

### గగ్గోలుపెడుతున్న శ్రీరామపురం గ్రామస్థులు

### రైతులగోడు పట్టించుకోని ఎన్ఆర్‌జిఎస్ ఏపీఓ - ఉన్నతాధికారులకు ఫిర్యాదు

పాయకరావుపేట, మే 29 ప్రభాతవార్త



నిభందనలను త్రుంగలోనికి త్రొక్కి మండలంలోని శ్రీరామపురం వెంకటపతిరాజు చెరువు (చిన్నచెరువు) పూడికతీతపనులు చేపడుతున్నారు. సుమారు 80ఎకరాల గర్భంఉన్న వెంకటపతిరాజు చెరువు క్రింద సుమారు 9గ్రామాలకు చెందిన వేలాదిఎకరాల నంటభూములు సాగవుతున్నాయి. ఈచెరువు గర్భంనుంచి వచ్చే నీరుద్వారా ఈభూములకు నీరందుతుంది. చెరువుపూర్తిగా పూడిపోవడంతో శ్రీరామపురం పంచాయితీలో చెరువు పూడికతీతకు తీర్మానం చేసి ఎన్ఆర్‌జిఎస్ పథకం క్రింద పూడికతీతపనులు చేపట్టారు. పూడికతీత పనులు పూర్తయినప్పటికీ మళ్ళీ చెరువులో మరోపెద్దచెరువు చేపల పెంపకానికి నిభందనలకు విరుద్ధంగా ఎన్ఆర్‌జిఎస్ ఏపీఓ చేపడుతున్నట్లు గ్రామసర్పంచ్ గారాకృష్ణప్రసాద్ ఆరోపించారు. పూడికతీసిన చెరువులోపల మరో చెరువు త్రవ్వితే నీరు చెరువుగట్టుదాటి పొలాల్లోకి వెళ్ళవని దీనివల్ల రైతులకు చెరువుద్వారా పంటపొలాలకు నీరు అందదని రైతులు పేర్కొన్నారు. అందువల్ల తక్షణమే పూడికతీతపనుల్లో భాగంగా చేపట్టిన వెంకటపతిరాజు చెరువు పూడికతీతతోనే ఆపివేయాలని రైతులు కోరుతున్నారు. చెరువులో మరోచెరువు త్రవ్వితే ఊరుకునే ప్రసక్తేలేదని రైతులు పేర్కొన్నారు. ఎన్ఆర్‌జిఎస్ ఏపీఓ బలవంతంగా చెరువుత్రవ్వే ప్రయత్నం చేస్తున్నారని దీనిపై ఉన్నతాధికారులకు పిర్యాదు చేస్తామని అన్నారు. ఇరిగేషన్ ఏఈసైతం చెరువులోపల మరోచెరువు చేపల పెంపకానికి త్రవ్వడానికి వీలులేదని చెప్పారని సర్పంచ్ కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. తక్షణమే అధికారులు ఈచెరువును పరిశీలించి నిభందనల ప్రకారం పూడికతీత ఉండేవిధంగా చర్యలు తీసుకుని రైతులకు సాగునీరు అందించాలని కోరుతున్నారు.



## రెడ్డిసంక్షేమసంఘం ఆధ్వర్యంలో మజ్జిగపంపిణీ

పాయకరావుపేట, మే 29 ప్రభాతవార్త



పాయకరావుపేట, తుని రెడ్డిసంక్షేమసంఘం ఆధ్వర్యంలో స్థానిక గౌతమ్‌జంక్షన్, గొల్లఅప్పారావు సెంటర్లలో మజ్జిగపంపిణీ కార్యక్రమం చేపట్టారు. తీవ్రంగా ఎండలు ఉన్న నేపధ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు సంక్షేమసంఘం ముందుకు వచ్చింది. సుమారు 3వేలమందికి మజ్జిగపంపిణీ చేసారు. మజ్జిగపంపిణీకి సహకరించిన వారందరికీ సంఘం ప్రత్యేకకృతజ్ఞతలు తెలియచేసింది. ప్రతినెలా సంఘం తరుపున పాయకరావుపేట, తుని ప్రాంతాలలో ఏదోఒక సేవాకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంఘంనాయకులు తెలియచేసారు. ఈకార్యక్రమంలో సంఘంఅధ్యక్షులు కెకిషోర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు సత్తిలక్ష్మీనారాయణరెడ్డి, పోతంశెట్టిశ్రీనివాస్‌రెడ్డి, కొవ్వూరివెంకటరామలింగారెడ్డి, మద్రివెంకటరెడ్డి, కర్రినారాయణరెడ్డి, నల్లమిల్లికృష్ణారెడ్డి, నల్లమిల్లిగంగారెడ్డి, మేడపాటివెంకటరెడ్డి, సత్తిసురేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బైక్ ర్యాలీ

పాయకరావుపేట, మే 29 ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చి నాలుగేళ్ళు పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే గొల్లబాబూరావు ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం పాయకరావుపేటలో బైక్ర్యాలీ నిర్వహించారు. ముందుగా శ్రీపాండురంగస్వామి ఆలయంనకు వెళ్ళి ఎమ్మెల్యే ప్రత్యేకపూజలు నిర్వహించి అనంతరం ఆలయం నుంచి బైక్ర్యాలీ ప్రారంభించారు. ఈ బైక్ ర్యాలీ పాయకరావుపేటనుండి ఎస్‌రాయవరం వరకూ హైవేమీదుగా సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్లబాబూరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారంలోనికి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు అమలుచేసి దేశంలోనే వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం మొదటిస్థానంలో నిలిచిందన్నారు. తెలుగుదేశం పార్టీ 2014లో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేకపోయిందని ఇప్పుడు కొత్తగా 2024 ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టేవిధంగా హామీలు ఇస్తుందని తెలుగుదేశం ప్రభుత్వం నిలబెట్టుకోలేని హామీలని చంద్రబాబునాయుడు బూటకపు మాటలు ఎవరూ నమ్మవద్దని అన్నారు. మళ్ళీసంక్షేమకార్యక్రమాలు అభివృద్ధి కొనసాగించాలంటే జగన్మోహన్‌రెడ్డికి 2024 ఎన్నికల్లో ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జిల్లావ్యవసాయసలహామండలి అభివృద్ధికమిటీ చైర్మన్ చిక్కాలరామారావు, నక్కపల్లి వైకాపా నాయకులు వీసంరామకృష్ణ, పేటమండల పార్టీఅధ్యక్షులు ధనిశెట్టిబాబూరావు, జిల్లాపబ్లిక్‌వింగ్ అధ్యక్షులు దగ్గుపల్లిసాయిబాబా, గారాప్రసాద్, బొల్లంబాబ్జి, ఇసరపు తాతారావు, చోడిపల్లిశీను, కేశనకుర్తి సత్తిబాబు, దోమాడ సోమసుందరం తదితరులు పాల్గొన్నారు.

## చేపలు పెంచి మత్స్యకారుల ఉపాధిని కాపాడాలి



నక్కపల్లి, మే 29 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం రాజయ్యపేటలోగల ఉప్పుటేరులో మట్టిపూడిక తీయించి నీరునిల్వ ఉండేటట్లు చేసి చేపలను పెంచి మత్స్యకారుల ఉపాధిని కాపాడాలని కోరుతూ సోమవారం నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయంలో గల సిబ్బంది సుదర్శన్, కన్నబాబులకు మత్స కారులు వినతిపత్రం అందచేసారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు ఎంఅప్పలరాజు, నాయకులు మామిడినానాజీ, గోసలసోమేశ్వరరావు, చేపలసోమేష్, బొందినూకరాజు, వాసుపల్లినూకరాజు, పిక్కికోటి, మైలపల్లిదార్రాజు, మైలపల్లిబాపూజీ పాల్గొన్నారు.

## వివిఒఏల కోర్కెల సాధనకు ఉద్యమం

పరవాడ,మే29, ప్రభాతవార్త



వివిఒఏల కాలపరిమితి సర్కులర్ రద్దు చేయాలి అంటు మండల వివిఒఏల సంఘం ఆద్వర్యంలో స్థానిక వెలుగు కార్యాలయం వద్ద ఆందోళన చేసారు. ఈసందర్బంగా వివిఒఏల సంఘం మండల అద్యక్ష కార్యదర్శులు ఎం ఉమా, పి రమా మాట్లాడుతు తమకు ఉద్యోగ భద్రత కల్పించాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. తమకు హెచ్ఆర్ పాలసి అమలు చేయాలని 10లక్షల రూపాయాలు భీమా సౌకర్యం కల్పించాలనే తమ డిమాండ్‌లు తీర్చాలంటు ఆందోళనకు దిగామని అన్నారు. 15 సంఘాలు లోపు ఉన్న వివిఒఏల వేతనాలు చెల్లించాలని కోరుతున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో వరలక్ష్మి, వెంకటలక్ష్మి, నీలిమ, నాగమణి, పైడి లక్ష్మి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగోలుగా ఇనుప తుక్కు దుకాణాలు

### కాలుష్య కారకాలుగా మారుతున్నాయి - సిఐటియు నాయకులు గణిశెట్టి సత్యనారాయణ

పరవాడ,మే29, ప్రభాతవార్త

అడ్డగోలుగా పుట్టుకొస్తున్న ఇనుప తుక్కు దుకాణాలు ఫార్మాపరిశ్రమల వ్యర్ధాలతో కాలుష్య కారకాలుగా మారుతున్నాయని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గణిశెట్టి సత్యనారాయణ అన్నారు. సోమవారం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతు ఇటీవల కాలంలో ఇనుపతుక్కు వ్యాపారులు తమ వ్యాపారంలో భాగంగా ఫార్మా వ్యర్ధాలు అయిన రశాయన డ్రమ్‌లు, రశాయన ప్యాస్టిక్ బ్యాగులు వంటి వాటిని కొనుగోలు చేసి వాటిని నిల్వ చేస్తున్నారని గతంలో వెంకటాపురం వద్ద రశాయన వ్యర్ధాలు కలిగిన తుక్కు దుకాణాల్లో పెద్ద ఎత్తున మంటలు వ్యాప్తి చెంది కాలుష్యం వెదజల్లిన విషయం తెల్సిందే.మరల ఆదివారం తెల్లవారుజామున పరవాడ బ్యాంకు కాలనీలో గల తుక్కు దుకాణంలో పెద్ద ఎత్తున మంటలు ఎగిసి పడి ఫార్మా వ్యర్ధాలు అగ్నికి అహుతైన విషయం తెల్సిందే అని అన్నారు. తరుచు ఇలా ఇనుపతుక్కు దుకాణాల్లో ఫార్మా వ్యర్ధాలు కారణంగా తరుచు అగ్ని ప్రమాదాలు జరగడం విషవాయువులు వెళుబడడంతో ఈ ప్రాంతం అంతటా తీవ్ర కాలుష్యం ఏర్పడే అవకాసం ఉందని అన్నారు. ఫార్మాసిటిలో వ్యర్ధ రశాయన కవర్లు వంటి వాటిని రాంకీ ల్యాండ్ ఫిల్‌కు తరలించి అక్కడ భద్రపర్చాల్సి ఉన్న వాటిపై రాంకీ యాజమాన్యం చూసిచూడనట్లు వ్యవహరించడంతో వ్యర్ధాలు బయటకు వస్తున్నాయని అన్నారు. ఫార్మా వ్యర్ధాలుకు మంటలు అంటుకుంటే తీవ్రమైన కాలుష్యం వెదజల్లె అవకాసం ఉందనే విషయంను కాలుష్య నియంత్రనా మండలి అధికారులు ,ఫ్యాక్టరీస్ డిపార్టుమెంటు అధికారులు కాని తెల్సుకుని తగిన చర్యలు తీసుకుని ఫార్మా వ్యర్ధాలు బయటకు రాకుండా చూడాలని తాము కోరుతున్నామని అన్నారు.

## వైసిపి బైక్ ర్యాలీకి తరలిన పార్టీ శ్రేణులు

గొలుగొండ మే 29, ప్రభాతవార్త



నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశ oకరగణేష్ ఇచ్చిన పిలుపు మూరకు మండం నుండి పార్టీ నాయకులు తరలివెళ్ళారు. పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ,మార్కెట్ కమిటీ చైర్మెన్ చిటికెల బాస్కరనాయుడు,జెడ్పిటీసి సుర్ల వెంకట గిరిబాబు,ఎంపిపి గజ్జలపు మణికుమారి ,జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షురాలు లోచుల సుజాత,పిఎసిఎస్ అధ్యక్షుడు కిలపర్తి పెద్దిరాజు, సచివాలయాల కన్వీనర్ కోరుప్రోలు ఫణిశాంతారాం అధ్వర్యంలో అన్ని గ్రామ పంచాయితీల నుండి ద్విచక్ర వాహనాలపై వెళ్ళారు. వైసిపి సర్పంచ్‌లు,ఎంపిటీసిలు,మఖ్యనాయకులు తమ తమ పంచాయితీల నుండి భారీగా కార్యకర్తలను సమీకరించారు. ప్రతిపక్ష నాయుకలు చేసిని వ్యాఖ్యలను ఖండిస్తు చేపట్టిన ర్యాలీకి ఎమ్మెల్యే ఇచ్చిన పిలుపుతో వెళుతున్నట్లు తెలిపారు. వైస్ ఎంపిపిలు సుర్ల అదినారాయణ, జక్కు నాగమణి, యూత్ అధ్యక్షుడు మాకిరెడ్డి రామకృష్ణ, సర్పంచ్‌లు యలమంచిలి రఘురామచంద్రరావు, పందిరి సత్యంనాయుడు, తోకల సంతోషకుమార్,నల్లబెల్లి శ్రీనివాసరావు,పోలిరెడ్డి రాజుబాబు,సింగంపల్లి నాముడు,కసిపల్లి అప్పారావు,జువ్వల దేముడు,జాగు రామకృష్ణతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజ్ఞాన శిబిరంలో జనరల్ నాలెడ్జ్‌పై అవగాహన

గొలుగొండ మే 29, ప్రభాతవార్త



స్థానిక గ్రంథాలయంలో నిర్వహిస్తున్న విజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్‌పై అవగాహన కల్పించారు. అధికారి రాజుబాబు విధ్యార్ధులకు పలు అంశాలపై ప్రశ్నలు వేస్తు వారి తెలిసిన విషయాలకు గుర్తిచేయడంతో పాటు కొత్త విషయాలపై వివరించారు. బుక్‌రీడింగ్ నిర్వహిస్తు మధ్యలో క్విజ్, వ్యాసరచన ఏర్పాటు చేశారు. ప్రతిరోజు కొత్త అంశాలను విధ్యార్ధులకు తెలిసేలా అద్యాపకులను తీసుకోని వచ్చి బోదిస్తున్నారు. ఈ వేసవిలో కోత్త వరవడికి శ్రీకారం చుట్టడం ఏండల్లో పిల్లలు తిరగకుండా నిలువరించి విధ్యపై అశక్తి పెంచే విదంగా విజ్ఞాన విభిరం ఏర్పాటు చేయడం తల్లిదండ్రులకు ఉరటి కలిగించిదని చెప్పవచ్చు. విధ్యార్ధులు ఈ అవకాశాన్ని సద్వినియెం చేసుకోవడం చెప్పుకోదగిన విషయంగా అద్యాపకులు అభినందించిన విషయం. అధికాకి కూడా విద్యార్ధులకు విభిరానికి తీసుకురావడంలో సఫలమయ్యారని చెప్పకతప్పదు.

## ఘాట్‌రోడ్డులో ఘోర రోడ్డుప్రమాదం

### బొలెరో, టాటామాజిక్ ఢీ-ఒకరు మృతి, ఇరువురికి గాయాలు

కొయ్యూరు, మే 29, ప్రభాతవార్త



చింతపల్లి, కొయ్యూరు మండలాల సరిహద్దుప్రాంతమైన లంబసింగి ఘాట్‌రోడ్డులోనికి తురబాడగెడ్డ గ్రామశివారులో సోమవారం తెల్లవారుజామున ఘోరరోడ్డుప్రమాదం సంభవించింది. బొలెరో,టాటామ్యాజిక్ వాహనాలు ఢీకొని ఒకరు మృతిచెందగా, ఇరువురు గాయాలపాలైన ఈ ఘటనకు సంభంధించిన వివరాలిలా ఉన్నాయి. ఒకప్రముఖ దినపత్రిక సర్కులేషన్ టాటామ్యాజిక్ వాహనం నర్సీపట్నం నుండి చింతపల్లివైపు వెళ్తుండగా, ఒరిస్సా రాష్ట్రం నుండి తవుడుబస్తాలతో చింతపల్లి మీదుగా నర్సీపట్నంవైపు వస్తున్న బొలెరో పికప్ వాహనం ఎదురెదురుగాఇవచ్చి బలంగా ఢీకొట్టడంతో ఒకవ్యక్తి నర్సీపట్నానికి చెందిన ముత్తుర్తి సత్యరాజు అక్కడికక్కడే మృతిచెందగా టాటామ్యాజిక్ యజమాని గోవింద్‌కు కాలువిరగ్గా, అదే వాహనంలో ఉన్న మహిళకు తీవ్రగాయాలయ్యాయి. అటుగా వస్తున్న ప్రయాణీకుల సమాచారంమేరకు క్షతగాత్రులను డౌనూరు పిహెచ్‌సికి 108వాహనంపై తరలించి, అటుపై నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కొయ్యూరు పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు వివరించారు.





## శారదానదిలో ఇద్దరు విదార్థులు గల్లంతు మృతి

### ముమ్మర గాలింపు చర్యలు అధికారులు - దొరకని విద్యార్థుల మృతదేహాలు

### తల్లి ఎదుటే కొడుకు, మేనల్లుడు మృతి



కశింకోట, మే 29, ప్రభాతవార్త

మండలంలోని వెదురుపర్తి శారదానదిలో ఇద్దరు విద్యార్థులు ఈత ఆడుతూ శారదా నదిలో మునిగి గల్లంతయ్యారు. కశింకోట పోలీసులు తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి. నక్కపల్లి మండలం పొతిరెడ్డిపాలెంకు చెందిన పిల్లి లక్ష్మి తన కుమారుడైన అనిల్(17) నక్కపల్లి మండలం చందనాడ గ్రామానికి చెందిన తన మేనల్లుడు ఏడిద ప్రసాద్(17) కలిసి మండలంలోని వెదురుపర్తి గ్రామానికి చెందిన తన బావగారు పలివెల రమణ ఇంటికి వేసవి సెలవుల నిమిత్తం వారం రోజుల క్రితం వచ్చింది. తమతో తెచ్చుకున్న బట్టలు మాసిపోవడంతో పిల్లి లక్ష్మి బట్టలు ఉతకడానికి దగ్గరలో ఉన్న శారదానదికి సోమవారం ఉదయం వెళ్ళింది. లక్ష్మి బట్టలు ఉతుకుతుండగా తనతో పాటు వచ్చిన కొడుకు పిల్లి అనిల్, తన మేనల్లుడు ఏడిద ప్రసాద్‌లు ఉదయం పదిన్నర సమయంలో ఈత కోసమని లోతు తక్కువుగా ఉన్న ప్రదేశంలో దిగి వచ్చీరాని ఈత ఈదుతూ క్రమంగా లోతుకు వెళ్లడంతో శారదానదిలో మునిగిపోయారు. అది గమనించిన లక్ష్మి లబోదిబోమని కేకలు వేయడంతో చుట్టుపక్కలవారు వచ్చి విదార్థులకు కాపాడే ప్రయత్నం చేశారు. కానీ రక్షించలేకపోయారు. అప్పటికే లోతుకు విదార్థులు పోవడంతో కనిపించలేదు. విషయం తెలుసుకున్న అనకాపల్లి రూరల్ సిఐ ఎ.రవికుమార్, కశింకోట ఎస్పై ఎ.ఆదినారాయణరెడ్డి సంఘటనా స్థలానివెళ్ళి పరిశీలించి విద్యార్థులను బయటకు తీయుటకు ఈతగాళ్ళతో ప్రయత్నం చేశారు. కానీ విదార్థులు కనిపించకపోవడంతో అగ్నిమాపక సిబ్బందిని పలిచారు. మంగళవారం ఉదయం ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో కూడా గాలింపు చర్యలు చేపట్టడానికి ఏర్పాట్లు చేశారు. సంఘటనా స్థలం వద్ద సోమవారం రాత్రికి పోలీసు బ oదోబస్తు ఏర్పాటు చేశారు.



## ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యం: జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ

అనకాపల్లి, మే 29, ప్రభాతవార్త




సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించాల్సి oదిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయంచేయాల్సి oదిగా జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ ఆదేశాలుజారీ చేసారు.స్పందన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకుసూచించిన జిల్లా ఎస్పీ.నేటి పోలీసు స్పందన కార్యక్రమానికి 39 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు , చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లాఎస్పీ నేరుగా ఫిర్యాదదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెల్సుకుని వారి సమస్యలను క్షుణ్ణంగాపరిశీలించారు.ఫిర్యాదుదారులు సమస్యలను ఎస్పీ ముందు స్వేచ్ఛంగా విన్నవించుకోగా, ఎస్పీ సానుకూలంగా స్పందించి, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయంఅందించేలా కృషిచేయాలని, భాధితులకుచట్టపరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియచేసారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయభాస్కర్ పాల్గొన్నారు.

## కార్పొరేటర్ రోహిణిరామన్ వార్డు పర్యటన

ఆరిలోవ, మే 29, ప్రభాతవార్త



వార్డు పర్యటనలో భాగంగా సోమవారం స్థానిక 12వ వార్డు పరిధిలోగల సాలిపేటలో వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్ పర్యటించారు. ప్రతి గడపకు వెళ్ళి నేరుగా మంచినీరు సరఫరా, వీధి దీపాలు పనితీరు, చెత్త సేకరణ గురించి అడిగి తెలుసుకున్నారు. కొన్ని చోట్ల ఇనుప కరెంట్ స్తంబాలు ఉన్నాయని వాటి స్థానంలో సిమెంట్ స్తంబాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరాగా వెంటనే ఆమె స్పందించి సంబంధిత అధికారులకు వీలైనంత త్వరగా స్తంబాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కన్నెటి సుబ్బారెడ్డి, కొండమ్మ, రాజు, శానిటరీ సెక్రటరీ శ్రీను, గణేష్, శ్రీకాంత్, వాటర్ డిపార్ట్మెంట్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అది 'మహానాడు'..'పెద్దమాయనాడు'..

### అమరావతిలో పేదలపట్టాలపై బాబు వ్యాఖ్యలు సరికాదు

### కొయ్యూరులో భారీనిరసన ర్యాలీ నిర్వహించిన వైసిపి

కొయ్యూరు, మే 29, ప్రభాతవార్త



రాజమండ్రిలో తెలుగుదేశం పార్టీ నిర్వహించింది మహానాడు కాదని, పెద్ద మాయనాడు అని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి అభివర్ణించారు. అమరావతిలో పేదలకు సిఎంజగన్మోహన్‌రెడ్డి ఇళ్లపట్టాలు ఇవ్వడ్పఐ మహానాడులో టిడిపిఅధినేత చేసిన వ్యాఖ్యలను నిరశిస్తూ సోమవారం మండలకేంద్రంలో వైసిపిశ్రేణులు భారీబైక్ర్యాలీ నిర్వహించారు. కాకరపాడు నుండి కొయ్యూరు వరకు నిర్వహించిన ఈ బైక్ర్యాలీ అనంతరం పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఇలా అన్నారు. రెండు రోజులుగా మహానాడు పేరుతో చంద్రబాబు ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. టిడిపి అంటే అందరికీ ఎన్టీఆర్ గుర్తుకువస్తారని, ఎన్టీఆర్ పెట్టినపార్టీని హస్తగతం చేసుకుని, ఆయన మరణానికి కారణమైన చంద్రబాబు ఏమీ ఎరగనట్టు మహానాడు పేరుతో ప్రజలకు మాయమాటలు చెబుతూ మాయనాడు చేసారన్నారు. మహానాడులో తీసుకున్న నిర్ణయాలు ఏపీ ప్రజలకు ఉపయోగపడవన్నారు. సిఎంజగన్ మాత్రం నిరంతరం ప్రజలపక్షాన నిలబడి బడుగు,బలహీన, వెనకబడిన, మైనార్టీవర్గాల అభ్యున్నతికి కృషిచేస్తున్నారన్నారు. ప్రతి కుటుంబానికి వైసిపిప్రభుత్వం ఆర్థిక చేయూతనిస్తుందని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి వివరించారు. అటువంటి జగన్‌పై చంద్రబాబు అవాకులు,చవాకులు పేలుతూ దుష్ప్రచారాలు చేస్తున్నారన్నారు. అధికారంలోనికివస్తే పేదవారిని ధనికులుగా చేస్తానని చెబుతున్న చంద్రబాబు 14ఏళ్ల అధికారంలో ఉన్నప్పుడు ఎంతమందిని ధనికులు చేసారని ప్రశ్నించారు. వైసిపిప్రభుత్వం మాత్రం నిత్యం ప్రజలపక్షాన ఉంటుందని పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో ఎంపిపి బడుగురమేష్‌బాబు, జెడ్పీటిసి వారానూకరాజు, చింతపల్లి ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, మండలవైసిపి అధ్యక్షుడు జల్లిబాబులు, వైస్‌ఎంపిపిలు అప్పన వెంకటరమణ, అంబటినూకాలమ్మ, బిసిడైరెక్టర్ గాడినాగమణి, మండలకన్వీనర్ బండిసుధాకర్, సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, గ్రీవెన్‌సెల్ ఉపాధ్యక్షులు గొడ్డేటిమహేష్, జిల్లాప్రచారకార్యదర్శి ధోనిబాబ్జీ, ట్రైకార్‌డైరెక్టర్ సుమర్లసరస్వతి, నేతలు సడ్డాసావిత్రి, పాటిశేఖర్, రీమెలగంగాధర్, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జెడ్డంగి పిహెచ్‌సిని జిల్లాకలెక్టర్ ఆకస్మిక తనిఖీ

రాజవొమ్మంగి, మే 29, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్ ఆకస్మిక తనిఖీ చేసారు. మందులు కొరత, కంటినిజెంట్ వర్కరు కావాలని, బిల్లులు సమస్యలను డా.సుజి కలెక్టర్‌కు తెలిపామన్నారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ సుమిత్‌కుమార్, యంపిడిఓ కె.బాపన్నదొర, డా.సుజి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## పెదమాకారంలో 'గడపగడపకూ మనప్రభుత్వం'

కొయ్యూరు, మే29, ప్రభాతవార్త




సోమవారం మండలంలోని పెదమాకరవం సచివాలయంపరిధిలోని గానుగుల,రామరాజుపాలెం గ్రామాల్లో గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సుమారు 175గడపలకు వెళ్లిన ప్రజాప్రతినిధులు ప్రజలనుండి సమస్యలను అడిగితెలుసుకున్నారు. నాలుగేళ్లలో వైసిపిప్రభుత్వం అందించిన సంక్షేమం, అభివృద్ధిపనులను ప్రజలకు వివరించారు. మరలా సిఎంగా జగన్మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి, ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, సర్పంచ్ సెగ్గెనూకాలమ్మ, ఎంపిటిసి సెగ్గెమల్లేసు, వైసిపిసీనియర్‌నేత రాజకుమారి, ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ, వైస్‌ఎంపిపిలు అప్పనవెంకటరమణ, అంబటినూకాలమ్మ, బిసిడైరెక్టర్ గాడినాగమణి, వైసిపిమండలాధ్యక్షుడు జల్లిబాబులు, మండలకన్వీనర్ బండిసుధాకర్, సర్పంచ్‌ఫోరం అధ్యక్షుడు రేగటి ముసిలినాయుడు, గ్రీవెన్‌సెల్ ఉపాధ్యక్షుడు గొడ్డేటిమహేష్, జిల్లాప్రచారకార్యదర్శి ధోనిబాబ్జీ, ట్రైకార్‌డైరెక్టర్ సుమర్ల సరస్వతి, యూత్‌అధ్యక్షులు సడ్డాసావిత్రి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండలనేత గాడిసత్యనారాయణ, కాళ్లవనంబాబు, దూపంశ్రీను, అత్యుత్, పొట్టికశ్రీను, రీమెలగంగాధర్, నేగులలక్ష్మణరావు, కుశల, నాగేంద్ర, రెడ్డినాయుడు, పాటిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## 'సేవామిత్ర'కు ఎందుకు అర్హులం కాదు..

### అవార్డులకు ఎంపికకాకపోవడంపై గ్రామవాలంటీర్ల నిరసన

కొయ్యూరు, మే29, ప్రభాతవార్త



నిత్యం ప్రజలకు, అధికారులకు మధ్య వారధులుగా వ్యవహరిస్తూ, ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి పథకాల అమలులో కీలకపాత్ర పోషిస్తున్న తాము సేవామిత్ర అవార్డులకు అర్హులంకాదా? అంటూ మండలంలోని సుమారు 190మంది గ్రామవాలంటీర్లు ప్రశ్నిస్తున్నారు. సోమవారం మండలకేంద్రంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ఒకసేవావజ్ర, నలుగురు సేవారత్నాలు, 123మంది సేవామిత్రలుగా ఎంపికైన గ్రామవాలంటీర్లను అభినందిస్తూ పత్రాలను అందించడంతోపాటు, కొంతమందిని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి, ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, వైస్‌ఎంపిపిలు అప్పనవెంకటరమణ, అంబటినూకాలమ్మ, ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ తదితరులు అధికారులు సన్మానించారు. అయితే మండలంలోని మొత్తం 320మంది గ్రామవాలంటీర్లలో సేవావజ్ర, సేవారత్న మిగతా 123మందిని మాత్రమే సేవామిత్రలుగా ఎంపికచేసి, మిగతావారిని విస్మరించారంటూ కొంతమంది గ్రామవాలంటీర్లు నిరశన తెలుపుతూ ఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి, ఎంపిడిఓ మేరీరోజ్‌లకు వినతిపత్రాలను అందించారు. కాగా ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామని నిరశనవాలంటీర్లకు వారు హామీఇచ్చారు.

## మాజీ మంత్రి పరిటాల సునీతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్

పాడేరు, మే 29,ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ మంత్రి పరిటాల సునీత పుట్టినరోజు సందర్భంగా రాజమండ్రిలో ఉన్న సునీతను మాజీ మంత్రి,అరకు టిడిపి ఇన్‌చార్జి కిడారి శ్రావణ్‌కుమార్ మర్యాధపూర్వకంగా కలిసి పూల బొకెను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా మాజీ మంత్రు కిడారి,సునీత రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులు వారి వారి నియోజకవర్గ పార్టీ పరిస్థితులపై సుధీర్ఘంగా చర్చించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటా సునీత తనయుడు శ్రీరామ్ పాల్గొన్నారు.


## 10వ తరగతి టాపర్ ముగ్గుపైడి నవనీత్‌కు ప్రతిభా పురస్కారం

పాడేరు, మే 29,ప్రభాతవార్త



2022-23 విద్యాసంవత్సరంలో 10వ తరగతి ఫలితాల్లో 528 మార్కులు సాధించి అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండలం టాపర్‌గా నిలిచిన ముగ్గుపైడి నవనీత్‌ను ఆంధ్రప్రదేశ్ ఐఖ్య జంగమ సంక్షేమ సంఘం ప్రతినిధులు విశాఖపట్నంలో జరిగిన ఆత్మీయ కలయిక కార్యక్రమంలో నవనీత్‌ను అభినందించి ప్రతిభా పురస్కారం అవార్డును అందజేశారు. పాడేరు ప్రముఖ దినపత్రిలో పనిచేస్తున్న ముగ్గ మహేష్‌బాబు తనయుడు ముగ్గపైడి నవనీత్ ముంచంగిపుట్టు మండలం జోలాపుట్టు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల చదువుకున్నాడు. 10వ ఫలితాల్లో మండల స్కూల్‌కు టాపర్‌గా నిలిచిన జంగమ కుటుంబానికి చెందిన 14 మంది విద్యార్థులను రాష్ట్ర స్థాయిలో గుర్తించి రాష్ట్ర సంఘం ఎంపిక చేసింది.ఇందులో భాగంగా ప్రతిభా పురస్కారాలతో పాటు ఐదు వేల రూపాయలను నగదును సంఘం ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు లోకనాథం, ఆనందరావు, గుంప స్వామి, ఆనందకుమార్, నరసింగరావు, సూర్యనారాయణ, కోటేశ్వరరావు, నరేంద్ర, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## హంగర్ ఫ్రీ వరల్డ్



ఆరిలోవ, మే 29, ప్రభాతవార్త

అందరికీ పోషకాహారం అందేలా చేయడం ద్వారా, ఈ ప్రపంచం నుండి అన్ని విధాల ఆకలిని నిర్మూలించాలనే ఆలోచనతో మలబార్ గ్రూప్ యొక్క కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా చేస్తున్న తొలి ప్రయత్నం ఆకలి లేని ప్రపంచమని .. ఇది అందరికీ మార్గనిర్ధేశనం చేసే చొరవ అని మీడియా ప్రతినిధి తెలిపారు. ఆకలి బాధితులను గుర్తించి అంచనాలు తయారు చేసి హంగర్ ఫ్రీ వరల్డ్ అనే ప్రాజెక్ట్ పని చేస్తుందన్నారు. అవసరమైన వారికి పోషకాహారాన్ని పంపిణీ చేసి లబ్ధిదారులకు పునరావాసం కల్పిస్తుందన్నారు. భవిష్యత్తు ప్రణాళిక ఒక ఏడాదిలో మా తోడ్పాటును లక్ష మంది లబ్ధిదారులకు విస్తరించి వారి జీవితంలో సానుకూల మార్పులు సృష్టించేందుకు ఎదురుచూస్తున్నామన్నారు. ఆకలి బాధకి వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ఈ ఉద్యమంలో మాతో చేయి కలపాలని పిలుపునిచ్చారు.

# చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

5వ పేజీ తరువాయి

మునుపెన్నడులేని విధంగా మహిళల్లో విశేష స్పందన చూస్తున్నాము అని పథకాల అమలు మార్గదర్శకాలను కూడా త్వరలో ప్రకటిస్తామని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దక్షిణ o నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కేదారి లక్ష్మీ, విశాఖ పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి గణగళ్ల సత్య, వాసపల్లి ఫణికుమారి, విల్లూరి రోహిణిమాదేవి, పుక్కాల రాజారావు గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగేళ్ళలో నవ్యాంధ్రలో నవశకానికి నాంది

విశాఖపట్నం, మే 29, ప్రభాతవార్త

నాలుగేళ్లలో నవ్యాంధ్రలో నవశకానికి నాంది ప్రజా ఆశీర్వాదంతో 2019మే 30న సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేటికి నాలుగేళ్ళు పూర్తి అయిన సందర్భంగా భీమిలి ముత్తంశెట్టి కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలుతో కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి కి అభినందనలు భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ 98.5శాతం హామీలను అమలుచేయడం ద్వారా ఎన్నికల మేనిఫెస్టోకు సరికొత్త నిర్వచనం మని అర్థతే ప్రమాణికంగా, వివక్షకు తావులేకుండా సంక్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకూ లబ్ధి చేకూర్చుడం గ్రామ వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసి వలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చి ప్రజల గుమ్మం వద్దకే ప్రభుత్వ సేవలు జిల్లాలనుపునర్వ్యవస్థీకరించి 26జిల్లాలను ఏర్పాటుచేసి పరిపాలన వికేంద్రీకరణ జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య నియంత్రణకు మేయర్ బస్సులో...

విశాఖపట్నం, మే 29, ప్రభాతవార్త

కాలుష్య నియంత్రణకు నగర ప్రజలంతా సహకరించాలని మేయర్ గొలగాని హరివెంకటకుమారి, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ విజ్ఞప్తి చేశారు. వారానికొక్కరోజైనా ప్రజలంతా తమ సొంత వాహనాలు వదిలి ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించుకోవాలని కోరారు. జీవీఎంసీ అధికారులు ఉద్యోగులు ప్రతిసోమవారం నో వెహికల్ జోన్ పాటిస్తున్నట్టు చేశారు. మేయర్ తన క్యాంపు కార్యాలయం నుంచి బస్‌స్టాప్ వరకు నడుచుకుంటూ వచ్చి అక్కడినుండి జీవీఎంసీ ప్రధాన కార్యాలయం వరకు సోమవారం ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. అనంతరం స్పందనలో పాల్గొని ఆ తర్వాత ఇంటికి కూడా బస్సులోనే వెళ్లారు. అదేవిధంగా కమిషనర్ కూడా తన బంగ్లా నుండి జీవీఎంసీ ప్రధాన కార్యాలయం వరకు నడుచుకుంటూ వెళ్లడం అందరిలోనూ ఆసక్తి రేకెత్తించింది. శ్రీభాష్ మేయర్, కమిషనర్ అనుసరిస్తున్నారు.

# చంద్రబాబు అహంకారపూరిత వ్యాఖ్యలకు నిరసనగా బైక్ ర్యాలీ

-నిర్వహించిన నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు



విశాఖపట్నం, మే 29, ప్రభాతవార్త

పేద ప్రజలకు ఇచ్చే ఇళ్ల స్థలాలను శ్మశాన వాటికలతో పోల్చిన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలను నిరసనగా సోమవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయం నుంచి ఎన్‌హెచ్-16, ఆర్ అండ్ బీ జంక్షన్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ఇళ్ళు లేని ప్రతీ పేదవాడికి సొంతిల్లు కల్పించాలనే సదుద్దేశంతో రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, దేశంలో ఎక్కడా లేని విధంగా పేద ఎక్కువ ఇళ్ల పట్టాలు ఇవ్వడంతో పాటు ఇళ్ళు నిర్మించే కార్యక్రమం చేపట్టడమే కాకుండా అమరావతిలో 50వేల మందికి ఇళ్ళ పట్టాలు ఇవ్వటం జరిగిందన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపడుతుంటే ఓర్వలేని ఆ ప్రతిపక్ష నేత చంద్రబాబు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను కించపరిచేలా అహంకారపూరిత వాఖ్యలు చేయడం చాలా దుర్మార్గమని అన్నారు. డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ల కంపా హనుక్ అల్లు శంకరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపల్లి గోవింద్, కార్పొరేటర్ కె అనిల్‌కుమార్‌రాజు సాడి పద్మ, ఆళ్ళ లీలావతి శ్రీనివాసరావు పెద్దిశెట్టి ఉషశ్రీ, కంటిపాము కామేశ్వరి,వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, కోలపల్లి సత్యేశ్వ సేనపతి అప్పారావు, మాజీ కార్పొరేటర్ కె వెంకటరావు, బలుసు జగదీష్, వార్డు అధ్యక్షులు గుజ్జ వెంకటరెడ్డి,నీలి రవి, పైడి రమణ, దుప్పలపూడి శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు పేడాడ రమణికుమారి, కిరణ్ రాజు, జిల్లా వక్ఫ్ బోర్డు మైనారిటీ కె వి బాబా, రాష్ట్ర డైరెక్టర్ సీనియర్ నాయకులు, కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

# జగనన్నకు చెబుదాం అర్జీల పరిష్కారంలో అధికారులు అలసత్వం చూపరాదు

విశాఖపట్నం, మే 29, ప్రభాతవార్త

జగనన్నకు చెబుదాం అర్జీల పరిష్కారంలో అధికారులు అలసత్వం చూపరాదని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ మల్లికార్జున పేర్కొన్నారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ సమావేశమందిరంలో నిర్వహించిన జగనన్న కు చెబుదాం కార్యక్రమంలో ఆయన పాల్గొని జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన వెబ్ సైట్‌లో నమోదైన అర్జీలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వచ్చిన ప్రతి అర్జీని 24 గంటల్లోగా పరిశీలించి సంబంధిత అధికారులకు పంపాలన్నారు. పోర్టల్లో వచ్చిన అర్జీలను గడువులోగా పరిష్కరించాలన్నారు. జగనన్నకి చెబుదాం అర్జీలు రీ ఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్ ఎల్ ఏ పీరియడ్ అవ్వకముందే పిటిషన్ దారునితో మాట్లాడి వారికి వివరాలు తెలియజేసి పరిష్కరించాలన్నారు. ఎండార్స్మెంట్ చేసేటప్పుడు అధికారులంతా ఉండాలన్నారు. అసంపూర్తిగా లేకుండా చూడాలన్నారు. పెండింగ్ దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు తమకు అందిన దరఖాస్తులను పూర్తిగా చదివి ఒకవేళ అది తమ శాఖకు సంబంధించినది కానట్లయితే దానిని సంబంధిత అధికారులకు పంపాలని ఇటువంటి దరఖాస్తులను మానిటర్ చేయాలని డీఆర్వోకి సూచించారు. జీవీఎంసీకి అర్జీలు అధికంగా వస్తున్నాయని ఇంప్రూవ్మెంట్ చేయాలని తెలిపారు. గడువు తీరినప్పటికి వివిధ శాఖల వద్ద అర్జీలు పెండింగ్ లో ఉండడంపై ఆరా తీశారు. అందరు విభాగాధిపతులు ప్రజల నుంచి వచ్చే అర్జీలు పట్ల అత్యంత శ్రద్ధ వహించి పరిష్కారం చూపాలన్నారు. అనంతరం ప్రజల దగ్గర నుంచి జిల్లా కలెక్టర్ డా. ఎ మల్లికార్జున విజ్ఞపనులు స్వీకరించారు. సోమవారం స్పందన కార్యక్రమంలో 163విజ్ఞప్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్, జిల్లా రెవిన్యూ అధికారి ఎస్ శ్రీనివాసమూర్తి, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, వివిధశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# లేనిది వున్నట్టు... అంతా కనికట్టు...

విశాఖపట్నం, మే 29, ప్రభాతవార్త

మహా విశాఖ 91 వార్డులోని 471 సచివాలయం పరిధి గోపాలపట్నం పోలీస్ స్టేషన్ వెనుక టి.ఎస్.నంబరు 1086/2811/బి/జెడ్8/జీఎన్/2022తో నిర్మాణంలో వున్న బహుళ అంతస్తుల భవనం నిర్మాణంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అనుమతులు పొందేందుకు సదరు బిల్డరు జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ విభాగాన్ని బురిడీ కొట్టించాడన్న ఆరోపణలు వినవస్తున్నాయి. లేని రహదారిని, స్థల విస్తీర్ణాన్ని పత్రాలలో చూపిస్తూ అదనపు అంతస్తుకు కూడా మంజూరు చేయించుకున్నాడన్న అభియోగాలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో సదరు ప్లానుకు దరఖాస్తు చేసిన 'ఎల్‌టిపి సర్వేయర్' జీవిఎంసి అధికారులను ప్రలోభ పెట్టి పనులు జరిపించుకున్న వాఖ్యానాలు వినవస్తుండడం గమనార్హం. ఇంతటితో ఆగకుండా నిర్మాణంలో కూడా ఉల్లంఘనలకు పాల్పడినట్టు స్పష్టమవుతుంది. నిబంధనలను అణగదొక్కి నిర్మాణం పాటించాల్సిన రహదారి విస్తరణ స్థలాన్ని, సెట్‌బ్యాక్‌లను వదలకుండా పనులు కానిచ్చేస్తుండడంతో ఆ ప్రాంతంలోని స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు దాపురించాయి.

**లేని రహదారిని వున్నట్టుగా...**

ప్లాన్ కోసం చేసిన దరఖాస్తులో సుమారు 20 అడుగుల రహదారి వున్నట్టుగా చూపించారు. వాస్తవానికి అక్కడ 10 అడుగుల వెడల్పు కూడా లేకపోవడం గమనార్హం. ఈ లెక్కన జీవిఎంసీ రహదారి విస్తరణ కోసం చేయాల్సిన గిఫ్ట్ డీడ్ విషయంలో మతలబులు చోటుచేసుకున్నాయి. అక్కడ వున్న వాస్తవ రహదారి వెడల్పుకు లోబడి సుమారు 50 గజాలకు పైబడిన స్థలాన్ని జీవిఎంసికి గిఫ్ట్ డీడ్ చేయించాల్సి వుంది. ఈ విధంగా చేస్తే స్టిల్ట్+జి+2 అంతస్తులకు మాత్రమే ప్లాన్ మంజూరవుతుంది. దీన్ని తుంగలోకి తొక్కి సుమారుగా 26 గజాలనే జీవిఎంసీకి స్వాధీనం చేసి మరో అదనపు అంతస్తుకు దొడ్డిదారిన మంజూరు పొందినట్టు సమాచారం. స్టిల్ట్+జి+3 అంతస్తులకు అనుమతి పొందేందుకు గాను వాస్తవంగా వున్న స్థల విస్తీర్ణాన్ని పెంచిచూపినట్టు ఆరోపణలు వినవస్తున్నాయి. డవలప్‌మెంట్‌కు ఇచ్చిన స్థల హక్కుదారులకు దక్కుమెంట్లను బట్టి 364 గజాల స్థలమే వున్నప్పటికి దాన్ని మరికొంత పెంచి జీవిఎంసీని బురిడీ కొట్టించారని స్థానికులు చెబుతున్నారు.

**నిర్మాణంలోను అవకతవకలు:**

దొడ్డిదారిన అనుమతులు పొందిన సదరు బిల్డరు నిర్మాణంలోను యధేచ్ఛగా ఉల్లంఘనలకు పాల్పడు తున్నాడు. రహదారి విస్తీర్ణానికి గాను జీవిఎంసీకి అధికారపూర్వకంగా అప్పగించిన స్థలంలో కూడా నిర్మాణం చేపడుతున్నాడు. దీనికి తోడు ముందు వైపు వదలాల్సిన 3 మీటర్ల సెట్‌బ్యాక్, అలాగే మూడు వైపుల వదలాల్సిన 2 మీటర్ల సెట్‌బ్యాక్‌లను వదలకుండా నిర్మిస్తుండడంతో స్థానికులు అభ్యంతరం తెలుపుతున్నారు.

**చక్రం తిప్పిన ఎల్‌టిపి:**

ఈ వ్యవహారంలో ప్లాన్ కోసం దరఖాస్తు పంపిన లైసెన్స్‌డ్ టౌన్‌ప్లానింగ్ సర్వేయర్ చక్రం తిప్పినట్టు వినికిడి. సదరు సర్వేయర్ టౌన్‌ప్లానింగ్ అధికారులను మేనేజ్ చేసి జివిఎంసి నిబంధనలకు తూట్లు పొడి చాడన్న విమర్శలు వినవస్తున్నాయి. సాధారణంగా ప్లాన్ ధరఖాస్తు విషయంలో ఎల్‌టిపిలు కీలక పాత్ర పోషిస్తుంటారు. ఏదైనా తప్పు జరిగినట్టు తేలితే అందుకు ఎల్‌టిపినే బాధ్యత వహించాల్సి వుంటుంది. సదరు ఎల్‌టిపి లైసెన్సును కూడా రద్దు చేసే అవకాశముంది. అయినప్పటికి సదరు ఎల్‌టిపి యధేచ్ఛగా వాస్తవాన్ని వక్రీకరించి ప్లానుకు ధరఖాస్తు చేసాడంటే ఆయనకు అధికారుల అండదండలు పుష్కలంగా వున్నాయన్నది స్పష్టమవుతుంది.

**ప్లానింగ్ సెక్రటరీపై తీవ్ర ఒత్తిడి:**

సదరు నిర్మాణదారుడు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శి (471)పై తీవ్ర ఒత్తిడి తెస్తున్నట్టు సమాచారం. నిర్మాణంలో అవకతవకలను గుర్తించిన కార్యదర్శి ఉల్లంఘనలపై ఇప్పటికే పలుమార్లు 8వ జోన్ టౌన్‌ప్లానింగ్ ఎసిపి, టిపిఏల దృష్టికి తీసుకువెళ్ళినట్టు వినికిడి. ఈ విషయంపై సమాచారం అందుకున్న బిల్డరు సదరు కార్యదర్శిని ఒత్తిడి చేస్తూ పనులను కానిచ్చేస్తున్నాడన్న వాఖ్యానాలు వినవస్తున్నాయి. ప్లాన్ మంజూరులో క్షేత్రస్థాయి పరిశీలన జరపకుండా అడ్డగోలుగా మంజూరు చేసిన టౌన్‌ప్లానింగ్ అధికారులు భారీ ముడుపులు తీసుకోవడం వల్లే ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. సదరు భవన ప్లాను మంజూరు, నిర్మాణం తదితర విషయాలపై స్పందనలో ఫిర్యాదు చేసేందుకు సమాయత్తమవుతున్నట్టు సమాచారం.

**ప్లానింగ్ కార్యదర్శి వివరణ:**

ఈ కట్టడంపై 471 సచివాలయ ప్లానింగ్ కార్యదర్శి సుశీల్‌కుమార్‌ను వివరణ కోరగా నిబంధనల ఉల్లంఘన జరిగిన మాట వాస్తవమన్నారు. రహదారి విస్తరణతో పాటు నిర్మాణంలో కూడా అవకతవకలు వున్నాయని, ఈ విషయమై పై అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారమిచ్చినట్టు తెలిపారు. వారు స్పందించి ఆదేశాలు జారీ చేస్తే తప్పకుండా చర్యలు చేపడతామని, అంతవరకు నిర్మాణ పనులు నిలుపుదల చేయాలని సూచించామని చెప్పారు.

**టిపిఏ వివరణ**

దీనిపై జోన్ 8 టిపిఏ ప్రమీలారాణిని వివరణ కోరగా ప్లాన్ మంజూరులోను, నిర్మాణంలోను ఉల్లంఘనలు జరిగినట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఉన్నతాధికారులకు నివేదించి వారి ఆదేశాల మేరకు చర్యలు చేపడతామన్నారు.

# లంక జేమ్స్ మృతి.. పలువురు రాజకీయ నాయకుల సందర్శన

ఆనందపురం, మే 29, ప్రభాతవార్త

ఆనందపురం మండలం వేములవలస గ్రామపంచాయితీ వేములవలసలో భీమిలి నియోజకవర్గం ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, వేములవలస సర్పంచ్ భర్త లంక జేమ్స్ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఆయన భౌతిక కాయాన్ని పలువురు సందర్శించి నివాళులర్పించారు. భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్జి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు పాల్గొని జేమ్స్ భౌతికయానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు. జేమ్స్‌కు ముగ్గురు ఆడపిల్లలు కాగా భార్య కొండమ్మ వేములవలస సర్పంచ్‌గా పనిచేస్తున్నారు. జేమ్స్ తల్లి లంక పైడమ్మ గతంలోను సర్పంచ్‌గా పని చేశారు. రాజకీయాల్లో చురుకుగా ఉండే జేమ్స్ ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందారు. ఈ మేరకు పలువురు ఆయన భౌతికకాయాన్ని దర్శించి కుటుంబసభ్యులను ఓదార్చారు.

# మద్ది కనకల వీధికి శాశ్వతంగా మంచి నీటి సమస్య పరిష్కారం

పద్మనాభం, మే 29, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం మద్ది గ్రామ పంచాయతీలో ఉన్న కనకల వీధికి శాశ్వత నీటి పరిష్కారం కోసం ఎంపీపీ కే.రాంబాబు పరిష్కార మార్గం చూపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.1,50,000 ఖర్చుతో శాశ్వత పైపులైను విద్యుత్ మోటార్‌ను ఏర్పాటు చేసి చేశామని ఇకనుండి కొళాయిల ద్వారా ప్రతి ఇంటికి నిరం తరం మంచి నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కోసం ఎంపీపీ రాంబాబుకు కనకల వీధి వాస్తవ్యులందరూ పద్మనాభం ఎంపీపీ కే.రాంబాబుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. మద్ది గ్రామ సర్పంచ్ బి.సన్యాసమ్మ సత్యనారాయణ మాజీ ఎంపీటీసీ బి శ్రీనివాసరావు సీనియర్ వైసీపీ నాయకులు బి.ఎర్రి నాయుడు బి.ప్రకాష్ ఇటుక బట్టి యజమాని కనకల నాయుడు గ్రామ వాలంటీర్లు, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని శాశ్వత పరిష్కారానికి సంతోషాన్ని వ్యక్తపరిచారు.

# ఏసీబీకి చిక్కిన చినగదిలి వీఆర్వో

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

అవినీతి అధికారుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. ఎన్నిసార్లు సోదాలు నిర్వహిస్తున్నా వీరి అవినీతికి అడ్డుకట్ట పడడం లేదు. తాజాగా ఓ వీఆర్వో 22ఎ లిస్ట్ నుండి స్థలం తొలగించడానికి లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. ఏసీబీ అడిషనల్ ఎస్పీ శ్రావణి మీడియాకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖ నగరంలోని వన్ టౌన్ ప్రాంతానికి చెందిన 84 ఏళ్ళ వృద్ధుడుకి గోపాలపట్నం పరిధి బుచ్చిరాజుపాలెంలో ఓ ఇంటి స్థలం ఉంది. ఆ స్థలం 22ఎ లిస్ట్‌లోకి చేరడంతో వృద్ధుడు చినగదిలి విఆర్వో జామి రాముని ఆశ్రయించి తనకు న్యాయం జరిగేలా చూడమని విన్నవించుకున్నాడు. 22ఎ లిస్టు నుండి ఇంటి స్థలాన్ని తొలగిస్తానని, అందుకు గాను రూ.30 వేలును డిమాండ్ చేశాడు. తాను విఆర్వో విధులతో పాటుగా సింహాచలం ప్రోటోకాల్ కాల్ డ్యూటీలు చేస్తున్నానని, తనకు చాల పలుకు బడి ఉందని, పెద్ద పెద్ద అధికారులు తనకు తెలుసునని వృద్ధుడిని నమ్మించాడు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఈ మేరకు సోమవారం టౌన్ కొత్త రోడ్లో గల అతని ఇంటి వద్ద రూ.10 వేలు అడ్వాన్స్ లంచం తీసుకుంటుండగా చినగదిలి వీఆర్వో జామి రామును ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొన్నారు. అతని నుండి లంచంగా తీసుకొన్న డబ్బులను స్వాధీనం చేసుకొన్నారు. ఈ దాడుల్లో డిఎస్పీ రమణ మూర్తి ఇన్‌స్పెక్టర్‌లు సతీష్ కుమార్, కిషోర్ కుమార్, ప్రేమ్ కుమార్, రామకృష్ణ, శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణ సంక్షేమం బాబుతో సాధ్యం



భీమునిపట్నం, మే 29, ప్రభాతవార్త

రాష్ట్రంలో మహిళలకు రక్షణ, సంక్షేమం చంద్రబాబుతో సాధ్యమని రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు కుర్మిన లీలావతి అన్నారు. సోమవారం సాయంత్రం భీమిలి టిడిపి కార్యాలయం ఆవరణలో తెలుగు మహిళలు కురిమిన లీలావతి, అధ్యక్షురాలు బోయి రమాదేవి, 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ, వాసుపల్లి పోలమ్మ ఆధ్వర్యంలో మహిళకు అనేక సంక్షేమ పథకాలు మేనిఫెస్టోలో చంద్రబాబు ప్రకటించడంపై చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. చంద్రబాబు మహిళలను దృష్టిలో పెట్టుకొని ప్రతి మహిళకు 18 నుంచి 59 వరకు నెలకు 1500 పింఛన్ ప్రకటించారన్నారు. తల్లి దీవెనగా ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 15వేలు చొప్పున సహాయం ప్రకటించారన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, నిరుద్యోగులకు భృతి పింఛను నాలుగు వేలుకు పెంపుదల చేసే రాయితీలు ప్రకటించారని రాష్ట్రంలో మహిళలు బాబును గెలిపించి ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని లీలావతి చెప్పారు. ముందు మహిళలకు డ్వాక్రా సంఘాలు పెట్టి ఆర్థిక అందించింది చంద్రబాబు నాయుడు అని మర్చిపోకూడదన్నారు. జగన్మోహన్ రెడ్డి సంపూర్ణ మద్యపానం ప్రకటించి అమలు చేయకపోగా మద్యం ధరలు పెంచి నాసిరకం మద్యంతో మహిళకు కన్నీళ్లు అందించారన్నారు. తెలుగు మహిళా అధ్యక్షురాలు బోయి రమాదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు చంద్రబాబును గెలిపించుకొని అభివృద్ధి చెందాలన్నారు. చంద్రబాబు మహిళకు అనేక సంక్షేమ పథకాలు ముందస్తు ఎన్నికలు మేనిఫెస్టోలో ప్రకటించారన్నారు. కార్పొరేటర్ గంటా అప్పల కొండ మాట్లాడారు.

# అంతర్జాతీయ చెస్ విజేత తమన్న లత

మాడుగుల, మే 29, ప్రభాతవార్త

అంతర్జాతీయ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గేమ్స్ పోటీల్లో భాగంగా ఆదివారం విజయవాడలో జరిగిన అంతర్జాతీయ చెస్ పోటీల్లో అనకాపల్లి వనిత క్లబ్ ప్రతినిధి తమ్మన లత తన ప్రతిభ పాటవాలను చాటి చెప్పి ప్రప్రథమంగా నిలిచి అవార్డు కైవాసం చేసుకున్నారు. ఇటీవల చోడవరంలో జిల్లా ఇన్‌చార్జి ఎస్.శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన అనకాపల్లి జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో లత చెస్‌లో జిల్లా ప్రథమంగా నిలిచి అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. మొత్తం 31 జిల్లాల నుంచి ఈ పోటీలకు అనేకమంది చెస్ క్రీడాకారులు హాజరవుగా తమన్న లత మొదటి బహుమతి కైవాసం చేసుకున్నారు. అంతర్జాతీయ అధ్యక్షురాలు గాయత్రి దేవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. విశాఖ జిల్లా క్రీడా పోటీలు ఇంచార్జ్ ఎస్ శ్రీను, జిల్లా గవర్నర్ పిఎస్ వరహాలరావు లతను అభినందించారు. అలాగే ఈ పోటీల్లో జిల్లా నుంచి గెలుపొందిన మిగిలిన విజేతలను కూడా వారు అభినందించారు.

# చంద్రబాబుది మేనిఫెస్టో కాదు మాయల ఫెస్టో : డిప్యూటీ సీఎం

మాడుగుల, మే 29, ప్రభాతవార్త

చంద్రబాబు నాయుడు మహానాడులో గారడి మాటలతో మాయగాడిని తలపించే రీతిలో ప్రజలకు మోసగారి మాటలు చెప్పాడని, మేనిఫెస్టోలో 99% నెరవేర్చడం కాబట్టే ధైర్యంగా గడప గడపకు వస్తున్నామని డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు వ్యాఖ్యానించారు. అనకాపల్లి జిల్లా దేవరాపల్లిలో సోమవారం రాత్రి ఆయన ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోని భగవద్గీత, కురాన్, బైబిల్ వంటి పవిత్ర గ్రంథాలుగా భావించిన జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేశారన్నారు. అదే చంద్రబాబు విషయానికొస్తే 2014 ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు, హామీలు నెరవేర్చకుండా ప్రజల మోసం చేసిన చంద్రబాబుని 2019 ఎన్నికల్లో ప్రజలు చిత్తుగా ఓడించి తగిన గుణపాఠం నేర్పారన్నారు. ఆనాడు ఇచ్చిన హామీలను అమలు చేయలేని చేతగాని చంద్రబాబు మరోసారి మోసపూరిత వాగ్దానాలు ఇస్తే ప్రజలు ఎలా నమ్ముతారని ఆయన ప్రశ్నించారు. వైకాపా పాలన పారదర్శకంగా సాగుతుందని అందుకే మరోసారి జగన్ మోహన్ రెడ్డిని గెలిపించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో తెదేపా ఉనికిని కోల్పోవడంతో చంద్రబాబు మతిభ్రమించి పిచ్చిమాటలు మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో తను ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో మోసకారి మేనిఫెస్టోల ఉందని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో మాజీ ఏంపిపి కిలపర్తి భాస్కర్ రావు, డాక్టర్ సింహాచలనాయుడు తదితరులు పాల్గొన్నారు.


# నాలుగేళ్ళలో నవ్యాంధ్రలో నవశకానికి నాంది

భీమునిపట్నం, మే 29, ప్రభాతవార్త

ప్రజల ఆశీర్వాదంతో 2019, మే 30న సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేటికి నాలుగేళ్ళు పూర్తి అయిన సందర్భంగా భీమిలి అవంతి కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలుతో కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి మాజీ మంత్రి భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు. అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ 98.5శాతం హామీలను అమలుచేయడం ద్వారా ఎన్నికల మేనిఫెస్టోకు సరికొత్త నిర్వచనమని అర్హతే ప్రమాణికంగా, వివక్షకు తావులేకుండా సంక్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకూ లబ్ధి చేకూర్చడం గ్రామ, వార్డు సచివాలయాలను ఏర్పాటుచేసి వాలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చి ప్రజల గుమ్మం వద్దకే ప్రభుత్వ సేవలు, జిల్లాలను పునర్వ్యవస్థీకరించి 26 జిల్లాలను ఏర్పాటుచేసి పరిపాలన వికేంద్రీకరణ జరిగిందని అన్నారు. భీమిలి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మద్ది గ్రామ నివాసి సామవేదం బాల సుబ్రహ్మణ్యంకు

# ఢిల్లీలో రఘుపతి వెంకయ్యనాయుడు అవార్డు



పద్మనాభం, మే 29, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా, పద్మనాభం మండలం, మద్ది గ్రామస్తులు, పురోహిత వర్యులు, ప్రముఖ రంగస్థల కళాకారులు, కళాసేవకులు, ఆధ్యాత్మిక పరులు, అయ్యప్పస్వామి, భవానీ దీక్షా పరులు, నాటక ప్రియులు, ఆల్ ఇండియా రేడియో బి.హైగ్రేడ్ కళాకారులు, పరిషత్ విజేతలు, శ్రీ అనంత పద్మనాభ నాటక కళాకారుల సంఘ వ్యవస్థాపక కార్యదర్శి శ్రీయుతులు డా.సామవేదం బాలసుబ్రహ్మణ్యం పౌరాణిక పద్యనాటక కళాకారునిగా మంచి అభ్యున్నతిని సాధించినందుకు గాను అటు మొన్న నంది అవార్డు, మొన్న గౌరవ డాక్టరేట్, నిన్న శ్రీకృష్ణదేవరాయ అవార్డు, మరెన్నో పలు పురస్కారాలు పొందినందుకు గాను రాష్ట్ర రాజధాని న్యూఢిల్లీ లోని ఆంధ్రా భవన్‌లో ప్రముఖుల చేతుల మీదుగా రఘుపతి వెంకయ్యనాయుడు అవార్డు అందుకుం టున్న శుభతరుణంలో మా మద్ది గ్రామపంచాయితీ ప్రజలందరూ హర్షాతిరేకాలను వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నామని పద్మనాభం ఎంపీపీ కే.రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా గ్రామ నివాసి దేశ రాజధానిలో సత్కారం పొందుట మా గ్రామ ప్రజలందరికీ మా మండల ప్రజలందరికీ ఎంతో గర్వకారణంగా ఉందని ఈ సందర్భంగా కొనియాడారు.

# సమస్యల పరిష్కారం కోసమే గడప గడపకి పంపించిన సిఎం జగన్ : డిప్యూటీ సిఎం ముత్యాలనాయుడు

మాడుగుల, మే 29, ప్రభాతవార్త

సమస్యలు పరిష్కారం కోసమే గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జన్మోహన్ రెడ్డి రూపొందించారని తద్వారా తమను మీ దగ్గరికి పంపించి సమస్యలు తెలుసుకోవాలని ఆదేశించారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడీ ముత్యాల నాయుడు అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మాడుగుల మండలంలోని కే.జే పురం సచివాలయం 1 పరిధిలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడపగడపలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో అర్హులైన వారికి అనివార్య కారణాల వల్ల ఆగిన సంక్షేమ పథకాలను తిరిగి అందించడానికే చర్యలు తీసుకుం టున్నామని గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ముత్యాలనాయుడు అన్నారు. గ్రామంలో పర్యటించిన ఆయన పలువురి సమస్యలను పరిష్కరించారు. గ్రామంలో పరిసరాలు సరిగా లేకపోవడంతో వాటిని 15 రోజులలో సరిచేయమని పంచాయతీ కార్యదర్శినీ అదేశించారు. ప్రభుత్వం ద్వారా ఆయా కుటుంబాలకు చేకూర్చిన ఆర్థిక లబ్ధి వివరాలు వారికి తెలుపుతూ ప్రజలతో మమేకమై ఆప్యాయంగా పలకరించారు. మేనిఫెస్టోలో 99% హామీలు నెరవేర్చడం జరిగింది కాబట్టే ధైర్యంగా గడప గడపకు వస్తున్నామని ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాలు అమలు వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ పనితీరును క్షేత్రస్థాయిలో తెలుసుకోవడానికి వచ్చామని ఆయన అన్నారు. గ్రామస్తులు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు రాగా సంబంధిత అధికారుల ద్వారా సంయుక్తంగా సమస్యలను ఆయన పరిష్కరించారు. అర్హులైన 8 మందికి జగనన్న లేఅవుట్‌లో ఇళ్ల పట్టాలను మంత్రి లబ్ధిదారులకు అందజేశారు. దీనవస్థలో ఉన్న పలువురిని మంత్రి పరామర్శించి వారికి ఆర్థిక సహకారాన్ని అందించారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి చిన్నారులకు అందిస్తున్న పౌష్టిక ఆహారంపై ఆరా తీశారు. కేంద్రంలో ఏర్పాటు చేసిన సీమంతం కార్యక్రమంలో గర్భిణీలను ఆశీర్వదించారు. తదుపరి చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వి.రామ ధర్మజ వైస్ ఎంపిపి కే.శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.కొండలరావు, సహకార సంఘ అధ్యక్షుడు కాళ్ళ రాము, మాజీ అధ్యక్షుడు కాళ్ళ అప్పలనాయుడు, మాజీ ఎంపీటీసీ ఆడారి కన్నారావు, ఎంపిడిఓ పి.మీనా కుమారి, తహశీల్దార్ పివి రత్నం, మండల గ్రామ స్థాయి అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అనంతవరం గ్రామంలో గడపగడపకు కార్యక్రమంలో పాల్గొన్న భీమిలి ఎమ్మెల్యే

పద్మనాభం, మే 29, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం అనంతరం గ్రామపంచాయతీలో సోమవారం జరిగిన గడపగడపకు కార్యక్రమంలో భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాస రావు పాల్గొన్నారు. ముందుగా భీమిలి ఎమ్మెల్యే అనంతవరానికి చేరుకోగానే అనంతరం గ్రామ సర్పంచ్ గొర్రిపాటి పెద ఎర్రి నాయుడు స్వాగతం పలికి మేళ తాళాలతో డప్పు వాయిద్యాలతో భారీ జన సందోహంతో ఊరేగింపుగా గ్రామంలోనికి తీసుకొని వచ్చుట జరిగినది సుమారు అరగంట ద్వారా స్వాగత సత్కారంతో గ్రామంలో ప్రవేశించిన వెంటనే భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు గ్రామంలో ఉన్న ప్రతి ఇంటికి కలియతిరిగి సమస్యలను తెరుచుకొని దానికి పరిష్కార మార్గాలను చూసేటట్లు సంబంధిత అధికారులకు అక్కడికక్కడే ఆజ్ఞలు జారీ చేశారు ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రతిపక్షాల మాటలు నమ్మకండి సీఎం జగన్మోహన్ రెడ్డి పదవీ స్వీకారం చేపట్టి నుండి గడిచిన నాలుగు సంవత్సరాల వరకు పాదయాత్రలో ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా ప్రతి ఇంటికి లక్ష రూపాయలు లబ్ధి చేకూర్చేటట్టు చేకూరుస్తున్నారని ఈ సందర్భంగా తెలియపరిచారు. నవరత్నాలలో భాగంగా అమ్మబడి జగనన్న శాశ్వత ఇంటి నిర్మాణం ఫీజు రీయింబర్స్ మెంట్ వసతి దీవెన రైతు భరోసా కుల వృత్తులకు సంబంధించిన కుటుంబాలకు చేస్తానన్నది తూచా తప్పకుండా చేసి న్యాయం చేసిన ఏకైక ముఖ్యమంత్రి భారత దేశ చరిత్రలో ఎవరు ఉండరని ఈ సందర్భంగా తెలియపరిచారు. వాలంటరీ వ్యవస్థ ద్వారా సచివాలయాలకు అనుసంధానం చేసి దేశములోనే ఏ ఒక్కరూ ఇంటి గడప దాటకుండా ప్రభుత్వ సేవలను అందించుటలో ప్రభుత్వం చేస్తున్న కృషికి అభినందనీయమని ఈ సందర్భంగా తెలియపరిచారు. గ్రామంలో ఉన్న ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో పూర్తి చేయమని సంబంధిత అధికారులకు ఆజ్ఞలను జారీ చేశారు. సార్వత్రిక ఎన్నికలలో కూడా మన ప్రభుత్వమే వస్తుందని ఇప్పుడుస్తున్న అన్ని సంక్షేమ కార్యక్రమాలను తూచా తప్పకుండా పాటిస్తూ అభివృద్ధి బాటలు వేస్తుందని ఈ సందర్భంగా తెలియపరిచారు. లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ మనస్సాక్షిగా నిండు మనస్సుతో మన ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు మద్దతు పలికి మరల మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కావాలని రావాలని కోరుకోవాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం ఎంపీపీ రాంబాబు పద్మనాభ మండల వైసీపీ అధ్యక్షులు కే లక్షణ పద్మనాభ మండల జడ్పిటిసి ఎస్ గిరిబాబు అనంతరం గ్రామ సర్పంచ్ గొర్రెపోటు పెద ఎర్రి నాయుడు వెంకట లక్ష్మి పంచాయతీ సభ్యులు సచివాలయ సిబ్బంది మండల అభివృద్ధి రెవెన్యూ అధికారులు, ఇతర సంబంధిత ప్రభుత్వ అధికారులు అనంతరం గ్రామ వైసిపి నాయకులు రొంగల రవి గ్రామ వాలంటీర్లు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొని గడపగడప కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# నాలుగేళ్లు నిండిన జగన్ జనరంజక పాలన

5వ పేజీ తరువాయి

అన్నారు. అవిభాజ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004-2009 మధ్య జననేత వైఎస్ రాజశేఖర రెడ్డి పాలనలో మాత్రమే రాష్ట్ర సర్కారు ఇలాంటి ప్రజాసంక్షేమానికి అవసరమైన పథకాలు రూపొందించి అమలు చేసింది 2014-2019 మధ్యకాలంలో తెలుగుదేశం పార్టీ నాయకత్వాన సాగిన ఐదేళ్ల పాలనతో కుదేలైన ఏపీ ప్రజీనీకాన్ని ఆదుకోవడానికి తాను ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన మరుక్షణం నుంచే జగన్ ప్రజాసేవకు అంకితమయ్యారని అన్నారు. ప్రమాణస్వీకార వేదికపైనే వృద్ధాప్యపింఛన్లను పెంచుతూ ఫైలుపై సంతకం చేశారు. ఇలా మొదలైన పరిపాలనతో ఇప్పటికి వైఎస్సార్ కాంగ్రెస్ సర్కారు తన ఎన్నికల వాగ్దాన పత్రంలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసిందని పేర్కొన్నారు. ఎన్నికల వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేశామని ఈనెల 23 సాయంత్రం ప్రియతమ ముఖ్యమంత్రి ట్విటర్ ద్వారా చేసిన ప్రకటన అక్షర సత్యం. మరోసారి తెలుగు ప్రజలకు సేవచేయడానికి ఏపీలోని మొత్తం 175 అసెంబ్లీ స్థానాల్లో 175 గెలుచుకునే దిశగా అడుగులు వేస్తున్నామన్న జగన్ మాటలు వైఎస్సార్సీపీ ఆత్మవిశ్వాసాన్ని మాత్రమేగాక క్షేత్రస్థాయిలో పాలకపక్షానికి ప్రజల అనుకూల స్థితిని ప్రతిబింబిస్తున్నాయని అన్నారు.

**పాలకపక్షంపై ప్రజల్లో అనుకూలతే గాని అసంతృప్తి లేనే లేదు**

సాధారణంగా ఏ రాష్ట్రంలోనైనా నాలుగు సంవత్సరాల పరిపాలన తర్వాత ఏ ప్రభుత్వమైనా ప్రజల్లో వ్యతిరేకతను, అసంతృప్తిని ఎదుర్కొంటుందని. అలాంటిది ఏపీలో 4 సంవత్సరాలుగా కొనసాగుతున్న రాష్ట్ర సర్కారు పాలనపై జనామోదం నిరంతరం వ్యక్తమౌతూనే ఉందని విజయసాయిరెడ్డి తెలిపారు. వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చాక జరిగిన పంచాయితీ, పురపాలక, నగరపాలక సంస్థల ఎన్నికల్లో, శాసనమండలికి జరిగిన అన్నిరకాల ఎన్నికల్లో జనం తమ పాలకపక్షానికి నీరాజనం పట్టారని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో జయాపజయాలపై కన్నా అన్ని వృత్తులు, రంగాల్లో ఉన్న ప్రజల ఆయురారోగ్యాలకే ప్రాధాన్యం ఇస్తూ అమలుచేస్తున్న పథకాలు విజయవంతంగా ముందుకు సాగుతున్నాయని చెప్పారు. సంక్షేమ పథకాలను నగదు బదిలీ ప్రక్రియ ద్వారా అమలు చేయడం వల్ల అవినీతికి, అక్రమాలకు తావు లేకుండా పోయింది. రాష్ట్ర ప్రభుత్వం నంచి లక్షలాది కోట్ల రూపాయల సహాయం ఆంధ్ర ప్రజానీకానికి ఇంత సాఫీగా అందడం వైఎస్సార్సీపీ హయాంలోనే మొదటిసారని అన్నారు. ప్రతిపక్షాల అంభాండాలను, అడ్డంకులను విజయవంతంగా అధిగమిస్తూ ఏపీ ప్రభుత్వం ప్రగతి పథంలో ముందుకు సాగడం దేశంలోనే అనేక రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. అనేక రాష్ట్రల ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ సంక్షేమ పథకాలను వాటి అమలు తీరును అధ్యయనం చేయడానికి రావడం రాష్ట్రానికే గర్వకారణమని అన్నారు. నిర్ణీత కాలానికి ఎన్నికలు జరిగే ఆధునిక ప్రజాస్వామ్యంలో ఎక్కడైనా అత్యధిక పాలక పార్టీలు వచ్చే ఎన్నికల్లో విజయం గురించే ఆలోచిస్తాయని, ఎలాంటి పార్టీలకు తమ చెలువు గురించి యావే తప్ప ప్రజల గోడు పట్టదని అన్నారు. కొత్త పథకాలకు రూపం ఇస్తూ, ప్రజా సేవకు మరోసారి అంకితం కావడానికి రాజకీయంగా తన కృషి కొనసాగిస్తోందని అన్నారు. నిరంతరం పార్టీనేతలు, కార్యకర్తలు ప్రజల మధ్యన తిరగడమేగాక గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థల ద్వారా గ్రామ, వార్డు వాలంటీర్లతో ఎల్లవేళలా ప్రజలకు సేవలందించడం తెలుగునాట కొత్త అధ్యాయానికి తెరతీసిందని అన్నారు. ప్రజల మేలు కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ వ్యవస్థలన్నీ క్రియాశీలకంగా పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో జగన్ చెప్పినట్టు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మొత్తం 175 స్థానాలు గెలుచుకునే దిశగా పయనించడం తెలుగునాట ప్రజలకు శుభ పరిణామమని విజయసాయిరెడ్డి అన్నారు.

# బిసిలను గుర్తించని అనితపై బిసీనేతల గుర్రు

5వ పేజీ తరువాయి

అనుకుంటున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామీణ పాంతాల్లో ఉన్న కొంతమంది బిసి నాయకులు మేజర్‌పదవుల్లో బిసిలకు గుర్తింపులేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనితకు నియోజకవర్గంలో బిసిలు కనిపించలేదా అని ప్రశ్నిస్తున్నారు. నియోజకవర్గం నాలుగు మండలాల్లో కాపులకు మండల అద్యక్షపదవులు కట్టబెట్టడంపై కొంతమంది బిసి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాయకరావుపేట మండలంలో మత్సకారులు, గొల్లలు శెట్టిబలిజలు తదితర బిసి కులాలు ఎక్కువ సంఖ్యలో ఉన్నాయి. ముఖ్యంగా ఈబిసి కులాలు తెలుగుదేశం పార్టీపైనే ఉంటాయి. 2019 ఎన్నికల్లో బిసికులాలన్నీ వైఎస్సార్సీపీనే గెలిపించాయి. ఈ నేపథ్యంలో బిసిలను ఆకట్టుకునేందుకు టిడిపి ప్రభుత్వం చేయడంపోయి మళ్ళీ ఓసిలకే ప్రాధాన్యత ఇవ్వడంపై బిసిలు అసహనం వ్యక్తం చేస్తున్నారని బిసినాయకులు వెంకటనగరం గ్రామసర్పంచ్ వంకావెంకటరమణ ఆవేదన వ్యక్తంచేసారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం ఉన్న ఓసి న్యాయకత్వంపై కూడా మరికొంతమంది ఓసిలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. మహానాడుసాక్షిగా ఈవిభేదాలు బైటపడ్డాయి. మరోపక్క ఇటీవల సస్పెండైన నేతలు గొర్రెల రాజబాబు, మజ్జూరి నారాయణరావులు కొంతమందితో కలిసి ఒక గ్రూపుగా ఏర్పడి సస్పండ్ ఎత్తివేయించుకుని మళ్ళీటిడిపిలో చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మళ్ళీవీరు టిడిపిలో చేరితే అనిత న్యాయకత్వం సమర్థిస్తారా లేక వ్యతిరేకిస్తారో వేచిచూడాలి. మాజీ ఎమ్మెల్యే అనిత న్యాయకత్వం పట్ల అందరూ సానుకూలంగా ఉన్నప్పటికీ తెలుగుదేశం పార్టీ పదవుల్లో తమ గుర్తింపులేదంటూ కొంతమంది బిసిలు తమను ఇప్పుడు ఉన్న నాయకులు గుర్తించడం లేదంటూ కొంతమంది ఓసీలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది ఇప్పటికే ఓసీలకు ప్రాధాన్యత ఇస్తున్నారని బిసిలు గుర్రుమంటున్నారు. రేపుజనసేనపార్టీతో పొత్తుఉంటే కాపుసామాజికవర్గం టిడిపికి దగ్గరయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇప్పుడు బిసీలు ఓసీలు ఎక్కువగా ఉన్న టిడిపికి సఫోర్టుచేస్తారా లేదా వేరే పార్టీవైపు ప్రక్కచూపులు చూస్తారా అనేది సందేహమే. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని మాజీఎమ్మెల్యే అనిత చాకచక్యంగా వ్యవహరించకపోతే పార్టీకి నష్టం వాటిల్లేఅవకాశం ఉందని పలువురు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డికి డాక్టరేట్ అందజేత

విశాఖపట్నం, మే 29, ప్రభాతవార్త

మహర్షి యురోపియన్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు సోమవారం ఉదయం హైదరాబాద్‌లో టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డికి డాక్టరేట్ అందజేశారు. అలాగే వారి సతీమణి స్వర్ణమ్మకి మహర్షి అవార్డు అందజేశారు. యూనివర్సిటీ సభ్యులు, ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఒకే రోజు మూడు వార్డులు అందుకొన్న దూనబోయిన రమణ



చింతపల్లి, మే 29, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా చింతపల్లి గ్రామానికి చెందిన జిల్లా కాపు సంక్షేమ సెన అధ్యక్షడు దూనబోయిన రమణకు ఒకే రోజు మూడు అవార్డులు అందుకోవడం పట్ల ఈ ప్రాంతం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాదు త్యాగరాయ గానసభలో కలనిలయం అధక్షుడు సురేంద్ర, బిసి కార్పొరేషన్ చైర్మన్ కృష్ణా మెహన్ తెలంగాణా టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్ గుప్తా చేతులమీదుగా నంది అవార్డు, అదేరోజు అన్నమాచార్య 615వ జయంతి వేడులో దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా అన్నమాచార్యులు జ్ఞాపిక, సూపర్ స్టార్ కృష్ణ 80వ జయంతి సందర్భంగా సూపర్ స్టార్ ఎక్సెలెన్స్ అవార్డు అందుకొన్నారు. కరోనా సమయంలో రమణ చేసిన సేవలు, రక్తదాన శిబిరాలు నిర్వహించడం, పేదలకు అనాధలకు, వృద్ధులకు చేసిన సేవలు గుర్తించి అవార్డులు అందచేశారు. గతంలో ఈయనకు ఆపద్బాంధవ ఉత్తమ సేవారత్న, జాతీయ రత్న అవార్డులను పొందారు. ఈ సందర్భంగా ప్రభాతవార్తతో రమణ మాట్లాడుతూ ఈ అవార్డులు వచ్చినందుకు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే ఈ అవార్డులు మరింత బాధ్యతను పెంచాయని, మరింత ఎక్కువగా ప్రజలకు సేవ చేయటానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని దూనబోయిన రమణ తెలిపారు.

## అమ్మవారి పండుగ గోడ పత్రికా ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం

మాడుగుల, మే 29, ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల చీడికాడ మండలం తంగుడుబిల్లి గ్రామంలో వెలసిన శ్రీ పరదేశమాంబ అమ్మవారి పండుగ మహోత్సవ వేడుకలు ఈ నెల 30న జ్వరం ఉన్న నేపథ్యంలో ఆలయ కమిటీ వారు సోమవారం ఉప ముఖ్యమంత్రి బోడి ముత్యాల నాయుడుని కలిసి ఆహ్వానించారు. పండుగ మహోత్సవ పోస్టర్ని ఉపముఖ్యమంత్రి బూడి ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చంద్రబాబు వ్యాఖ్యలపై ఉవ్వెత్తిన ఎగిసిపడిన వైసీపీ నిరసన జ్వాలా



### చోడవరంలో భారీ నిరసన ర్యాలీ

చోడవరం, మే 29, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం పేదలకు నిర్మిస్తున్న ఇళ్లను స్మశానాలతో పోలుస్తూ మహానాడులో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన జ్వాలలు ఎగిసిపడ్డాయి. అధిష్టానం ఆదేశాల మేరకు అన్ని నియోజకవర్గాల్లో బైక్ ర్యాలీలు నిర్వహించారు. దానిలో భాగంగా ప్రభుత్వ విప్, జిల్లా వైసీపీ అధ్యక్షుడు కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో సోమవారం వెంకన్నపాలెం నుంచి చోడవరం వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొత్తూరు జంక్షన్లో మానవహారం ఏర్పాటు చేసి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలకు నిరసన వ్యక్తం చేస్తూ మండిపడ్డారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇల్లు లేని నిరుపేదలకు పక్కా ఇల్లు నిర్మిస్తుంటే అది చూసి ఓర్వలేని చంద్రబాబు నాయుడు ఆ ఇళ్లను స్మశానాలతో పోల్చుతూ పేదవారి ఆత్మ అభిమానాన్ని దెబ్బకొడుతూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. తప్పుడు మాట్లాడుతూ, అబద్ధపు మేనిఫెస్టోలు విడుదల చేస్తూ మరలా ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్న చంద్రబాబు నాయుడుకు రానున్న రోజుల్లో ప్రజలు మరింత గట్టి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఇకనైనా తప్పుడు మాటలు కట్టబెట్టి ప్రజాసంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్న ప్రభుత్వంతో కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏదువాక సత్యారావు, నాలుగు మండలాలు చెందిన పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వెంకన్నపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం


చోడవరం, మే 29, ప్రభాతవార్త



ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ సోమవారం చోడవరం మండలం నర్సాపురం గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనికి గ్రామస్తులు ఘన స్వాగతం పలకగా తొలిత గ్రామంలో గల శ్రీ ఆంజనేయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన్ని గ్రామస్తులు గజమాలతో సత్కరించారు. అనంతరం గ్రామంలో గడపగడపకు తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజలకు వివరిస్తూ భవిష్యత్తులో మరల వాటిని పొందాలన్నా మరిన్ని సంక్షేమాలు అందుకోవాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు. ఇంకా అర్హులైన వారు ఎవరైనా ఉంటే వారికి కూడా సంక్షేమ ఫలాలు అందిస్తామని చెప్పారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా ఉంటూ ప్రజల చెంతకు సంక్షేమ ఫలాలు తీసుకెళ్తున్న వాలంటీర్లను ఆయన అభినందించారు. అలాగే గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు తగిన నిధులు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఈ సందర్భంగా పలు సమస్యలను గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో భాగంగా వెంకన్నపాలెం జంక్షన్లో గల ఒక హోటల్లో ప్రవేశించి పెసరపప్పు స్వయంగా అట్టు వేసి ఆకర్షించారు. అలాగే ఫోటోలు వ్యాపారంలో వారి కష్టసుఖాలు ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి, సంక్షేమ కార్యక్రమాలు ఎవరైనా అర్హులు ఉంటే వారు కూడా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చోడవరం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏదువాక సత్యారావుతో పాటు అధికారులు పలువురు ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మాడుగుల ప్రభుత్వాసుపత్రికి సర్జన్ నియామకం

మాడుగుల, మే 29, ప్రభాతవార్త



మాడుగుల ప్రభుత్వ ఆసుపత్రికి కొత్తగా ఒక సర్జన్ డాక్టర్ని నియమించారు. సోమవారం నుంచి ఆయన విధులకు హాజరయ్యారు. విశాఖకు చెందిన విశ్రాంత సర్జన్ డాక్టర్ కేకే రావుని కాంట్రాక్టు పద్ధతిలో ఇక్కడ ఆస్పత్రికి సర్జన్గా నియమించారు. దీంతో చిన్న చిన్న శస్త్ర చికిత్సలు ఇకనుంచి ఈ ఆసుపత్రిలో నిర్వహిస్తారని ఇప్పటికే గైనకాలజిస్ట్ గర్భిణీలకు ఆపరేషన్లు నిర్వహిస్తుండగా తాజాగా సర్జన్ రావడంతో మరిన్ని చిన్న చిన్న ఆపరేషన్లకు కూడా అవకాశం ఏర్పడింది. ఈ ఆసుపత్రిలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్తో పాటు, గైనిక్, డెంటిస్టు, చిల్డ్రన్ స్పెషలిస్ట్, జనరల్ ఫిజీషియన్, తదితరులతో కలిపి ఏడుగురు డాక్టర్లు సేవలందిస్తున్నారని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ చెప్పారు. కొత్తగా సర్జన్ నియామకంతో ఆ సమస్య కూడా పరిష్కారం అయ్యిందని చెప్పారు. రోజుకి వంద మంది రోగులు ఆసుపత్రికి వచ్చి తనిఖీలు చేయించుకుంటున్నారని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నందున కాబట్టి ప్రభుత్వ వైద్యశాలను అవసరమైన వారందరూ సద్వినియోగపరచుకోవాలని ఆయన కోరారు.

## పాఠశాల పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించండి

చోడవరం, మే 29, ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పారిశుద్ధ్య కార్మికులు ఈ మేరకు సోమవారం స్థానిక మండల విద్యాశాఖ అధికారిని కలిసి వినతిపత్రం అందజేశారు. కనీస వేతనం అమలు చేయాలని, హైస్కూల్లో పనిభారం పెరుగుతున్న సందున అదనంగా వర్కర్సుని నియమించాలని, బాత్ రూమ్ కడగటానికి, స్కూల్ పరిసరాలు శుభ్రం చేయడానికి అవసరమైన పరికరాలు ప్రభుత్వమే ఇవ్వాలని, ఏదైనా కష్టం వచ్చినప్పుడు కనీసం సెలవు కూడా ఇవ్వటం లేదని, కాబట్టి ఆరోగ్యం బాగో లేనప్పుడు సెలవు ఇవ్వాలని, యూనిఫాం, చేతులకు గ్లౌజులు కూడా ఇవ్వాలని తదితర సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలని శానిటేషన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.వరలక్ష్మి, నర్సియ్యమ్మ, రమణమ్మ, చిన్నమ్మలు, వి.బాల, సంతోషి, దేవి, కుమారి, సంతోషి, శ్యామల, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## అంతర్జాతీయ చెస్ విజేత తమన్న లత

మాడుగుల, మే 29, ప్రభాతవార్త



అంతర్జాతీయ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గేమ్స్ పోటీల్లో భాగంగా ఆదివారం విజయవాడలో జరిగిన అంతర్జాతీయ చెస్ పోటీల్లో అనకాపల్లి వనిత క్లబ్ ప్రతినిధి తమన్న లత తన ప్రతిభ పాటవాలను చాటి చెప్పి ప్రథమంగా నిలిచి అవార్డు కైవసం చేసుకున్నారు. ఇటీవల చోడవరంలో జిల్లా ఇన్చార్జి ఎస్ శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన అనకాపల్లి జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో లత చెస్లో జిల్లా ప్రథమంగా నిలిచి అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. మొత్తం 31 జిల్లాల నుంచి ఈ పోటీలకు హాజరైనటువంటి చెస్ క్రీడాకారులు హాజరవ్వగా తమన్న లత మొదటి బహుమతి కైవసం చేసుకున్నారు. అంతర్జాతీయ అధ్యక్షులు గాయత్రి దేవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖ జిల్లా క్రీడా పోటీలు ఇన్చార్జ్ ఎస్ శ్రీను, జిల్లా గవర్నర్ పీఎస్ వరహాలరావు లతను అభినందించారు. అలాగే ఈ పోటీల్లో జిల్లా నుంచి గెలుపొందిన మిగిలిన విజేతలను కూడా వారు అభినందించారు.

## అమ్మవారి జాతర సందర్భంగా ప్రారంభమైన సాంస్కృతిక కార్యక్రమాలు



మాడుగుల, మే 29, ప్రభాతవార్త

జూన్ 6న మాడుగుల మోదకొండమ్మ అమ్మవారి జాతర పురస్కరించుకొని ఆదివారం నుంచి సాంస్కృతి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. జూన్ 7వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగుతాయి. దానిలో భాగంగా ఆదివారం రాత్రి విశాఖ సాయినాథ కళా సమితి వారిచే భరత నాట్యం కార్యక్రమంతో ప్రారంభించారు. ఈనెల 29న డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం నిర్వహిస్తుండగా ఈనెల 30 నుంచి జూన్ ఒకటో తేదీ వరకు రోజుకి రెండు చొప్పున కళాపరిషత్తు ఆహ్వానపు నాటక పోటీలు నిర్వహిస్తున్నారు. రెండో తేదీ నుంచి ఏడో తేదీ వరకు మాడుగుల కోటలో హైదరాబాద్ విజయభారతి సురభి బృందంచే పౌరాణిక నాటక ప్రదర్శనలు నిర్వహించనున్నారు. జాతర రోజు ఆరో తేదీ గ్రామంలో పలుచోట్ల వివిధ సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఏడాది పది రోజులు ముందు నుంచే పండగ కార్యక్రమాలు ప్రారంభించిన నేపథ్యంలో ప్రజలందరూ విచ్చేసి ఈ కార్యక్రమంలో జయప్రదం చేయాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు పుప్పల అప్పలరాజు, కమిటీ సభ్యులు ఎస్ శ్రీనివాసరావు, డి.సూర్యారావు, బీహెచ్ పైడయ్య నాయుడు, తదితర సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బృందం సభ్యులను సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

## విద్యార్థుల సంఖ్య కనుగుణంగా వర్కర్ పోస్టులను భర్తీ చేయాలి

### కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి : సిఐటియు డిమాండ్

చింతూరు, మే 29, ప్రభాతవార్త



గిరిజన ఆశ్రమ పాఠశాలలో పని చేస్తున్న టువంటి ఔట్ సోర్సింగ్ వర్కర్ పోస్టులు పెంచాలని వర్కర్లను నియమించాలని ప్రస్తుతం పని చేస్తున్నటువంటి వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించి వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం చింతూరు బాలికల ఆశ్రమ పాఠశాలలో సోడి దుర్గారావు అధ్యక్షతన జరిగిన ఆశ్రమ స్కూల్ వర్కర్స్ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పల్లపు వెంకట్ జిల్లా నాయకులు ఎర్రంశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్న వర్కర్లను ప్రభుత్వం వెట్టి చాకిరి చేయిస్తుందని ఉద్యోగ భద్రత కల్పించి శ్రమకు తగిన వేతనాలు ఇచ్చే దాంట్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. 100 మంది విద్యార్థులు ఉన్నచోట ఒక కుక్ ఒక కమాటి ఒక వాచ్ మెన్ ఉండాల్సి ఉండగా 400 నుండి 500 మంది విద్యార్థులు ఉన్నచోట కూడా ఐదుగురితో పని చేయిస్తూ వారు పని భారం పెంచి వారు త్వరగా అనారోగ్యానికి గురయ్యేటట్లుగా గిరి జన శాఖ అధికారులు ప్రభుత్వం చూస్తుందని అన్నారు. గడిచిన నాలుగేళ్లలో గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్నటువంటి ఔట్సోర్సింగ్ వర్కర్లకు ప్రభుత్వం ఒరగబెట్టిందేమీ లేదని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వారికి కనీస వేతనాలు అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని విద్యార్థుల సంఖ్య కనుగుణంగా వర్కర్ల పోస్టులు భర్తీ చేయాలని, ప్రభుత్వం కల్పిస్తున్నటు వంటి సంక్షేమ పథకాలు ఆశ్రమ పాఠశాల వర్కర్లకు వర్తింపచేయాలని పాఠశాల ప్రాంగ ణంలోనే క్వాటర్స్ వసతి కల్పించాలని కళాశాల హాస్టల్ వర్కర్లకు వారి పోస్టులను వారికే కేటాయిం చాలని ఎండాకాలం సెలవు దినాలలో కూడా వర్కర్ల కు జీతాలు ఇవ్వాలని వర్కర్లు అతి తక్కువ జీతాలతో పనిచేస్తున్నందున మండల యూనిట్ ప్రాతిపదికన కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీలు చేయాలని డిమాండ్ చేశారు. చంద్రమ్మ రాంబాబు చెల్లెమ్మ ముత్తమ్మ శాంతమ్మ జానకమ్మ, సీతమ్మ చంద్రయ్య పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు ఎంపీ సత్యవతి, ఎమ్మెల్యే గొల్ల బాబురావు శంకుస్థాపన

కోటవురట్ల, మే 29, ప్రభాతవార్త



మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు అనకా పల్లి ఎంపీ సత్యవతి, పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం చేశారు. ఎంపీ గ్రాంట్ నిధులతో కోటవురట్ల మండలం తంగేడు గ్రామంలో ఐదు లక్షల రూపాయలు విలువగల బస్ షెల్టర్ నిర్మాణం, అలాగే రామచంద్రపురం కూడలిలో మరో బస్ షెల్టర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా గవరపేట గ్రామంలో పది లక్షల రూపాయల ఎంపీ గ్రాంట్ నిధులతో కమ్యూనిటీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే పాత గొట్టి వాళ్ళ డిజిటల్ లైబ్రరీకి శంకుస్థాపన చేశారు. తర్వాత తంగేడు గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ కొరుప్రోలు శివ ఆధ్వర్యంలో నిర్మించిన విశాఖ సీడ్స్ ఫ్యాక్టరీని ఎంపీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. దీనికి ముందు ఎమ్మెల్యే గొల్ల బాబురావు మండలంలో కోడవలపూడి గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం భవనానికి అలాగే హెల్త్ సెంటర్ భవనానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ సత్యవతి మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు కృషి చేయాలన్నారు. ఈ మండలం విత్తన శుద్ధి కేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు మరింత మేలు కలుగుతుందన్నారు. ఇక్కడ విత్తన శుద్ధి కేంద్రంలో వరి విత్తనాలతో పాటు గడ్డి విత్తనాలు కూడా లభిస్తాయని విత్తన శుద్ధి కేంద్రం నిర్వాహకులు కోరుప్రోలు శివ అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సిద్ధ బత్తుల ఉమాదేవి ఎంపీపీ అప్పలనాయుడు వైఎస్సార్ సిపి నాయకులు దత్తుడు సీతబాబు, మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణ రాజు, చంటిబాబు రాజు తహశీల్దార్ జానకమ్మ ఎంపీడీవో చంద్రశేఖర్ వివిధ శాఖల అధికారులు అధిక సంఖ్యలో వైసిపి కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.

## సేవల్లో జీసీఎం అగ్రగామి.. నిరుపేదలే లక్ష్యంగా విస్తృత సేవలు

నక్కపల్లి, మే 29, ప్రభాతవార్త



నక్కపల్లి మండలంలో జీసీఎం ఛారిటబుల్ ట్రస్ట్ చేపడుతున్న పలు సేవా కార్యక్రమాలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాయి. నిరుపేద పిల్లలకు గత కొన్నాళ్ల నుంచి జీసీఎం వ్యవస్థాపకులు గెద్దాడ ప్రవీణ్ రత్నకుమార్, డైరెక్టర్లు ఇందిరా దేవి, యహిత ఉచిత విద్య, అనేక వసతులు కల్పిస్తున్నారు. ప్రచారానికి ఆమడ దూరం వుండే ఈ ట్రస్ట్ ప్రతినిధులు ఒక్కసారిగా రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల చేసిన సేవా కార్యక్రమాలతో గుర్తింపు పొందారు. ఈ నెల 25న నక్కపల్లి పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంకులో 150 మంది నిరుపేదలకు ఉచితంగా పెట్రోల్,డీజిల్ పంపిణీ చేశారు. ఆటో డ్రైవర్లు, బైక్ వుండి కూలి పనిచేసుకునే వారికి ఒక్కొక్కరికి 2 లీటర్లు చొప్పున డీజిల్, పెట్రోల్ అందజేసి ఎందరో ఆదరాభిమానాలు చూరగొన్నారు. ఈ ఆలోచన ఎలా వచ్చిందని అందరూ ఆశ్చర్యపోయారు. పెట్రోల్, డీజిల్ ధరలు చుక్కలను తాకుతుండడంతో భలే ఛాన్సులే అంటూ అనేక మంది పెట్రోల్, డీజిల్ కూపన్ల కోసం ఎగబడ్డారు. తాజాగా న్యాయంపూడి, లక్ష్మీపురం, నక్కపల్లి పరిసర గ్రామాల్లో పూరిగుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలను గుర్తించి వారికి డీ-మార్ట్ నుంచి కొనుగోలు చేసిన నిత్యావసర సరుకుల ప్యాకెట్లు, కూరగాయలు అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. 700 మంది వృద్ధులు, వితంతువులకు నెలకు రెండు పర్యాయాలు సరుకులు అందజేస్తూ ఎందరో పేదలకు అండగా వుండి వారి ఆకలి తీర్చుకున్నారు. ప్రస్తుత వేసవి సీజన్లో ఉపమాక సహా మరికొన్ని ప్రాంతాల్లో బాటసారులకు వడదెబ్బఎండ తీవ్రత తగలకుండా ఉచితంగా మజ్జిగ చలివేంద్రం నిమ్మరసం చలివేంద్రాలను ఏర్పాటు చేసి ఎందరో ప్రశంసలు పొందుతున్నారు. నిరాడంబరంగా వుంటూ తాము చేస్తున్న సేవా కార్యక్రమాలతో జీసీఎం ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రవీణ్ రత్నకుమార్, ఇందిరాదేవి ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారనే చెప్పాలి.

## టిడిపి ఎన్నికల మ్యానిఫెస్టో అదుర్స్ : తెలుగుదేశం సీనియర్ నాయకులు సనపల కీర్తి

మాధవధార, మే 29, ప్రభాతవార్త



రాజమండ్రిలో మహానాడు సందర్భంగా టిడిపి 2024 ఎన్నికల మ్యానిఫెస్టో చాలా బాగుందని 51వ వార్డ్ తెలుగుదేశం సీనియర్ నాయకులు సనపల కీర్తి పేర్కొన్నారు. సనపల కీర్తి టిడిపి కార్యాలయంలో మాట్లాడుతూ 18సం.ల నుంచి 59సం.ల ఆడపడుచులకు ఇంట్లో ఎంతమంది ఉన్నా ఒక్కొక్కరికి రూ.1500 చదువుకుంటూ ఉన్న పిల్లలకు, వారి తల్లిదండ్రులకు రూ.15వేలు ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి వచ్చే విధంగా మేనిఫెస్టోలో చేర్చారన్నారు. జిల్లా పరిధిలోని ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ఆడపిల్లలకి, మహిళలకు ఉచితంగా పేర్కొనడం సంతోషకరమన్నారు. అదేవిధంగా ప్రతి కుటుంబానికి ఏట మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం ఐదేళ్లలో యువత 20లక్షల ఉద్యోగ కల్పనకు కృషి చేస్తామన్నారు. నిరుద్యోగ యువతకు నెలకు రూ.3వేల చొప్పున ఇవ్వడం వలన నిరుద్యోగులకు భవిష్యత్తుపై ఆశ పెరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా సంవత్సరానికి రూ.20 వేలు, బీసీలకు రక్షణకు ప్రత్యేక చట్టం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. పేదలను ధనికులుగా మార్చేందుకు పూర్ టు రిచ్ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. తెలుగుదేశం అభిమానులుకు, కార్యకర్తలుకు మహానాడు ఫుల్ జోష్ నింపిందని తన పల కీర్తి పేర్కొన్నారు.

## సర్వర్ ప్రోబ్లం.. నిలిచిపోయిన రిజిస్ట్రేషన్లు

నక్కపల్లి, మే 29, ప్రభాతవార్త



నక్కపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తడంతో రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే వారు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. సోమవారం జిల్లాలోనే కా కుండా రాష్ట్ర వ్యాప్తంగా సర్వర్ ప్రోబ్లం ఏర్పడింది. దీంతో చాలా చోట్ల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. నక్కపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రోజుకు సగటున 25 నుంచి 30 రిజిస్ట్రేషన్లు జరిగేవి. భూములు, ఇతర స్థిరా స్తులు క్రయ, విక్రయదారులు సోమవారం ఉదయమే నక్కపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి చేరుకు న్నారు. మండుటెండలో రిజిస్ట్రేషన్ల కోసం పడిగాపులు పడినప్పటికీ ఫలితం లేకపోయింది. కార్యాలయం బయట చెట్ల వద్ద పడిగాపులు పడాల్సివచ్చింది. చివరకూ సర్వర్ పనిచేయలేదని తెలియడంతో వారంతా వెనుదిరిగారు. సర్వర్ పనిచేయకపోవడం వల్ల సోమవారం రిజిస్ట్రేషన్లు జరగలేదని స్టాంప్ వెండర్స్ చెప్పారు.

## హార్బర్ అండ్ పోర్ట్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం



మాధవధార, మే 29, ప్రభాతవార్త

హార్బర్ అండ్ పోర్ట్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం సోమవారం మాధవధారలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు చౌదరి అప్పారావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పింఛన్దారు లందరూ కలిసికట్టుగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్లో ప్రైవేటుపరం చేయాలని చూస్తుందని అన్నారు. రోగులకు నాసిరకం మందులు పంపిణీ చేస్తుందని తెలియజేశారు. రోగులకు సరైన టెస్టులు నిర్వహించి రోగులను సక్రమంగా వైద్యం నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు చౌదరి అప్పారావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం చైర్మన్ సనపల బంగారు రాజు, కోశాధికారి అన్నెపు నారాయణరావు, కూన శ్రీనివాసరావు, బీవీ నాయుడు, జి భాస్కరరావు, కె శ్రీరాములు తదితరులు ఘనంగా సంబంధించిన సన్మానించారు.

## గొడుగురాయి గ్రామస్తుల పోరాటానికి మద్దతు పలికిన మాజీ మంత్రి

పాడేరు, మే 29, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మం డలం గెమ్మెలి పంచాయితీ గొడుగురాయి గ్రామంలో రోడ్డును ప్రభుత్వం మంజూరు చేయాలనీ గత కొన్ని రోజులుగా గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారన్నారు. ఈమేరకు సోమవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి బొర్రా విజయ రాణి గొడుగురాయి గ్రామంలో రోడ్డు ప్రభుత్వం కల్పించి గ్రామస్తుల ప్రధాన సమస్యగా ఉన్న రోడ్డు సమస్య, సాగునీరు సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మత్స్యరాస మణి కుమారి మాట్లాడుతూ గొడుగురాయి గ్రామంలో రోడ్డు సౌకర్యం లేకపోవడం వలన గ్రామస్తులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. గొడుగురాయి గ్రామంలో సుమారు 32 కుటుంబాల వరకు జీవనం సాగిస్తున్నారని రోడ్డు గొడుగురాయి గ్రామస్తుల పోరాటానికి మద్దతు పలికిన మాజీమంత్రి అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలం గెమ్మెలి పంచాయితీ గొడుగురాయి గ్రామంలో గ్రామస్తులు రోడ్డు ప్రభుత్వం మంజూరు చేయాలనీ గత కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నానన్నారు. ఈమేరకు సోమవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి మత్స్యరాస మణి కుమారి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి బొర్రా విజయ రాణి గొడుగురాయి గ్రామంలో రోడ్డు ప్రభుత్వం కల్పించి గ్రామస్తుల ప్రధాన సమస్యగా ఉన్న రోడ్డు సమస్య సాగునీరు సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి మాట్లాడుతూ గొడుగురాయి గ్రామంలో రోడ్డు సౌకర్యం లేకపోవడం వలన గ్రామస్తులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. గొడుగురాయి గ్రామంలో సుమారు 32 కుటుంబల వరకు జీవనం సాగిస్తున్నారని రోడ్డు సౌకర్యం లేకపోవడంతో గ్రామంలో ఎవరికైనా ఆరోగ్యం బాగోలేకపోతే 108కి ఫోన్ చేసిన మూడు కిలోమీటర్లు డోలిలో తీసుకు వెళ్లే పరిస్థితి ఉందన్నారు. గొడుగురాయి గ్రామం నుండి కూనేటి బడికి వర్షాకాలంలో పిల్లలు పోవాలి అంటే విద్యార్థుల తల్లిదండ్రులు భయపడే పరిస్థితి ఉందన్నారు. వర్షా కాలంలో కాలువల్లో నీరు తీవ్రత ఎక్కువ ఉండడం వలన బడి పోయే పరిస్థితి ఉందన్నారు. ఈ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారించాలని మత్స్యరాస మణి కుమారి డిమాండ్ చేశారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు మాట్లాడుతూ గొడుగురాయి గ్రామంలో ప్రభుత్వం రోడ్డు సాగునీటి సమస్య పరిస్కారం చేసే వరకు మద్దతు గొడుగురాయి గ్రామస్తులకు ఉంటుందని అన్నారు. టీడీపీ సీనియర్ నాయకులు వనుగు రామన్న దొర, గ్రామ వార్డుమెంబర్ వంజరి సతీబాబు, కొరబు బొంజ్జి బాబు, కొర్ర కుష్మ కుమారి, వంజంగి పిన్నం నాయుడు, దొంగబంటి సంతోష్ శోభ రామారావు, వనుగు ఆనంద్, గొడుగురాయి గ్రామ యువత మహిళా పాల్గొన్నారు.

## బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండబాబుని సన్మానించిన బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహ ఇన్చార్జి సునీల్ దేవదర్

పాడేరు, మే 29,ప్రభాతవార్త



బీజేవైఎం అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండబాబుని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహ ఇన్చార్జి సునీల్ దేవదర్, బీజేవైఎం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కేతినేని సురేంద్ర మోహన్ సోమవారం కర్నూల్ జిల్లాలో ఘనంగా సన్మానించారు. గత సెప్టెంబర్ నెలలో బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ప్రజా పోరు కార్యక్రమంలో భాగంగా అరకు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని గిరిజన ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలను చేర్చడంలో అరకు పార్లమెంట్ బీజేపీ నాయకులు విశేషా కృషి చేశారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ఇన్చార్జిగా ఉండి 15 రోజుల పాటు విజయవంతంగా కార్యక్రమం నిర్వహించేందుకు కృషి చేసిన బీజేవైఎం అరకు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండబాబును కర్నూల్ వేదికగా జరుగుతున్న బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ప్రత్యేకంగా అభినందించారు. బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకుల సహకారంతో మరిన్ని ప్రజా కార్యక్రమాలు నిర్వహిస్తామని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండబాబు తెలిపారు. కార్యక్రమ విజయవంతానికి సహకరించిన అరకు నియోజకవర్గం బీజేపీ, బీజేవైఎం నేతలకు అయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహ ఇన్చార్జి సునీల్ దేవదర్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు కేతినేని సురేంద్ర మోహన్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివ నారాయణ, బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బైరెడ్డి శబరి, మిట్ట వంశీ కృష్ణ, బీజేవైఎం అరకు పార్లమెంట్ నేతలు అడిగార్ల సతీష్, నందోలి ఉమా మహేష్, మినుముల గోపాల పాత్రుడు, గెమ్మెలి కొండ బాబు, మూడే సతీష్ కుమార్ నాయక్, 26 జిల్లాల బీజేవైఎం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## టిడిపి మేనిఫెస్టో 2024పై ప్రచారం : రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి గబ్బాడ సింహాచలం



పాడేరు, మే 29, ప్రభాతవార్త

రాజమండ్రి మహానాడులో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఏదైతే మేనిఫెస్టో 2024 ఇచ్చారో తప్పకుండా నెరవేరుస్తారని ఆయన విజనున్న నాయకుడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి గబ్బాడ సింహాచలం పేర్కొన్నారు. రాజమండ్రిలో మహానాడు కార్యక్రమం దిగ్విజయంగా జరిగిందన్నారు. పాడేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో మహానాడుకు తరలి వెళ్లామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి గబ్బాడ సింహాచలం, రాష్ట్ర ఎస్టిసెల్ ఉపాధ్యక్షులు సోమేలి చిట్టిబాబు, ఎస్టీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి కెవి సురేష్ కుమార్, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి కొట్టగొల్లి రమేష్ నాయుడు, దప్పోడి రమణ, భీమ్ బాబు, రాజేష్, జగదీష్, నాయకులు బొడ్డా సుధా, తుడుము శ్యామ్, సుబ్బలక్ష్మి, పిన్నయ్య, నియోజకవర్గ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు సన్మాన కార్యక్రమం

యలమంచిలి, మే 29, ప్రభాతవార్త



యలమంచిలి మండలం బయ్యవరం గ్రామం సచివాలయం పరిధిలో సోమవారం వాలంటీర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ బోదుపు గోవిందు పాల్గొన్నారు ఈ సందర్భంగా బోదుపు గోవిందు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను నేరుగా అందించేందుకే ఈ వాలంటీర్ వ్యవస్థ ఎంతగానో ఉపయోగపడుతుందని వారి సేవలు ఎంతో విలువైనవని అన్నారు. వారికి సేవలకు గుర్తింపుగా ఈ సన్మాన కార్యక్రమం అభినందన నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా వాలంటీర్లకు సన్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో బయ్యవరం సర్పంచ్ శివ పండు అప్పలనాయుడు శేఖర్ ఎంపీడీవో ప్రసాద్ ఏఈ సోమశేఖర్ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## బ్యాంకుల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేసుకోవాలి : సిఐ



యలమంచిలి, మే 29, ప్రభాతవార్త

బ్యాంకుల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేసుకోవాలని సీసీ కెమెరాలు తప్పనిసరిగా పనిచేసేలా చూసుకోవాలని ఏటీఎంలో వద్ద సెక్యూరిటీ సిబ్బంది నియమించాలని యలమంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ గఫూర్ అన్నారు. యలమంచిలి సర్కిల్ కార్యాలయంలో సోమవారం వివిధ బ్యాంక్ మేనే జర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఇటీవల కాలంలో తరచూ దొంగతనాలు జరుగు తున్నాయని వాటిని అరికట్టేందుకు ప్రతి బ్యాంకు దగ్గర ఏటీఎం దగ్గర సీసీ కెమెరాలు తప్పనిసరిగా పనిచేసేటట్లు చూడాలని ఏటీఎం వద్ద సెక్యూరిటీని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బ్యాంకు పరిసరాల్లో డిస్ప్లే బోర్లు ఏర్పాటు చేసి వినియోగదారులకు బ్యాంకు వచ్చేవారికి అప్రమత్తం చేయాలని అన్నారు. ఈ మధ్య కాలంలోనే తరచూ దొంగతనాలు జరుగుతున్న దృశ్య బ్యాంక్ అధికారులు వెంటనే స్పందించి రద్దతా చర్యలు చేపట్టాలని సిఐ గఫూర్ కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై పాపినాయుడు రూరల్ ఎస్సై సన్నిబాబు వివిధ బ్యాంకుకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# నిరసన వ్యక్తం చేసిన పారిశుధ్ధ్య కార్మికులు




**పాచిపెంట, మే 29 ప్రభాతవార్త :** మండల కేంద్ర మైన ఎంపీడీవో కార్యాలయం వద్ద సోమవారం ఉదయం గ్రీన్ అంబాసిడర్స్ వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. గ్రీన్ అంబాసిడర్స్ నాయకులు గణపోతు రామారావు కుంద లక్ష్మణ యజ్జల చిన్న రామస్వామి ఎంపీడీవో సీనియర్ అసిస్టెంట్కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ తమ ఆరోగ్యాల సైతం లెక్కచేయకుండ ఎండైనా వానైనా ఎన్ని ఇబ్బందులు అయినా పల్లెలను పరిశుభ్రంగా ఉంచుతూ చెత్త ఎత్తి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న పారిశుధ్ధ్య కార్మికులు అనగా గ్రీన్ అంబాసిడర్స్ ని ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని ఎనిమిది నెలల నుండి పది నెలల వరకు వేతనాలు చెల్లించకపోవడం చాలా దుర్మార్గమని ఆయన వాపోయారు. గ్రీన్ అంబాసిడర్ ను అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని అన్నారు. జిల్లా కలెక్టర్ యుద్ధ ప్రాతిపదికన స్పందించి వేతన బకాయిలు వెంటనే గ్రీన్ అంబాసిడర్ కు చెల్లించి ఆదుకోవాలని అన్నారు. కరోనాకాలంలో ఎన్నో కష్టాలు పడి ప్రాణాలు సైతం లెక్క చేయకుండా సేవలందించారని ఇటువంటి పరిస్థితుల్లో వారికి ఆదుకోవడంలో ఎందుకు నిర్లక్ష్యం చేయడం అన్యాయమని ఆయన అన్నారు. పంచాయతీలను అభివృద్ధి చేసి పంచాయతీలకు సర్వాధికారాలు ఇచ్చి ఆ విధంగా పంచాయతీలను అభివృద్ధితోపాటు గ్రీన్ అంబాసిడర్స్ పంచాయితీ కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని అన్నారు. యూనిఫాం, శానిటైజర్స్, చెత్త ఎత్తే మెటీరియల్స్, మాస్కులు అందించి వాటితోపాటు వేతన బకాయిలు కూడా తొందరగా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని లేదంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్స్ కె.రాము నిమ్మకాయల మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు పరిష్కారం చేయని యెడల పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.

# విద్యార్థులకు మంచి, చెడులపై అవగాహన

**రామభద్రపురం, మే 29 ప్రభాతవార్త :** మండలంలోని వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా సోమవారం శాఖా గ్రంధాలయంలో మంచి, చెడులపై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వచ్చిన రిసోర్స్ పర్సన్,ముతూట్ ఫైనాన్స్ బిజినెస్ డెవలప్ మెంట్ ఎగ్జిక్యూటివ్ టి.సాయికృష్ణ ప్రసాద్‌లు విద్యార్థులకు మంచి అలవాట్లు, చెడు అలవాట్లపై వివరించారు. మంచి అలవాట్లు, మంచి ప్రవర్తన కల్గి ఉంటే తద్వారా బాగా చదువుకొని గొప్ప విద్యావంతులు కాగలరని చెప్పటం జరిగింది. లైబ్రేరియన్ విద్యార్థులందరూ మంచి క్రమశిక్షణ కల్గి వేసవి సెలవుల్లో లైబ్రరీ కి వచ్చి మంచి మంచి పుస్తకా లను చదువు తున్నారని ఈ వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమం నేటి బాలలే రేపటి పౌరులు అన్న రీతిలో విద్యార్థులందరూ వినియోగించుకోవటానికి దోహదపడు తుందని వివరించారు.



# వాలంటీర్లంటే గొప్ప సేవకులు సైనికులు

## – ఎమ్మెల్సీ రఘురాజు



**శృంగవరపుకోట, మే 29 ప్రభాతవార్త :** వాలంటీర్లంటేనే గొప్ప సేవకులు సైనికులని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. సోమవారం మండలంలోని బర్తాపురం, పెద ఖండేపల్లి, వీరనారాయణం, వినాయక పల్లి, సంతగైరమ్మపేట గ్రామాల్లో జరిగిన వాలంటీర్లకు పురస్కారాల ప్రధానోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘురాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సీఎం జగన్ రాష్ట్రంలో అమలు చేసిన వాలంటీర్ వ్యవస్థ దేశంలోనే అత్యంత ప్రాముఖ్యతను ఏర్పరుచుకుందన్నారు. అవినీతి, లంచాలకు తావులేకుండా సీఎం జగన్ ఎంతో ముందు చూపుతో గ్రామ వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాగంగా వాలంటీర్లుకు పురస్కారాలు అందజేసి సన్మానించారు. అనంతరం సంతగౌరమ్మపేట గ్రామంలో ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేసిన నవధాన్యాల విత్తనాల బస్తాలను ఎమ్మెల్సీ రఘురాజు రైతులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వర రావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, వైస్ఎంపీపీ సుధారాజు,ఎంపీడీవో శేషుబాబు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు వైసీపీ నాయకులు, సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# భగవద్గీత గ్రంథాన్ని ప్రతి ఒక్కరూ చదవాలి




**విజయనగరం టౌన్, మే 29 ప్రభాతవార్త :** భగవద్గీత గ్రంధాన్ని ప్రతి ఒక్కరూ చదివి పరిపూర్ణమైన జ్ఞానాన్ని పొందాలని పట్టణానికి చెందిన తిరుమల రాజు జ్ఞానకీర్తన పేర్కొన్నారు. సోమవారం స్థానిక బాలాజీ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఆమె హాజరై భగవద్గీత ప్రాముఖ్యతను గురించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆత్మ, శరీరం వేరు వేరు అనే విషయాన్ని తెలుసుకుంటే జీవితం పరిపూర్ణమవుతుంద న్నారు. మానవ జీవిత పరమార్థాన్ని తెలియజేసే భగవద్గీతలోని కొన్ని విషయాలను ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ గవర్నర్ కర్రోతు సత్యం, క్లబ్ అధ్యక్షుడు రామరాజు, కార్యదర్శి నాగలక్ష్మి, సీనియర్ సభ్యులు కృష్ణంరాజు, సుబ్బరాజు, ఆదినారాయణ లతోపాటు క్లబ్ ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సంతకాలు సేకరణ



**సాలూరు, మే 29 ప్రభాతవార్త :** మున్సిపల్ కార్మికుల, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఏపి మున్సిపల్ యూనియన్ పిలుపు మేరకు పట్టణ పారిశుధ్య కార్మికులు సంతకాల సేకరణ చేసారు. సోమవారం ఉదయం సాలూరు పురపాలక సంఘం కార్యాయలం ఆవరణలో కార్యక్రమం జరిగిన అనంతరం కార్మిక నాయకులు మాట్లాడుతూ మున్సిపల్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు జీరో వన్ జీరో పద్ధతి కింద వేతనాలు చెల్లించాలని, టైం స్కేల్ వర్తింప చేయాలని కోరారు. అంతే కాకుండా ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాల న్నారు. అలాగే పట్టణాల విస్తారణ మేరకు సిబ్బంది సం ఖ్యను పెంచాల ని, రక్షణ భద్రత సౌకర్యాలు పనిముట్లు సకాలంలో అందించాలని అనేక సమస్యలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక నాయకులు కార్మికుల పాల్గొన్నారు.

# 31న పిడిఎస్ బియ్యం వేలం : ఉప తహశీల్దార్

**గజపతినగరం, మే 29 ప్రభాతవార్త :** ఈనెల 31వ తేదీ మధ్యాహ్నం మూడున్నర గంటలకు పట్టుబడిన పి.డి.ఎస్.బియ్యం వేలం వేయనున్నట్లు పౌరసరఫరాల ఉప తాసిల్దార్ రవిశంకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గజపతినగరం ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద 229.40 క్వింటాలు బియ్యానికి వేలం నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు.

# పారిశుధ్ధ్య కార్మకులకు జీతాలు చెల్లించాలి

**గరుగుబిల్లి మే 29 ప్రభాతవార్త :** గ్రామీణ పారిశుధ్య కార్మికులకు బకాయి జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిఐటియూ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బి.వి.రమణ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ పథకంలో పనిచేస్తున్న పారిశుధ్ధ్య కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించకపోవడం వలన తీవ్ర ఇబ్బందులకుగురవుతున్నారని నేటికీ 12 నెలలుగా జీతాలు చెల్లించలేదని ఆందోళన వ్యక్తం చేశారు.వెంటనే బకాయి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.గ్రీన్ అంబాసిడర్ల జీతాలు చెల్లించే బాధ్యతను పంచాయతీలకు అప్పగించే ఆలోచనను విరమించు కోవాలని కోరారు.

# ఎస్.కోటలో భారీగా గంజాయి పట్టివేత

## – స్మగ్లర్లు పరార్



**శృంగవరపుకోట, మే29 (ప్రభాత వార్త) :** ఎస్.కోట రైల్వే స్టేషన్ సమీ పంలో సోమవారం పోలీసులు భారీగా గంజాయిని పట్టుకున్నారు. గంజాయి స్మగ్లర్లు మాత్రం పరార య్యారు. ఇందుకు సంబంధించి ఎస్ఐ తారకేశ్వర రావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మధ్యాహ్నం రైల్వే స్టేషన్ సమీపంలో వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక కారులో సుమారు 210 కేజీల గంజాయి బయటపడిందని ఎస్ఐ తెలిపారు. అయితే గంజాయిని తరలిస్తున్న స్మగ్లర్లు కారును వదిలేసి పరారయ్యారని ఆయన తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తారకేశ్వరరావు తెలిపారు.

# ఆత్యం మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌పై చర్య తీసుకోవాలి



**పార్వతీపురం, మే 29 (ప్రభాత వార్త) :** సహజ సాగునీటి వనరులను ధ్వంసం చేస్తున్న ఆత్యం మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌పై చర్యలు తీసుకో వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లా డుతూ గరుగుబిల్లి మండలం చిన గుడబ గ్రామ పరిధిలోగల సహాసిద్ధంగా ఉన్న చెరువులను, వాటికి జల ఆధారాన్ని ఇచ్చే కొండల వాగులను కలుషితం చేస్తూ జంఝావతి కాలువపై ఎటువంటి అనుమతులు లేకుండా ఇష్టరాజ్యంగా రోడ్లు వేసి కాలువపై బ్రిడ్జిలు నిర్మించి వేస్టేజీలతో కాలవను ఆత్యం మైనింగ్ వాళ్లు కబలిస్తున్నా రన్నారు. ఆయకట్టు రైతులు యాజమాన్యాన్ని అడిగితే అందులో పని చేస్తున్న వారిచే బెదిరింపులకు పూనుకోవడం, రైతులపై పోలీసు వారితో భయభ్రాంతులకు గురి చేయడం వంటి చర్యలు తక్షణమే ఆపాలని, యజమాన్యం ఆక్రమణలపై విచారణ జరిప వారిపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై సోమవారం గ్రీవెన్స్‌లో డిఆర్ఓ వెంకటరావుకి విజ్ఞాపన పత్రం అందించారు. ఈ చర్యలు మానుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు వెలగాడ శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు, జంఝావతి తాగునీటి ప్రాజెక్టు సాగునీటి ప్రాజెక్టు సాధన సమితి కన్వీనర్ ఇ.వి.నాయుడు, సంఘం నాయకులు గలముల సత్యనారాయణ, వెలమల సత్యనారాయణ, దుప్పాడ జగదీష్, వాన సింహాచలం పాల్గొన్నారు.

# ప్రజలకు మభ్యపెట్టేందుకే చంద్రబాబు మ్యాన్‌ఫెస్టో

## – జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



**గరివిడి, మే 29 ప్రభాతవార్త :** చంద్రబాబు మ్యానోఫెస్టో మోస పూరితంగా ఉందని, ప్రజలకు మభ్య పెట్టేందుకే అమలు చేయని మ్యాన్ ఫెస్టో చంద్రబాబు ప్రకటించా రని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. గతంలో చంద్రబాబు ప్రకటించిన మ్యానోఫెస్టోలు ప్రకటన లకే పరిమితమయ్యాయని అమలుకి నోచుకోలదేని ఆయన దుయ్యబట్టారు. వైకాపా అధికారంలోకి వచ్చి నాలుగేళ్ళు పూర్తయిన సందర్భంగా గరివిడి నుంచి చీపురుపల్లి వరకు నిర్వహించిన భారీ బైకు ర్యాలీలో పాల్గొన్న ఆయన తెలుగుదేశం పార్టీపై విరుచుకుపడ్డారు. ప్రభుత్వం ఇచ్చిన సెంటు స్థలాన్ని సమాదులతో పోల్చడంపై మజ్జి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగేళ్ళలో పేద ప్రజలకు ఆదుకుంది జగన్ సర్కారేనన్నారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు దేశం నేతలకి కనిపించడం లేదన్నారు. మ్యానోఫెస్టోని 98 శాతం అమలు చేసిన జగన్మోహన్‌రెడ్డిని ప్రజలు నమ్మారన్నారు.గతంలో హామీలిచ్చిన చంద్రబాబు అమలు చేయకపోవడం వల్లనే 23 సీట్లకు పరిమితం చేశారన్నారు. బైకుర్యాలీలో పెద్ద సంఖ్యలో వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు. జైజగన్ మా నమ్మకం నీవే జగన్ అంటూ ర్యాలీలో వైకాపా శ్రేణులు చేసిన నినాదాలు జంటనగరాలైన గరివిడి, చీపురుపల్లిలో మార్మోగాయి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైకాపా నాయకులు జడ్పీటీసీ వాకాడ శ్రీను, శీర అప్పలనాయుడు, మీసాల విశ్వేశ్వరరావు, ఇప్పిలి అనంత్, వలిరెడ్డి శ్రీను, బెల్లాన వంశీ కృష్ణ, కోట్ల విశ్వేశ్వరరావు, శిరిపూరి రమణమూర్తిరాజు పాల్గొన్నారు.

## పనులు పూర్తి చేసినా..

# ప్రారంభం కానీ ప్రభుత్వ కార్యాలయాలు




**దత్తిరాజేరు, మే 29 ప్రభాతవార్త :** మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలైన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు, పనులు పూర్తి చేసి చాలా రోజులు కావస్తున్న ప్రారంభించకపోవడం వల్ల సచివాల సిబ్బంది ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కె. కొత్తవలస సచివాలయం పూర్తయి సంవత్సరం కావస్తున్నా నేటికీ ప్రారంభం కాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. సచివాలయ భవనం ఉండి కూడా అద్దె కోంపలో విధులు నిర్వహించడం ఇబ్బందికరంగా ఉందన్నారు.ఇంగిలాపల్లి, పాచలవలస సచివాలయ పరిధిలో రైతు భరోసా కేంద్రం ఆరోగ్య కేంద్రాలు పూర్తయి చాలా రోజులైన ప్రారంభించడం లేదని, స్థానిక సర్పంచ్ గర్భాపు విజయలక్ష్మి విలేకరులకు తెలిపారు. అధికారుల లోపమే లేక ప్రజాప్రతినిధులుకు తీరిక లేకపోవడం గాని ఉద్యోగస్తులకు శాపంగా మారిందన్నారు. కొన్ని సచివాలయంలో ప్రారంభించక ముందె సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని, కొన్ని పంచాయతీలలో పనులు జరుగుతున్నాయని గుత్తేదారులు పనులు చేసాము గాని బిల్లులు అందక అప్పుల పాలై అయ్యామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు పూర్తి చేసిన భవనాలను ప్రారంభించాలని గుత్తేదారులకు బిల్లులు మంజూరు చేయాలని కోరారు.

## డిసిఎంఎస్ ద్వారా

# వరి, మొక్కజొన్న విత్తనాలు పంపిణీ

## – డిసిఎంఎస్ చైర్‌పర్సన్ డా.అవనాపు భావన



**విజయనగరం కార్పొరేషన్, మే29 (ప్రభాత వార్త) :** విజయనగరం జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్) ద్వారా వరి, మొక్కజొన్న విత్తనాలను పంపిణీ చేయాలని నిర్ణయించామని డిసిఎంఎస్ చైర్‌పర్సన్ డా.అవనాపు భావన వెల్లడించారు. విజయనగరం డిసిఎంఎస్ కార్యాలయం, బొబ్బిలి డిసిఎంఎస్ డిపోలో ఈనెల 31వ తేదీ నుంచి అమ్మకాన్ని ప్రారంబిస్తామన్నారు. సోమవారం ప్రభాత వార్తతో ఆమె మాట్లాడుతూ జిల్లాలో రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలనే లక్ష్యంతో డిసిఎంఎస్ ద్వారా విత్తనాల పంపిణీకి చర్యలు చేపట్టామన్నారు. రైతులకు అవసరమైన 1121 రకంతో పాటు సోనా మసూరి, సాంబ మసూరి, పౌండేషన్, మొక్కజోన్న విత్తనాలను సరఫరా చేస్తామన్నారు. వీటితో పాటు అన్ని రకాల నాణ్యమైన ఎరువులను రైతులకు అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా యూరియా, డిఎపి, ఎంఒపిలతో పాటు కాంప్లెక్స్ ఎరువులను అందుబాటు ధరల్లో విక్రయించేందుకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. వ్యవసాయ రంగానికి అనుబంధంగా ఉన్న డిసిఎంఎస్ ద్వారా రైతులకు మేలు చేసేవిదంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. ముఖ్యంగా సేద్యానికి అవసరమైన విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ చేయడం వంటి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రైతుల అభ్యున్నతికి పెద్ద పీట వేస్తున్నారని, విత్తనం నుంచి విక్రయం వరకు అన్నీ ప్రభుత్వమే బాధ్యత వహించేవిధంగా చర్యలు చేపట్టారని తెలిపారు. రాష్ట్రం ప్రభుత్వం మార్గంలోనే డిసిఎంఎస్ కూడా రైతులకు అన్నివిదాలా సహకారం అందిస్తుందన్నారు. ముఖ్యంగా ఈనెల 31వ తేదీన విజయనగరం డిసిఎంఎస్ కార్యాలయంలో ఎరువులు, విత్తనాలు (నాన్ సబ్సిడి) అందుబాటులో ఉన్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
మంగళవారం, 30 మే 2023

# డిప్యూటీ సీఎం రాజన్నదొర ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



**సాలూరు, మే 29 ప్రభాతవార్త :** సాలూరు పట్టణంలో నియోజవర్గ స్థాయి వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ చేపట్టగా డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర పాల్గొని అందరిలోని జోష్ నింపారు. వైయ స్సార్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను స్మశా నంతో పోల్చిన ప్రతిపక్ష నేత చంద్రబాబు అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం ఉదయం డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయం నుండి బయలుదేరిన బైక్ ర్యాలీ జైపూర్ రోడ్డు నుండి డబ్బివీధి మీదుగా కోట జంక్షన్ చేరుకుని డీలక్స్ సెంటర్ మీదుగా బోస్‌బొమ్మ జంక్షన్ కు చేరుకుంది. అనం తరం అక్కడ ఉన్న దివంగత నేత రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి డిప్యూటీ సీఎం రాజన్నదొర చేతుల మీదుగా పూలమాలవేసి అంజలి ఘటించారు. వైసీపీ పట్టణ అధ్యక్షుడు వంగపండు. అప్పల నాయుడు, జర్జాపు.ఈశ్వరరావు,సూరిబాబు,రాపాక. మాధవరావు,గిరి రఘు, దండి శ్రీనివాసరావు, పట్టణ మండలాలు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# జగనన్న చెబుదామని విజయవంతం చేయండి



**సంతకవిటి, మే 29 ప్రభాతవార్త :** జగనన్నకు చెపుదాం కార్యక్ర మాన్ని ప్రతి గ్రామంలోని విజయ వంతం చేయాలని ఎంపీడీవో రఘు నాథ చారి సూచించారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సచివాలయ సిబ్బందితో ఆయన నిర్వహించిన సమావేశంలో మాట్లా డారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల తక్షణమే స్పందించి వెంటనే పరిష్క రించేలా చర్యలు తీసుకోవాలని సచివాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. రాజకీయాల కతీతంగా సమస్యలు పరిష్కారం చూపాలని ఆయన పలికారు. ప్రతి గ్రామంలోన జగనన్నకు చెబుదాం స్పందనలో వచ్చిన ఫిర్యాదులపై ఆయా సంబంధిత శాఖల సిబ్బంది అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రేపు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకునే కార్యక్రమంలో ఎటువంటి లోపాలు లోపాభిస్తాలో ఉన్న సహించేది లేదని హెచ్చరించారు.

# కొనకొసాగుతున్న వేసవి విజ్ఞాన శిబిరం



**గరుగుబిల్లి, మే 29 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ మేరకు గ్రంథా లయంలో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీషు, క్విజ్ పోటీలు, పద్యాలు చదివించడంతో పాటు వాటి అర్థంను వినిపించడం జరిగిందన్నారు. అదేవిధంగా క్రీడా పోటీలను నిర్వహించామని శాఖాగ్రంథాలయం నిర్వాహకులు వల్ల మధుసూధనరావు తెలిపారు. అదేవిధంగా ప్రతి రోజు వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చుక్క వెంకటకిరణ్‌కుమార్, ఎస్.వి.ఎస్.మాధురి, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ పంపిణీపై సమీక్ష



**వంగర, మే29 (ప్రభాతవార్త) :** ఈరోజు వంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి వై.దుర్గారావు సోమవారం సమావేశం నిర్వహించారు. జగనన్న విద్యా కానుక మండలంలో 47 పాఠ శాలలో ఏవిధంగా పంపిణీ చెయ్యాలి కార్యక్రమం గురించి. జెవికె కిట్ టీంకి పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ డి తవిటి నాయుడు, డి.కిరణ్ కుమార్, అటెండర్ పారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో వాలంటీర్లదే కీలక పాత్ర

## – నగరపంచాయితీ చైర్‌పర్సన్ సరోజిని



**నెల్లిమర్ల, మే 29 ప్రభాతవార్త :** ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో వలంటీర్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తున్నదని నగరపంచాయతీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేటలో వలంటీర్లకు వందనం కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా పలువురు వాలంటీర్లకు సేవా రత్న, సేవా మిత్ర పురస్కారాలను పంపినీ చేయడంతో పాటు వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ సముద్రపు రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చైర్‌పర్సన్ బంగారు సరోజిని మాట్లాడుతూ వలంటీర్లు మరింత ఉత్సాహంగా పనిచేయాలని అన్నారు. సంక్షేమ పదకాల అమలులో దేశంలోనే ఎపి ముందంజలో ఉందని అన్నారు. పథకాలు పంపిణీలో వలంటీర్ల సేవలు భేష్ అని పేర్కొన్నారు. వలంటీర్ల వ్యవస్థతో రాష్ట్రంలో పారదర్శక పాలనతో పాటు పాలన వేగం పెరిగిందని, లబ్దిదారులు ఇంటి వద్దనే పథకాలను అందుకుంటున్నారని అన్నారు. జగన్ మార్కు పాలనకు ఇదే నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్‌తో పాటు నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, నగరపంచాయితీ వైసిపి కమిటి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, వైసిపి నాయకులు నల్లి శ్రీను, తుమ్మ్మ నారాయణమూర్తి, పాండ్రంకి సత్యవతి, సత్యనారాయణ,టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు కనకల హైమావతి,కోఆప్షన్ మెంబర్ మాత సంధ్య, ఎంఎం.నాయుడు, జెసిఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, కార్యాలయ మేనేజర్ టివిఎస్ విశ్వేశ్వరరావు,ఆర్ఐ కోరాడ త్రినాధనాయుడు, బి.శ్రీనివాసరావు, అవనాపు మురళీకృష్ణ, సచివాలయాల సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

# భూముల కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలి

**లక్కవరపుకోట, మే 29 ప్రభాతవార్త :** మండలంలోని విశాఖ అరకు రోడ్డు ఎక్షటెన్షన్ (ఫోర్‌వేస్) నిమిత్తం అధికారులు సర్వే చేసి రాళ్లు వేసుకుంటూ వెళుతున్నారు. ఈ తరుణంలో కొందరు రైతులు తమకు చెందిన పంట భూమిని కోల్పోనున్నారు. ఈ విధంగా కొత్త గంగుభూడి గ్రామంలో సర్వే నెంబర్ 59లో భూములు కోల్పోతున్న పది కుటుంబాలకు చెందిన రైతులు సోమవారం తహశీల్దార్ గ్రీవెన్స్‌కి తమ బాధన వివరించారు. తాము అతి తక్కువ భూమిని కలిగి ఆ భూమిని జీవనాధారంగా చేసుకుని జీవిస్తున్నామన్నామన్నారు. రోడ్డు కోసం ప్రభుత్వం లాగేసుకుంటే తమ ఎలా బతకాలని ప్రభుత్వం ద్వారా న్యాయం జరిగేల చూడాలని వినతి పత్రం సమర్పించారు. ఇందుకు స్పందించిన తహశీల్దార్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానన్నారు.

## నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛత ర్యాలీ



**విజయనగరం కార్పొరేషన్, మే29 (ప్రభాత వార్త) :**
కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన మేరీ లైఫ్ మేరా క్లీన్ సిటీ ప్రచారంలో భాగంగా విజయనగరం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రకాశం పార్కు రోడ్డు ఆవరణలో స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. వ్యర్థాలను సంపదగా మార్చే లక్ష్యంతో దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం మేరీ లైఫ్ క్లీన్ సిటీ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. దీనిలో భాగంగా ప్రధాన నగరాల్లో ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించేందుకు ప్రచార ర్యాలీలను నిర్వహిస్తోంది. విజయనగరంలో నిర్వహించిన ర్యాలీలో నగర పాలక సంస్థ ప్రజారోగ్య అధికారి డా.కె.వి.ఎస్.సత్యనారాయణ, కాలుష్య నియంత్రణ మండలి ఇంజనీర్ సుదర్శన్, నగరపాలక సంస్థ పర్యావరణ ఇంజనీర్ సి.హెచ్.వెంకటరమణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లావేటి బాలకృష్ణ, శానిటేషన్ కార్యదర్శులు, సూపర్‌వైజర్లు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

### జగనన్నకు చెపుదాం వినతులు

## వెరిఫై చేసి సమాధానాలు ఇవ్వాలి

**– సోమవారం స్పందనకు 188 వినతులు – జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి**



**విజయనగరం, మే29 (ప్రభాత వార్త) :**
సోమవారం నిర్వహించే జగనన్నకు చెపుదాం-స్పందనకు జేకేసికి అత్యంత ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. దరఖాస్తులు పూర్తిగా వెరిఫై చేసిన తర్వాతనే సమాధానాలు ఇవ్వాలన్నారు. పరిష్కరించ గలిగేవి కూడా పరిష్కరించని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రీ ఓపెన్ అయిన వాటికి హై ప్రయారిటీ ఇవ్వాలన్నారు. ఆన్లైన్‌లో వారం అయినా ఇంకా అధికారి చూడని దరఖాస్తులు కనపడుతున్నాయని, ప్రతి రోజు లాగిన్‌లో చూడాలన్నారు. హౌసింగ్, పశు సంవర్షక శాఖ, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖలకు చెందిన వినతులు అసంతృప్తిలో ఉన్నాయని, వాటికి గల కారణాలను ఆరా తీశారు. ప్రతివారం గతవారం అందిన దరఖాస్తులపై సమీక్షించడం జరుగుతుందని, గడువులోగా పరిష్కారం కావడంతో పాటు సంతృప్తి శాతం పెరగడం కూడా ముఖ్యమని భావించాలన్నారు. సోమవారం స్పందన వినతులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జే.సి మయూర్ అశోక్, సహాయ కలెక్టర్, త్రివినాగ్, ఆర్.డి.ఓ సూర్యకళ, డిఆర్ఓ గణపతిరావు, డిప్యూటీ కలెక్టర్లు పద్మలత, సుదర్శన దొర, సూర్యనారాయణ తదితరులు స్వీకరించారు. మున్సిపల్ శాఖకు 5, హౌసింగ్‌కు 7, గ్రామ వార్డ్ సచివాలయ శాఖకు 9, డిఆర్‌డిఎకు 11 అందగా అత్యధికంగా రెవిన్యూ శాఖకు 140 వినతులు అందాయి. మిగిలినవి ఇతర శాఖలకు చెందినవి అందాయి.

## కలెక్టర్‌ను సన్మానించిన జిల్లా అధికారులు



**పార్వతీపురం, మే29 (ప్రభాత వార్త) :**
సీతానగరం మండలం జోగింపేట పంచాయతీకి జాతీయ స్వచ్ఛ పురస్కారం, జాతి స్థాయిలో నీతి అయోగ్ వివిధ రంగాల అభివృద్ధికి సాధించుటకు ఆశావాహ జిల్లాలలో జిల్లా ఉత్తమ స్థానం దక్కించుకున్న సంగతి అందరికీ విదితమే. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్‌ను తన ఛాంబర్‌లో జిల్లా రెవెన్యూ అధికారుల సంఘం, జిల్లా అధికారులు సోమవారం ఘనంగా సన్మానించి అభినందించారు. సమష్టి కృషితో అన్ని రంగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. భవిష్యత్‌లో కూడా ఇదే స్ఫూర్తితో జిల్లాను అభివృద్ధి బాటలో కొనసాగించాలని కోరారు.

## నేల బావిలో పడి వ్యక్తి మృతి



**ఎల్.కోట, మే29 (ప్రభాత వార్త) :**
మండలంలోని నరసమ్మ పేట గ్రామంలోని నెల బావిలోపడి శిమ్మ ఈశ్వరరావు అనే వ్యక్తి మృతి చెందినట్లు ఎల్.కోట ఎస్ఐ ముకుంద రావు తెలిపారు. మృతుడి భార్య శిమ్మ బంగారమ్మ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్న విషయాలను ఎస్ఐ ముకుంద రావు విలేకరులకు తెలిపారు. శిమ్మ ఈశ్వరరావు కొత్తవలస మండల రామలింగాపురం గ్రామానికి చెందిన వాడని, మతి స్థిమితం లేక ఎక్కడెక్కడో తిరుగుతుండడంతో బంగారమ్మ తన అమ్మవారి గ్రామం రేగ పంచాయతీ నీలకంటాపురానికి 3 నెలల క్రితం వచ్చేసింది. కూలి పని చేసుకొని జీస్తుండగా ఈ నెల 27వ తేదీ శనివారం మృతుడు శిమ్మ ఈశ్వర రావు తమ అమ్మ వారి ఇంటికి వచ్చాడని, వచ్చినప్పటి నుంచి పిచ్చిగా ప్రవర్తిస్తూ 28వ తేదీ నుంచి కనిపించకుండా పోయాడని తెలిపారు. అప్పటి నుంచి కుటుంబ సభ్యులు వెతుకుతున్నామని, ఇంతలోనే సోమవారం నర్సంపేట గ్రామంలోని బావిలో శవమై కనిపించినట్లు బంగారమ్మ ఫిర్యాదులో పేర్కొందని తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎస్.కోట ప్రభుత్వ ఆసుపత్రికి పంపించామని, కేసును ఏఎస్ఐ గోవిందరావు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఏఎంసీ చైర్మన్‌గా వేమలి ముత్యాల నాయుడు



**గజపతినగరం, మే 29 (ప్రభాత వార్త) :**
వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి గంట్యాడ మండలానికి చెందిన వేమలి ముత్యాల నాయుడును మరోసారి వరించింది. ప్రస్తుతం ఏఎంసి చైర్మన్‌గా ఉన్న ముత్యాల నాయుడునే కొనసాగిస్తూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలుపడ్డాయి. అలాగే సభ్యుల్లో ముగ్గురు కొత్త వాళ్లకి స్థానం కల్పించారు. నూతన కార్యవర్గం ఇలా ఉంది. చైర్మన్‌గా వేమలి ముత్యాల నాయుడు, వైస్ చైర్మన్‌గా మండల శ్రీనివాసరావు, సభ్యులుగా మండల లక్ష్మ నాయుడు, బీల జ్యోతి, కొల్లా కొండమ్మ, కోటపత్తి తమ్మన్నదొర, జెర్రి నారాయణమ్మ, పిన్నింటి అప్పలనాయుడు, లంక సత్తిబాబు, కొల్లు రేవతి, బొత్స చిన్న తల్లి, గనివాడ కోటలక్ష్మి, అరిసెట్టి ఉషశ్రీ, తుమ్మలగుంటి పావని, వి.ఎస్.ఎన్.మూర్తిని నియమించారు.

**ఎమ్మెల్యే బొత్సకు కృతజ్ఞతలు :**
తనపై నమ్మకంతో రెండో పర్యాయం చైర్మన్ పదవి కట్టబెట్టిన ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్యకు ఏఎంసి చైర్మన్ ముత్యాల నాయుడు సోమవారం కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే నమ్మకాన్ని వమ్ము చేయనన్నారు. ఇప్పటివరకు ఈ పదవిని ఎంతో సమర్థవంతంగా నిర్వహించానని, అదేవిధంగా భవిష్యత్తులో కూడా పనిచేస్తూ రైతుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

## అభ్యుదయ శారదకు డబ్ల్యుహెచ్‌ఆర్‌సి వారి లైఫ్‌టైమ్ అచ్చీవ్‌మెంట్



**బొబ్బిలి, మే 29 ప్రభాతవార్త :**
ప్రపంచ మానవ హక్కుల సంఘం(విశ్వమానాధికార్ పర్షిత్)ఈ ఈ నెల 28వ తేదీన లక్నో(యుపి) లో నిర్వహించిన జాతీయ వార్షిక సమావేశంలో అవార్డు వేడుకలలో అభ్యుదయ విద్యాసంస్థల ప్రిన్సిపాల్, డబ్ల్యుహెచ్‌ఆర్‌సి రాష్ట్ర మహిళా అధ్యక్షులు డాక్టర్ చింత శారదకు లైఫ్‌టైమ్ అచ్చీవ్‌మెంటు అవార్డు బహుకరించారు. మినిస్టర్ అజాద్ అన్సారీ మెంబర్ ఆఫ్ లెజిస్టివ్ కౌన్సిల్ (బిజెపి) డబ్ల్యుహెచ్‌ఆర్‌సి నేషనల్ ప్రెసిడింట్ డాక్టర్ అన్సారీ, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఎం.అన్వర్, హైట్ అడ్వకేట్ మీరజ్ అన్సారీతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన పలువురు డబ్ల్యుహెచ్‌ఆర్‌సి అధ్యక్షులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డబ్ల్యుహెచ్‌ఆర్‌సి వారి సేవలను గుర్తించి ఈ అవార్డు బహూకరించినందుకు చాలా సంతోషంగా ఉందని ఇంకా మరింత బాధ్యత పెంచిందని, మున్ముందు తమ సేవలను మరిన్ని సేవలు అందిస్తామని తెలియజేశారు.

## 10 సప్లిమెంటరీ పరీక్షలకు సర్వం సిద్ధం : జేసీ




**పార్వతీపురం, మే29 (ప్రభాత వార్త) :**
జిల్లాలో జరగబోయే పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశామని జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ జిల్లాలో 1693 మంది విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలు వ్రాయవలసి ఉందని వారి కోసం 9 పరీక్షా కేంద్రాలను ఎంపిక చేశామన్నారు. రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, చీఫ్ సూపరింటెండెంట్లు 13 మంది, పరీక్షా కేంద్రాలను పరిశీలించడానికి పదమూడు మంది జిల్లా అధికారులను నియమించడం జరిగిందన్నారు. రూట్ అధికారులుగా నలుగురిని నియమించడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రం వద్ద ఎటువంటి గొడవలు జరగకుండా పోలీసులను ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను కోరారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద శానిటేషన్ చేసి, బ్లీచింగ్‌ను చల్లాలని పురపాలక శాఖ అధికారులను ఆదేశించారు. మంచి నీటిని ఏర్పాటు చేసి, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు జేసీ సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను కోరారు. పరీక్షలు జరిగే కేంద్రాల రూట్‌లలో అదనంగా బస్సులను నియమించాలని ఆర్.టి.సి అధికారులను ఆదేశించారు. ఎటువంటి పొరబాటులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బాగాది జగన్నాధ రావు, స్వామినాయుడు, కె.శివరామ్,టి.వి.ఎస్.సుధాకర్, యం.గజపతి రావు, ఎం.రమణమ్మ, ఎం.రాజేంద్ర ప్రసాద్, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆర్థిక భద్రతే లక్ష్యం



**గరుగుబిల్లి, మే 29 ప్రభాతవార్త :**
ప్రభుత్వం ప్రజలకు ఆర్థిక భద్రత కల్పించాలన్నదే లక్ష్యంగా సంక్షేమ, భీమా పథకాలను అమలు చేస్తున్నాయని కేంద్ర డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ డైరెక్టర్ కార్తికేయ మిశ్రా అన్నారు. గరుగుబిల్లి మండలం తోటపల్లిలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్‌తో కలిసి సోమవారం పర్యటించారు. ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో పాల్గొని వివిధ శాఖల బ్యాంక్ ఖాతాదారులతో ముఖాముఖి మాట్లాడారు. బ్యాంక్ అధికారులు ఖాతా దారులతో మమేకమై సేవలు అందిస్తున్నారా, లేక ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నాయా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సామాజిక, ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తుందన్నారు. దీనిలో భాగంగా పలు సంక్షేమ పథకాలను, ప్రమాద బీమా పథకాలు అమలు చేస్తున్నాయని అన్నారు. ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన పథకం క్రింద తక్కువ ప్రీమియం చెల్లించి బీమా వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. నూతనంగా పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పాటు అయినందున ఖాతాదారుల సౌలభ్యం దృష్టిలో పెట్టుకొని మరిన్ని ఏటిఎమ్ సేవలు విస్తరించనున్నట్లు వెల్లడించారు. ఆర్థిక అక్షరాస్యత పెరగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించుకుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ స్థాయి నుండి అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ పథకాల ప్రయోజనం కల్పించేలా బ్యాంక్ అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను పారదర్శక పద్ధతిలో అందజేస్తున్నామన్నారు. అనంతరం బీమా చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి.ఐ డెప్యూటీ జనరల్ మేనేజర్లు ఏ.వెంకట్రామయ్య, పంకజ్ కుమార్, ఎస్.ఎల్.బి.సి ఎజీఎం ఇ.రాజబాబు, నాబార్డు ఎజీఎం టి.నాగార్జున, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ జె.ఎల్.ఎన్.మూర్తి, జట్టు వ్యవస్థాపకులు డా.పారినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో ఆర్యవైశ్య వృద్ధదంపతులకు కనకాభిషేకం

**గరివిడి, మే 29 ప్రభాతవార్త :**
ఆర్యవైశ్య వృద్ధదంపతలకు తిరుపతిలో నిర్వహించే కనకాభిషేక మహోత్సవంలో పాల్గొన్న దలచే ఆర్యవైశ్య వృద్ధ దంపతులు జూన్ 30తేదీలోగా దరఖాస్తులు సమర్పించుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షులు వి.వి.ఎస్.ఎన్.గుప్తా తెలిపారు. ఆగస్టు 6న తిరుపతి వెంకటేశ్వరస్వామి పాదాలు చెంతన పెళ్లి జరిగి యాభైఏళ్ళు పూర్తయిన ఆర్యవైశ్య దంపతులకు కనకాభిషేకం జరుగుతుందన్నారు. 108 మంది దంపతులకు ఈ క్రతువు నిర్వహిస్తారన్నారు. ఆర్యవైశ్య సమాజం నేతృత్వంలో ప్రతీయేటా నిర్వహించే కనకాభిషేక ఉత్సవంలో పాల్గొనే దంపతులకు చీర, దోవతులు, అమ్మవారి ప్రతిమ, కామధేనువు ఫొటో అందిస్తారని, మరిన్ని వివరాలకు 9247866246 సంప్రదింతచాలని గుప్తా కోరారు.

## మహిళా సంక్షేమ రూపకర్త చంద్రబాబు

**– టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి**

**– చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం**



**నెల్లిమర్ల, మే 29 ప్రభాతవార్త :**
టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మహిళా సంక్షేమం పట్ల దూరదృష్టి ఉన్న నాయకుడు అని ఆ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి అన్నారు. రాజమండ్రిలో జరిగిన మహానాడులో మహిళల సంక్షేమం కోసం మహాశక్తి పేరిట పలు సంక్షేమ పథకాలను రూపకల్పన చేసి ప్రకటించిన సందర్భాన్ని పురస్కరించుకుని స్థానిక రామతీర్థం జంక్షన్‌లో జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చందబ్రాబు విజనరీ లీడర్ అని కొనియాడారు. మహిల కోసం మహాశక్తి పేరిట రూపొందించిన సంక్షేమ పథకాలు మహిళల జీవితాన్నే మార్చేస్తాయని అన్నారు. జిల్లా పరిధిలో మహిళలకు ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, చదువుకున్న పిల్లలందరికీ ఎలాంటి షరతులు లేకుండా అమ్మకు వందనం పేరిట ఏటా 15 వేల రూపాయిలు, 18 ఏళ్ల వయసు నిండిన ప్రతి మహిళలకు నెలకు 1500 రూపాయిలు తదితర పథకాల పట్ల మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. వైసిపి ప్రభుత్వ హాయంలో మహిళలకు భద్రత, రక్షణ కరువయ్యాయని అన్నారు. అలాగే హత్యలు, అత్యాచారాలు నిరాటంకంగా సాగుతున్నాయని, అయినా నియంత్రణా చర్యలులేవని ఆమె ఆరోపించారు. వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితులో లేరని అన్నారు. చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రతి ఒక్కరు ఉవ్విళ్లూరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు, పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, అవనాపు సత్యనారాయణ, అట్టాడ శ్రీధర్ (బుజ్జి), మహిళా విభాగం జిల్లా కార్యదర్శి లెంక హైమావతి, నగర పంచాయితీ అధ్యక్షరాలు బయిరెడ్డి లీలావతి, జిల్లా అధికార ప్రతినిధి కింతాడ కళావతి, పార్టీ నాయకురాళ్లు అవనాపు రమణమ్మ, ముడిమంచి లక్ష్మి, నరవ రామలక్ష్మి, చిల్లా పద్మావతి, ఎడ్ల లక్ష్మి, పార్టీ నాయకులు, గురాన చక్రధర్, వానపల్లి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నీరు తాగడానికేనా..!! బురద నీరు సరఫరా



**విజయనగరం కార్పొరేషన్, మే29 (ప్రభాత వార్త) :**
విజయనగరం నగర పాలక సంస్థలో కంటోన్మెంట్ వాటర్ ట్యాంక్ పరిధిలో సోమవారం బురద నీరు సరఫరా జరిగింది. దీంతో కంటోన్మెంట్ వాటర్ ట్యాంక్ పరిధిలో సుమారు రెండు లక్షల మంది ప్రజలు మంచినీటి కోసం అనేక ఇబ్బందులు పడ్డారు. ఎప్పటికప్పుడు బురదనీరు, రంగుమారిన నీరు సరఫరా జరుగుతుండటంతో మంచినీటి కోసం నగర ప్రజలు నరక యాతనలు అనుభవిస్తున్నారు. మంచినీటి సరఫరాపై ఎప్పటికప్పుడు ఫిర్యాదులు చేస్తున్నా, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని నగర ప్రజలు వాపోతున్నారు. ఒకవైపు మండుతున్న ఎండలు, మరోవైపు తాగడానికి ఉపయోగపడని నీరు సరఫరా జరగడంతో మంచినీటి సరఫరా కోసం తహతహలాడుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మంచినీటి పైపు లైన్లు లీకుల ద్వారా మంచినీరు వృధాగా పోతున్నా తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకుని మంచినీటి సరఫరాను మెరుగుపరచాలని నగర ప్రజలు కోరుతున్నారు.


## టీడీపీ ది మ్యానిఫెస్టో కాదు.. మాయా ఫెస్టో

**వైసిపి యువజన విభాగం జోనల్ ఇన్ ఛార్జ్ అవనాపు విక్రమ్**



**విజయనగరం కార్పొరేషన్, మే29 (ప్రభాత వార్త) :**
టిడిపి ది మేనిఫెస్టో కాదని ప్రజలను మోసం చేసే మాయా ఫెస్టో అని శ్రీకాకుళం,పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్ జోనల్ ఇన్ ఛార్జ్ అవనాపు విక్రమ్ అన్నారు. 2014 ఎన్నికల్లో 600 పైగా హామీలు ఇచ్చిన చంద్రబాబు పట్టుమని 10 శాతం హామీలను కూడా నెరవేర్చలేదని విక్రమ్ గుర్తుచేశారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలను దగా చేయడానికి చంద్రబాబు ఆరు అబద్ధాల హామీలను ప్రకటించారని ఆరోపించారు. చంద్రబాబును ప్రజలు ఖచ్చితంగా నమ్మరని విక్రమ్ అన్నారు. 40 ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న పథకాలను, కర్ణాటక కాంగ్రెస్ మ్యానిఫెస్టోను కాఫీ కొట్టారని ఆరోపించారు. 87 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీ చేస్తానని చెప్పి రాష్ట్ర జనాభా జనాభాలో 60 శాతం ఉన్న రైతులను మోసం చేసిన చంద్రబాబు ఇప్పుడు ఏడాదికి 20 వేల రూపాయలు రైతులకు ఇస్తానని ప్రకటిస్తే ఎవరైనా నమ్ముతారా? అని ప్రశ్నించారు. ఇంటికో ఉద్యోగమని చెప్పి గతంలో కోటి 50 లక్షల కుటుంబాలను మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు అని, అలాంటి వ్యక్తి నేడు 20 లక్షల ఉద్యోగులు ఇస్తానంటే యువత నమ్మే పరిస్థితి ఉందా? అని అన్నారు. నిరుద్యోగ యువతకు 2వేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఎగ్గొట్టిన చంద్రబాబు నేడు 3 వేల రూపాయలు ఇస్తామన్న ప్రకటన చూసి యువత నవ్వుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. డ్వాక్రా రుణమాఫీ అని చెప్పి 80 లక్షల మంది అక్కా చెల్లెమ్మ మోసం చేసింది చరిత్ర చంద్రబాబుదని అవనాపు విక్రమ్ మండిపడ్డారు.

## ఘనంగా ప్రారంభమైన కోదండరామ ఆలయ ప్రతిష్ఠ



**రేగిడి, మే 29 ప్రభాతవార్త :**
ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సంతకవిటి మండలం మందరాడ గ్రామంలో శ్రీకోదండరామస్వామిస్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవాలు సోమవారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. కోదండరామస్వామి దేవాలయం ప్రతిష్ట మహోత్సవాలు రేగిడి మండలం ఖండ్యాం గ్రామానికి చెందిన సహస్ర చండి మహా యజ్వ బిరుదాంకితులు అంపోలు రుద్రకోటేశ్వరశర్మ, మకర కుండల బిరుదాంకితులు, శ్రీవిద్య ఉపాసకులు రామప్రసాద్ శర్మల ఆధ్వర్యంలో గ్రామ పురోహితులు పులఖండం శ్రీనివాస శర్మ బ్రహ్మత్వంలో 15 మంది రుత్విక్కులతో ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రకోటేశ్వరశర్మ, రామప్రసాద్‌శర్మలు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ సోమవారం కోదండరామ ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభించడం జరిగిందని ఈ వేడుకలు బుధవారంతో ముగించడం జరుగుతుందని తెలిపారు. సోమవారం ఉదయం గణపతి పూజ, పుణ్యాహవచనం, మండప ఆరాధనలు తదితర ఘట్టాలతో కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అలాగే కోదండరామస్వామి విగ్రహాలతో గ్రామ ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, 1100 మంది మహిళలు కలశలతో గ్రామ ప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. గ్రామ ప్రదక్షిణ అనంతరం జలాధివాసం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమం అనంతరం అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 15 మంది రుత్వికులు, భక్తులు గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధిలో గాయత్రి అగ్రగామిగా నిలవాలి

**– ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కళావతి, ఎమ్మెల్సీ విక్రాంత్**



**వీరఘట్టం, మే 29 ప్రభాతవార్త :**
విద్యాభివృద్ధిలో గాయత్రి విద్యా సంస్థలు అగ్రగామిగా నిలవాలని ఇందుకు మేనేజ్‌మెంట్ ప్రత్యేక దృష్టిని కనబర్చాలని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన గాయత్రి స్కూల్‌ను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. ప్రస్తుతం పోటీతత్వం ఎక్కువగా ఉందని, అందుకు అనుగుణంగా విద్యార్థులకు తర్ఫీదు నిచ్చి ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. క్రమశిక్షణతో పాటు విద్యాభ్యాసంలో నూతన పోకడలకు అనుగుణంగా విద్యను అందించాలన్నారు. రానున్న రోజుల్లో అధునాతన విద్యాసంస్థగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దమలపాటి వెంకటరమణ నాయుడు, వ్యవసాయ సలహామండలి చైర్మన్ కర్రి లీలాప్రసాదరావు, కరస్పాండెంట్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్బీఐ అసిస్టెంట్ మేనేజర్‌గా వేణుగోపాల్‌నాయుడు



**విజయనగరం కార్పొరేషన్, మే29 (ప్రభాత వార్త) :**
భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ)లో అసిస్టెంట్ మేనేజర్‌గా విజయనగరం నగర పాలక సంస్థలో 17వ సచివాలయంలో వార్డు ఎమినిటీ సెక్రటరీగా పని చేస్తున్న వెన్ను వేణుగోపాల్‌నాయుడు ఉద్యోగం సంపాదించుకున్నారు. మొదటి నుంచి చదువు పట్ల ఆసక్తి ఉన్న వేణు గోపాల్ నాయుడు అనేక కాంపిటీషన్స్ పరీక్షలు రాశారు.

## డ్రాపౌట్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి : పీఓ



**సీతంపేట, మే 29 ప్రభాతవార్త :**
గిరిజన గ్రామాల్లో ఉన్న డ్రాపౌట్స్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఐటిడిఎ పీఓ కల్పనకుమారి అన్నారు. సోమవారం ఐటిడిఎ పరిధిలో గల అన్ని పాఠశాలల హెచ్ ఎంలు, ప్రిన్సిపాల్స్, హెచ్‌డబ్ల్యుఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ డ్రాపౌట్స్ డేటా పక్కాగా తయారు చేసుకోవాలని సూచించారు. బడికి రాకుండా బడి బయట ఉన్న విద్యార్థులను గుర్తించాలన్నారు. జెవికె కిట్లు అందరికీ పంపిణీ చేయాలని సూచించారు. అదే విధంగా పాఠ్యపుస్తకాల పంపిణీలో ఎటువంటి అలసత్వం ఉండకూడదని అన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. పాఠశాలలో వైద్యపరీక్షలు తరచుగా నిర్వహిస్తుండాలని, అందుకు గాను సచివాలయ ఎఎన్ఎంలు పాఠశాలకు వెళ్లి వైద్యపరీక్షలు చేసేలా రెండు జిల్లాల డిఎంహెచ్ఓలకు ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. పాఠశాలలు పునఃప్రారంభం అయ్యే నాటికి పాఠశాలలో అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని సూచించారు. విద్యుత్ సమస్యలు, త్రాగునీరు సమస్యలు లేకుండా చూసుకోవాలని అన్నారు. వసతి గృహాల్లో మెనూ సక్రమంగా అమలు జరగాలన్నారు. ఏకలవ్య పాఠశాలల నిర్మాణాలు వేగవంతం చేయుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. బాలికల పాఠశాలలకు ప్రహారీగోడ నిర్మించుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అన్ని పాఠశాలల్లో 100 శాతం అడ్మిషన్లు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డీడీ సూర్యనారాయణ ఓఎస్డీ ఎడ్యుకేషన్ యుగంధర్, జీసీసీ డిఎం సంధ్యారాణి, డీఈఈ కృష్ణ, ఎటిడబ్ల్యుఓలు శ్రీనివాసరావు, మంగవేణి, సూపరింటెండెంట్ దేశ్, హెచ్ఎంలు హెచ్‌డబ్ల్యుఓలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇళ్ల స్థలాలను శవ పేటికతో పోల్చడం సరికాదు

**బలిజిపేట, మే 29 ప్రభాతవార్త :**
పేద బడుగు బలహీన వర్గాలకు జగనన్న ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల స్థలాలను శవపేటికతో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పోలచ్చడం సరికాదని ఇటువంటి హేయమైన వాఖ్యాలను వెనుక్కి తీసుకోవాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు డిమాండ్ చేశారు. సోమవారం బలిజిపేట నుంచి బర్లి గ్రామం వరకు నియోజకవర్గ స్థాయిలో వైఎస్సార్ పార్టీ కార్యకర్తలతో ఆయన పెద్దఎత్తున బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఇళ్ల స్థలాలను చంద్రబాబునాయుడు హేళన చేసినట్లుగా శవపేటికలతో పోల్చడం అనేది తన స్థాయి తగ్గ మాటలు కాదని ఈ మాటలు పేదవారిని అవమానించేటట్లుగా ఉన్నాయన్నారు. జగనన్న ప్రభుత్వంలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు అన్ని సంక్షేమ పథకాలను అందుకుంటూ సంతోషంగా జీవనం సాగిస్తున్నారని దీనిని చంద్రబాబునాయుడు ఓర్వలేక అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని తన వ్యాఖ్యాలను వెనుక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో జైజగనన్న, జైజోగారావు అనే నినాదాలు పారీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ దుర్మార్గపు వైఖరిని నిరసిస్తూ యలమంచిలిలో నిరసన కార్యక్రమం

విశాఖపట్నం, మే 29, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం రావడంలోని ప్రతీ పేద కుటుంబం గౌరవంగా తలెత్తుకుని జీవించేలా అందరికీ ఇల్లు అందించే కార్యక్రమం చేపట్టింది. రాజధాని ప్రాంతంలోని నిరుపేదలకు కూడా అక్కచెల్లెమ్మల పేరిట ఇళ్ళ పట్టాలు పంపిణీ చేసింది. అయితే టీడీపీ అధినేత చంద్రబాబు పేదల ఇళ్ల స్థలాలను శ్మశాన వాటికలతో పోల్చి పేదలను దారుణంగా అవమానించారు. టిడిపి దుర్మార్గపు వైఖరిని నిరసిస్తూ సోమవారం ఎలమంచిలి టౌన్‌లో ఎలమంచిలి శాసనసభ్యులు యువి రమణమూర్తి రాజు (కన్నబాబు) మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్ వర్మ (తేజ) రాష్ట్ర గవర్నర్ కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేటి ప్రసాద్ ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్ రమాకుమారి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముందుగా ఎమ్మెల్యే కన్నబాబురాజు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం అనంతరంఎలమంచిలి ఆర్టీసీ బస్టాండ్ కుడలి నందు గల రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నియోజకవర్గంలోని 4 మండలాల ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు యువత అభిమానులు పెద్ద ఎత్తున ఈ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.

## కొత్త రైల్వే లైన్‌ను పరిశీలించిన రైల్వే భద్రతా కమిషనర్ ఎ.ఎం.చౌదరి

జ్ఞానాపురం, మే 29, ప్రభాతవార్త



బొడ్డవరం నుంచి ఎస్.కోటల మధ్య నూతనంగా నిర్మించిన రైల్వే లైను పనులను రైల్వే భద్రతా కమిషనర్ ఎఎం చౌదరి, ఈస్ట్‌కోస్ట్ రైల్వే డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం) అనూప్ సత్‌పతిలు పర్యవేక్షించారు. సోమవారం సౌత్ ఈస్ట్రన్ సర్కిల్ నిర్వహించిన పర్యవేక్షణ కార్యక్రమంలో భాగంగా బొడ్డవరం నుంచి ఎస్‌కోటల మధ్య నూతనంగా నిర్మించిన 7.2 కిలోమీటర్ల నూతన రైలు మార్గాన్ని వారు పర్యవేక్షించారు. ఈ రైల్వే లైను వేసేందుకు రైల్వే విభాగం నుంచి సివిల్ ఇంజనీరింగ్, సిగ్నల్ అండ్ టెలికం, ఎలక్ట్రికల్ విభాగాల నుంచి అనేకమంది పనిచేయడం ద్వారా రైల్వే లైను పనులు నిర్వహించినట్టు రైల్వే సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎ.కె.త్రిపాఠి తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా అనేక రైళ్లకు మార్గం సుగమమం అయిందని రైల్వే అధికారులు తెలిపారు. నిర్మాణుషంగా ఉండే ప్రాంతంతో పాటు ఎలాంటి మౌళిక వసతులు లేకపోయినప్పటికీ రైల్వే ఈ మార్గాన్ని ఎంతో సమర్థవంతంగా తీర్చిదిద్దినట్టు కమిషనర్ చౌదరి తెలిపారు. ఈ మార్గం ద్వారా కొత్తగా క్రాస్ ఓవర్స్‌తో పాటు హైలెవెల్ ఫ్లాట్‌ఫారంలు ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు.

## రైళ్ళు రీషెడ్యూల్ చేసిన అధికారులు

జ్ఞానాపురం, మే 29, ప్రభాతవార్త

చెన్నై-షాలిమార్ కోరమండల్ ఎక్స్ ప్రెస్ రైలు (12842) సమయాలను రీషెడ్యూల్ చేశారు. ఈ రైలు సోమవారం ఉదయం 7 గంటలకు బయలుదేరాల్సి ఉండగా ఉదయం 08.30 గంటలకు విశాఖ నుంచి బయలుదేరింది. అలాగే రైలు నెంబరు 08583 విశాఖ-తిరుపతి స్పెషల్ రైలు సోమవారం రాత్రి 7.10 గంటలకు బయలుదేరాల్సి ఉండగా మంగళవారం తెల్లవారి జామున 1 గంటకు బయలుదేరనుంది. రైళ్ళ ఆలస్యానికి రైళ్ళ లింకింగ్ వ్యవస్థలో ఏర్పడిన మార్పులు కారణంగా రైళ్ల సమయాల్లో స్వల్పమార్పులు చోటు చేసుకున్నట్టు రైల్వే సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎ.కె.త్రిపాఠి తెలిపారు.

## సమస్యకు పరిష్కారం జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి

అనకాపల్లి, మే 29, ప్రభాతవార్త



స్పందన దరఖాస్తులు రీ ఓపెన్‌కాకుండా సమస్యకు నాణ్యమైన పరిస్కారం జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లాకలెక్టర్ రవిపట్టన్‌శెట్టి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలులో సోమవారం స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అందిన దరఖాస్తులను జిల్లాకలెక్టర్‌తోపాటు జాయింట్‌కలెక్టర్ జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరన్‌రాజ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ పరిశీలించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదని, కావునస్పందన దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు ఎటువంటి అలసత్వాన్ని ప్రదర్శించవద్దన్నారు. సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో 178 దరఖాస్తులు అందాయని జిల్లారెవెన్యూ అధికారి చెప్పారు.

## పాఠశాలలు గాజువాక మండలంలోకి విలీనం చేయాలని లేఖ

అగనంపూడి, మే 29, ప్రభాతవార్త



విశాఖ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో విశాఖ జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జిల్లా ఇన్‌చార్జి విద్యాశాఖాధికారి జి.లక్ష్మణరావుని అగనంపూడి అఖిలపక్ష నాయకులుకలిసి రాష్ట్ర పరిశ్రమల ,ఐటి శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ అకాపల్లి జిల్లా విశాఖపట్నం జిల్లా విభజన అయినందున అగనంపూడి రెవెన్యూపరిధిలో ఉన్న పరవాడ మండల విదా ్యశాఖ పరిధిలో ఉన్న పినమడక,లేమర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు మరో 6 ఎంపిపి పాఠశాలలో గాజువాక మండలంలోనికి విలీనం చేయమని ఇచ్చిన లేఖను డిఇఒకి అందచేసారు. పినమడక, అగనంపూడి జిల్లాపరిషత్ పాఠశాలలు విలీనం చేసి బాలురు, బాలికల ఉన్నత పాఠశాలలుగా రూపకల్పన చేయాలని, అగనంపూడిజిల్లాపరిషత్‌ఉన్నత పాఠశాలో ఉండే ఎన్‌సిసిని కొనసాగించడంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు వైఫల్యం చెందారని , విద్యార్ధుల భవిష్యత్‌కు ఉపయోగపడే ఎన్‌సిసిని యధావిధిగా కొనసాగించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఎటువంటి ఒత్తిళుకికి లోనవ్వకుండా ప్రభుత్వం ఇచ్చిన జిఒల్ని అనుసరించి పారదర్శకంగా ఉపాధ్యాయుల బదిలీలు చేయాలని కోరారు. విశాఖ జిల్లా డిఇఒ లక్ష్మణరావు మాట్లాడుతూమంత్రి గుడివాడ అమర్నాధ్ ఇచ్చిన లేఖను రాష్ట్ర విద్యాశాఖకు పంపిస్తానని ఉపాధ్యాయుల బదిలీలు సీనియార్టి పాయింట్స్‌ని బట్టి పారదర్శకంగా బదిలీలు నిర్వహిస్తామని అన్నారు.

## జార్జిక్లబ్‌లో ఆహ్వాన నాటికల ప్రదర్శన

### -జార్జిక్లబ్ అధ్యక్షుడు బుద్ద కాశీవిశ్వేశ్వరరావు

అనకాపల్లి, మే 29, ప్రభాతవార్త

జార్జి క్లబ్‌లో ఆహ్వాన నాటికల ప్రదర్శన జూన్ 2,3,4 తేదీల్లో నిర్వహిస్తున్నామని జార్జిక్లబ్ అధ్యక్షుడు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బుద్ద కాశీవిశ్వేశ్వరరావు మాస్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జార్జిక్లబ్ వైకె నాగేశ్వరరావు నాటక కళాపరిషత్, ఆదిలీల ఫౌండేషన్ వారి సంయుక్త ఆద్వర్యంలో జార్జిక్లబ్‌లో ప్రదర్శన 2వ తేదీ శుక్రవారం 6.30 ని,విజయవాడ వారి యంగ్‌మేన్ థియేటర్ ఆర్ట్ ్స ప్రదర్శించే 'ఓ క్రైమ్‌కథ' అనంతరం విశాఖపట్నం వారి తెలుగు కళా సమితి ప్రదర్శించే 'నిశ ్శబ్దమా నీ ఖరీదెంత' ప్రదర్శితమవుతాయన్నారు. అధేవిధంగా 3వ తేదీ సాయంత్రం హైదరాబాద్ వారి కాంజలి ప్రదర్శించు 'రైతే రాజు' అనంతరం గుంటూరు వారి అభినయ ఆర్ట్స్ ప్రదర్శింప 'అతీతం' ఉంటాయన్నారు. 4వ తేదీ ఆదివారంసాయంత్రం గుంటూరు వారి అమృతలహరి థియేటర్ ఆర్ట్స్ ప్రదరి ్శంచు నాన్న నేనొచ్చేస్తా తర్వాత చిలకలూరిపేట వారి అమెచ్యూర్ డెమెక్రటిక్ అసోసియేషన్ ప్రదర్శించే 'ఆలీతో సరదాగా' హాస్యనాఇక ఆహుతులను ఆహ్లాద పరుస్తుందన్నారు. ఈ మూడురోజులు కళాభిఆనులు, కళాకారులు,పెద్దలు, పిన్నలు అదరూ విచ్చేసి ఈ ఆరు నాటికలను తిలకించి మనందరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జార్జిక్లబ్ పాలక వర్గం,సభ్యులు తరుపున కోరుతున్నామని తెలిపారు.

## రూ. 50 కోట్లతో గీతం పరిశోధనా కేంద్రాలు

### వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధపట్టం

రుషికొండ, మే 29, ప్రభాతవార్త



శాస్త్ర పరిశోధనలను బలోపేతం చేయడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధపట్టం పేర్కొన్నారు. గీతం ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం నుంచి నిర్వహిస్తున్ననూతన అధ్యాపకులు అవగాహన తరగతులను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. బోధనతో పాటు పరిశోధనలలో విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిపాలని ప్రణాళికాయుతంగా కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న నేపథ్యంలో అధ్యాపకులు బోధనా పద్ధతులను విద్యార్థులకు తగిన విధంగా మార్చుకోవాలని సూచించారు. అధ్యాపకులలో అంకిత భావం నూతన అంశాలను నేర్చుకోవాలన్న తపన అవసరమని తద్వారా విద్యార్థులు ప్రయోజనం పొందగలరన్నారు. గీతం విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ సైన్స్, మేనేజ్‌మెంట్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, లా పారామెడికల్ కోర్సులతో పాటు వైద్య విద్యతోపాటు మానవ అభివృద్ధి శాస్త్రాలను బోధిస్తున్నామని వీటిలో 48 దేశాలకు చెందిన విదేశీ విద్యార్థులు ప్రవేశాలు పొందారని తెలిపారు. అధ్యాపకులలో పరిశోధనా కాంక్ష పెరగడం వల్ల విశ్వవిద్యాలయం ఖ్యాతి లభిస్తుందన్నారు. గీతం అకడమిక్ ప్రోవైస్ ఛాన్స్‌లర్ జయశంకర్‌వారియర్ మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానంలో అంతర్జాతీయంగా జరుగుతున్న అభివృద్ధిని తెలుసుకునేలా దాదాపు రూ. 7కోట్ల రూపాయలుతో ఈ రిపోర్ట్స్‌ను గీతం అధ్యాపకులకు పరిశోధన విద్యార్థులకు అందుబాటులో ఉంచామన్నారు. కురసెర వంటి ఆన్‌లైన్ కోరు ్సల ద్వారా అధ్యాపకులకు నిరంతర శిక్షణ పొందే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఛాట్ జిపిటి ప్రభావాన్ని అధ్యయనం చేస్తున్నామని పేర్కొన్నారు. గీతంను హైక్లాస్ రీసెర్చి యూనివర్సటీగా తీర్చిదిద్దడంలో అధ్యాపకులు సహకారం అవసరమన్నారు. ఈ కార్యక్రమానికి గీతం ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ జివిఆర్ శర్మ, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె శ్రీకృష్ణ, ప్రోవైస్ ఛాన్స్‌లర్ లు ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, ప్రొఫెసర్ డి ఎస్ రావు, ప్రొఫెసర్ మోహన్ ఫార్మశీ డీన్ ప్రొఫెసర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## యలమంచిలి మున్సిపాలిటీ రామ్‌నగర్‌లో గడప గడపకు మన ప్రభుత్వం

### యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు

విశాఖపట్నం, మే 29, ప్రభాతవార్త



సోమవారం యలమంచిలి మున్సిపాలిటీ రామ్‌నగర్ సచివాలయం ఏఎస్ఆర్ కాలనీ నందు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని యలమంచిలి నియోజకవర్గం శాసనసభ్యులు యు వి రమణమూర్తిరాజు (కన్నబాబు) మాజీ బీజీసీబీ చైర్మన్ యు సుకుమార్‌వర్మ (తేజ) మరియు మున్సిపల్ చైర్మన్ రమాకుమారి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్ళి జగనన్న పరిపాలనలో సంక్షేమ పధకాల ద్వారా ఆయా కుటుంబాలకు అందిన లబ్ధి గూర్చి వివరిస్తూ అర్హత ఉండి ఇంకా ఏమైన పధకాలు రాలేదు అని ప్రజలని అడిగి అర్హత ఉన్నావారికి తక్షణమే ఆ పధకాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులను సచివాలయం సిబ్బందిని వాలంటీర్లను ఆదేశించడం జరిగింది. ఏఎస్ఆర్ కాలనీ నందు శ్రీదేవి అనే ఇద్దరు మహిళ చిన్నపిల్లలు ఉన్నారు ఆమె భర్త ఆమెను వదిలేసి కనిపించకుండా వెళ్లిపోయారు. దీంతో ఆదాయం వచ్చే దారి లేక ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న ఆమెకు యువ నాయకులు యు సుకుమార్‌వర ్మ (తేజ) పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో ఆరిలోవ యువకుడు ప్రతిభ

### అభినందించిన మేయర్ గొలగాని హరివెంకటకుమారి

ఆరిలోవ, మే 29, ప్రభాతవార్త



ఆరిలోవ 11వ వార్డుకు చెందిన పవన్ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో విజేతగా నిలవడతో విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి సోమవారం పవన్‌కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సిక్కిం రాష్ట్రంలో జూన్ 12 నుండి 19 వరకు జరగనున్న నేషనల్ బాక్సింగ్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ తరుపున ఎంపికైన పవన్ గోల్డ్ మెడల్ సాధించి విశాఖ కీర్తని పెంపొందించాలన్నారు. నేషనల్ స్పోర్ట్స్ క్లబ్ సాయి స్పోర్ట్స్ అకాడమీకి ఎంపిక అయ్యే విధంగా ఎస్ఎంబిసి క్లబ్ కోచ్ నమ్మి బంగారురాజు శిక్షణ అందించారు. దీంతో కోచ్ దుర్గ శిక్షణలో రాష్ట్ర స్థాయి పోటీలో విజేతగా నిలిచాడు. ప్రస్తుతం నేషనల్‌కి సెలెక్ట్ అవ్వడంతో పవన్ తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## అన్ని వర్గాల సంక్షేమం చంద్రబాబు నాయుడుకే సాధ్యం

### -టిడిపి నగర పార్టీ అధ్యక్షుడు బుద్ద నాగజగదీష్

అనకాపల్లి, మే 29, ప్రభాతవార్త



జగన్‌రెడ్డి ప్రభుత్వంలో అన్యాయం జరుగుతున్న వర్గాలకు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు మహానాడులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరుపున మినీ మేనిఫెస్టోను విడుదల చేసి ఆ వర్గాలకు భరోసా కల్పించారని అనకాలప్లి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బుద్దనాగజగదీశ్వరరావు ఈ రోజు ఉదయం పార ్లమెంట్ కార్యాలయంలో విలేకరుల సావేశంలో తెలియచేసారు 2019 ఎన్నికల్లో రైతులకు భరోసాగా కేంద్రం 6000 రూపాయలు ప్రకటించిందని దానికి జగన్‌రెడ్డి 12,500 ఇస్తామనిప్రకటించి రైతులకు 13,500 మాత్రమే నాలుగు విడతలుగా చెల్లిస్తున్నారని ఎన్నికల్లో హామీ ఇచ్చి ప్రతి రైతులకు 6500 ఎగ్గొట్టారని ,దీన్ని దృష్టిలో పెట్టుకుని తెలుగదేశం ప్రభుత్వం అధికారులకు వస్తే ప్రతి రైతుకు 20,000 చెల్లిస్తామని మమానాడు వేదికగా భరోసా కల్పించారని నాగజగదీష్ అన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంలో 45 సంవత్సరాలు దాటిన మహిళలకు పెన్షన్ ఇస్తామని హామి ఇచ్చి దాన్ని అమలు చేయకుండా సంవత ్సరానికి 18,500 ఇచ్చి మహిళలకు అన్యాయంచేసారన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని చంద్రబాబునాయుడు 18సంవత్సరాలు దాటిన 59 సంవత్సరాల వరకు ప్రతినెల 1500 రూపాయలుచెల్లిస్తామని, 5 సంవ్తసరాలకు 90,000రూపాయల చొప్పున వారికి అందుతుందని, అలాగే నిరుద్యోగి యువతీయువకులకు జగన్‌రెడ్డి ప్రభుత్వంలో ఉద్యోగావకాశాలు లేకపోవడంతో ఆర్థికంగాచాలా ఇబ్బందులు పడుతున్నారని తెలుగుదేశం ప్రభుత్వం అమలుచేసిన నిరుద్యోగ భృతి 2000 రూపాయలు కూడా జగనప్రెడ్డి ప్రభుత ం రద్దుచేసిందన్నారు సదర విషయాల్లో కూలంకషంగా పరిశీలించిన మీదట ఉద్యోగ అవకాశాలువచ్చేవరకు ప్రతినెల 3000 రూపాయలు చెల్లిస్తామని , భావి యుతరానికి తెలుగుదేశం ప్రభుత్వ అధికారంలోకి వస్తే 20లక్షల ఉద్యోగాలు వచ్చేవిధంగా ప్రణాళికలు సిద్దంచేసామని, జగనప్రెడ్డి లాగా జాబ్‌క్యాలెండర్ హామీ ఇచ్చి నెరవేర్చలేదని, భవిష్యత్ అంతాయువతరం ముందుందని, వారికి ప్రభుత్వ వారికి ప్రభుత్వపరంగా భాధ్యత నెరవేర్చాల్సి ఉంటుందని యువతీయువకులు భవిష్యత్‌కు నాది భాధ్యత తీసుకుంటామని చంద్రబాబు హామీ ఇచ్చారని, ఇక మహిళలకు దీపం పధకం ద్వారా సంవ్తసరానికి మూడు సిలిండర్లు ఉచితంగా సరఫరా చేస్తామని మహిళలకు ఆర్టీసి బస్సులలో జిల్లాలో ఉచితంగా ప్రయాణం చేయడానికి ఏర్పాట్లుచేస్తామని తల్లికి వందనం స్కీం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా చదువుకున్నవారికి 15 వేలరూపాయలు చొప్పున చెల్లిస్తామని,ప్రతి ఇంటిఒకి స్వచ్ఛమైన నీరుని సరఫరా చేస్తామని, వైసిపిప్రబుత్వంలో బిసిలకు జరుగుతున్న అన్యాయాలపై ఆలోచన చేసి ఎస్సీఎస్టీ నిరోధక చ్టం తరహాలో బిసిలకు రక్షణగా చట్టంచేస్తామనిచంద్రబాబునాయుడు బిసిలకు అండగా ఉంటామని భరోసా కల్పించారన్నారు. మరిన్ని పథకాలనుఎన్నికలకు ముందకు ప్రకటించే మేనిఫెస్టోలో పొందుపరుస్తామని మహానాడులో ప్రకటించారని నాగజగదీష్ ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కెకెవిఎ నారాయణరావు అనకాపల్లి పార్లమెంట్ అధికార ప్రతినిధి కడిమిశెట్టినరసింగరావు, పట్టణప్రధాన కార్యదర్శి కోటని రామకృష్ణ , జిల్లా తెలుగుయువత అధికార ప్రతినిధి బొడ్డేడ మురళీ ,అనకాపల్లి పార్లమెంట్‌నాయకులు బోడి వెంకట్రావు, కుప్పిలి జగన్‌మోహన్‌రావు, మళ్ళ శివన్నారాయణ , బుద్ద భువనేశ్వరరావు, మొల్లి రమణ , గణపతి బంగారురాజు, బుద్దసోమేశ్వరరావు, విల్లూరి సత్తిబాబు పాల్గొన్నారు.

## విశాఖలో కదంతొక్కిన పాత్రికేయులు

### - జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి

### - 9 డిమాండ్లతో ఆందోళన.... కలెక్టర్‌కు వినతిపత్రం

విశాఖపట్నం, మే 29, ప్రభాతవార్త



జర్నలిస్టుల పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సోమవారం విశాఖలో పాత్రికేయులు కదంతొక్కారు. ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఏపీ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టుల ప్రభుత్వం గుర్తింపు పొందిన అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గాలు ఇచ్చిన పిలుపు మేరకు విశాఖ నగర శాఖ ఆధ్వర్యంలో తొలుత జిల్లా పౌరసంబంధాల శాఖ కార్యాలయం వద్ద పెద్దఎత్తున జర్నలిస్టులు ఆందోళన నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జునకు వీరంతా సంయుక్తంగా వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు అర్బన్ అధ్యక్షుడు పి.నారాయణలు మాట్లాడుతూ జర్నలిస్టుల డిమాండ్స్‌దేను పురష్కరించుకుని రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు తొమ్మిది డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు అర్బన్ అధ్యక్షుడు పి నారాయణలు మాట్లాడుతూ జర్నలిస్టుల డిమాండ్స్‌దేను పురష్కరించుకుని రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు తొమ్మిది డిమాండ్లతో కూడిన వినతిపత్రం కలెక్టర్‌కు అందజేశామన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వెంటనే కేటాయించాలని జోవో నెంబర్ 38 మార్పులు చేసి అర్హులైన వారందరికీ అక్రిడేషన్ సదుపాయం కల్పించాలని సీనియర్ జర్నలిస్టులపై ప్రమాద బీమా కార్డులు పునరుద్ధరించాలని, జర్నలిస్టులపై దాడులు నియంత్రణకు అటాక్స్ కమిటీలు పునరుద్ధరించాలని కార్మిక బీమా వర్తింపజేయాలి జర్నలిస్టు కమిటీలు ఏర్పాటు చేయాలని అన్నీ కమిటీల్లో ఏపిడబ్ల్యూజేఎ ప్రాతినిధ్యం కల్పించాలి మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని జర్నలిస్టుల ఆవార్డులు ఇవ్వాలని జర్నలిస్టుల ఆరోగ్య బీమా అమలుపై సమీక్షకు కమిటీని నియమించాలని తాము వినతిపత్రం ద్వారా కోరడం జరిగిందన్నారు. ఆయా అంశాలపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని తన పరిధిలో ఉన్న వాటిని తక్షణమే పరిష్కరించి మిగిలిన డిమాండ్లపై తక్షణమే పరిష్కరించాలని మిగిలిన డిమాండ్లపై ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, నగర అధ్యక్ష పి నారాయణ్, ఏపీబీజేఏ విశాఖ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావులు జి శ్రీనివాస్, ఇతర నేతలు ఎం సాంబశివరావు బి సీతారామమూర్తి, వధు, వై రామకృష్ణ ఎన్ రామకృష్ణ, మురళీకృష్ణ, కామన్న సుజాతమూర్తి, రమణమ్మ చింతాప్రభాకరరావు, శివరాం, గొడబ రాంబాబు, సత్యనారాయణ నాయుడు, నగేష్, పండా ప్రకాష్, ఆనంద్, కెవి శర్మ, రవి శంకర్, అంటి శేషు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ ఉషా చీరాలకు ఏషియన్ ఎక్సలెన్స్ అవార్డు

విశాఖపట్నం, మే 29, ప్రభాతవార్త




ఆంధ్రవిశ్వకళాపరిషత్ లో అతిథి అధ్యాపకురాలుగా పనిచేస్తున్న ప్రముఖ పర్యావరణ జియో ఇంజనీరింగ్ విభాగ అకడమీషియన్ డాక్టర్ ఉషా చీరాల ఏషియన్ ఎక్సలెన్స్ అంతర్జాతీయ అవార్డును సింగపూర్లో 28న స్వీకరించారు. వింధన్ రామాడ జంక్షన్ లో నిర్వహించిన ఏ ఈ ఏ సెమినార్‌లో ఈ అవార్డు ను మేజర్ జనరల్ పాల్ ప్రముఖుల చేతుల మీదుగా స్వీకరించారు. ఏయూ ఇంజనీరింగ్ కాలేజ్ జియో విభాగం అతిధి అధ్యాపకురాలు ఈ మేరకు సోమవారం విశాఖ విచ్చేసిన ఈ అవార్డు ప్రముఖ్యతను వివరించార. జిల్లా యంత్రాంగానికి సైతం నీటిమట్టల పెంపకాల విషయం అనేక సూచనలును చేస్తున్నారు. ఈమె పరిశోధనా పత్రాలను ప్రశంసిస్తూ ఇప్పటికే అనేక విశ్వవిద్యాలయాలు విద్యాసంస్థలు సర్టిఫికేట్స్ ప్రధానం చేశాయి. ప్రస్తుతం ఈ ఆవార్డు తన కెరీర్‌లో మరో మైళ్ రాయని ఆమె పేర్కొన్నారు. ఏయూతో పాటు తక్షశిల ఐఎఎస్ అకాడమీ డైరెక్టర్ గా కూడా వీరు విధులు నిర్వహిస్తున్నారు. ఈమెకు అవార్డు రావడం పట్ల విశాఖకు చెందిన పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## ఎంజీఎం నూతన ఎస్‌యూవి ఆవిష్కరణ

ఆరిలోవ, మే 29, ప్రభాతవార్త

ఎంజీ మోటర్ ఇండియా, భారతదేశపు మొట్టమొదటి అటానమస్ లెవల్-1 ప్రీమియం యస్ యునిఎంజీ గ్లోస్టర్ యొక్క అడ్వాన్స్ బ్లాక్ స్ట్రోమ్ ఎడిషన్‌ను ప్రవేశపెట్టిందని, ఈ ఎక్స్‌క్లూజివ్ స్పెషల్ ఎడిషన్ లోతైన నలుపు రంగులో వస్తుందని, ఇది వాహానానికి స్పష్టమైన ప్రత్యేకతను జోడిస్తుందని మీడియా ప్రతినిధి తెలిపారు. ఎంజీ మోటర్ ఇండియా డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ్ గుప్తా మాట్లాడుతూ ఎంజి గ్లోస్టర్ సౌకర్యం, లగ్జరీ ఆధునిక సాంకేతికత యొక్క కాలాతీత చిహ్నాన్ని సూచిస్తుందని, అసాధారణ ఫీచర్లు, కమాండింగ్ రోడ్ ప్రెజెన్స్, ఆకట్టుకునే పెర్ఫార్మెన్స్, అత్యాధునిక సాంకేతికత, విలాసవంతమైన ఇంటీరియర్స్తో భిన్నంగా నిలుస్తుందన్నారు.


ఫారం నెం. INC 26. (2014 కంపెనీలు (పొందుపరచిన) నియమావళి యొక్క 30వ నియమము ననుసరించి)

**కేంద్ర ప్రభుత్వం, రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, తెలంగాణ వారి సమక్షం**

**2013 కంపెనీల చట్టం యొక్క 13(4) విభాగం మరియు 2014 కంపెనీల (పొందుపరచిన) నియమావళి యొక్క 30(6) నియమమునకు సంబంధించిన, 2013 కంపెనీల చట్టం యొక్క అంశము.**

మరియు

**సేజ్ ఇన్నోవేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, తమ రిజిస్టర్డ్ కార్యాలయం రెగూస్ ఎలైట్ బిజినెస్ సెంటర్, 3వ & 4వ ఫ్లోర్, నాగాఛాంబర్స్, డోర్ నెం. 12-1-16, ఫ్లాట్ నెం.49, సర్వే నెం.1051, వాల్తేర్ మెయిన్‌రోడ్డు, విశాఖపట్నం-530002, ఆంధ్రప్రదేశ్ వారికి సంబంధించిన అంశము. ...దరఖాస్తుదారు**

కంపెనీ తమ రిజిస్టర్డ్ కార్యాలయంను "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం" రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీలు విశాఖపట్నం వారి న్యాయపరిధి నుండి "మహారాష్ట్ర రాష్ట్రం" రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీలు పూణే వారి న్యాయపరిధిలోనికి మార్చుటకు 15 ఏప్రియల్ 2023, శనివారం నిర్వహించిన కంపెని అసాధారణ సర్వసభ్య సమావేశంనందు ప్రత్యేకతీర్మానం ద్వారా అమోదించిన కంపెని అసోసియేషన్ మెమొరాండం మార్పునకు ధృవీకరణ కోరుతూ 2013 కంపెనీల చట్టం 13వ విభాగం పరిధిలో కేంద్రప్రభుత్వం వారికి దరఖాస్తు చేయుటకు కంపెనీ ప్రతిపాదించినట్లు ఈ ప్రకటన మూలముగా యావన్మంది ప్రజానీకమునకు తెలియచేయటమైనది.

కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయం మార్పు ప్రతిపాదనపట్ల ప్రభావితమైన ఏ వ్యక్తి అయిన అతని/ఆమె ఆసక్తిని మరియు అతని/ఆమె ఆక్షేపణలు (అభ్యంతరములు) వాటి స్వరూపంనకు మద్దతుగా తగిన రుజువులతో అందచేయవచ్చును లేదా రిజిస్టర్డ్ పోస్టుద్వారా రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, కార్పోరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ, 3వ అంతస్తు, కార్పోరేట్ భవన్, బండ్లగూడ, నాగోలు, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ వారికి ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి పద్నాలుగు రోజులులోగా పంపాలి మరియు సదరు కాపీని దరఖాస్తుదారు కంపెని యొక్క దిగువ తెలిపిన రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామాకు పంపాలి.

**రిజిస్టర్డ్ కార్యాలయం: సేజ్ ఇన్నోవేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్,** రెగూస్ ఎలైట్ బిజినెస్ సెంటర్, 3వ & 4వ ఫ్లోర్, నాగాఛాంబర్స్, డోర్ నెం. నెం.12-1-16, ఫ్లాట్ నెం.49, సర్వే నెం.1051, వాల్తేర్ మెయిన్‌రోడ్డు, విశాఖపట్నం-530002, ఆంధ్రప్రదేశ్.

**తేది: 29-05-2023** సేజ్ ఇన్నోవేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరపు
**ప్రదేశం: విశాఖపట్నం** సం/- **సురేష్ రాంచంద్ భరణీ,** డైరెక్టర్, DIN: 09702599



यूनियन बैंक యూనియన్ బ్యాంక్

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**దొండపర్తి బ్రాంచ్-16101, డి.నెం.43-9-136, టిఎస్ఎన్ టవర్స్, టిఎస్ఎన్ కాలనీ, దొండపర్తి, విశాఖపట్నం-530016. ఫోన్: 0891-2546794**

**స్వాధీనత ప్రకటన**

[రూల్ 8(1)] (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ 09/03/2023వ తేదీన జారీచేసిన డిమాండ్ నోటీసు మీకు అందిన తేది నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొనబడిన సదరు బకాయి **రూ. 23,76,123.64 (అక్షరాల ఇరవై మూడు లక్షల డబ్బై ఆరు వేల నూట ఇరవై మూడు రూపాయలు మరియు అరవై నాలుగు పైసలు)** మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు): **శ్రీ చావ వెంకట రమణ మరియు శ్రీమతి సాయి అలేఖ్య కొమ్మి** వారిని కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారులు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **29-05-2023 వ తేదీన** స్వాధీనపరచుకున్నారని ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు/హామీదారులను ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలు జరిపిన అవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దొండపర్తి బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బకాయి రూ. 23,76,123.64 (అక్షరాల ఇరవై మూడు లక్షల డబ్బై ఆరు వేల నూట ఇరవై మూడు రూపాయలు మరియు అరవై నాలుగు పైసలు)** + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సదరు చట్టం సందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు మాకు సంభవించిన వ్యయాలు అన్నింటినీ చెల్లించి సెక్యూర్డ్ ఆస్తులను మీరు విడిపించుకోవలసినదిగా కోరడమైనది.

**స్థిరాస్తి వివరములు:**

**దాక్యుమెంట్ నెం. 2396/2012 ప్రకారం శ్రీ చావ వెంకట రమణ పేరునగల ఆస్తి:** విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, మధురవాడ సబ్-రిజిస్ట్రేషన్, విశాఖపట్నం రూరల్ మండలం, బక్కన్నపాలెం గ్రామం, సర్వే నెం. 64/4, 31/12A, 63/9B, 63/12, 61/13, అప్రూవ్డ్ ఉడా ఎల్.పి. నెం. 17/2003, వాయుపుత్ర నగర్ లే-అవుట్, ప్లాట్ నెం. 25 నందు మొత్తం 556.90 చ॥గ॥లో 69.60 చ॥గ॥ లేదా 58.18 చ॥మీ॥ స్థలంతో, "రాపిడ్స్ జ్యూయల్", మూడవ అంతస్తులో ప్లింత్ ఏరియా 1700 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాలు కలుపుకొని) మరియు స్టిల్ట్ ఫ్లోరులో 80 చ॥అ॥ కారు పార్కింగ్ కలిగిన ఆర్‌సిసి ఫ్లాట్ నెం. 402. స్థలానికి హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.26 స్థలం, దక్షిణం: ఇతరుల భూమి, పడమర: ప్లాట్ నెం. 24 స్థలం, ఉత్తరం: 40అ॥ వెడల్పు రోడ్డు, ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: శూన్యాకాశం, దక్షిణం: శూన్యాకాశం, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: ఉమ్మడి వరండా.

**తేది: 29-05-2023** సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
**ప్రదేశం: విశాఖపట్నం** యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## 18వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



యలమంచిలి, మే 29, ప్రభాతవార్త
యలమంచిలి మున్సిపాలిటీలో 18వ వార్డులో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు ఇంటింటి తిరిగి సమస్యలను తెలుసుకున్నారు. చైర్పర్సన్ రమకుమారి డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ ఎంపీపీ బోదుపు గోవింద్ మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త బెజవాడ నాగేశ్వరరావు తదితర నేతలు అధికారులతో కలిసి ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు వార్డుల్లో పర్యటించారు వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పుడు నుండి ప్రజలకు అందించిన అభివృద్ధి సంక్షేమ ఫలాలను ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు ప్రజలకు వివరిస్తూ నిర్వహించారు. అర్హులందరికీ ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందించే దిశగా ప్రభుత్వ పాలన సాగుతుందన్నారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే తనకు తెలియజేయాలని ప్రస్తుతం అధికారులందరూ ఇక్కడే ఉన్నారని వీలైనంత త్వరగా పరిష్కరించడానికి వీలు ఉంటుందని తెలియజేశారు. ఈ వార్డులో కాలంలో ఇబ్బందులు పడుతున్నామని కొందరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా తక్షణ కాలువలను నిర్మించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. అనంతరం అత్తిలి వారి చేలు సమీపంలో ఏర్పాటు రోడ్డును ప్రారంభోత్సవం చేశారు. తహశీల్దార్ రాణి అమ్మాజీ, డిఈ వీరయ్య, పట్టణ ఎస్సై పాపి నాయుడు, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, వైసీపీ పట్టణ అధ్యక్షుడు ఎర్రయ్య దొర వైసిపి పార్టీ మండల అధ్యక్షుడు త్రినాథ్, 18వ వార్డు కౌన్సిలర్ రాయి భార్గవి, రాయి సతీష్, బాలిక ఉన్నత పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ గంధం శివ వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు వైసిపి నాయకులు వాలంటీర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. గడప గడపకి మన ప్రభుత్వ కార్యక్రమాలు అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీలో మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, గవర కార్పొరేషన్ చైర్మన్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఏఎస్ఆర్ కాలనీ నుండి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఆర్టీసీ కాంప్లెక్స్ జంక్షన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.

## మున్సిపల్ సాధారణ సమావేశం... పలు తీర్మానాలు ఆమోదం



యలమంచిలి, మే 29, ప్రభాతవార్త
యలమంచిలి పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సాధారణ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్పర్సన్ రమాకుమారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ అభివృద్ధి విషయంలో అందరూ సహకరించాలని కోరారు. అనంతరం సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించారు. మున్సిపల్ సమావేశంలో ప్రధానంగా ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో నిర్మిస్తున్న దుకాణాల సముదాయంపై విస్తృతంగా చర్చించారు. దీనిపై పలువురు కౌన్సిలర్లు అక్కడ ఆ ప్రాంతంలో దుకాణాలు నిర్మిస్తే రాబోయే రోజుల్లో బస్సులు ఆర్టీసీ కాంప్లెక్స్లోకి వెళ్లకుండా ఇబ్బందులు పడవలసి వస్తుందని అడుగుగా దానికి మున్సిపల్ చైర్పర్సన్ రామాకుమారి సమాధానం ఇస్తూ కాంప్లెక్స్లోకి బస్సులు వెళ్లడానికి ఈ షాపులు నిర్మాణానికి ఎటువంటి సంబంధంలేదని వాటిని తాత్కాలిక ప్రాధికపతిపై నిర్మిస్తారని ఎప్పటికైనా అవి తొలగించాలంటే వెంటనే తొలగిస్తారని తెలియజేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా మాట్లాడుతూ గత మున్సిపల్ సమావేశంలో చర్చించిన అంశాలను పరిష్కరించారా లేదా వాటి వివరాలను తెలియజేయాలని కోరారు. గత సమావేశంలో కాలవుల్లోని శిల్టు తీసేయమని రూ.5 లక్షలు నిధులు మంజూరు చేశారని ఆ సిల్ట్ ఏ ప్రాంతంలో తీశారు ఎప్పుడు తీశారు అన్నది పూర్తి వివరాలు అడిగామని ఇప్పటికీ ఆ వివరాలు తమకు తెలియజేయలేదని కౌన్సిలర్లు మున్సిపల్ వైస్ చైర్మన్లు అడిగిన వాటికి మున్సిపల్ అధికారులు ఎందుకు పూర్తిస్థాయి సమాచారం ఇవ్వటం లేదని అసలు మా గురించి ఏమనుకుంటున్నారు అంటూ మున్సిపల్ అధికారులు నిలదీశారు. మున్సిపల్ చైర్పర్సన్ రమా కుమారి దీనిపై డిఈ వీరయ్యను పూర్తిస్థాయి సమాచారాన్ని తెలియజేయాలని ఆదేశించారు. డిఈ వీరయ్య వారం రోజుల్లో పూర్తి సమాచారం గౌరవ సభ్యులకు మున్సిపల్ వైస్ చైర్మన్కు తెలియజేస్తానని తెలిపారు. అనంతరం వీధిలైట్లుకు నిమిత్తం కొన్ని వార్డులు కలిపి ఎనిమిది లక్షల రూపాయలు తీర్మానంలో పొందుపరిచారని ఇప్పటికే సుమారు 300 లైట్లు ఉన్నది కదా దీనికి ఇంత ఖర్చు ఎందుకని డిఈ వీరయ్యను అడుగుగా సదరు పొందుపరిచిన ఎనిమిది లక్షలు కాలం పాటు, లైట్లకు ఖర్చు జరుగుతుందని వాటిని ఒక రిజిస్టర్లో పొందుపరిచి ప్రతిదానికి రిజిస్టర్లో నమోదు చేసిన తర్వాతే అవార్డు కౌన్సిలర్ సమక్షంలోనే ఇదంతాజరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ ప్రభాకర్రావు, మున్సిపల్ వైస్ చైర్మన్లు నాగేశ్వరరావు గుప్త కౌన్సిలర్లు, డిఈ వీరయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి, కో–ఆప్షన్ నెంబర్ దూది నరసింహమూర్తి మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు,

## ప్రపంచ జీర్ణ ఆరోగ్య దినోత్సవంపై అవగాహన : డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు



పీఎం పాలెం, మే 29, ప్రభాతవార్త
అనేక రకాల జీర్ణ వ్యాధులు గురించి అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం మే 29న ప్రపంచ జీర్ణ ఆరోగ్య దినోత్సవం జరుపుతారు. అంతేకాక ఈరోజు కేవలం జీర్ణ సమస్యల గురించి తెలుసుకోవడమే కాక వాటికిగల కారణాలు, రోగనిర్ధారణ, చికిత్స, నివారణ గూర్చి తెలుసుకోవడం ముఖ్యమైనది. ప్రపంచ జీర్ణకోశ ఆరోగ్య దినోత్సవం 2023వ సంవత్సరం ఒక నినాదం ఏమిటంటే ఏ హెల్తీ గెట్ ఫ్రమ్ ద స్టార్ట్ మనం రోజు తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోతే అనేక జీర్ణకోశ వ్యాధులకు దారి తీయవచ్చని జీర్ణ వ్యవస్థ అంటే ఆహారాన్ని జీర్ణం చేసే శరీర భాగం మాత్రమే కాదు ఇక్కడ జీర్ణమైన ఆహారం లోని పోషకాలు రక్తంలోకి చేరుతాయి తద్వారా శక్తి వస్తుంది. జీర్ణాశయంలో ప్రతిభాగం ఒక్కొక్క ముఖ్యమైన పని చేయను అనగా మనం తీసుకున్న ఆహార పదార్థాలను చిన్న పదార్థాలుగా మార్చి అవి శరీరం అంతా వ్యాపించినట్టు చేయను. ఇందులో జీర్ణకోశంలో గల కాలేయము పిత్తాశయం గాల్బ్లాడర్ ప్రముఖ పాత్ర వహిస్తాయి. మనం తిన్న ఆహారం నోటి ద్వారా ఈ సోఫాగస్ ద్వారా కడుపులోకి అక్కడి నుండి చిన్న ప్రేవుల్లోకి అక్కడనుండి పెద్ద ప్రేవుల్లోకి చిట్టచివరకు యా నస్ ద్వారా విసర్జన చేయను. జీర్ణకోశ వ్యాధుల ముఖ్య లక్షణాలు ఏమనగా – వాంతులు, వికారం, అజీర్ణం, పదేపదే త్రేనుపులు రావడం, విరోచనాలు, కడుపునొప్పి, కడుపు పొంగడం, నిరాశ నిస్పృహలను లోను కావడం, శరీరక అనారోగ్యం, మానసిక అనారోగ్యం పొడగును, కారణాలు ఏమనగా – ఆహారం పూర్తిగా నమలకుండా మింగేస్తుంటారు. ఆహారం పూర్తిగా నమలి మింగాలి, నీరు ఎక్కువ తాగాలి రోజుకి 8 గ్లాసుల నీరు తాగాలి, మసాలా జంక్ ఫుడ్ లు తినుట తగ్గించాలి, ఆహారాన్ని ఆదరాబాదరాగా కాకుండా నెమ్మదిగా తినాలి, కాఫీ, టీలు ఎక్కువ తాగకుడదు, ధూమపానం, మద్యపానం ఉంటే తగ్గించాలి, నివారణ ఎలా అనగా –రకరకాల పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలి, పండ్లు కాయగూరలు స్వచ్ఛమైన తాజాగా ఉన్నవి తీసుకోవాలి, నిరాశ నిస్పృహలకు దూరంగా ఉండాలి, మసాలా దినుసులు, జంక్ ఫుడ్, కూల్ డ్రింక్స్ పూర్తిగా మానేయాలి, ఆహారం నెమ్మదిగా నమిలి మింగాలి. ఈ జీర్ణకోశ వ్యాధులు వలన వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుంది. ఈ జీర్ణకోశ వ్యాధుల్లో ముఖ్యమైనవి ఏమనగా– డైవర్టిక్యులిస్, ఇరిటబుల్ బౌల్ సిండ్రోమ్, రిఫ్లెక్స్ ఎసిడ్ డిసీజ్, గాల్ స్టోన్స్ డిసీజ్, ఏ జీర్ణ కోశ వ్యాధి అయినా ప్రారంభంలోనే గుర్తించి తగిన వైద్యుని సంప్రదించి వైద్య సహాయం పొందాలి. మద్యపానం ధూమపానం పూర్తిగా మానేయాలి. పై విధంగా సమాజ సేవలో భాగంగా ది పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా కన్వీనర్ సామాజిక ప్రజా వైద్యులు డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు పై విధంగా అవగాహన కల్పించారు.

## ఎమ్మెల్యే బైక్ ర్యాలీ గురించి ఉపాధి పనులు నిలిపివేత



నర్సీపట్నం, మే 29, ప్రభాతవార్త
ఉపాధి పనులు చేపట్టే కూలీలకు పనులు కల్పించడం మాని, ఎమ్మెల్యే బైక్ ర్యాలీ గురించి వెంట తీసుకెళ్లడం సిగ్గు చేటు అని జనసేన పార్టీ సూర్యచంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నాతవరం మండలం నాయకులు వెలగా వెంకట రమణ, యూత్ అధ్యక్షులు బైలు మురళి ఆధ్వర్యంలో పెద్ద జగ్గంపేట గ్రామం నా–జనం కోసం జనసేన కార్యక్రమాన్ని ఇంటింటా పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు భావ జాలాలు వివరిస్తూ గ్రామంలో మహిళలకు ఉన్న కొన్ని సమస్యలను నర్సీపట్నం నియోజకవర్గం జనసేన ఇన్చార్జ్ రాజాన వీర సూరి చంద్ర దృష్టికి తీసుకొచ్చారు. మాకు కల్పించిన ఉపాధి పనులకు బదు రోజులుగా పేమెంటు చేయడం జరుగుతుందని చెప్పి గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకు రావడం జరిగింది. గుసుపాటి పెంటమ్మ 30ఏళ్ల క్రితం నుంచి ... గర్భిణులకి ఎమర్జెన్సీ సర్వీస్ కూడా మాకు దగ్గరలో ఉండటంలేదని చెప్పి ఆయన దృష్టి తీసుకు రావడం జరిగింది. ఈ విషయాన్ని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి 30 పడకల హాస్పిటల్ వచ్చే విధంగా కృషి చేస్తామని సూరి చంద్ర అన్నారు. పేదలకు ఇవ్వాల్సిన ఇళ్ల స్థలాల అధికార పార్టీ నాయకులకు ఇచ్చారు అని లబ్ధిదారులకి ఇవ్వలేదని చెప్పి వాపోయారు. మా ఊర్లో హౌసింగ్ బిల్లు కూడా పడలేదని సూర్యచంద్ర దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండలం నాయకులు వేగిశెట్టి శ్రీనివాస్, పోట్ల పత్తి సూరిబాబు, మాకిరెడ్డి వెంకటరమణ, జన సైనికులు పాల్గొన్నారు.

## పాలనలోనే ప్రతీ ఒక్కరికి సంక్షేమ ఫలాలు



మాకవరపాలెం, మే, 29 ప్రభాతవార్త
సంక్షేమ ఫలకాలు అందించడంలో జగన్మోహన్రెడ్డి ప్రభుత్వానికే సాధ్యమని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర గణేష్ అన్నారు. ఈమేరకు సోమవారం మండలంలోని జి.వెంకటాపురం పంచాయితీ సుబ్బరాయుపాలెం జి.నగరం గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. మండల వైసిపి అధ్యక్షులు రుత్తల శ్రీనివాసు అధ్యక్షతన సుబ్బరాయుపాలెం వైసిపి నాయకులు గంగరాజు గాంధీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథి గా విచ్చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమ పథ కాలు వివరాలు నేరుగా లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో ఎటువంటి అవకతవకలు తావు లేకుండా ప్రతీ సంక్షేమ పథకం నేరుగా లబ్ధిదారులకు అందజేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాజు పలువురు మండల వైసిపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గణేష్ అధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ



నర్సీపట్నం, మే 29, ప్రభాతవార్త
సోమవారం నియోజకవర్గ కేంద్రమైన నర్సీపట్నంలో ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, భారీ ర్యాలీ నిర్వహించారు. నర్సీపట్నం సిబిఎం కాంపౌండ్ నుంచి కృష్ణ బజార్, అబిద్ సెంటర్, ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా సీఎంఆర్ షాపింగ్ మాల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఉద్దేశించి అబీద్ సెంటర్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ ప్రసంగించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పేదలకు ఇస్తున్న ఇంటి స్థలం సమాధి కట్టుకోవడానికి పనికి వస్తుందని చేసిన వ్యాఖ్యలకు నిరసనగా, ర్యాలీ నిర్వహించారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ గెలిపించాలని, చంద్రబాబు ప్రజలను అడుగుతుంటే, ప్రజలు అమ్మబాబోయ్.. చంద్ర బాబు అంటున్నారని, నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఎద్దేవా చేశారు. అయ్యన్నపాత్రుడు నర్సీపట్నం నియోజకవర్గంలో ఇదేమికర్మ పేరుతో సభలు పెడుతున్నాడని, ఇవి చూస్తున్న నియోజకవర్గ ప్రజలు అయ్యన్నపాత్రుడు... మాకు ఇదేం కర్మ అంటూ గగ్గోలు పెడుతున్నారని ఎమ్మెల్యే గణేష్ అన్నారు. ఎన్టీ రామారావుకు వెన్నుపోటు పొడిచిన దొంగ నా కొడుకులు చంద్రబాబు, అయ్యన్న పాత్రుడని తీవ్ర పదజాలంతో దూషించారు. మంత్రిగా ఉండి పెద్ద చెరువు ట్యాంక్ బండ్ చేస్తానని, నూకాలమ్మ తల్లి గుడి అభివృద్ధి చేస్తానని, ఇంటింటికి కొళాయి అని, వెంకటేశ్వర స్వామి ఆలయం రోడ్డు నిర్మిస్తామని, కులాలకు కళ్యాణ మండపాలు కట్టేస్తానని, శిలాఫలకాలు వేసుకుంటూ పోయాడని, చివరకి శిలాఫలకాల మంత్రిగా మిగిలిపోయాడని వ్యాఖ్యానించారు. మొదటిసారిగా ఎమ్మెల్యేగా గెలిచిన నేను, అయ్యన్నపాత్రుడు చేతకాక చేతులెత్తేసిన నర్సీపట్నం మున్సిపాలిటీలో 25% పనులు తగ్గిం చానని, గొలుగొండ మండలంలో స్వాతంత్రం వచ్చిన దగ్గరనుంచి 3 కిలోమీటర్ల ఆరిలో లోవ రిజర్వ్ ఫారెస్ట్లో రోడ్డు ఫారెస్ట్ వేయలేకపోయారని, తాను రోడ్డుకు నిధులు మంజూరు చేయించానని త్వర లోనే పనులు ప్రారంభిస్తామని వివరించారు. రూ.500 కోట్లతో మెడికల్ కళాశాల మంజూరు చేయించి నిర్మాణ పనులు ప్రారంభిస్తున్నానని, రూ.450 కోట్లతో ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేయించారని, నర్సీపట్నం మున్సిపాలిటీలో ఇంటింటికి కొళాయి పనులు 160 కోట్ల రూపాయలతో ప్రారంభించామని తెలిపారు. మొదటిసారిగా ఎమ్మెల్యే గెలిచిన కాలంలో నువ్వు ఎంత అభివృద్ధి చేశావో, మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన నా టైంలో నేనంత అభివృద్ధి చేశాను. బహిరంగ చర్చకు సిద్ధమా అని ఎమ్మెల్యే గణేష్ సవాల్ విసిరారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సెంటు స్థలంలో ఇళ్ల స్థలాల సమాధి కట్టుకోవడానికి కూడా పనికి రాదంటూ వ్యాఖ్యానించడం, పేదలను అవమానించడమేనని అన్నారు. చంద్రబాబు, అయ్యన్నపాత్రుడు తుగ్లక్ మాటలు మాట్లాడుతున్నారని, 2000 నోటు నేనే రద్దు చేశాను, కంప్యూటర్ నేనే కనిపెట్టాను, విశాఖపట్నంలో సముద్రం నేనే తీసుకొచ్చాను, కరోనాకు వ్యాక్సిన్ నేనే కనిపెట్టాను, అంటూ పిచ్చి వాగుడు వాగుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అప్పలనాయుడు, వైసిపి సీనియర్ నాయకులు కౌన్సిలర్ కోనేటి రామకృష్ణ, మున్సిపాలిటీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏకాశివ, నర్సీపట్నం మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుర్ల సత్యనారాయణ, మాకవరపాలెం, నర్సీపట్నం, నాతవరం, గొలుగొండ, మండల పరిషత్ అధ్యక్షులు, జడ్పిటిసిలు, కార్పొరేషన్ల డైరెక్టర్లు, పలువురు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## కోనేరు చెరువు ఆక్రమదారులపై చర్యలు చేపట్టాలి



మాకవరపాలెం, మే 29, ప్రభాతవార్త
చెరువులు ఆక్రమదారులపై చర్యలు తీసుకొని ప్రభుత్వ, ప్రజలు ఆస్తిని కాపాడాలంటూ ఉత్తరాంధ్ర చెరువులు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి నినాదాలు వేశారు. ఈరకు సోమవారం సీనియర్ నాయకులు పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు రుత్తల యర్రాపాత్రుడు నివాసం నుంచి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. హైకోర్టు ఆదేశాలు అనుసరించి ఆక్రమణ గురైన చెరువులను వెంటనే రక్షించాలంటూ వారు నినాదాలు చేశారు. ప్రధానంగా కొండల ఇగ్రహారంలో కోనేరు చెరువుపై కోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగా ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని ఆందోళనలో డిమాండ్ చేశారు. దీనిలో భాగంగా సీనియర్ నాయకులు యర్రాపాత్రుడు మాట్లాడుతూ కోర్టు ఆదేశాలు అమలు చేయవలసిన అధికారులు కావాలనే బాధ్యం చేయడం ఏమిటని ప్రశ్నించారు. కోనేరు కెరువు సంబంధించి వివాదం సి.సి.ఎల్లో ఉందని అందువలన చర్యలు చేపట్టలేదని తహశీల్దార్ బదులిచ్చారు. దీనిపై యరాపాత్రుడు తీవ్రస్థాయిలో స్పందిస్తూ కోనేరుపై తహశీల్దార్కు చర్యలు తీసుకోవడం ఇష్టం లేదని అందుకే సంబంధంలేని కారణాలు వెతుకుతున్నారంటూ ప్రశ్నించారు. దీనిపై తహశీల్దార్ సమాధానం చెబుతూ గ్రామస్తులు ఫిర్యాదు సంబంధించి జిల్లాకలెక్టర్కు నివేదించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండల అగ్రహారం టిడిపి నాయకులు సుర్ల గౌరీశంకర్ ఆధ్వర్యంలో గ్రామస్తులు అరకాపల్లి జిల్లా బిజె నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు



ఎస్.రాయవరం, మే 29, ప్రభాతవార్త
మండలంలో చిన్న గుమ్ములూరు గ్రామంలో అక్రమ మద్యం తరలిస్తున్న రంగాల అప్పలకొండను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ ప్రసాదరావు తెలిపారు. పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు నిందితుడిని అదుపులోకి తీసుకొని 6 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్టుగా ఎస్ఐ తెలిపారు.

## బైక్ ర్యాలీకి తరలి వెళ్లిన వైకాపా నాయకులు



నక్కపల్లి, మే 29, ప్రభాతవార్త
వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా నియోజక వర్గ స్థాయిలో పాయకరావుపేట నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీకి రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ప్రభుత్వ డైరెక్టర్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ నాయకత్వంలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ విభాగాలకు చెందిన నాయకులు తరలి వెళ్లారు. పాయకరావుపేట శాసనసభ్యులు, రాష్ట్ర అసెంబ్లీ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబూరావు సారధ్యంలో సాగిన బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.

## మట్టితో ట్రాక్టర్లు పట్టుకున్న పోలీసులు



నక్కపల్లి, మే 29, ప్రభాతవార్త
గుట్టు చప్పుడు కాకుండా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లను నక్కపల్లి పోలీసులు సోమవారం పట్టుకున్నారు. మండలంలోని అమలాపురం శివారులో నిబంధనలను అతిక్రమించి మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లను స్వాధీనం చేసు కున్నారు. పట్టుకున్న ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులకు అప్పచెప్పినట్లు ఎస్సై శిరీష తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై శిరీష మాట్లాడుతూ మండలంలోని గుట్టు చప్పుడు కాకుండా చెరువులో మట్టిని తరలించిపోతున్న వారిని, సముద్ర ప్రాంతాల్లో ఇసుకను తరలించుకుపోతున్న వారిని గుర్తించేందుకు ప్రత్యేక గస్తీ నిర్వహిస్తున్నామని, రెండు మూడుసార్లు నిబంధనలను అతిక్రమించి తరలించిపోవాలని చూస్తే కేసు నమోదు చేస్తామని, వారి లైసెన్సులు రద్దు చేసేందుకు ఆర్టీవో అధికారులకు కోరుతామని తెలిపారు. అవసరాలు బట్టి రెవెన్యూ అధికారుల ద్వారా మైనింగ్ అధికారులు అనుమతులు పొందాలని అలా పొందని వారిపై చర్యలు తప్పన్నారు.

## యోగా ప్రభారికి ఘన సన్మానం



భీమునిపట్నం, మే 29, ప్రభాతవార్త
భీమిలి మండలం, తాటితూరులో హిందీ ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ మరొక ప్రక్కన యోగా నేర్చుకుని భారత్ స్వాభిమాన్ ట్రస్ట్, పతంజలి యోగ సమితి ద్వారా ఉచితంగా సేవల్ని అందిస్తూ అనేక శిక్షణ శిబిరాలు నిర్వహించి ఎన్నో వేల మందికి యోగా శిక్షణ అందిస్తూ అనకాపల్లి జిల్లాలో కూడా జార్జి క్లబ్ నందు ఉచిత యోగా శిక్షణ ప్రారంభించి, ఎంతో మందికి యోగా శిక్షణను తన బృందం ద్వారా ఉచితంగా అందిస్తూ సంవత్సరం గడిచిన సందర్భంగా జార్జి క్లబ్ వారు, అక్కడ పతంజలి యోగా సమితి సభ్యులు ప్రసాదరావు మాస్టారును ఘనంగా సత్కరించినట్లు తెలిపారు. ప్రసాదరావు మాట్లాడుతూ ఈ సత్కారం వల్ల నాకు ఆనందంగా ఉందని తెలిపారు. విశాఖపట్నం కామన్ జిల్లాలో ఎక్కడైనా 50 మంది, లేదా అంతకంటే ఎక్కువమంది ఒక గ్రూపుగా తయారై ఉచిత శిక్షణ కావాలి అంటే తన బృందం ద్వారా యోగశిక్షణ అందిస్తామని తెలిపారు. అదేవిధంగా అక్కడ యోగా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జార్జి క్లబ్ కమిటీ సభ్యులు, భారత్ స్వాభిమాన్ ట్రస్ట్, పతంజలి యోగ సమితి సభ్యులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, దగ్గరలో ఉన్నటువంటి యోగా శిక్షణ శిబిరాల శిక్షకులు పాల్గొన్నారు.

## శ్రీరామ మందిరం పునర్నిర్మాణానికి భూమి పూజ



భీమునిపట్నం, మే 29, ప్రభాతవార్త
శ్రీ నరసింహస్వామి గుడి వీధి, భీమునిపట్నంలో ఉన్న శ్రీ నాట్రా వారి శ్రీరామ మందిరం పునర్నిర్మాణం చేయుటకు కీర్తిశేషులు బండారు చిట్టియ్య మాస్టర్ కుమారులు బండారు భాస్కర్ రావు మరియవారి కుమారులు బండారు శ్యామ్ కుమార్, సుధాకర్, శ్రీధర్ వారి ధన సహాయంతో నిర్మాణం పనులు చేయుటకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూధర్మ పరిరక్షణ కమిటీ కన్వనర్ మైలపల్లి షణ్ముఖ రావు, టీడీపీ నాయుకులు గంటా నూకరాజు, మాజీ కౌసిలర్ కదిరి ఎల్లాజీ, భీమిలి ప్రముఖులు పురప్రజలు పాల్గొన్నారు. ఆలయ ఎదురుగా వున్న స్థల దాత కుటుంబీకులు కీ.శే. పులపా రంగప్రసాద్ రావు కుమారులు పూలపా లక్ష్మణ్ రావు బోర్ వెల్ పూజ నిర్వహించితిరి. ఈ ఆలయ నిర్మాణం కమిటీ అధ్యక్షులు బండారు చిట్టి సుధాకర్, కార్యదర్శి కందివలస నరేంద్ర కుమార్, ట్రెజరర్ ధనలకోట చందు, కమిటీ సభ్యులు మాజీ కౌసిలర్ మైలపల్లి లక్ష్మణ్ రావు, నాగిరెడ్డి ప్రసాద్, డి.సురేష్, ఆనంద రెడ్డి, ఏల్లజి, ఏనుగుతల సూర్యనారాయణ, ఏనుగుతల చిన్నయ్య, పాల్గొన్నారు.

## జీవీఎంసీ కార్మికుల ఒకరోజు టోకెన్ సమ్మె.. ర్యాలీ




భీమునిపట్నం, మే 29, ప్రభాతవార్త
జివిఎంసి అధికారులు పాలకవర్గం కుట్ర పూరిత వైఖరి వలనే జీవీఎంసీ కార్మికులు సోమవారం ఒకరోజు టోకెన్ సమ్మె చేయవలసి వచ్చినది మున్సిపల్ కార్యాలయం నుండి గంటస్తంభం వరకు ర్యాలీ జరిగినది. ర్యాలీ అనంతరం జీవీఎంసీ కార్యాలయం వద్ద ధర్నా జరిగినది. ఈ ధర్నాన్ని ఉద్దేశించి సీఐటీయూ జోన్ అధ్యక్షులు ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ 482 పోస్టులు వారసులకు ఇవ్వాలని క్లాప్ డ్రైవర్లు మలేరియా వెటర్నరీ నీటి సరఫరా యుజీడి చేసే కార్మికులకు కనీసం వేతనాలు 26000 చెల్లించాలని డిమాండ్ చేశారు. భయంకరమైన కరోనాకాలంలో జనం పిట్టలు రాలినట్లు రాలిపోతుంటే పారిశుద్ధ్య కార్మికులు నీటి సర ఫరా కార్మికులు యుజెడి చెత్త తరలించే డ్రైవర్లు ప్రజల కోసం తన ప్రాణాలను తెగించి పనిచేస్తున్న కార్మికుల పిల్లలకు ఉపాధి కల్పించకపోవడం దుర్మార్గం పెండింగ్ సమస్యలు తక్షణమే పరిష్కరించకపోతే జూన్ 19వ తేదీ నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. జోన్ కార్యదర్శి రవ్వ నర్సింగ్రావు, యూనియన్ నాయకులు రామకృష్ణ రమణ, ఏ.అంజి బాబు, బొడ్డు రాజు, జై రాజేష్, సన్నీ పాల్గొన్నారు.

## శ్రీ ఐశ్వర్య లక్ష్మీ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం



భీమునిపట్నం, మే 29, ప్రభాతవార్త
భీమిలి శ్రీ ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి పంచమ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ ఐశ్వర్య లక్ష్మీ అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఆదివారం భీమిలి, తగరపువలస పరిసర ప్రాంతాల్లో ఐశ్వర్య లక్ష్మి అమ్మవారి విగ్రహం అత్యంత వైభవంగా తిరువీధులలో ఊరేగించినారు. ఈ కార్యక్రమం ఆలయ ట్రస్టీస్ కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి, కె.ఎస్.ఎన్.మూర్తి, కె.శ్రీనివాసరావు, కె.వి భానోజి రావు, వి.తాతాజి, కలిగొట్ల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరుగగా, ఆలయ అర్చకులు శేషాచార్యులు, మనోజ్, విష్ణు వారి పర్యవేక్షణలో అతి వైభవంగా జరిగినది. ఈ కార్యక్రమంలో అశేష భక్త జనులు, ఆలయ సభ్యులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో శ్రీ గంగమ్మ తల్లి అమ్మవారి తొలేళ్ళ సంబరం



అరకులోయ, మే 29, ప్రభాతవార్త
అరకులోయ మండలంలోని యండపల్లివలస గ్రామంలో సోమవారం శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి అమ్మవారి నవరాత్రి జాతర మహోత్సవాల్లో భాగంగా తొలేళ్ళ సంబరం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈనెల 22న ప్రారంభమైన అమ్మవారి నవరాత్రి జాతర మహోత్సవాలు కన్నుల పండగ జరుగుతున్నాయి. దీనిలో భాగంగా తొలేళ్ళ సంబరం అలాగే గ్రామంలో అమ్మవారి ఘటాల ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగాయి. అమ్మవారి జాతర మహోత్సవాలు సందర్భంగా అరకులోయ మండలంతో పాటు అల్లూరి జిల్లా మండలాలు అలాగే మైదాన ప్రాంతంకు చెందిన భక్తులు యండపల్లి వలస వలస గ్రామం చేరుకుని అమ్మవారిని దర్శించుకుంటున్నారు. కాగా శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తల్లి నవరాత్రి జాతర మహోత్సవాల సందర్భంగా చివరి రోజు మంగళవారం సతకం పట్టు వద్ద అమ్మ వారి దర్శనం ఉంటుందని, సాయంత్రం మూడు గంటల నుండి సతకం పట్టు వద్ద నుండి మేళ తాళాల తో, సాంస్కృతిక కార్యక్రమాలతో అమ్మవారి ఊరేగింపు ఉత్సవం వైభవంగా జరుగుతుందని ఉత్సవ కమిటీ నాయకులు ప్రతినిధులు తెలిపారు. ఇదిలా ఉండగా అమ్మవారి నవరాత్రి జాతర మహోత్సవాల సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలంకరణ చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది.

## గ్రామ సమైఖ్యల మెర్జ్ ఆపాలి : ఏపీ వెలుగు ఈవోఏ ఉద్యోగుల సంఘం డిమాండ్



అరకులోయ, మే 29, ప్రభాతవార్త
గ్రామ సమైక్యల సంఘాలు తగ్గించి, వేరే గ్రామ సమస్యల్లో వీలునం చేయాలనే ప్రతిపాదన విరమించుకోవాలని, మూడు సంవత్సరాలు కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఐకెపి కార్యాలయం ముందు ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి వివోఏ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్బి రాజ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విఓఏలు పట్ల చిన్నచూపు చూస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకాలు, గ్రామ సమస్యలు, బలోపేతం వంటి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో మంచి గుర్తింపుని ప్రభుత్వానికి తీసుకువస్తున్నారని, అలాంటి వివోఏలను తగ్గించాలని రాష్ట్రప్రభుత్వం ఆలోచన చేయడం దుర్మార్గమని అన్నారు. తక్షణం హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సమస్యలు పట్టించుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకి సిద్ధమ వుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, చిన్న, పార్వతి, దున్ను తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి చారిత్రక విజయానికి నాలుగేళ్లు

### ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ



అరకులోయ, మే 29, ప్రభాతవార్త
ఆంధ్ర రాష్ట్ర 2019 సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి పార్టీ అఖండ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొని సరిగ్గా నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం అరుకు నియోజకవర్గం కేంద్రంలో ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ జరిగింది. డుంబ్రిగూడ మండలం జైపూర్ జంక్షన్ నుండి అరకులోయ ప్రధాన రహదారి మీదుగా జరిగిన భారీ బైక్ ర్యాలీలో నియోజకవర్గంకు చెందిన వైసీపీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు వైసిపి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కాగా మెగా బైక్ ర్యాలీ జై జగన్, జై చెట్టి ఫాల్గుణ నినాదాలతో మారుమ్రోగుతూ, థింసా నృత్యాలతో అట్టహాసంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలుగేళ్లలో నవ్యాంధ్రలో నవసకానికి నాంది పలుకుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతో 2019 మే 30న సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారన్నారు. 98 శాతం హామీలను అమలు చేయడం ద్వారా ఎన్నికల మేనిఫెస్టోకు సరికొత్త నిర్వచనం ముఖ్యమంత్రి తెలిపారని చెప్పారు. అర్హత ప్రమాణికంగా వివక్షకు తావు లేకుండా సంక్షేమ పథకాలు అములు ద్వారా అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి, గ్రామ, వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసి వాలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చి, ప్రజల గుమ్మం వద్దకే ప్రభుత్వ సేవలు అందించిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. జిల్లాలను పునర్వ్యవస్థీకరించి 26 జిల్లాలను ఏర్పాటును చేసి (పరిపాలన వికేంద్రీకరణ) సంస్కరణల ద్వారా విప్లవాత్మకమైనటువంటి మార్పులతో సుపరిపాలనలో ఆంధ్ర రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలిపిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఆదివాసి గిరిజన ప్రజల తరఫున వచ్చాక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. జగనన్న పాలనకు పునాది వేసిన విజయం, భారత దేశ చరిత్రలో నిలిచిపోయే విజయని, ప్రజాస్వామ్యం సాధించిన విజయని అన్నారు. వైసిపి పార్టీ విజయ దుందుభి మోగించిన శుభ సమయం, వైసిపి పార్టీ చారిత్రక విజయానికి నాలుగేళ్లు పూర్తయిన శుభ సందర్భంగా వైసిపి పార్టీ కార్యకర్తలకు నాయకులకు ప్రజాప్రతినిధులకు వైసీపీ అభిమానులకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. మెగా భారీ బైక్ ర్యాలీలో వైసీపీ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి శెట్టి గంగాధర స్వామి, వైసీపీ ఆంధ్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జర్సింగ్ సూర్యనారాయణ, వైసిపి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్, అరకు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కిల్లో రాజా రమేష్ బోస్, వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఎల్బి కిరణ్ కుమార్, అల్లూరి జిల్లా క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు మొస్య విజయ్ కుమార్ డానియల్, అల్లూరి జిల్లా చేనేత విభాగపు అధ్యక్షులు, గెడ్డం నరసింగరావు, అల్లూరి జిల్లా సోషల్ మీడియా కో –కన్వీనర్ మొస్య రంజిత్ కుమార్, నియోజక వర్గ సోషల్ మీడియా అధ్యక్షులు పాంగి నరసింగరావు, పెదబయలు మండల జడ్పిటిసి సభ్యుడు కూడా బొంజుబాబు, అనంతగిరి, హుకుంపేట, ముంచింగిపుట్టు మండలాల ఎంపీపీలు శెట్టి నీలవేణి, కూడా రాజబాబు, అరిసెల సీతమ్మ, అరకువేలి, డుంబ్రిగుడ మండలాల వైస్ ఎంపీపీలు కిల్లో రామన్న, శెట్టి ఆనంద్ రావు, అరకువేలి, డుంబ్రిగుడ మండలాల కన్వీనర్లు పట్టాసి సంపత్ కుమార్, అగతంబిటి గణపతి, నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకులు శెట్టి అప్పాలు, సమర్ది రఘునాథ్, శెట్టి ఆనంథ్, బాకా సింహాచలం, చటారి కృష్ణారావు, వంతల అప్పారావు, అరకు నియోజకవర్గం పరిధిలోని మండలాల ప్రజాప్రతినిధులు వైసిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు.

## మొకర వినయ్కు పద్మనాభం ఎంపీపీ కే.రాంబాబు ప్రత్యేక అభినందనలు



పద్మనాభం, మే 29, ప్రభాతవార్త
విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం ఎంపీపీ కే.రాంబాబు ఆపద సమయంలో అరుదైన ఓ నెగిటివ్ బ్లడ్ దానం చేసిన ప్రవీణ్ కు, ఎన్జీవో ప్రతినిధి మోకర వినయ్కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. వివరాల్లోకెళ్తే విశాఖ జిల్లాలో కిమ్స్ ఐకాన్ హాస్పిటల్లో కోరుప్రోలు దేముడమ్మ అనే పేషంట్కి అత్యవసరంగా హార్ట్ సర్జరీ కొరకు అరుదైన బ్లడ్ గ్రూప్ ఓ నెగిటివ్ కావాలి సాయానికి రూ.10 సేవా సంస్థని వారు సంప్రదించగా వెంటనే సంస్థ అధ్యక్షుడు ఏసుబాబు పద్మనాభంకి చెందిన ఎన్జివో మొరక వినయ్కి పరిస్థితిని తెలియజేశారు. వెంటనే స్పందించిన వినయ్ తన స్నేహితుడు ప్రవీణ్ ది అదే బ్లడ్ గ్రూప్ కావడంతో తనకి విషయం చెప్పి తనని పద్మనాభం నుంచి వైజాగ్కు సుమారు 50కి.మీ దూరం ప్రయాణించి హాస్పిటల్కి చేరుకొని రక్తదానం చేశారు. ఈ బ్లడ్ గ్రూపు 1000 మందిలో ముగ్గురికి మాత్రమే ఉంటుందని అది కూడా అరుదుగా దొరుకుతుందని, పద్మనాభం మండలానికి చెందిన ఎన్జీవో ప్రతినిధి మొకర వినయ్ వల్లే ప్రాణం నిలబడుతుందని తెలుసుకొని తాము ఎవరో తెలియక పోయినా ఫోన్ ద్వారా అడిగిన వెంటనే స్పందించి తమ కోసం వచ్చి రక్తదానం చేసిన ప్రవీణ్కి, పద్మనాభంకి చెందిన వినయ్కి పద్మనాభం ఎంపీపీ రాంబాబుకు దేముడమ్మ కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలిపారు. ప్రాణాన్ని నిలబెట్టిన వాళ్ళ కుటుంబానికి పాలిట దేవుడిలా గెలిచారని అని కొనియాడారు. ఇదే విషయంపై పద్మనాభం ఎంపీపీ రాంబాబు మాట్లాడుతూ ఏ వేళలోలైనా పద్మనాభం మండలం ఎన్జీవో ప్రతినిధిని మొకర వినయ్ సంప్రదించాలని ఎన్జీవో ప్రతినిధి మొకర వినయ్కు రక్తదానం చేసిన ప్రవీణ్కు అభినందనలు తెలిపారు.


# జంతర్ మంతర్ వద్ద రెజ్లర్ల నిరసనకు నో పర్మిషన్

**న్యూఢిల్లీ, మే 29:** జంతర్ మంతర్ వద్ద రెజ్లర్ల నిరసన సందర్భంగా పోలీసులు వ్యవహరించిన తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చట్టాన్ని ఉల్లంఘించారని పేర్కొంటూ నిరసనకారుల్ని బలవంతంగా అదుపులోకి తీసుకుని 12 మందిపై కేసులు నమోదు చేశారు ఢిల్లీ పోలీసులు. ఈ క్రమంలో సోమవారం ఢిల్లీ పోలీసులు రెజ్లర్లకు షాక్ ఇచ్చారు. ఇక నుంచి జంతర్ మంతర్ వద్ద రెజ్లర్ల నిరసనకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఒకవేళ అనుమతుల కోసం గనుక వాళ్లు దరఖాస్తు చేసుకుంటే, జంతర్ మంతర్ కాకుండా వేరే ఎక్కడైనా అనుమతులు ఇస్తామంటూ న్యూఢిల్లీ డిసిపి కార్యాలయం ట్విట్టర్ ద్వారా స్పష్టం చేసింది.' వాళ్లు పోలీసుల అభ్యర్థనను పట్టించుకోకుండా పార్లమెంట్ మార్చ్‌ను చేపట్టి, చట్టాన్ని ఉల్లంఘించారని తెలిపారు. అందుకే జంతర్ మంతర్ వద్ద వాళ్లు చేపట్టిన నిరసన దీక్ష ముగిసింది. రెజ్లర్లు గనుక భవిష్యత్తులో మళ్లీ నిరసనకు దరఖాస్తు చేస్తే, జంతర్ మంతర్ కాకుండా అనువైన ప్రదేశంలో వారి నిరసనకు అనుమతిస్తాం' అని డిసిపి ట్విట్టర్ హ్యాండిల్ ద్వారా ప్రకటించింది. ఇదిలా ఉండగా, ఢిల్లీ పోలీసులు వ్యవహరించిన తీరుపై సోషల్ మీడియా భగ్గుమంది. అయితే రెజ్లర్లు అల్లర్లు, చట్టవిరుద్ధమైన సమావేశాల ద్వారా తమ విధులను చేయకుండా అడ్డుకున్నారని ఢిల్లీ పోలీసులు ఆరోపించారు. వినేష్ ఫోగట్, సాక్షి మాలిక్, బజరంగ్ పునియాతో సహా నిరసనలో పాల్గొన్న రెజ్లర్లందరినీ ఈ కేసులో ప్రస్తావించారు. భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు, బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌కు వ్యతిరేకంగా ఈ నిరసనలు కొనసాగాయి. మొత్తం 38 రోజుల పాటు జంతర్ మంతర్ వద్ద రెజ్లర్ల నిరసన కొనసాగింది.

భూషణ్ శరణ్ సింగ్ మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించారని, అతన్ని అరెస్ట్ చేయాలని, ఎంపి పదవికి రాజీనామా చేయాలని రెజ్లర్లు డిమాండ్ చేస్తున్న విషయం విదితమే. సుప్రీంకోర్టు జోక్యంతో ఇప్పటికే బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై రెండు ఎఫ్ఐఆర్‌లను ఢిల్లీ పోలీసులు నమోదు చేశారు. కానీ రెజ్లర్లు మాత్రం బ్రిజ్‌ను అరెస్ట్ చేసే దాకా నిరసనలు ఆపమని చెబుతున్నారు.

# కర్ణాటక మంత్రులకు ఫోర్టుఫోలియోలు

## సిఎం వద్దే ఆర్థికశాఖ, డికెకు జలవనరులు, నగరాభివృద్ధిశాఖలు



**బెంగళూరు, మే 29:** కర్ణాటకలో పూర్తిస్థాయి మంత్రి మండలిని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా మంత్రులకు శాఖలను కేటాయించింది. ఊహాగానాలకు అనుగుణంగానే ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆర్థిక శాఖను తన వద్దే ఉంచుకున్నారు. ఇక పార్టీ ప్రయోజనాల కోసం సిఎం పదవిని త్యాగం చేసి ఉపముఖ్యమంత్రి పదవిని చేపట్టిన డికె శివకుమార్‌కు నీటిపారుదలతో పాటు, బెంగళూరు నగర అభివృద్ధి శాఖలను అప్పగించారు. ఈ మేరకు మంత్రిత్వ శాఖ లకేటాయింపులపై కర్ణాటక సర్కార్ ఓ నోటిఫికేషన్ విడుదల చేసింది. సిఎం సిద్ధరామయ్య ఆర్థిక శాఖ బాధ్యతలు నిర్వహించి 13 సార్లు రాష్ట్ర బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. దీంతో ఈసారి కూడా ఆర్థికశాఖలను తానే తీసుకున్నారు. దీంతో పాటు కేబినెట్ వ్యవహారాలు, ఇంటెలిజెన్స్, సమాచార, ఐటి, మౌలికసదుపాయాల అభివృద్ధి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ రిఫామ్స్ వంటి శాఖలను తన వద్దే ఉంచుకున్నారు. ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌కు భారీ, మధ్యతరహా నీటిపారుదల శాఖ, బెంగళూరు నగర అభివృద్ధి శాఖలను కేటాయించారు. త్వరలో జరగబోయే బృహత్ బెంగళూరు మహానగర పాలిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని డికెకు ఆ శాఖను అప్పటించినట్లు తెలుస్తోంది. గతంలో హోంశాఖను నిర్వర్తించిన మాజీ ఉపముఖ్యమంత్రి జి.పరమేశ్వరకు ఈసారి కూడా అదే శాఖ దక్కింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే కుమారుడు ప్రియాంక్‌కు గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్‌శాఖలను కేటాయించారు. కేబినెట్‌లో చోటు దక్కించుకున్న ఏకైక మహిళా మంత్రి లక్ష్మీహెబ్బాళ్కర్‌కు మహిళా, శిశు సంక్షేమ శాఖ, వృద్ధులు, దివ్యాంగుల సాధికారిత శాఖలను అప్పగించారు. మాజీ సిఎం బంగారప్ప కుమారుడు మధు బంగారప్పకు ప్రాథమిక, ఉన్నత విద్య శాఖను కేటాయించాడు. రామలింగారెడ్డికి రవాణా శాఖను కేటాయించారు. ఈ శాఖపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేయగా డికె శివకుమార్ నిన్న ఆయన నివాసానికి వెళ్లి బుజ్జగించడంతో ఆయన అంగీకరించినట్లు తెలిసింది. ఇక దినేశ్ గుండూరావుకు ఆరోగ్యం, కుటుంబసంక్షేమం, కృష్ణ బైరెగౌడకు రెవిన్యూ, సతీశ్ జర్కిహోళికి ప్రజావ్యవహారాలు, హెచ్‌సి మహదేవప్పకు సామాజిక సంక్షేమ శాఖలను అప్పగించారు. ఎ34 మందితో పూర్తిస్థాయి మంత్రి మండలి ఏర్పడింది. శాఖల కేటాయింపు సవాల్‌గా మారింది. కేటాయింపులపై పలువురు మంత్రులు అసంతృప్తితో ఉన్నట్లు తెలిసింది.కాంగ్రెస్ పెద్దలు అసంతృప్తులను బుజ్జగించే పనిలో పడ్డారు.



# అంతరిక్షంలోకి నేడే పౌర వ్యోమగామి

**చైనా, మే 29:** అంతరిక్షంలోకి పౌర వ్యోమగామిని పంపేందుకు చైనా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసింది. టియాంగాంగ్ స్పేస్‌స్టేషన్ మిషన్‌లో భాగంగా ఈ యాత్ర జరగనున్నట్లు చైనా మ్యాన్డ్ స్పేస్ ఏజెన్సీ పేర్కొంది. బీజింగ్ విశ్వవిద్యాలయంలో ఏరోనాటిక్స్ అండ్ ఆస్ట్రోనాటిక్స్ విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేసే పేలోడ్ నిపుణుడు గుయ్ హైచావ్‌ను పంపేందుకు ఏర్పాట్లు చేసింది. ఇప్పటి వరకు చైనా అంతరిక్షంలోకి పంపిన వారు మొత్తం పీపుల్స్ లిబరేషన్ ఆరీన్మకి చెందిన వ్యోమగాములే. గుయ్ నాన్ ఆర్బిట్ స్పేనస్ ఆపరేషన్స్‌కు బాధ్యత వహిస్తాడు. ఈ మిషన్ వాయువ్య చైనాలోని జ్యూకాన్ శాటిలైట్ లాంఛన సెంటర్ నుంచి మంగళవారం ఉదయం 9.31 గంటలకు ప్రారంభం కానుందని స్పేస్ ఏజెన్సీ వెల్లడించింది. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు ప్రణాళిక అయినో స్పేస్‌డ్రీమ్'ను మరింత ముందుకు తీసుకెళ్లడంలో భాగంగా ఈ యాత్ర జరుగుతోంది.

# సిఎం గెహ్లాట్‌ను టెన్షన్ పెడుతున్న పైలట్ డెడ్‌లైన్!

**న్యూఢిల్లీ, మే 29:** ఇటీవల జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పలురాష్ట్రాల్లో త్వరలో జరగబోయే ఎన్నికలపై కాంగ్రెస్ హైకమాండ్ దృష్టి సారించింది. కాగా రాజస్థాన్ రాజకీయాలపై కాంగ్రెస్ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. రాజస్థాన్‌లో మరోసారి అధికారంలోకి రావాలంటే సిఎం గెహ్లాట్, పార్టీ సీనియర్ నేత సచిన్ పైలట్ మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే అశోక్‌గెహ్లాట్, సచిన్ పైలట్‌తో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే సమావేశం కానున్నారు. ఢిల్లీలో నేడు ఇరువురు నేతలతో ఖర్గే వేర్వేరుగా భేటీ కానున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. వీరిద్దరి మధ్య రాజీ కుదిర్చేందుకు, వారి మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా ఈ సమావేశం జరుగనున్నట్లు తెలుస్తున్నది. గత బిజెపి ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి 15 రోజుల్లో విచారణ జరిపించాలని ఈ నెలాఖరు వరకు ప్రభుత్వానికి సచిన్ గడువు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఖర్గే రంగంలోకి దిగినట్లు తెలుస్తున్నది. ఇదిలా ఉండగా రాజస్థాన్‌లో బిజెపి అధికారంలో ఉన్న సమయంలో చోటుచేసుకున్న అవినీతి, ప్రభుత్వ రిక్రూట్‌మెంట్ పరీక్షల పేపర్ల లీకేజీ తదితర అంశాలపై విచారణ చేపట్టాలని సచిన్ పైలట్ డిమాండ్ చేశారు. అవినీతికి వ్యతిరేకంగా తాను, సిఎం గెహ్లాట్ పోరాడాం. కానీ ఇప్పుడు ఆయన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. బిజెపి నాయకురాలు, మాజీ సిఎం వసుంధరా రాజే హయంలో జరిగిన అవినీతిపై ఉన్నత స్థాయి దర్యాప్తు చేపట్టాలి. ప్రస్తుతం ఉన్న రాజస్థాన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను రద్దుచేసి కొత్త కమిషన్‌ను ఏర్పాటు చేయాలి. పేపర్ లీకేజి కారణంగా నష్టపోయిన వారికి పరిహారం చెల్లించాలి. 15 రోజుల్లోగా గెహ్లాట్ సర్కార్ ఈ డిమాండ్లపై స్పందించాలి. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తా అని పైలట్ హెచ్చరించారు. ఆ గడువు మరో రెండురోజుల్లో ముగియనుంది. మరోవైపు అశోక్‌గెహ్లాట్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ఆయన జన సంఘర్షణ్ పేరుతో అజ్మీర్ నుంచి జైపూర్ వరకు అయిదు రోజుల పాదయాత్ర నిర్వహించారు.

# తొమ్మిది దేశాల్లో ఆహారకొరతతో ప్రజలకు ఆకలి మంటలు

**ఖర్టూమ్, మే 29:** సూడాన్‌లో జరుగుతున్న అంతర్యుద్ధం కారణంగా ఆహార కొరత ఏర్పడుతోందని, ఫలితంగా ఆకలిచావులవైపు ఈ దేశం వేగంగా కదులుతున్నదని ఐక్యరాజ్యసమితి రెండు విభాగాలు హెచ్చరించాయి. సూడాన్‌తోపాటు హైతీ, బుర్కినాఫాసో, మాలి దేశాల్లోకూడా ఈపరిస్థితులు నెలకొన్నాయని, ఆహార ఉత్పత్తుల రవాణా, ప్రజల రాకపోకలపైనా ఆంక్షలు విధించడంతో ఈ దేశాల్లో ప్రజలు అల్లాడిపోతున్నట్లు తెలిపింది. ఈ నాలుగుదేశాలు ఇప్పటికే కొరతను ఎదుర్కొంటున్న ఆఫ్ఘనిస్తాన్, నైజీరియా, సోమాలియా, దక్షిణసూడాన్, యెమెన్ దేశాల జాబితాలో చేరాయి. తీవ్రస్థాయిలో ఆహారకొరత ఎదురవుతోందని, ఆకలి చావులతో అలమటిస్తారనఇకూడా ఐక్యరాజ్యసమితి అనుబంధ విభాగాలు హెచ్చరించాయి. ఐక్యరాజ్యసమితి పరిధిలోని ప్రపంచ ఆహార పథకం, ఆహారం వ్యవసాయ విభాగాల సంస్థ ఈ దేశాల్లో ఉపాధి, ప్రజల జీవన స్థితులపైనా దృష్టిపెట్టాలని హెచ్చరించింది. తొమ్మిదిదేశాల్లో ఇపుడు తీవ్రస్థాయి పరిస్థితులు నెలకొన్నాయని, మరో 22 దేశాలుకూడా ఆహార కొరతను ఎదుర్కొనే జాబితాలోకి వస్తు న్నట్లు ఐక్యరాజ్యసమితి అనుబంధ విభాగం హెచ్చ రించింది. ప్రపంచవ్యాప్తంగా ఆహారభద్రతను పరిరక్షించేదిశగా వెళ్లాలంటే ముందు ఈ తొమ్మిది దేశాల్లో ఆహారకొరత, ఉపాధి సమస్యనుపరిష్కరించాల్సి ఉంటుందని ఎఫ్ఎఐ డైరెక్టర్ జనరల్ క్యూడాంగ్యూ పేర్కొన్నారు. ఈ ఆకలిదప్పుల నుంచి ప్రజలను బయటపడేయాలంటే ముందు వ్యవ సాయ రంగంపై దృష్టి సారిం చాల్సి ఉంటుం దని డాంక్యూ అన్నారు. ఇందుకోసం దీర్ఘకాలిక పరిష్కారాలను అన్వే షించాలని, ఆహారభద్రతకు మూలకారణాలను గుర్తించి ఆదిశగాపరిష్కరించాలనిసూచించింది. సూడాన్‌లోని అంతర్యుద్ధం కారణంగా ఆర్థిక పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారుతోందని, పేద దేశాల్లో ఎల్‌నినో వాతావరణ సంక్షోభాలతో 2023 మధ్యస్తంలో వాతావరణం మరింతగా మార్పులు చెందితే ఈదేశాల్లో పరిస్థితులు మరింత హీనంగా మారతాయని హెచ్చరించారు. సుమారు పదిలక్షల మం దికిపైగా ప్రజలు సూడాన్‌నుంచి తరలివెళుతు న్నార న్నారు. రానున్న కాలంలో మరో 25 లక్షలమంది సూడాన్ ప్రజలు ఆకలి బాధలు ఎదుర్కొంటారని పోర్టుసూడాన్‌లో ఎదుం ౼వుతున్న రవాణా సమస్యలే కారణం అవుతాయని అన్నారు.

# కెనడాలో ఓ పెళ్లివేడుకలో పంజాబీ గ్యాంగ్‌స్టర్ హత్య!

**ఛండీగఢ్, మే 29:** పంజాబ్ మూలాలున్న ఓ గ్యాంగ్‌స్టర్ కెనడాలో హత్యకు గురయ్యాడు. ఓ పెళ్లి వేడుకలో పాల్గొని డ్యాన్స్ చేసిన కొద్దిసేపటికే అతడిపై దాడి జరిగింది. కెనడాలో టాప్-10 గ్యాంగ్‌స్టర్లలో ఒకడైన అమర్‌ప్రీత్ సమ్రా అలియాస్ చిక్కీను అతడి ప్రత్యర్థి గ్యాంగ్ 'బ్రదర్స్ గ్రూప్' సభ్యులు పట్టపగలే హత్య చేశారు. ఈ ఘటన వాంకోవర్ నగరంలో చోటు చేసుకొంది. ఆ నగరంలోని 'ఫ్రెష్‌వ్యూ' హాల్లో జరిగిన ఓ పెళ్లి వేడుకలో అమర్‌ప్రీత్ తన సోదరుడు రవీందర్‌తో కలిసి పాల్గొన్నాడు. అక్కడ వేదికపై కొద్దిసేపు డ్యాన్స్ చేశాడు. ఆ తర్వాత కొందరు సాయుధులు అక్కడికి చేరుకొని మ్యూజిక్‌ను ఆపాలని ఆదేశించారు. ఈ సమయంలో అక్కడ దాదాపు 60మంది అతిథులు ఉన్నారు. ఆ దుండగులు అమర్‌ప్రీత్‌పై కాల్పులు జరిపారు. అతడి వాహనానికి కూడా నిప్పు పెట్టారు.

# జనాభా లెక్కింపు మరింత ఆలస్యం లోక్‌సభ ఎన్నికల తర్వాతే !

**న్యూఢిల్లీ, మే 29:** రెండేళ్లుగా వాయిదా పడుతూ వస్తున్న జనాభా లెక్కింపు ఈ యేడాది కూడా జరిగేలా కనిపించడంలేదు. మనదేశంలో 2024లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల తర్వాతే జనాభా లెక్కింపు ప్రక్రియ చేపట్టే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వ అధికార వర్గాలు తెలిపాయి. పదేళ్లకోసారి నిర్వహించే ఈ జనగణనను 2020లో నిర్వహించాల్సి ఉన్నా కరోనా కారణంగా వాయిదా పడింది. ఆ తర్వాత కేంద్రం ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో జనాభా లెక్కింపు ఆలస్యమవుతూ వచ్చింది. చివరి సారి మనదేశంలో 2011లో జనగణన చేపట్టారు. అయితే వచ్చే ఏడాది దేశంలో లోక్‌సభతో పాటు మరికొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ఆ లోపు జనాభా లెక్కింపు సాధ్యం కాదని కేంద్ర వర్గాలు వెల్లడించాయి. 2024 ఏప్రిల్ నెల నుంచి మే నెల మధ్య దేశంలో లోక్‌సభ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఈ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం సంబంధిత కార్యక్రమాలు, ప్రక్రియలను చేపట్టాల్సి ఉంది. అయితే జనగణనకు ఎన్నికల సంఘం చేపట్టే కార్యక్రమాల్లో పాల్గొనేది ఒకే సిబ్బంది కావడం ప్రస్తుత ఆలస్యానికి కారణమని అధికారులు వెల్లడించారు. పాలనాపరమైన పరిధులు, కొత్త జిల్లాల లెక్కలవంటి వాటిపై తుది నిర్ణయానికి వచ్చే తేదీని ఈ యేడాది జూన్ 30గా రిజిస్ట్రార్ జనరల్ , సెన్సస్ కమిషనర్ ఆఫ్ ఇండియా కార్యాలయం జనవరిలో స్పష్టం చేసింది. అయితే ఈ తేదీని ప్రకటించిన మూడు నెలల తర్వాత జనగణను ప్రారంభించాల్సి ఉంటుంది. అంటే అధికారిక లెక్కల ప్రకారం ఈ యేడాది సెప్టెంబరు 30 వరకు జనాభా లెక్కింపు సాధ్యం కాదు. అప్పటికీ జనగణన నిర్వహించే 30 లక్షల మంది ఉద్యోగుల శిక్షణకు కనీసం మరో రెండు, మూడు నెలలు పడుతుంది. ఆ సమయంలో వచ్చే యేడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికల కోసం ఎన్నికల సంఘం ప్రక్రియ ప్రారంభమవుతుంది. దీంతో వచ్చే లోక్‌సభ ఎన్నికల్లోపు జనాభా లెక్కలు సాధ్యం కాదని అధికారులు చెబుతున్నారు. వాస్తవంగా 2011 జనగణన తర్వాత 2021లో జనాభా లెక్కింపు చేపట్టాల్సి ఉంటుంది. దానికి సంబంధించిన ప్రక్రియను 2020 ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబరు 30 మధ్య చేపట్టాల్సి ఉంటుంది. అయితే కరోనా వైరస్ కారణంగా 2020లో ఆ కార్యక్రమం వాయిదా పడింది. అయితే ఆ తర్వాత కొవిడ్ మహమ్మారి తగ్గిపోయినా అందుకు సంబంధించిన ప్రక్రియను, షెడ్యూల్‌ను కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ప్రకటించలేదు. ఈసారి చేపట్టే కార్యక్రమం తొలి డిజిటల్ జనాభా గణనగా ఉంటుందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రజలు సొంతంగా తమ వివరాలను సమర్పించే అవకాశాన్ని కల్పిస్తారు. ఇందుకు సంబంధించిన సెల్ఫ్ సెన్సెస్ పోర్టల్‌ను జనగణన చేపట్టే యంత్రాం గం రూపొందించింది. ఈ ప్రక్రియలో భాగంగా దేశ పౌరులు ఆధార్ లేదా మొబైల్ నంబరును అందించాల్సి ఉంటుంది. అలాగే జనగణన పోర్టల్‌లో 31 ప్రశ్నలు రూపొం దించారు. ఇంట్లో ఎంతమంది నివసిస్తున్నారు? యజమాని ఎవరు? టెలిఫోన్ కనెక్షన్, ఇంటర్నెట్ కనెక్షన్, మొబైల్ లేదా స్మార్ట్‌ఫోన్, సైకిల్, ద్విచక్రవాహనాలు, కారు, జీపు, వ్యాను వంటివి ఏమైనా ఉన్నాయా? తినడానికి వినియోగించే ప్రధాన ఆహారధాన్యా లేమిటి? వంటి ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది.

# గర్ల్‌ఫ్రెండ్‌తో గొడవ అందరూ చూస్తుండగానే దారుణ హత్య

**న్యూఢిల్లీ, మే 29:** దేశరాజధానిలో దారుణ ఘటన జరిగింది. అందరూ చూస్తుండగానే 16 ఏళ్ల బాలికను ఓ యువకుడు (20) విచక్షణా రహితంగా కత్తితో దాడి చేశాడు. బాలికపై 22సార్లు కత్తితో పొడిచాడు. అంతటితో ఆగకుండా పెద్ద బండరాయితో బాలిక తలపై పలుసార్లు మోదాడు. దీనితో ఆ బాలిక అక్కడికక్కడే మృతిచెందింది. ఇంత ఘోరం జరుగుతున్న నిందితున్ని ఒక్కరు కూడా నిలువరించలేదు. ఈ వ్యవహారం మొత్తం అక్కడి సిసిటీవిల్లో రికార్డు అయింది. ఢిల్లీ రోహిణి ప్రాంతంలోని షహబాద్‌లో 16 ఏళ్ల బాలిక నివసిస్తోంది. సాహిల్ అనే 20 ఏళ్ల యువకుడితో బాలిక స్నేహంగా ఉండేది. ఇటీవల వీరిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో తన స్నేహితురాలి కుమారుని పుట్టినరోజు వేడుకలకు వెళ్లడానికి ఇంటి నుంచి బయటకు వచ్చింది. అదే సమయంలో ఆమెను అడ్డగించిన నిందితుడు బాలికపై కత్తితో అత్యంత పాశవికంగా దాడి చేశాడు. ఏకంగా 20 సార్లు కత్తితో పొడిచాడు. ఒకదశలో బాధితురాలి తలలో కత్తి ఇరుకుపోయేంత విచక్షణా రహితంగా దాడి చేశాడు. అంతటితో ఆగకుండా బండరాయితో మోదాడు. ఇంత ఘోరం జరుగుతున్నా చుట్టుపక్కల వాళ్లు నిందితున్ని ఆపే ప్రయత్నం చేయలేదు. అనంతరం ఘటనా స్థలం నుంచి నిందితుడు పారిపోయాడు. ఈ దృశ్యాలు సిసిటివిలో రికార్డు అయ్యాయి. నిందితున్ని సాయిల్‌గా గుర్తించారు.

VMRDA విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ

పత్రికా ప్రకటన

Rc.No. 11021/45/2023 (E-2094123), తేది. 27-05-2023

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునదేమనగా శ్రీ మేడపాటి సురేష్, అయినాడ గ్రామం, పద్మనాభం మండలం, విశాఖపట్నం జిల్లా నందలి సర్వే సంఖ్య 73-C, 73P2, 73P-B, 73P1, 73P లో ఎకరములు 3.2354 సెంట్లు గల భూమిని లేఔట్ అనుమతి నిమిత్తము దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ ఆన్‌లైన్ నెం.1167/0043/LP/VMRDA/2023 నందు పరిశీలన నిమిత్తమైయున్నది.

కావున పైన తెలిపిన లేఔట్ అనుమతి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగియున్న యెడల ఈ ప్రకటన జారీచేసిన తేదీ నుండి 7 రోజులలోపు వి.ఎం.ఆర్.డి.ఏ కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియజేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి సదరు దరఖాస్తుపై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది.

సం/- మెట్రోపాలిటన్ కమీషనర్, వి.ఎం.ఆర్.డి.ఏ

BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు&షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు&షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

అద్దంకి (13-06-23): PX19GOL4314006 ఆదోని (13-06-23): P4J4GOL4215582, 4301907, 4298530 అక్కయ్యపాలెం జీఎల్ GI (13-06-23): PI90GOL3900034, 3957149, 4208946, 4376818, 4382768, 4394275 అమలాపురం (13-06-23): P5T2GOL4043552, 4136424, 4144481, 4144423, 4207083, 4209469, 4209354, 4366216, 4207033, 4209531 అనకపల్లి (13-06-23): P570GOL3870771, 3901115, 3957605, 3964427, 4010167, 4036430, 4036149, 4122038, 4139675, 4254614, 4276457, 4288797, 4373586, 3957725, 4036116, 4254686 అనంత్‌పూర్ (13-06-23): P567GOL3965140, 4106473, 4236320 భీమవరం (13-06-23): P519GOL4109972, 4222529, 4375665 చీరాల (14-06-23): P6R9GOL3857854, 3877223, 3877116, 3929011, 3928269, 3965326, 4144082, 4177479, 4260472, 4288578, 4298188, 4340014, 3965223 కడప (14-06-23): P583GOL4277925, 4333147, 4391417 డాబాగార్డెన్స్ జీఎల్ (14-06-23): PI55GOL4135721, 4201094, 4218634, 4246978, 4246553, 4247160, 4255506, 4256482, 4262668, 4264030, 4271502, 4309399, 4313610, 4325480, 4331330, 4345049, 4376860, 4383362, 4330377 ధర్మవరం (14-06-23): P6Z7GOL4040020, 4230637, 4260359 ద్వారకానగర్ జీఎల్ (14-06-23): PI52GOL4203973, 4239475, 4252558, 4253766, 4261532, 4289017, 4300309, 4301084, 4321289, 4339193, 4357861, 4360797, 4360566, 4376665, 4376404, 4376750, 4376880 ఏలూరు (14-06-23): P566GOL4027620, 4044084, 4170710, 4217073, 4224211, 4251135, 4268998, 4305607, 4338691, 4360032, 4251070, 4269140, 4360172 గుడివాడ (14-06-23): P563GOL4037119, 4061447, 4144541, 4222462, 4259581, 4271034, 4297608, 4336842, 4360050, 4036294, 4037080, 4222396, 4336749, 4336772, 4360161 గూడూర్ (14-06-23): P5N7GOL4305555 గుంటూర్ (14-06-23): P443GOL4287984, 4299513, 4315329, 4390324 హెచ్‌బి కాలోని జీఎల్ (14-06-23): PI58GOL4210634, 4275037, 4343682, 4357527, 4365707 హిందూపూర్ (15-06-23): P4J6GOL4275663, 4299218, 4305495, 4323031, 4329003, 4384444, 4385492, 4382753 జంగారెడ్డిగూడెం (15-06-23): PU29GOL4078628, 4110801, 4129077, 4136662, 4171932, 4216524, 4243520, 4255183, 4262732, 4271535, 4276277, 4289250, 4329473, 4330273, 4359169, 4079049, 4216460 కాకినాడ (15-06-23): P469GOL4224717, 4300008, 4299943, 4300099, 4299892, 4299844, 4299994 కంచర పాలెం జీఎల్ (15-06-23): PI54GOL3900108, 4088619, 4211606, 4221348, 4238998, 4246546, 4244703, 4252634, 4314704, 4349125, 4373334 కాసీబుగ్గ (15-06-23): P6X9GOL4289635, 4330086, 4353137, 4391453 కావలి(15-06-23): P6L6GOL4037013, 4053945, 4070150, 4095278, 4232318, 4239950, 4246658, 4285187, 4036870, 4053779, 4239455 కొత్తపేట గుంటూర్ (16-06-23): P73FGOL4020830, 4045155, 4046883, 4153142, 4224362, 4239490, 4289075 కూర్మన్నపాలెం జీఎల్ (16-06-23): PI57GOL3849004, 3934880, 4231826, 4259709, 4288187, 4290056, 4289499, 4290334, 4290164, 4289762, 4299828, 4297149, 4299681, 4308439, 4314939, 4343692, 4348847, 4349708, 4359791, 4356728, 4374101, 4391231, 4393966, 4289945, 4290628, 4290454, 4290242, 4290118, 4359895, 4359999 కర్నూల్ (16-06-23): P482GOL3878452, 3915634, 4009470, 4006802, 4259373, 4267327, 4276731, 4307056, 4313873, 4336520, 4385131, 4390193, 4006725, 4306922, 4307113, 4307160 మదనపల్లె (16-06-23): P6Q8GOL4300740 మధురవాడ జీఎల్ (16-06-23): PI93GOL3940733, 4225264, 4229707, 4253504, 4315936, 4365210 మార్కాపూర్ (16-06-23): PW03GOL3890258, 4028101, 4185393, 4211112, 4218337, 4238065, 4252161, 4331243, 4374414, 4374190, 4210950, 4374548 మద్రిపాలెం జీఎల్ (16-06-23): PI94GOL4110570, 4238111, 4244493, 4351486, 4376021, 4238077, 4376521, 4376135, 4376261, 4376444 నంద్యాల్ (17-06-23): P4J5GOL4282137 నరసారావుపేట (17-06-23): P6W7GOL3993876, 4315320, 4321886, 4376587, 4376429, 4376511 నెల్లూర్ (17-06-23): P468GOL3871161, 3952571, 3952550, 4015750, 4192139, 4210145, 4209900, 4223998, 4231827, 4236173, 4263342, 4272245, 4270526, 4272584, 4299701, 4308887, 4313630, 4321152, 4329379, 4343647, 4352477, 4351497, 4348886, 4359262, 4357330, 4379149, 4381431, 4393829, 3949417, 3952632, 3952476, 4015682, 4262432, 4262528, 4272438, 4299552, 4299653, 4352201, 4352502, 4352361, 4352259, 4352419, 4352117, 4352315, 4379059, 4379097, 4393795 నెల్లూరు జీఎల్ (17-06-23): P19IGOL3844124, 3877685, 3913876, 3950861, 3965215, 3964256, 4052219, 4052286, 4071067, 4103284, 4105799, 4111730, 4217154, 4232365, 4239782, 4243679, 4252782, 4254569, 4251217, 4269287, 4278750, 4281645, 4288646, 4318175, 4322669, 4329504, 4338412, 4337266, 4343664, 4358294, 4379365, 4381585, 3950942, 3964348, 4052372, 4052515, 4052559, 4052447, 4232298, 4243640, 4252849, 4318293, 4329459, 4358114, 4358205, 4379104 కొత్త గాజువాక జీఎల్ (17-06-23): PI53GOL4221590, 4239781, 4284322, 4315997, 4358993, 4385714 పాత గాజువాక జీఎల్ (17-06-23): PB47GOL4202582, 4211467, 4217624, 4217555, 4225183, 4299900, 4328561, 4337188, 4358420, 4368521, 4377337, 4385888, 4385780, 4391396, 4390465, 4217701, 4217426, 4377411 ఒంగోలె (17-06-23): P564GOL4110463, 4110459, 4165421, 4214203, 4244679, 4290014, 4314557, 4315805, 4323042, 4394325, 4394197, 4394480, 4393997 పాలకొల్లు (19-06-23): P6Y1GOL4357298 పెద్దవాల్తైర్ జీఎల్ (19-06-23): PI56GOL4259905, 4356754 పెందుర్తి జీఎల్ (19-06-23): PI92GOL3836890, 3848317, 3863745, 3868021, 4045755, 4059978, 4061166, 4081692, 4082890, 4099077, 4158761, 4165207, 4177206, 4203633, 4210758, 4207155, 4214709, 4214871, 4229710, 4239207, 4236719, 4260366, 4268095, 4284603, 4283239, 4281780, 4284404, 4288266, 4297809, 4297197, 4321897, 4321329, 4337524, 4353167, 4357190, 4382055, 4386196, 4383812 పీలేరు (19-06-23): P6U9GOL3959935, 3985920, 4325200, 4325312 ప్రొద్దుటూరు (19-06-23): P6Y2GOL4052118 రైల్వే కోడూరు (19-06-23): PW04GOL3707820, 3951543, 3948650, 4238558, 4251200, 4368026, 4367920, 4368068 రాజమండ్రి (19-06-23): P467GOL3856472, 4063230, 4088613, 4154403, 4206981, 4224876, 4229942, 4253419, 4275254, 4330988, 4330182, 4385501, 4382144, 4389962, 4225118, 4225111 రాజాం (19-06-23): PU36GOL4078571, 4180310, 4236521, 4306056, 4393316 రవీంద్ర నగర్ జీఎల్ (19-06-23): PI95GOL4006971, 4246884, 4253904, 4350576, 4393298 రాయచోటి (19-06-23): P6Y3GOL3830950, 3830741, 3912759, 3980690, 4095959, 3831329, 4196228, 4209855, 4246375, 4244689, 4282403, 4288842, 4289301, 4289498, 4289534, 4305929, 4329311, 4371731, 4376053, 3980592, 4096081 శ్రీకాకుళం (20-06-23): P525GOL4207110, 4253134, 4307865, 4330855, 4365448, 4375497, 4375023, 4375295, 4375345, 4375113, 4375194, 4374946, 4375242, 4375401, 4375526 శ్రీకాళహస్తి (20-06-23): PX96GOL3914375, 4135608, 4208986, 4261241, 4275401, 4283353, 4297801, 4369756, 4261143 శృంగవరపు కోట (20-06-23): P25WGOL3958943, 4016236, 4112310, 4221915, 4252030, 4261778, 4263135, 4283652, 4289053, 4328861, 4329579, 4336722, 4261876, 4289162, 4328944, 4329618 సూళ్లూరుపేట (20-06-23): PT47GOL3836644, 3914634, 4159068, 4210114, 4252092, 4261218, 4278764, 4325198 తాడేపల్లిగూడెం (20-06-23): P6I5GOL4161778 తాడిపత్రి (20-06-23): P6F5GOL4129074, 4252719, 4283726, 4348521, 4348977, 4348782, 4348669, 4348876 తణుకు (20-06-23): P6I4GOL4208652, 4254940, 4282439, 4316548, 4349104, 4369165, 4366329, 4376652, 4374130 తెనాలి (21-06-23): P5L0GOL4359571, 4366989, 4359608, 4359498, 4367039 తిరుపతి (21-06-23): P442GOL3854993, 3935662, 3963964, 3971932, 3982702, 3982533, 3978428, 4071618, 4079471, 4121065, 4180539, 4208294, 4239466, 4391136, 3963991, 3972037 తుని (21-06-23): P6I3GOL4275408 విజయవాడ (21-06-23): P409GOL3855064, 3904629, 3935136, 3935003, 3959384, 3967349,3966781, 4020660, 4028779, 4078535, 4131568, 4131551, 4139740, 4137196, 4208639, 4237954, 4287729, 4289040, 4298192, 4316921, 4323601, 3904621, 4368342, 4393036, 3967037, 3967104, 4139716, 4139778, 4208709, 4208791, 4368298 విజయవాడ అడిషనల్ (21-06-23): PA76GOL4124781, 4130299, 4282104, 4309566, 4308516, 4309446, 4323612, 4309652, 4309360 వైజాగ్ (21-06-23): P408GOL3849360, 3980569, 4207452, 4210308, 4217322, 4215939, 4215348, 4223120, 4229642, 4237815, 4245931, 4255788, 4253440, 4253505, 4263492, 4270281, 4268970, 4276976, 4288025, 4298017, 4299378, 4297176, 4300913, 4309555, 4307519, 4314528, 4315193, 4324474, 4322354, 4332043, 4329663, 4330797, 4330003, 4332923, 4352537, 4349195, 4351605, 4368426, 4367772, 4367922, 4365723, 4367744, 4365256, 4367095, 4376856, 4373734, 4383274, 4384472, 4384369, 4386003, 4382237, 4384840, 4393463, 4394834, 4217393, 4216656, 4217193, 4288221, 4288156, 4298572, 4305969, 4332123, 4330887, 4329817, 4352785, 4352649, 4368014, 4368325, 4368196, 4368065, 4367851, 4368128, 4368268, 4382301 వైజాగ్ గోపాలపట్నం జీఎల్ (21-06-23): PB91GOL3985237, 4194688, 4217303, 4224754, 4244227, 4244846, 4260440, 4281949, 4315411, 4317800, 4331999, 4350853, 4350910, 4367126, 4369644, 4376015, 4244247 విజయనగరం (21-06-23): P470GOL3673016, 3705484, 3885548, 3924659, 3932839, 3933237, 3978936, 4099026, 4106816, 4138061, 4160326, 4173200, 4170150, 4187753, 4211879, 4208139, 4221491, 4288436, 4352875, 4357352, 3924587, 4375405, 4395080, 3933095, 4173121, 4207985, 4352982

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

29-05Pg6exHMNWJQE:Layout 1 5/30/23 1:05 AM Page 1



# ఎన్టీఆర్‌కు చంద్రబాబు, లోకేష్ వారసులు కాలేరు



కొడాలి నాని

**విజయవాడ,మే29,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షనేత చంద్రబాబు,ఆయన కుమారుడు ఎన్నటికి దివంగత ఎన్టీరామారావుకు వారసులు కాలేరని ఏపీ మాజీ మంత్రి కొడాలి వెంకటేశ్వర రావు(నాని) వ్యాఖ్యా నించారు. ఎన్టీఆర్ శత జయంతిని చంద్రబాబు కేవలం తన రాజకీయ అవసరాల కోసం వాడుకుంటున్నారన్నారు. ఏ అర్హతతో చంద్రబాబు ఈ ఉత్సవాలు చేస్తున్నారో చెప్పాలన్నారు. రామారావును అధికారం నుంచి దించి.రాజకీయంగా క్షోభ పెట్టినందుకా ? అన్నది తెల్చాలన్నారు.వైకాంగ్రెస పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కొడాలి నాని సోమవారం మీడియాతో మాట్లాడుతూ తీవ్ర పదజాలంతో చంద్రబాబు,నారా లోకేష్‌లపై ధ్వజమెత్తారు. మహానాడులో చంద్రబాబు మాటలు అబద్దాల న్నారు. ఆయన మేనిపెస్టో అమలుకాని చెత్త కాగితమన్నారు. ఇటువంటి హామీలతో కూడిన మేనిఫెస్టోల తోనే 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఏ వాగ్దానం నేరవేరా ్చరో చెప్పాలన్నారు. డ్వాక్రా గ్రూపు రుణాలు మాఫీ, రైతుల రుణమాఫీ, నిరుద్యో గులకు భృతి ఇస్తానన్నారు.అవి అమలు అయ్యాయా ? అన్నారు. చంద్రబాబు 30లక్షల మందికి పెన్షన్ ఇస్తే, జగన్ 60లక్షల మందికిపైగా పెన్షన్ ఇచ్చారన్నారు. ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు చంద్రబాబు మోసాలు గ్రహించాలన్నారు. మహానాడులో తివంగత తారక రత్న ఫోటో ఎక్కడన్నారు.లోకేష్ పాదయాత్రకు వచ్చి చనిపోతే కనీస గౌరవం ఇవ్వడా ? అని ప్రశ్నించారు.పోనీ ఎన్టీఆర్ కుమారుడు బాలకృష్ణ ఫోటో వేదిక మీద పెట్టారా? ఆయనను అమాయకుడిని చేసి చంద్రబాబు తన వెంట తిప్పించు కుంటున్నారన్నారు. ఎన్టీఆర్ చైతన్యరథ సారధి నందమూరి హరికృష్ణను ఈ సభలో గుర్తుకు తెచు ్చకున్నారా? అని ప్రశ్నించారు.ఎన్టీఆర్ వారసులను దూరంగా పెట్టి మహానాడు చేసిన ఘనుడు చంద్రబాబు అన్నారు.తాను చెప్పడం కాదుగాని,వచ్చే ఎన్నికల్లో జనమే చంద్రబాబుకు బుద్ది చెబుతారనా ్నరు.అస్సలు మహానాడు స్పందన ఎక్కడని ప్రశ్నించారు.టీడీపీ ఎప్పటికైనా ఎన్టీఆర్ కుటుంబ సభ్యులే దిక్కు అన్నారు. ఎన్టీఆర్‌కు వారసుడిగా లోకేష్‌ను, చంద్రబాబులను జనం ఆమోదించరన్నారు.వేరే పార్టీల ఎన్నికల ప్రణాళికలు కాపీ కొట్టి తన పార్టీ ప్రణాళికని చెప్పు కుంటున్నాడన్నారు.తెలుగుదేశం పార్టీ ఇక రాష్ట్రంలో విపక్షంగా కుడా ఉండదన్నారు.

# దుర్గామల్లేశ్వర స్వామి వార్ల గిరిప్రదక్షిణ



సమావేశంలో మాట్లాడుతున్న పాలక మండలి చైర్మన్, ఈవో, పాలక మండలి సభ్యులు ఆలయ అధికారులు, అనధికారులు

**ఇంద్రకీలాద్రి, మే 29, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ గంగ సమేత దుర్గా మల్లేశ్వర స్వామివారలు ప్రతి పౌర్ణమికి లోక కళ్యాణార్ధం నగర విహారానికి కొండదిగి వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిధ్యముల నడుమ ప్రచార రధములో కొలువై వైదిక సిబ్బందిచే శాస్త్రోక్తముగా పూజలు నిర్వాహణ అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు కొబ్బరికాయ కొట్టి, పూలు, పండ్లు సమర్పించి రధయాత్ర ప్రారంభమై శ్రీ కామధేను అమ్మవారి ఆలయము నుండి బయలుదేరిన గిరి ప్రదక్షిణ కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్థంబాల సెంటర్, సితార కబేళా, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూబొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి మీదుగా మల్లిఖారు ్జన మహా మండపమునకు చేరుకుంటుంది. గిరిప్రదక్షిణకు భక్తులు విరివిగా పాల్గొనవలసినదిగా ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు.

**- ఆలయ పాలక మండలి సమావేశం :** శ్రీ దుర్గామల్లేశ్వర వార్ల దేవస్థానం పాలక మండలి సోమవారం బ్రాహ్మణ వీధిలోని జమ్మిదొడ్డి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చర్చించిన పలు అంశాల్లో దాతలే దేవుళ్లనే అంశంలో వారిని గౌరవంగా ఆహ్వానించే పద్దతిలో భాగంగా కొండపైన రూ.15లక్షలతో ప్రోటోకాల్ ఆఫీస్ పక్కన డోనర్ ఆఫీసు సెల్ ఏర్పాటుకు ఆమోదం తెలియచేయడమైనది. అలాగే ఆలయానికి సంబంధించి పలు విభాగాలపై తీర్మానాలు ఆమోదించడం జరిగింది. కార్య క్రమంలోఆలయ పాలక మండలి చైర్మన్, పాలక మండలి సభ్యులు బుద్దా రాంబాబు, దేవిశెట్టి బాలకృష్ణ, చింతా సింహాచలం, నంబూరి రవి, చింకా శ్రీనివాసరావు, బచ్చు మాధవీకృష్ణ, తొట్టడి వేదకుమారి, కొలుకులూరి రామసీత, అనుమోలు ఉదయలక్ష్మి, ఆలయ ఈఈ మరియు అధికారులు పాల్గొన్నారు.



# ఒంగోలులో ముదురుతున్న ప్లెక్సీల రగడ

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** ఒంగోలులో ప్లెక్సీల వివాదం ఉద్రిక్తతకు దారి తీసింది. నగరంలో వైసీపీ ప్లెక్సీలను జనసేన కార్యకర్తలు చింపేయగా జనసేన ప్లెక్సీలను వైసీపీ కార్యకర్తలు చంచివేశారు. దీంతో ఇరు పార్టీల కార్యకర్తల మధ్య ఉద్రిక్తత దారి తీసింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఇరు పార్టీల నేతలకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులకు జనసేన జిల్లా అద్యక్షులు షేక్ రియాజ్ మధ్య వాగ్వాదం జరిగింది. జనసేన నాయకులు ఏర్పాటు చేసిన ప్లెక్సీలు రాజకీయ చర్చకు తావిచ్చాయి. వైసీపీ శ్రేణులు పేదలకి పెత్తనం దారులకి మధ్య జరిగే యుద్ధం అంటూ సీఎం జగన్ చిత్రంతో నగరంలో పలు చోట్ల ప్లెక్సీలు ఏర్పాటు చేశారు. వీటికి కౌంటర్గా జనసేన నేతలు రాక్షస పాలన అంతం.. ప్రజా పాలనకు ఆరంభం అంటూ ప్లెక్సీలు కట్టారు. ఫోటాపోటీ ప్లెక్సీలతో జిల్లాలో రోజురోజుకి రాజకీయ వేడి పెరుగుతోంది. ఒంగోలు నగరంలో కలెక్టర్ ఆఫీసు సమీపంలో, బైపాస్ కూడలిలో ఏర్పాటు చేసిన వైసీపీ జనసేన పార్టీల ప్లెక్సీల వివాదం ఉద్రిక్తతకు దారి తీసింది. వైసీపీ ఏర్పాటు చేసిన ప్లెక్సీల వివాదం ఉద్రిక్తతకు దారి తీసింది. వైసీపీ ఏర్పాటు చేసిన ప్లెక్సీలను జనసేన కార్యకర్తలు చించివేయగా జనసేన ఏర్పాటు చేసిన ప్లెక్సీలను వైసీపీ కార్యకర్తలు చించి వేశారు. దీంతో ఇరు పార్టీల కార్యకర్తల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇరు పార్టీల నేతలకు సర్తిచెప్పే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో జనసేన నాయకులకు, పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. ఈ వాగ్వాదంలో జనసేన నాయకులు పోలీసుల జులుం నశించాలంటూ నినాదాలు చేశారు.

# నాలుగేళ్లు నిండిన జగన్ జనరంజక పాలన
# ప్రజాసంక్షేమమే పరమావధిగా అయిదో సంవత్సరంలోకి: ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, మే 29, ప్రభాతవార్త** నవ్యాంధ్ర ప్రదేశ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జనరంజక పాలనకు ఈ నెల 29 నాటికి నాలుగు సంవత్సరాలు పూర్తయ్యాయని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వాన కొనసాగుతున్న సుపరిపాలన నేడు 2023 మే 30 మంగళవారం రోజున ఐదో సంవత్సరంలోకి అడుగుపెట్టిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి తెలిపారు. ఈమేరకు సోషల్ మీడియా వేదికగా సోమవారం ఈ అంశానికి సంబంధించి అనేక విషయాలు వెల్లడించారు. గడిచిన నాలుగేళ్లలో దాదాపు ఐదున్నర కోట్ల ఏపీ ప్రజలు గతంలో అంటే 1953 అక్టోబర్ 31 మధ్యన (నాటి ఆంధ్ర రాష్ట్రంలో) గాని లేదా 1956 నవంబర్ 1-2014 జూన్ 1 మధ్యన (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో) గాని కనిపించని ప్రభుత్వ జన సంక్షేమ పథకాలను, సర్వతోముఖ ప్రగతిని స్వయంగా చూశారని అన్నారు. పేద ప్రజలు, బలహీనవార్గాల అభివృద్ధికి పెద్దపీట వేసి అన్నివర్గాల ప్రజలు చేయిచేయి కలిపి ముందుకు సాగడానికి వైఎస్సార్సీపీ సర్కారు 2019 మే 30 నుంచి నిజాయితీగా చేసిన ప్రయత్నాలకు ప్రజలే ప్రత్యక్ష సాక్షులని అన్నారు. అవిభాజ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004-2009 మధ్య జననేత వైఎస్ రాజశేఖర రెడ్డి పాలనలో మాత్రమే రాష్ట్ర సర్కారు ఇలాంటి ప్రజాసంక్షేమానికి అవసరమైన పథకాలు రూపొందించి అమలు చేసింది 2014-2019 మధ్యకాలంలో తెలుగుదేశం పార్టీ నాయకత్వాన సాగిన ఐదేళ్ల పాలనతో కుదేలైన ఏపీ ప్రజీనీకాన్ని ఆదుకోవడానికి తాను ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన మరుక్షణం నుంచే జగన్ ప్రజాసేవకు అంకితమయ్యారని అన్నారు. ప్రమాణస్వీకార వేదికపైనే వృద్ధాప్యపింఛన్లను పెంచుతూ ఫైలుపై సంతకం చేశారు. ఇలా మొదలైన పరిపాలనతో ఇప్పటికి వైఎస్సార్ కాంగ్రెస్ సర్కారు తన ఎన్నికల వాగ్దాన పత్రంలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసిందని పేర్కొన్నారు. ఎన్నికల వాగ్దానాలను ఒక్కొక్కొటిగా అమలు చేశామని ఈనెల 23 సాయంత్రం ప్రియతమ ముఖ్యమంత్రి ట్విటర్ ద్వారా చేసిన ప్రకటన అక్షర సత్యం. మరోసారి తెలుగు ప్రజలకు సేవచేయడానికి ఏపీలోని మొత్తం 175 అసెంబ్లీ స్థానాల్లో 175 గెలుచుకునే దిశగా అడుగులు వేస్తున్నామన్న జగన్ మాటలు వైఎస్సార్సీపీ ఆత్మవాశ్వాసాన్ని మాత్రమేగాక క్షేత్రస్థాయిలో పాలకపక్షానికి ప్రజల అనుకూల స్థితిని ప్రతిబింబిస్తున్నాయని అన్నారు. పాలకపక్షంపై ప్రజల్లో అనుకూలతే గాని అసంతృప్తి లేనే లేదు సాధారణంగా ఏ రాష్ట్రంలోనైనా నాలుగు సంవత్సరాల పరిపాలన తర్వాత ఏ ప్రభుత్వమైనా ప్రజల్లో వ్యతిరేకతను, అసంతృప్తిని ఎదుర్కొంటుందని. అలాంటిది ఏపీలో 4 సంవత్సరాలుగా కొనసాగుతున్న రాష్ట్ర సర్కారు పాలనపై జనామోదం నిరంతరం వ్యక్తమౌతూనే ఉందని విజయసాయిరెడ్డి తెలిపారు. వైఎస్సార్సీపే అధికారంలోకి వచ్చాక జరిగిన పంచాయితీ, పురపాలక, నగరపాలక సంస్థల ఎన్నికల్లో, శాసనమండలికి జరిగిన అన్నిరకాల ఎన్నికల్లో జనం తమ పాలకపక్షానికి నీరాజనం పట్టారని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో జయాపజయాలపై కన్నా అన్ని వృత్తులు, రంగాల్లో ఉన్న ప్రజల ఆయురారోగ్యాలకే ప్రాధాన్యం ఇస్తూ అమలుచేస్తున్న పథకాలు విజయవంతంగా ముందుకు సాగుతున్నాయని చెప్పారు. సంక్షేమ పథకాలను నగదు బదిలీ ప్రక్రియ ద్వారా అమలు చేయడం వల్ల అవినీతికి, అక్రమాలకు తావు లేకుండా పోయింది.

# తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రణాళికలో కొత్తదనం లేదు: సజ్జల రామకృష్ణారెడ్డి



**విజయవాడ,మే29,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఎటువంటి కొత్తదనం లేదని ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు.2014లో ఏ హామీలనైతే చేస్తానని, ప్రజలను నమ్మించి అధికారంలో వచ్చిన చంద్రబాబు ఇప్పుడు అవే వాగ్దానాలు చేస్తున్నారన్నారు.అయిదేళ్ళ తన పదవి కాలంలో ఏ ఒక్క హామీని అమలు చేయని చంద్రబాబు ఇప్పుడు కొత్త నాయకుడి మాదిరిగా పాత కబుర్లు నూతనంగా చెబుతున్నారన్నారు.మహిళలకు,రైతులకు డ్వాక్రా రుణాల మాఫీలో విఫలమైన చంద్రబాబు తాను అధికారంలో ఉన్నప్పుడు ఆయన ఏంచేసాడో చెప్పాలన్నారు.సోమవారం మీడియాతో మాట్లాడుతూ పేదలకు ఇంగ్లీష చదువు ఉండకూడదు,ఇళ్ళు ఇవ్వకూడదు,వారు ఆర్దికంగా నిలబడకూడదనే లక్ష్యంతో చంద్రబాబు గత నాలుగేళ్ళగా అనేక సంక్షేమ పథకాలకు న్యాయస్థానాల పరంగా ఎంత ఇబ్బంది కలిగించారో ప్రజలకు తెలుసునన్నారు.పేదలను ధనవంతులను చేస్తానంటూ బురిడి కబుర్లు చెబుతున్నాడనా ్నరు.అమరావతిలో పేదలుంటే సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని వాదించిన చంద్రబాబు ఓట్లు కోసం ఇప్పుడు మాటలు మారుస్తున్నాడన్నారు.ఓట్ల బిచ్చగాడిలా పేదల గురించి మాట్లాడుతున్నారన్నారు.ఆయన మొదటి సారి మేకప్ వేసుకున్న నటుడి మాదిరిగా ఉన్నాడన్నారు.చంద్రబాబు మహానాడు ప్రసంగానికి,మేనిఫెస్టో ప్రకటిస్తు ్నంటే కనీస స్పందన రాలేదన్నారు.ఆయన పార్టీ కార్యకర్తలే ఆయనను నమ్మడం లేదన్నారు.చంద్రబాబు మానిప్యులేటర్ అన్నారు.తమ ప్రభుత్వం అన్ని వాగ్దానాలను నేరవేర్చిందన్నారు.ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు.సీపీఎస్,ఓపీఎస్‌కు మధ్యే మార్గ ం ఆలోచన చేస్తున్నామన్నారు. వారికి నచ ్చవిధంగా పెన్షన్ సమస్యను పరిష్కరిస్తామన్నారు. 2024లోను,2029లో ప్రజలు వాగ్దానాలు అమలు సంక్షేమం పట్ల అత్యంత గౌరవభావం ఉన్న సీఎం జగన్‌నే మళ్ళీ,మళ్ళీ గెలిపిస్తారన్నారు.తమ ప్రభుత్వం ఇప్పటికే యువతకు,మహిళలు, విద్యార్దినిలకు,అణాగారిన వర్గా ల అభ్యుదయం కోసం అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు.ప్రతి పథకాన్ని అత యంత పారదర్శకంగా అవినీతికి తావులేకుండా అమలు చేసో ్తందన్నారు.

# టిడిపి ఎన్నికల మేనిఫెస్టోను చించి చెత్తబుట్టలో వేసిన మంత్రి జోగిరమేష్




**విజయవాడ,మే29ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ మహానాడులో చంద్రబాబు విడుదల చేసిన ఎన్నికల మేనిఫెసో ్టను ఏపీ గృహనిర్మాణశాఖా మంత్రి చించి చెత్తబుట్టలో వేసారు.సోమవారం వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో టీడీపీ ఎన్నికల ప్రణాళికపై జోగి రమేష్ మాట్లాడుతూ తీవ్ర స్దాయిలో చంద్రబాబుపై మండిపడ్డారు. మేనిపెస్టో మాయం చేసిన ఘనుడు చంద్రబాబు అన్నారు.ఆయన చరిత్రే నకిలీదన్నారు.ఆల్ కాఫీ బాబు,నకిలీ బాబుకు 2024లోను ఎన్నికల్లో పరాభవం తప్పదన్నారు.పొత్తులు లేకుండా ఎన్నికలు వెళ ్ళలేని పిరికితనం చంద్రబాబులో ఉందన్నారు.డర్టీబాబు,టిష్యూ మేనిఫోసోంటంట అంటూ ఆవేశపడ్డారు.ఆ ఉద్వేగంలోనే ఆయన టీడీపీ మేనిఫెస్టో ముక్కలు,ముక క్కలు చించేసి డెస్ట్‌బిన్ వేసారు.టీడీపీ 2014 ఎన్నికల వాగ్దానాలు చేసి గాలికోదేలాసాడు,వాటిలో 10 వాగ్దానాలను నేరవేర్చలేదన్నారు.14 ఏళ్ళు అధికారంలో ఉండి చంద్రబాబు చేయలేని అభివృద్దిని కేవలం నాలుగేళ్ళలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చేసి చూపించారు. వచ్చే ఎన్నికల్లోను సింగిల్‌గానే పోటీ చేస్తాం,పొత్తులు లేకుండా చంద్రబాబు ఎన్నికలకు వెళ్ళగలరా అని ప్రశ్నించారు.పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తుంటే,ఇళ్ళ స్దలాలు ఇస్తుంటే,నిరుద్యోగులకు ఉద్యోగాలిస్తే ,వాలంటరీ వ్యవస్ద ఏర్పాటు చేస్తే తట్టుకోలేని చంద్రబాబు. కోర్టు ద్వారా వాటిని అడ్డుకోవాలని ప్రయత్పించి భంగపడిన చంద్రబాబు.ఇప్పుడు పేదరిక ం గురించి మాట్లాడటం చోద్యంగా ఉందన్నారు.పేదరికం నిర్మూలించే దమ్ము, ధైర్యం జగన్‌కు ఉందన్నారు.పేదలకు మనిషి జగన్ అన్నారు.చంద్రబాబు అబద్దాలు,పేదలను,బీసీలను మోసం చేసే పనులు మానుకొకుంటే ఆయన కరకట్ట మీద ఇంటి వెళ్ళి నిలదీస్తానన్నారు.

# మార్గదర్శి ఆస్తులు రూ.792కోట్లు అటాచ్ చేసిన ఎపి సిఐడి

**విజయవాడ, మే29, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఐడీ మార ్గదర్శి సంస్దపై దూకుడు పెంచింది.ఈ సంస్దకు చెందిన రూ.793 కోట్లు విలువైన ఆస్తులరు అటాస్ చేస్తున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో ఏపీ సీఐడీ వెల్లడించింది.భారీగా నగదు, బ్యాంకు ఖాతాల్లో నిధులు, మ్యూచువల్‌ఫండ్‌లో డిపాజిట్లును అటాచ్ చేసింది.మార్గదర్శిలో నిధుల మళ్ళింపు, చట్ట వ్యతిరేకత స్కీమ్‌ల నిర్వహణ, చందా దారుల నిధలు చెలి ్లంచకపోవడబ వంటి అక్రమాలను గుర్తించినట్లు సీఐడీ ప్రకటించిది. మార్గదర్శిల చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్. ఫోర్‌మెన్.అడిటర్లు కుట్రతో నేరానికి పాల్పడినట్లు పేర్కొంది. మార్గదర్శి చిట్స్ ద్వార సేకరించిన డబ్బును హైదారాబాద్ కార్పోరేట్ ఆఫీస్ ద్వారా మ్యూచ్యువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టినట్లు వెల్లడించింది.

# రాష్ట్రంలో ఆదాయంలేని రైల్వే స్టేషన్ల మూసివేత

**గుంతకల్లు రైల్వే, మే 29 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని దక్షణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ పరిధిలోని పలు రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల సంఖ్య తగినంతగా లేక పోవడంతోపాటు ఆదాయం లేనందున ఆయా రైల్వే స్టేషన్లను మూసివేస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విజయవాడ-గూడూరు సెక్షన్‌లో కొలనుకొండ, విజయవాడ-దువ్వాడ రైల్వే స్టేషన్‌లో, విరవల్లి, ఉంగుటూరు, బ్రహ్మగూడెం, బాలభద్రాపురం, తిమ్మాపురం, అలాగే విజయవాడ-నర్సాపూర్ సెక్షన్‌లో చింతపర్రు రైల్వేస్టేషన్లను మూసివేస్తున్నా మన్నారు.

# జగనన్నతో చెబుదాంలో సమస్యలను సత్వరం పరిష్కరించాలి!
## ప్రతి సమస్య సొంత సమస్యగా చూడాలి ఎంపిడిఒలు, తహాశీల్దార్ల టెలికాన్ఫరెన్సులో ఆర్‌డిఒ




**శ్రీకాళహస్తి,మే 29 ప్రభాతవార్త** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నతో చెబుదాంలో ప్రజలు విన్నవించే సమస్య పరిష్కారంలో అధికారులు చొరవ చూపాలని,మళ్ళీ మళ్ళీ చెప్పించుకోకూడదని శ్రీకాళ హస్తి ఆర్‌డిఓ కె.యస్, రామారావు అన్నారు. సోమ వారం ఆయన శ్రీకాళ హస్తి ఆర్‌డిఓ పరిధిలోని తహ శీల్దార్లు, ఎంపిడిఓలతో టెలి కాన్ఫ రెన్సును నిర్వ హించారు. ఈ సందర్భంగా తమ సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారి చేసారు. ప్రతి పంచాయతీ,సచివాలయ పరిధిలోని ఉద్యోగులు ప్రజలు అందించే సమస్యలపై సత్వర పరిష్కారానికి చొరవ చూపాల న్నారు.శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్‌లోని ఎంపిడిఓల పనితీరు శ్రీకాళహస్తి మున్సిపల్ పనితీరు ఆశాజనకంగా లేదని ఆర్‌డిఓ రామారావు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా తొట్టంబేడు మండల ఎంపిడిఓ మాటలు కాకుండా చేతల్లో పరిష్కారాలు చూపాలన్నారు. మళ్ళీ మళ్ళీ తమ వద్ద చెప్పించుకోకూడదన్నారు. అలాగే రేణిగుంట తహాశీల్దార్ తమ మండల పరిధిలో ఉన్నత స్థాయి టీం పరిశీలనకు వచ్చినపుడు తమకు సమాచారం అందించాలని ఆర్‌డిఓను కోరారు. దానికి స్పందించిన ఆర్‌డిఓ మాట్లాడుతూ సమస్యలను ప్రజలు విన్నవించినపుడు క్షేత్రస్థాయిలో పరిష్కరిస్తే తాము ఉన్నత స్థాయి కమిటిని ఎందుకు వంవుతామని ప్రశ్నించారు. అయితే కమిటి వచ్చినవ్పడు రాబోవు రోజుల్లో ఆయా మండల తహాశీల్దార్లకు, ఎంపిడిఓలకు సమాచారం అందిస్తామని వివరించారు. ప్రతి సచివాలయ పరిధిలోనూ ప్రజలు విన్నవించే సమస్యపై పరిశీలన, పరిష్కారం ఉండాలన్నారు. ప్రజల ప్రభుత్వంలో ప్రజా సమస్యలు పరిష్కారానికే ముఖ్యమంత్రి విన్నూత్నంగా 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాల్ని రూపొందించారన్నారు .ఇందులో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు ప్రజలు వివరించినపుడు మీ పరిధిలో పరిష్కారం కానపుడు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతాల్లో భూ సమస్యలు అత్యధికంగా ఉన్నా యని వాటి పరి ష్కా రానికి అవ సర మైతే సర్వే య ర్లను పంపు తామన్నారు. ప్రతి మండలంలో భూసమస్యల పరిష్కారానికి సర్వేయర్లు చొరవ చూపాలన్నారు.శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ముఖ్యంగా హౌసింగ్ సమస్య చోటు చేసుకుందన్నారు. తొట్టంబేడు,శ్రీకాళహస్తి మున్సిపాలిటిల్లో హౌసింగ్ అమలు నత్తనడక నడుస్తుందని ఆర్‌డిఓ టెలికాన్ఫరెన్సులో అసంతృప్తి వ్యక్తం చేసారు. గృహనిర్మాణానికి చిన్న చిన్న సమస్యలు సిమెంటు, ఇసుక, కమ్మిలాంటి సమస్యలున్నా యని వాటిని పరిష్కరించుటకు స్థానిక అధికారులు కృషి చేయాలని ఆర్‌డిఓ సూచించారు.మళ్ళీ మళ్ళీ తన వద్ద చెప్పించుకునే పరిస్థితి కల్పించవద్దన్నారు. 'జగనన్నకు చెబుదాం'కార్యక్రమాల్లో వచ్చిన అర్జిలు పరిష్కరించబడకపోతే ఆయా ప్రాంతాల్లో సిబ్బంది ఇబ్బంది పడతారని సునిశితంగా హెచ్చరించారు.ఇక ఆయా మండలాల్లో జర్నలిస్టుల సమస్యల్లో ముఖ్యమైనది 'ఇంటినివేశన స్థలాలు' కాబట్టి ఆయా మండలాల్లో అర్హులైన జర్నలిస్టులను గుర్తించి వారికి ఇంటి నివేశన స్థల పట్టాలతో పాటు గృహనిర్మాణాల్లో కూడా పొందుపరచాలని మండల రెవెన్యూ అదికారులకు ఆదేశించారు.

# కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో టీచింగ్ ఉద్యోగాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరణ

**విజయవాడ,మే29, ప్రభాతవార్తప్రతినిధి:** పాఠశాల విద్యాశాఖ పరిధిలోని సమగ్రశిక్షా సొసైటీ నిర్వహించే రాష్ట్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్‌ను ప్రభుత్వం జారీ చేసింది. కాంట్రాక్ట్ ప్రాతిపదికన మొత్తం 1358 మంది టీచింగ్ సిబ్బందిని ఈ నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాల్లోకి తీసుకుంటుంది.ఆ మేరకు జారీ చేసిన ఉత్తర్వులను అనుసరించి ఈ నెల 30 నుంచి జూన్ 4వ తేది ఇంచుమించు అర్ధరాత్రి 11.59 గంటల వరకు దరఖాస్తులు తీసుకుంటారు.కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో 92 ప్రిన్సిపాల్ పోస్టులు, 846 పోస్టు గ్రాడ్యుయేట్ టీచరు పోస్టులు 374 సీఆర్టీ పోస్టు 46 పీఈటీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.ఆయా ఉద్యోగాలను అనుసరించి డిగ్రీ,పీజీ,బీఈడీ,బీపీఈడీ కనీస ఉత్తీర్ణను అభ్యర్దులు కలిగి ఉండాలి.18 నుంచి 42 ఏళ్ళ వరకు వయోపరిమితి ఉంటుంది.ఎస్సీ,ఎస్టీ,బీసీలకు అయిదేళ్ళు, మాజీ సైనిక ఉద్యోగులకు మూడేళ్ళు, దివ్యాంగులకు 10 ఏళ్ళు చొప్పున వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.ప్రిన్సిపాల్స్‌కు రూ.34,139లు, సీఆర్టీలకు రూ.26,759లు,పీజీటీలకు రూ.26,759,పీఈటీలకు రూ.26,759 చొప్పున నెల వారి గౌరవ వేతనాన్ని అందిస్తారు.దరఖాస్తు రుసుము రూ.100 చెల్లించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో మాత్రమే ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

# కావలి పంచాయతీరాజ్ కార్యాలయంపై ఎసిబి దాడులు
## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ జూనియర్ అసిస్టెంట్

**కావలి(నెల్లూరు), మే 29 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి పట్టణంలోని పంచాయతీరాజ్ ఇఇ కార్యాలయంపై ఏసిబి అధికారులు సోమవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. 27 వేల రూపాయలు లంచం తీసుకుంటూ జూనియర్ అసిస్టెంట్ సి.హెచ్.మనోజ్‌కుమార్ ఏసిబి అధికారులకు పట్టుబడ్డాడు. కావలిలో ఏసిబి దాడులు అన్న వార్త దావాలనంలా వ్యాపించడంతో ఒక్కసారిగా అవినీతి అధికారులు ఉలిక్కిపడ్డారు.కొన్ని కార్యాలయాలలో పనిచేస్తున్న పలువురు అధికారులు పరారయ్యారన్న ప్రచారం జోరుగా సాగింది. కావలి పంచాయతీరాజ్ ఇఇ కార్యాలయంపై జరిగిన ఆకస్మిక దాడుల వివరాల్ని ఏసిబి డిఎస్పీ జి.ఆర్.ఆర్.మోహన్ తెలిపారు. నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గం గుడ్లూరు మండలంకు చెందిన కాంట్రాక్టర్ మాధవరెడ్డి ఫిర్యాదు మేరకు ఏసిబి అధికారులు వలపన్ని లంచం తీసుకుంటుండగా కావలి పంచాయతీరాజ్ ఇఇ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ సి.హెచ్.మనోజ్ పట్టు బడ్డాడు. గుడ్లూరు మండలంలో 40 లక్షలతో గ్రామ సచివాలయం, 21 లక్ష 40 వేల వ్యయంతో రైతు భరోసా కేంద్రం, 17 లక్షల పైచిలుకు వ్యయంతో వైఎస్ ఆర్ విలేజి క్లినిక్ నిర్మాణాలు కాంట్రాక్టర్ పూర్తి చేశాడు. బిల్లుల కోసం కాంట్రాక్టర్ మాధవరెడ్డి కార్యాలయ అధికారుల చుట్టు తిరుగుతున్నాడు. నెల్లూరుకు చెందిన సి.హెచ్.మనోజ్‌కుమార్ పది నెలల క్రితమే ఇక్కడ జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగంలో చేరాడు. చేసిన పనులకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వడంలో పై అధికారులు ముడుపులు ఇస్తేనే చెల్లింపులు చేయమన్నారో తెలియదు కానీ 27 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఈ ఉద్యోగి మనోజ్‌కుమార్ రెడ్‌హ్యాండెడ్‌గా ఏసిబి



అధికారులకు పట్టుబడ్డాడు. దీంతో ఈ కార్యాలయంలోని ఉద్యోగులు ఒక్కసారిగా భీతిల్లిపోయారు. ఈ దాడుల్లో ఏసిబి డిఎస్పీ జి.ఆర్.ఆర్.మోహన్‌తో పాటు సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు రమేష్‌బాబు, కిరణ్, వేణు, జి.ఎల్.శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు. ఏసిబి అధికారులు అక్కడికక్కడే విచారణ చేపట్టారు.ఈ లంచం ఎవరు తీసుకోమంటే తీసుకున్నావు అన్న వివరాల్ని సేకరించడంలో నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా ఏసిబి అధికారులను విలేకర్లు మాట్లాడారు. కావలి పట్టణంలోని పలు కార్యాలయాలలో పనిచేస్తున్న అధికారులు యథేచ్ఛగా లంచాలు తీసుకుంటుంటే కనపడలేదా, పట్టిస్తేనే పట్టుకుంటారా అన్న ప్రశ్నలకు ఏసిబి అధికారులు సమాధానం దాట వేశారు.

# ప్రజాస్వామ్యాన్ని,లౌకిక వ్యవస్థను తుంగలో తొక్కిన మోడీ!
## వివేకా హత్య కేసులో జగన్ పాత్ర తేలిపోయింది - సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥కె.నారాయణ




**తిరుపతి ప్రెస్‌క్లబ్,మే 29 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యాన్ని,లౌకిక వ్యవస్థను మోడీ తుంగలో తొక్కారనడానికి నిదర్శనమే నిన్నటి రోజున పార్లమెంట్ భవన ప్రారంభోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఆహ్వానించకపోవడమని సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥కె.నారాయణ మండిపడ్డారు.సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశ ప్రథమ పౌరురాలు అయిన రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడం సిగ్గుచేటన్నారు.బిజెపి నేతలు మూఢ విశ్వాసాలను ప్రగాఢంగా నమ్ముతారు కాబట్టే రాష్ట్రపతి ముర్ముకు ఐదవతనం లేని కారణంగా ఆహ్వానించి ఉండరని అనుమానం వ్యక్తంచేశారు.పార్లమెంట్ సభ్యులందరూ కలిసి ఎన్నుకున్న దేశ అధ్యక్షురాలిని పిలవకపోవడం దారుణమని,దీనిపై దేశ ప్రజలకు మోడీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఆదేశిక సూత్రాలను,రాజ్యాంగాన్ని ఉల్లఘిస్తున్న మోడీకి కర్ణాటక తరహాలో బుద్ధి చెప్పే రోజులు త్వరలో ఉన్నాయన్నారు.ఆదివాసీ మహిళ అయిన ఒక రాష్ట్రపతిని మోడీ అవమానించారని,దీనిని 22 రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండించాయని అన్నారు.సిబిఐ,న్యాయస్థానాల పరువు దిగజార్చే విధంగా మోడీ పదవులు అంటగడుతున్నారని,దీనికి ఉదాహరణ బిజెపికి అనుకూలంగా ఉన్న కర్ణాటక డిజిపికి సిబిఐ డైరెక్టర్ పదవి ఇవ్వడమేనని దుయ్యబట్టారు.దేశంలోని బిజెపి శక్తులను ఏకంచేసి మోడీని గద్దె దింపడమే అక్ష్యంగా ప్రణాళిక రూపొందిస్తామని,జూలైలో జరిగే జాతీయ కౌన్సిల్ సమావేశంలో కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి సిగ్గు విడిచి మోడీ కాళ్ల ముందు మోకరిల్లుతున్నాడని ఛీత్కరించారు.తనపై ఉన్న సిబిఐ కేసులు,కోర్టు గొడవల పరిష్కారం కోసమే జగన్ ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నారని అన్నారు.వివేకానందరెడ్డి హత్య కేసు విషయంలో ఆయన మరణ వార్త బాహ్య ప్రపంచానికి తెలియక ముందే జగన్‌మోహన్‌రెడ్డికి తెలుసని సిబిఐ కోర్టుకు నివేదిక సమర్పించిందని, దీంతో జగన్ పాత్ర తేలిపోయిందని పేర్కొన్నారు.తక్షణం జగన్‌రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా,తన సిఎం పదవికి రాజీనామా చేసి సిబిఐ విఆచరణకు సిద్ధపడాలని డిమాండ్ చేశారు.

## జీడిపిక్కల బస్తాలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి



పలాస, మే 29, ప్రభాతవార్త

80 కేజీల జీడి పిక్కల బస్తాకు రూ.16వేలు నిర్ణయించి రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వ మే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ పలాస మండలం మాకన్న పల్లి గ్రామ సచివాలయం వద్ద జీడి రైతుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ జీడిని పంటగా గుర్తించి పంటల జాబితాలో చేర్చి మద్దతు ధర ప్రకటించి జీడి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్దానానికి జీడి పంటే ప్రధాన జీవనాధార పంట అయినందున పలాస కేంద్రంగా జీడి కార్పోరేషన్ ఏర్పాటు చేసి జీడి అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ కింద రుణాలు మంజూరు చేయాలని, ప్రాంతీయ జీడి పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేసి నాణ్యమైన మొక్కలు, ఎరువులు, పురుగు మందులు ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీడి రైతుల సంఘం కన్వీనర్ తెప్పల అజయ్‌కుమార్‌తో పాటు మాకన్నపల్లి సర్పంచ్ సైని దేశయ్య, ఉపసర్పంచ్ రాపాక పురుషోత్తం, ఎంపీటీసీ కోరాడ ధనరాజు, నీలావతి, సర్పంచ్ ప్రతినిధి సొర్ర తిరుపతిరావు, ప్రజాసంఘాల నాయకులు గొరకల బాలకృష్ణ, జుత్తు వీరాస్వామి, కుత్తుం హేమావతి, కుత్తుం ఢిల్లీరావు, జీడి రైతులు పుచ్చ వీరాస్వామి, కుత్తుం వినోద్, పుచ్చ భాస్కరరావు, గేదెల సీత నీలకంఠం, రాపాక మునలయ్య, కె.జానకమ్మ, రాపాక వెంకటరావు, టి.మోహిని, ఎం.వెంకటమ్మ, ఇందిరమ్మ, శ్యామల తదితరులతో పాటు జీడి రైతులు పాల్గొన్నారు. సీఐటియు జిల్లా కార్యదర్శి ఎస్.గణపతి పాల్గొని జీడి రైతుల పోరాటానికి మద్దతు ప్రకటించారు.

## విస్తృతంగా త్రైత సిద్ధాంత హిందూ ధర్మ ప్రచారం



నరసన్నపేట, మే 29, ప్రభాతవార్త

నరసన్నపేట మండలంలోని మాకివలస, కిల్లాం గ్రామాల్లో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞానవేదికకి చెందిన తల సముద్రం కమిటీ ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం, సాంద్ర సింధు వేదం వివరణ తెల్పడం జరిగింది. సాంద్ర సింధు వేదం సారంశ దాత ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాలను ప్రచారం చేశారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అను మూడు ఆత్మల వివరం తెలుసుకొనుట వలన మధ్యాత్మ ఆరాధనతో ధర్మఉల స్థాపన జరుగుతుంది. అదే త్రైత సిద్ధాంతం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞానవేదిక తలసముద్రం కమిటీ అధ్యక్షులు, సభ్యులు శ్రీనివాస్, ధన్వంతరి, రమేష్, సింహాచలం, కృష్ణ, నాగరాజు, భవాని, సునీత, తిరుమలమ్మ, రాణి, తేజమ్మ, తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి



టెక్కలి, మే 29, ప్రభాతవార్త

జిల్లాలో టెక్కలి, నందిగాం, పలాస మండల కేంద్రాల్లో అంబేద్కర్ భవనాల నిర్మాణాలకు సంబంధించిన స్థలం ఉందని, భవనాల నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వపరంగా నిధులు మంజూరు చేయించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జునకు బహుజన్ సమాజ్ పార్టీ శ్రీకాకుళం జిల్లాశాఖ అధ్యక్షులు బోకర నారాయణరావు మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. దీనికి సంబంధించి విశాఖపట్నంలో మంత్రి నాగార్జునకు నారాయణరావు స్వయంగా కలిసి దళిత బహుజనులకు సంబంధించిన సమస్యలతో కూడిన మెమోరాండమును సమర్పించడం జరిగింది. శ్రీకాకుళం జిల్లాలో చాలా చోట్ల సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలు శిధిలావస్థకు చేరుకున్నా యని, వసతి గృహాల్లో స్నాల గదులు, మరుగుదొడ్లు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటినిర్మాణాలకు ప్రభుత్వపరంగా నిధులు మంజూరు చేసి ఆగిపోవాలని మంత్రికి సూచించడం జరిగింది. జిల్లాలో గల గురుకుల ఆశ్రమ పాఠశాలల్లో బోధన బోధనేతర సిబ్బంది కొరత అధికంగా ఉందని అలాగే సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో తగినంత సిబ్బంది లేక ఇబ్బందులు పడుతున్నారని సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో తగినంత సిబ్బందిని వెంటనే నియమించాలని కోరారు.

## గులుమూరులో ఉపాధి పనులపై ఫిర్యాదు చేసిన ఎంపీటీసీ



హిరమండలం, మే 29, ప్రభాతవార్త

మండలంలోని గులుమూరు పంచాయతీలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఎన్ఆర్ఈజీఎస్ పనుల్లో అవినీతి జరిగిందని సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బెవర గంగాధర్‌తో పాటు వైస్ ఎంపీపీ ప్రతినిధి వంగవళ్ల చిన్నారావు, ఉపసర్పంచ్ కె.పాల్గుణరావు, వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షులు వారణాశి సింహాచలం లు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ బెవర గంగాధర్ మాట్లాడుతూ వలసదారులకు ఉపాధి కూలీ మస్టర్‌లు వేస్తున్నారని పనికి వెళ్లిన వాళ్లకు కూలి తగ్గించి పనికి రాని వారికి మస్టర్లు ఫీల్డ్ అసిస్టెంట్‌లు వేస్తున్నారని ఈ విషయం ఇటీవల సామాజిక తనిఖీలో సిఆర్‌పిలు తెలిపారని, ఆరు రోజులు పని చేస్తే 4రోజులకే వేతనం చెల్లిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నామన్నారు. ఆడిట్ జరిగినప్పుడు ఎంపీటీసీ సభ్యులకు మర్యాదపూర్వకంగా పిలవాలి కదా అని తెలిపారు. ఈసందర్భంగా ఎంపీడీఓ బి.శైలజ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పెట్టండి సమాచారం ఇస్తాం అందులో మీరు అవకతవకలు పేర్లు గుర్తించి మాకు ఫిర్యాదు చేయండి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి ఎస్.వెంకటేశ్వరరావు, ఎపిఓ ఎ.శ్రీనివాసరావు, మండలస్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.

## తోటపాలెం తాగునీటి బోరు ఏర్పాటు

### సూర శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు



శ్రీకాకుళం, మే 29, ప్రభాతవార్త

శ్రీకాకుళంలోని తోటపాలెంలో ప్రజల మంచినీటి ఇబ్బందులను తీర్చేందుకు ప్రముఖ వ్యాపారవేత్త డాక్టర్ సూర శ్రీనివాసరావు మంచినీటి బోరు తవ్వించి, మంచినీటి కొళాయిలను వేయించారు. కల్లేపల్లివీధిలో ప్రజలు, స్థానిక సచివాలయానికి మంచినీటి అవకాశం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారు తన దృష్టికి తెచ్చారని సూర శ్రీనివాసరావు చెప్పారు. స్థానిక ప్రజల కోరిక మేరకు బోరు వేయించామని తెలిపారు. వేసవిలో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న వెంటనే సూర శ్రీనివాసరావు అక్కడికి వెళ్లి అక్కడ స్థానికులతో మాట్లాడి బోరు వేయించారు. దీంతో కల్లేపల్లి ప్రజలు, సచివాలయ సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు.

## మరో 30ఏళ్లు ముఖ్యమంత్రి పీఠం జగన్మోహన్‌రెడ్డిదే

### ఏపీ శాసన సభాపతి తమ్మినేని సీతారం

ఆముదాలవలస, మే 29, ప్రభాతవార్త



ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తున్న సిఎం జగన్ నిజమైన లీడర్ అని, గడప వద్దకే మంచి పాలన తీసుకు వచ్చిన ఆయన దేశంలోనే అత్యుత్తమ సిఎంగా చరిత్ర సృష్టించారని స్థానిక శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చి నేటితో నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా దివంగత సిఎం డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేశారు. బైక్‌ర్యాలీ అనంతరం స్పీకర్ తమ్మినేని మీడియాతో మాట్లాడారు. మేనిఫెస్టోను దైవంగా భావించి అందులో హామీలను ఇప్పటికే 98.7 శాతం అమలు చేసి హామీ ఇవ్వని ఎన్నో అంశాలను సైతం పరిష్కరించారని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధికి చిరునామాగా ఏపీ నిలిచిందని అన్నారు. పెన్షన్ల పెంపు మొదలుకుని లక్షలాది ఉద్యోగాల కల్పన, రైతు భరోసా, అమ్మఒడి, వసతి దీవెన, విద్యా దీవెన, నాడునేడు, విప్లవాత్మక మార్పులతో ఆరోగ్యశ్రీ, వైఎస్సార్ వాహనమిత్ర, చేయూత, మత్స్యకార భరోసా, కాపునేస్తం లాంటి ఎన్నో కార్యక్రమాలు లక్షలాది కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. కులం, పార్టీ, ప్రాంతం చూడకుండా నవరత్నాలు పేరుతో పేదలందరికీ ఇండ్లు అందజేసి దేశ వ్యాప్తంగా సీఎం మన్ననలు పొందారని చెప్పారు. సమస్యలు సత్వర పరిష్కారమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాలు గ్రామ స్వరాజ్యానికి నాంది పలికాయన్నారు. సార్వత్రిక ఎన్నికల తర్వాత జరిగిన అన్ని ఎన్నికల్లోనూ వైసీపీ అఖండ విజయం సాధించడం ప్రభుత్వం పట్ల ప్రజలకున్న గట్టి నమ్మకాన్ని తెలియజేసినట్లు అయ్యిందన్నారు. పాదయాత్ర సందర్భంగా ప్రత్యేకించి ఉత్తరాంధ్ర కష్టాలను చూసిన జగన్ మాట ఇచ్చిన విధంగానే అభివృద్ధికి కట్టుబడ్డారని చెప్పారు. నవరత్నాలు, పేదలందరికీ ఇల్లు, డాక్టర్ వైఎస్సార్ జగనన్న భూమి హక్కు భూరక్ష పథకం (రీసర్వే) వంటి నిర్ణయాలు చారిత్రాత్మకమైన అంశాలుగా స్పీకర్ తమ్మినేని అభివర్ణించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని సీతారాం పేర్కొన్నారు. అర్హులైన వారికి నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారన్నారు. నిరుపేదల గౌరవాన్ని పెంచేలా జగన్ ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఆలోచన, ఆశయానికి ప్రతిరూపంగా ఉన్న గడపగడపకు మన ప్రభుత్వ లక్ష్యం ఉద్దేశ్యం గొప్పదన్నారు. నాడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్రలో ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా చూశామన్నారు. నేను విన్నాను. నేను ఉన్నాను అంటూ ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామంటూ భరోసా ఇచ్చి దమ్మున్న నేతగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల, మున్సిపాలిటీకి సంబంధించిన ఎంపీపీలు, జెడ్పీటీసీలు,మండల పార్టీ అధ్యక్షులు, పిఎసిఎస్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీని వెంటనే తొలగించాలి

ఆముదాలవలస, మే 29, ప్రభాతవార్త



నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల మనోభావాలు దెబ్బతీసేలా వైసీపీ నాయకులు పెట్టిన ఫ్లెక్సీ తక్షణమే తొలగించాలని ఆమదాలవలస నియోజకవర్గం ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు డిమాండ్ చేస్తూ ఎస్‌పి కార్యాలయానికి, మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఫ్లెక్సీ తక్షణమే తొలగించాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. ఈ ప్రక్రియలో పోలీసులకు, జనసేన నాయకులకు మధ్య తోపులాట జరగడంతో నాయకులను, కార్యకర్తలను దౌర్జన్యంగా పోలీస్‌స్టేషన్‌కు లాక్కుంటూ తీసుకెళ్లడం జరిగింది. ఎంపీటీసీ విక్రమ్ అంపిలి, సరుబుజ్జిలి మండల అధ్యక్షుడు పైడి మురళీమోహన్, మజ్జి రాంబాబు, సేపెన రమేష్, సిర్లపు గణేష్, పైడి ధనుంజయ, తోట అప్పలరాజు, కరుణాసాగర్, చిన్ని, రాము, యశ్వంత్, రామకృష్ణ, చిట్టిబాబు, రాధాకృష్ణ, కిరణ్, మన్మథ, శివాజీ తదితరులు పాల్గొన్నారు.



## అంబుగాం శివాలయంలో ప్రత్యేక పూజలు

మందస, మే 29, ప్రభాతవార్త

మండలంలో ప్రసిద్ధి చెందిన అంబుగాం శివాలయంలో ప్రధాన అర్చ కులు బూరగాపు కేశవరావు ఆధ్వర్యంలో శివపార్వతులకు ప్రత్యేక పూజలు జరిపారు. చట్టుప్రక్కల గ్రామాల భక్తులు పెద్దఎత్తున పాల్గొ న్నారు. పంపుదాం గ్రామపెద్దలు, యువకులు, భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

## ముఖ్యమంత్రి జననేత జగనన్న సంతకానికి పూర్తయిన నాలుగేళ్లు : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు, మే 29, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి జననేత జగనన్న సంతకానికి నాలుగేళ్లు పూర్తయ్యాయని పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం మండలంలోని నేరడి గ్రామంలో కొండపై ఉన్న శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకుని జననేత జగనన్న ఆయురారోగ్యాలతో సంతోషంగా కలకాలం వర్ధిల్లి రాష్ట్ర ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలతో సుపరిపాలన అందించాలని ఆమె ఆకాంక్షించారు. అలాగే వినూత్న రాష్ట్రాభివృద్ధికి పాటు పడేలా ఆయనకు బలాన్ని చేకూర్చాలని, దుష్టశక్తుల దిష్టి ఆయనపై పడకూడదని భగవంతున్ని కోరుకున్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ గత 4 సంవత్సరాలలో వైకాపా ప్రభుత్వం సాధించిన అత్యున్నత విజయాలను ఈ సందర్భంగా ఆమె చాటి చెప్పారు. గత నాలుగు సంవత్సరాల జననేత సుపరిపాలనలో పాతపట్నం నియోజకవర్గ పరిధిలో డీబీటీ మరియు నాన్ డీబీటీ విధానంలో సంక్షేమ పథకాల ద్వారా సుమారు 1300 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయన్న సంగతిని మీడియా ద్వారా ప్రజలకు వివరించారు. అనగా సుమారు 2500 కోట్ల రూపాయలతో నియోజకవర్గ అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఈ సందర్భంగా తెలిపారు. గతంలో నియోజకవర్గంలో ఎన్నడూ లేని అభివృద్ధి వైకాపా హయాంలో నా ఆధ్వర్యంలో జరగడం పట్ల ఆమె సంతోషాన్ని వ్యక్త పరిచారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి వెంట సారిపల్లి ప్రసాదరావు,కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, బూర్లె శ్రీనివాసరావు, గండివలస ఆనందరావు, సారిపల్లి భారతి, వనుము లక్ష్మీనారాయణ, కామక త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.

## పేదవారంటే చంద్రబాబుకు గిట్టదు

జలుమూరు, మే 29, ప్రభాతవార్త

మండలంలోని తిమడాం గ్రామంలో అనేక అభివృద్ధి నిర్మాణాలను రాష్ట్ర రెవెన్యూ శాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు, మాజీ డిప్యూటీ సిఎం, ఎమ్మెల్యేధర్మాన కృష్ణదాస్, జెడ్పీటిసి పోలాకి ధర్మాన కృష్ణచైతన్య, డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు సోమవారం ప్రారంభించారు. రాష్ట్ర రెవెన్యూశాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు కింద 2లక్షల 13వేల కోట్ల రూపాయలు మీ ఖాతాలకు జమ చేస్తున్న ఏకైక దేశ చరిత్రలో నిలిచిన మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని తెలిపారు. పేదలంటే టీడీపీ నాయకుడు చంద్రబాబుకు గిట్టదని, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు, ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తుంటే కోర్టులకు పోయి అడ్డు తగులుతున్నారని తెలిపారు. మహానాడులో చంద్రబాబు మేనిఫెస్టో విడుదల చేసి సిఎం జగన్ కంటే మిన్నగా పథకాలు అందిస్తానని చెబుతున్న చంద్రబాబు తన 14 ఏళ్ల పరిపాలనలో ఏం చేశారని ప్రశ్నించారు. మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణచైతన్య మాట్లాడుతూ చంద్రబాబు మేనిఫెస్టోలో నిరుద్యోగ భృతి,రైతు రుణమాఫీ, అక్కాచెల్లెమ్మల డ్వాక్రా రుణాలు మాఫీ అని చెప్పి బురిడీ వేశారని తెలిపారు. చంద్రబాబుకు టీడీపీకి ఇదే చివరి ఎన్నికలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, జెడ్పీటిసి ప్రతినిధి మెండ విజయశాంతి, రాంబాబు, మండల వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, చల్లవానిపేట, అల్లాడ పిఎసిఎస్ అధ్యక్షులు రాజప్పలనాయుడు, ఎం.శ్యామలరావు, నరసన్నపేట వైస్ ఎంపీపీ ఆరంగి మురళి, వైస్‌ఎంపీపీ తంగి మురళీకృష్ణ, తిమడాం సర్పంచ్ వెలమల సత్యవతి, మండల సలహాదారు పైడి విఠల్, ఉర్లాం సర్పంచ్ పోలాకి నర్సింహమూర్తి, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు నర్సింగరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ నాయకులతోపాటు ఎంపీడీఓ రవికుమార్, పశువైద్యాధికారి సంతోష్‌కుమార్, ఎఓ కె.సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకాకుళం వార్త



## అమ్మవారికి విరాళం

కంచిలి, మే 29, ప్రభాతవార్త

కంచిలి ప్రజల ఆరాధ్యదైవం కంచమ్మతల్లికి భక్తుడు ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో విరాళం అందజేశారు. కంచిలి బల్యాపుట్టుగ గ్రామానికి చెందిన సుభాష్‌పట్నాయక్ అనే వ్యక్తి అమ్మవారికి భక్తితో 50వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ విరాళాన్ని కంచమ్మతల్లి ఆలయ కమిటీ అధ్యక్షులు మద్దిలి ఆనందరావు, గౌరవ చైర్మన్ జగదీష్ పట్నాయక్‌లకు ఈవిరాళాన్ని అందజేసి ఆలయఅభివృద్ధి కోసం వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాహుకారి రామారావు, కృష్ణమూర్తి, పూనా శ్రీకాంత్, పూజారి గోపాల్‌దాస్ పాల్గొన్నారు.

## అమ్మవారికి వడ్డానం, వజ్రాల ముక్కుపుడక అలంకరణ

కంచిలి, మే 29, ప్రభాతవార్త

కంచమ్మతల్లికి సోమవారం వడ్డానం, వజ్రాల ముక్కుపుడకను అలంకరించారు. గ్రామస్తులు, భక్తుల సహాయంతో తయారు చేయించిన వడ్డానం, వజ్రాల ముక్కుపుడకను కంచిలి రైల్వేస్టేషన్ నుంచి మహిళలచే ఊరేగింపుగా తీసుకు వెళ్తూ అలంకరించారు. ఈ అలంకరణ కార్యక్రమంలో కాశీబుగ్గ డిఎస్పీ నాగేశ్వరరావురెడ్డి, సోంపేట సిఐ రవికుమార్, కంచిలి ఎస్సై చిరంజీవులు, ఆలయ కమిటీ అధ్యక్షులు మద్దిలి ఆనంద్, పూజా కమిటీ గౌరవసభ్యులు జగదీష్ పట్నాయక్, అధికసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## గోదావరి తీరంలో ప్రత్యేక పూజలు



కోటబొమ్మాళి, మే 29, ప్రభాతవార్త

పవిత్ర గోదావరి తీరంలో మండలం దంత గ్రామానికి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 27, 28 తేదీల్లో రాజమహేంద్రవరం రూరల్ వేమగిరిలో ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన మహానాడు కార్యక్రమానికి హాజరైన వీరు అనంతరం గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించాలని చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని పూజలు నిర్వహించారు.అలాగే కార్యక్రమం విజయవంతం చేసినందుకు గాను సీనియర్ కార్యకర్త చల్ల సింహాచలం కృతజ్ఞతలు తెలిపారు. నక్క కృష్ణ, శిమ్మ వెంకటరావు, వెలమల రాము, వెలమల అప్పారావు, దండుపాటి ఆదినారాయణ, కింజరాపు చిన్నారావు, సిమ్మ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్ట విగ్రహాల తిరువీధి



కోటబొమ్మాళి, మే 29, ప్రభాతవార్త

మండలం హరిశ్చంద్రపురం పంచాయతీ వింధ్యంపాడు గ్రామంలో సోమవారం ఉదయం 9 గంటల నుంచిపలు దేవతామూర్తుల ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా తిరువీధి కార్యక్రమం నిర్వహించారు. వందలాది మహిళలు ఘటాలతో వెంట వచ్చారు. గ్రామ ప్రదక్షిణ తదితర కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమైనట్లు ఆలయ నిర్మాణ కర్త చింతాడ రమణమ్మ, నూక సత్యరాజులు తెలిపారు. అలాగే 11గంటలకు విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం,పరిషత్ ప్రాయచిత్తం, పంచగవ్య మండలారాధణ తదితర కార్యక్రమాలు కనుల పండుగగా ప్రారంభించబడ్డాయి.

## బొడ్డేపల్లి శతజయంతి ఉత్సవాల్లో పాల్గొనాలి

కోటబొమ్మాళి, మే 29, ప్రభాతవార్త

వంశధార ప్రాజెక్టు ప్రధాత, మాజీ ఎంపీ స్వర్గీయ బొడ్డేపల్లిరాజగోపాలరావు శతజయంతి ఉత్సవాల్లో భాగంగా నేడు మంగళవారం శ్రీకాకుళం కొత్తరోడ్డులోని ఆయన విగ్రహ ఆవిష్కరణ సాయంకాలం 3 గంటలకు జరుగనుందని అందుకు మండలంలోని ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజులు కోరారు. మండలానికిచెందిన వారంతా మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయానికి చేరుకోవాలని వారు పిలుపునిచ్చారు.

## టీడీపీ మినీ మేనిఫెస్టోలో మహిళా సంక్షేమానికి పెద్దపీట

### మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత



ఆముదాలవలస, మే 29, ప్రభాతవార్త

మహానాడులో ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత అన్నారు. సోమవారం టీడీపీ కార్యాలయం లో విలేకర్లతో మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలకు పెద్దపీట వేసిన ఘనత టీడీపీదేనని అన్నారు. మహిళలకు నెలకు రూ.1500లు ఎంత మంది ఉంటే అంత మందికి ఇస్తామని చెప్పడం మహిళల్లో ఉత్తేజం నింపిందన్నారు. అలాగే తల్లికి వందనం పేరుతో 15వేలు, దీపం పథకం పేరుతో ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితం, మహిళలకు జిల్లాలో ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించి మహిళ పట్ల మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విధేయత చాటుకున్నారని అన్నారు. అలాగే రైతులకు రూ.20వేలు యువత కోసం 20 లక్షల ఉద్యోగాలు, యువతకు ఉద్యోగం వచ్చే దాకా రూ.3వేలు నిరుద్యోగభృతి కల్పించిన ఘనత టీడీపీ మేనిఫెస్టోలో పెట్టి ప్రజల మన్ననలు పొందిన ఘనత మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన సునీత, గుడ్ల రాజ్యలక్ష్మి, కింజరాపు సుప్రియ, తమ్మినేని విద్యాసాగర్, కింజరాపు శివ, గొండు రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



## వర్షంతో రైల్వేస్టేషన్‌లోనే
# ధోనీ ఫ్యాన్స్ పాట్లు





### ఈరోజు ఫుల్ వినోదం అని భరోసా ఇచ్చిన ధోనీ

**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023సీజన్ తుది మ్యాచ్‌ను వీక్షించేందుకు అహ్మదాబాద్‌చేరుకున్న ధోనీ ఫ్యాన్స్ అనేక పాట్లుపడ్డారు. వర్షం కారణంగా మ్యాచ్‌రద్దుకావడంతో ఫ్యాన్స్ స్టేడియం చుట్టూతా ఉన్న రోడ్లపైనా, రైల్వేస్టేషన్లలోనే పడుకుని వేచిచూడాల్సిన పరిస్థితి వచ్చింది. తమిళనాడునుంచి గుజరాత్ వచ్చిన ఫ్యాన్స్ అర్ధరాత్రి అర్థాంతరంగా హోటల్స్ వెదుక్కోలేక అనేక తిప్పలు పడ్డారు. అనేకమంది రైల్వేస్టేషన్‌లోనే ఉన్నారు.ప్లాట్‌ఫారాలపై పడుకుని నిద్రపోయారు. ఇవిచూసిన చెన్నై ఫ్యాన్స్ ధోనీపై అభిమానంతోనే వీరంతా అహ్మదాబాద్ వెళ్లి కష్టాలుపడ్డారని భావిస్తున్నారు. దీనిపై టాస్ గెలిచిన అనంతరం ఫైనల్ పరంగా ధోనీ మాట్లాడుతూ మాకోసం ఎంతో కష్టపడ్డారని, మ్యాచ్‌ను వీలైనంతగా ఎంటర్‌టైన్‌చేస్తామని వారికి హామీ ఇచ్చాడు. వర్షం కారణంగా టీమ్ మొత్తండ్రెస్సింగ్‌రూమ్‌కే పరిమితం అయ్యామని, మాకంటే ఎక్కువగా అభిమానులే బాధపడ్డారని ధోనీ అన్నాడు. నిన్నటిమ్యాచ్‌కోసం రాత్రంతా ఎదురుచూసి నిరాశచెందారని, ఈరోజు వారికి ఫుల్ వినోదం అందుతుందని చిన్న నమ్మకమని ధోనీఅన్నాడు. వర్షంకారణంగా అంతరాయంకలిగితే ఐదు ఓవర్ల మ్యాచ్ ఆడే అవకాశాలుంటాయనుకున్నామని, కానీ ఈరోజు 20 ఓవర్లు కోటా గేమ్ జరుగుతున్నదని, అలా అయితేనే టోర్నీకి సరైన ముగింపు ఉంటుందని ఇక క్వాలిఫయర్‌వన్ ఆడిన జట్టుతోనే ఫైనల్‌బరిలోకి వచ్చామని అభిమానులకు ధోనీ భరోసా ఇచ్చాడు.

## ఐసిసి అంపైర్లలో కెటిల్‌బరోపై
# ఫ్యాన్స్ ఆగ్రహం

**దుబాయ్:** ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు సంబంధించి అధికారిక జాబితాను అంతర్జాతీయ క్రికెట్‌కౌన్సిల్ సోమవారంప్రకటించింది. జూన్ ఏడునుంచి 11 వరకూ ఇంగ్లండ్‌లోని ఓవల్ మైదానం వేదికగాజరగనున్న ఈ మెగా ఫైనల్‌లో ఆస్ట్రేలియా భారత జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. ఇపుడు ఐసిసి ప్రకటించిన మ్యాచ్ అధికారుల జాబితాలో ఇంగ్లండ్‌కు చెందిన రిచర్డ్ ఇల్లింగ్‌వర్త్ కూడా ఉన్నారు. న్యూజిలాండ్‌కు చెందిన క్రిస్ గాఫనే ఆన్‌ఫీల్డ్ అంపైర్లుగా కొనసాగుతారు. ఇంగ్లండ్‌కే చెందిన రిచర్డ్ కెటిల్‌బరో టివి అంపైర్‌గా పనిచేయనున్నాడు. ఐసిసి ప్రకటి ంచిన ఈ జాబితాలో రిచర్డ్ కెటిల్‌బరోపేరుచూసి భారత్‌ఫ్యాన్స్ మండిపడుతున్నారు. ఆతడు అంపైరింగ్‌చేసిన ఐసిసి నాకౌట్ మ్యాచ్‌ల్లో భారత్‌ఓడింది. దాంతోనే ఆతడిని అంపైర్‌గా తీసుకోవద్దని ఫ్యాన్స్ ఐసిసికి సూచించాయి.2014 టి 20 ప్రపంచకప్‌నుంచి 2021 వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌వరకూ రిచర్డ్ కెటిల్‌బరో అంపైరింగ్‌చేసిన ఐసిసి నాకౌట్ మ్యాచ్‌ల్లో భారత్ ఓటమి పాలయింది. 2014టి20ప్రపంచకప్ ఫైనల్‌లో రిచర్డ్ కెటిల్‌బరో అంపైరింగ్‌చేయగా ఈమ్యాచ్‌లోధోనీసేన శ్రీలంకజట్టుచేతిలో 6వికెట్ల తేడాతో ఓటమిచవిచూసింది. తర్వాత 2015 వన్డే వరల్డ్‌కప్‌లోనూ భారత్‌కు ఇదేపరిస్థితి. దీనితో కెటిల్‌బరో ఐరన్‌లెగ్ అంపైరింగ్ అని ఫ్యాన్స్ ఆగ్రహావేశాలు వ్యక్తంచేసారు.




# సన్‌రైజర్స్‌పై ఫ్యాన్స్ మండిపాటు

**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో తనకంటూ ప్రత్యేకస్థానంలో కొనసాగిన సన్‌రైజర్స్ లీగ్‌లోకి ప్రవేశించిన తొలి ఏడాదే 2013లో ప్లేఆఫ్స్‌చేరిన సన్‌రైజర్స్ 2016లో టైటిల్ గెలిచింది. తర్వాత వరుసగా నాలుగేళ్లపాటు ప్లేఆఫ్స్‌చేరడమే కాకుండా 2018లో రన్నరప్‌గా నిలిచింది. 2016లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఐపిఎల్‌గా ఇదేరోజు అంటే మే 29న గెలిచింది. ఆమ్యాచ్‌లోసన్‌రైజర్స్ ఓదశలో ఓటమి దిశగా సాగుతున్నట్లనిపించినా చివరి ఏడేనిమిది ఓవర్లలో ఆరెంజ్ ఆర్మీ బౌలర్లు పుంజుకుని జట్టును ఎనిమిది పరుగుల తేడాతో గెలిపించారు. సన్‌రైజర్స్ చరిత్రలోనే ఇది గుర్తుంచుకోదగ్గ విజయం. ఆరోజు తమ ఆటగాళ్లు టైటిల్ గెలిచిన ఫోటోను సోషల్‌మీడియాలో షేర్‌చేసే సన్‌రైజర్స్ ఈరోజును కనీసం గుర్తుంచుకోకపోవడంపై ఫ్యాన్స్ మండిపడుతున్నారు. యశస్వి జైస్వాల్ డబ్ల్యుటిసి ఫైనల్‌కోసం లండన్ వెళుతున్న విమానంలో సెల్ఫీదిగిన ఫోటోను సన్‌రైజర్స్ ట్వీట్‌చేసింది.

రెడ్‌బాల్‌క్రికెట్‌మోడ్ ఆన్ అంటూ క్యాప్షన్ జతచేసింది. యశస్వికి ఆల్‌దిబెస్ట్ చెప్పాలని కోరింది. తన జట్టు ఆటగాడు కాకపోయినా ఆతడిని ట్వీట్‌చేసిన సన్‌రైజర్స్ తాను ట్రోఫి గెలిచిన రోజును గుర్తుంచుకుని షేర్‌చేయకపోవడం ఫ్యాన్స్‌ను అసహనానికి గురిచేసింది. డేవిడ్ వార్నర్‌మీద కోపంతోనే ఆతడి కెప్టెన్సీలో గెలిచిన కప్‌ఫోటోను సన్‌రైజర్స్ ట్వీట్‌చేయడంలేదని ఫ్యాన్స్ మండిపడ్డారు. కనీసం డేవిడ్‌భాయ్‌లేని ఫోటో అయినా వేయాలి కదా అని కొందరు చెపుతున్నారు. ట్రోఫీ పోస్టు ఎక్కడా సిగ్గుచేటు ఐపిఎల్ 2016 విన్నర్ ఫోటోను ట్వీట్‌చేయలేని ఫ్రాంచైజీ శుద్ధదండగ అంటూ పోస్టులతో వెల్లువెత్తించారు. 2016సీజన్‌లో 848 పరుగులుచేసిన వార్నర్ సన్‌రైజర్స్ టైటిల్ గెలవడంలో కీలకంగా నిలిచాడు.

# ఐపిఎల్‌లో ధోనీ అరుదైన రికార్డు!




**అహ్మదాబాద్:** ఐపిఎల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్ మహేంద్రసిం గ్ ధోనీ సరికొత్త రికార్డు సాధిం చాడు. ఐపిఎల్ చరిత్రలో 250 మ్యాచ్‌లు ఆడిన ఏకైక ఆటగాడి గాధోనీ రికార్డుల్లోకి వచ్చాడు. ఐపిఎల్ 2023లోభాగంగా గుజరాత్ టైటాన్స్‌తో జరుగుతున్న ఫైనల్‌మ్యాచ్ ఆడేందుకు బరిలోకి దిగిన ధోనీ ఈ ఘనతను తన పేరిట రాసుకున్నాడు. ఐపిఎల్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన జాబితాలో ధోనీ తర్వాత ముంబయి కెప్టెన్ రోహిత్‌వర్మ 243, ఆర్సీబీ వికెట్‌కీపర్ దినేశ్‌కార్తీక్ 242, ఆర్సీబీ విరాట్‌కోహ్లీ 237, సిఎస్కే రవీంద్రజడేజా 225, పంజాబ్ సారధి శిఖర్‌ధావన్ 217,సిఎస్కే మాజీ ప్లేయర్లు సురేష్‌రైనా 205, రాబిన్ ఊతప్ప 2025, అంబటిరాయుడు 203, రాజస్థాన్ ఆల్‌రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ 197 వరుసగా పదిస్థానాల్లో నిలిచారు. ఇకఫైనల్‌లో టాస్‌గెలిచిన ధోనీ తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. క్వాలిఫయర్‌వన్ ఆడిన జట్టుతోనే ఇపుడు సిఎస్కే ఫైనల్‌మ్యాచ్ తలపడింది. ఎలాంటి మార్పులు లేకుండా రెండుజట్లు తుదిసమరంలో పాల్గొన్నాయి.



# రోహిత్‌తో కుర్రహీరో సెల్ఫీ

**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో అదరగొట్టిన రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ యశస్వీజైస్వాల్‌కు టీమిండియానుంచి లండన్‌కు పిలుపు అందింది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆడే జట్టులో స్టాండ్‌బై ప్లేయర్‌గా జైస్వాల్‌కు అవకాశం వచ్చింది. రుతురాజ్‌గైక్వాడ్ పెళ్లికావడంతో ఆతనిస్థానం జైస్వాల్‌తోభర్తీ చేసారు. ఐపిఎల్ రెండో క్వాలిఫయర్‌లో ఓటమి తర్వాత ముంబయి ఇండియన్స్ టీమ్‌లో ఉన్న టీమిం డియా ఆటగాల్లుకూడా ఇంగ్లండ్ బయలుదేరారు. ఈ క్రమంలోనే కెప్టెన్ రోహిత్‌శర్మతోకలిసి జైస్వాల్‌కూడా విమానం ఎక్కాడు. ఈ సందర్భంగా రోహిత్‌తోకలిసి సెల్ఫీదిగిన ఆతడు దాన్ని సోషల్‌మీడియాలో పోస్టుచేసాడు. డబ్ల్యుటిసి ఫైనల్‌కోసం ఇంగ్లండ్‌కువెళుతున్నా. అదినేను నమ్మే రోహిత్‌శర్మతో కలిసి అని తన ఫోటోకు క్యాప్షన్ పెట్టాడీ లెఫ్ట్‌హ్యాండ్ ఓపెనర్. ఐపిఎల్‌లో జైస్వాల్ అద్భుతంగా ఆడాడు. మొత్తం 14 మ్యాచ్లఉ ఆడిన ఆతడు 163.61 స్ట్రైక్‌రేటుతో 625 పరుగులుచేసాడు. ఈ క్రమంలో ఒకసీజన్‌లో అత్యధికపరుగులుచేసిన అన్‌క్యాప్డ్‌ప్లేయర్‌గా రికార్డుసాధించాడు. కాగా ఈ మ్యాచ్‌కు రిషబ్‌పంత్, శ్రేయస్ అయ్యార్, జస్‌ప్రీత్‌బుమ్రా, కెఎల్‌రాహుల్ వంటి కీలకమైన ఆటగాళ్లు దూరం అయ్యారు. ఇప్పటివరకూ ఎంపికయిన బృందంలో రోహిత్‌శర్మ,శుభ్‌మన్‌గిల్, ఛటేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, అజింక్యరహానె, కెఎస్‌భరత్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ఉమేష్‌యాదవ్, జయదేశ్ ఉనద్కత్, ఇషాన్‌కిషన్‌లున్నారు.

# ఐపిఎల్ ఫైనల్ తర్వాతనే ఆసియాకప్ వేదిక నిర్ణయం



**అహ్మదాబాద్:** ఐపిఎల్ ఫైనల్‌జరిగే సమయంలో ఆసియాకప్ విషయంలో కీలక నిర్ణయం తీసుకుంటున్నారు. ఈ లీగ్‌కు ఆతిథ్యం ఇచ్చే ఛాన్స్ పాకిస్తాన్‌కు దక్కింది. అయితే తమ జట్టును పాక్‌కు పంపడం బిసిసిఐ కుదరదని తేల్చింది. భద్రత కారణాల దృష్ట్యా తమ జట్టును పాక్‌కు పంపలేమని ఖరాఖండిగా చెప్పింది. ఇపుడు ఐపిఎల్ ఫైనల్‌మ్యాచన వీక్షించేందుకు ఆసియామండలి సభ్యదేశాల ప్రతినిదులు కూడా హాజరవుతున్నందున వారితో చర్చించి తుదినిర్ణయం తీసుకునేందుకు జైషా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. టోర్నీ ఫైనల్ తర్వాతనే ఎసిసి సెక్రటరీ జైషా ఆధ్వర్యంలో కార్యనిర్వాహక బోర్డు సమావేశంలో తుదినిర్ణయం తీసుకుంటారని చెపుతున్నారు.టోర్నీలో ఆరుదేశాలు ఆడతాయని, మిగిలిన 19 దేశాలకు ఈ విషయమై ఎలాంటి అవగాహన ఉండదని, వారి వైఖరి ఎలా ఉంటుందోకూడా చెప్పలేమని, అలాంటప్పుడు వారు ఈవిషయంలో ఎలా ఓట్లువేస్తారని ఎసిసి సభ్యుడొకరు చెప్పారు. ఐపిఎల్‌ఫైనల్ వీక్షించేందుకు బంగ్లాదేశ్, శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక క్రికెట్‌బోర్డుల అధ్యక్షులు భారత్‌కు వస్తున్నారు. ఈసందర్భంగా ఆసియాకప్ పరంగాకూడా ఒకనిర్ణయానికి వచ్చేఛాన్స్ ఉందని తెలుస్తోంది. బిసిసిఐ కోరినట్లే జరగాలంటే ఆసియాకప్ వేదికను శ్రీలంక లేదా బంగ్లాదేశ్‌కు మార్చాల్సి ఉంటుంది. పాకిస్థాన్ మాత్రం అందుకు అంగీకరించడంలేదు.




E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Offer includes consumer offer, retail support, exchange offer, 2 ka 4 offer and ISL/ Corporate offer (wherever applicable) on S.Presso (Petrol- all variants except AGS). *Terms & Conditions apply. The terms and conditions are subject to change without any prior notice. The Limited edition is due to the addition of the Accessories kit. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant.Creative Visualization. The black glass shade on the vehicle is due to the lightning effect. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offer is valid till 31st May 2023.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.